

విప్లవమేధావి

ఏచూరికి సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో ఘన నివాళి

దోపిడీ రహిత సమాజం కోసం పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపు

న్యూఢిల్లీ : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల పార్టీ పొలిట్‌బ్యూరో ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో పోరాడుతూ ఇక్కడి ఎయిమ్స్‌లో ఆయన గురువారం కన్నుమూశారు. పార్టీ అగ్ర నేతల్లో ఒకరైన ఏచూరి వామపక్ష ఉద్యమ విశిష్ట నేతల్లో అగ్రగణ్యులు. ప్రముఖ మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త కూడా. ఆర్థిక శాస్త్రంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ రెండింట్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన తెలివైన విద్యార్థి. 1974లో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో విద్యార్థి ఉద్యమంలో ఆయన చేరారు. ఆ తర్వాత ఎస్ఎఫ్ఐ నాయకుడయ్యారు. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే జెఎన్‌యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. 1984 నుండి 1986 వరకు ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడిగా పనిచేశారు. విద్యార్థి సంఘాన్ని అఖిల భారత స్థాయిలో...

15లో



అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 13-09-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 255 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



యోధకు జోహార్

సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూత

ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన నేత...యావద్దేశం దిగ్భ్రాంతి

భారత కమ్యూనిస్టు ఉద్యమ ముద్దుబిడ్డ ఇక లేరు. మార్క్సిజాన్ని భారతీయ పరిస్థితులకు వర్తింపచేసి విప్లవ శక్తులను కొత్త పుంతలు తొక్కించడానికి విరామమెరుగక కృషి చేసిన నిత్య శ్రామికుడు అస్తమించాడు. సామ్రాజ్యవాదం,మతోన్మాదంపై రాజీ లేని యుద్ధం చేసిన పోరాట యోధుడు విశ్రమించాడు. కార్మిక-కర్షక పోరాటాల మార్గదర్శి , వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తుల సమన్వయ రథ సారథి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) తుదిశ్వాస విడిచారు. మూడు దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలకు ఊపిరి పోసిన ఆయన శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో కొద్దిరోజులుగా చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం గురువారం తీవ్రంగా విషమించింది. ఆయనను కాపాడటానికి చివరిక్షణం వరకు వైద్యులు చేసిన కృషి ఫలించలేదు. ఎన్నో గడ్డు పరిస్థితులను అధిగమించి పోరాట జెండాను పదేపదే ఎగుర వేసిన ఏచూరి ఈ పోరాటంలోనూ విజయం సాధిస్తారని దేశ వ్యాప్తంగా వామపక్ష శ్రేణులు, అభ్యుదయ శక్తులు ఆశించాయి. అయితే, ఆ ఆశలు ఫలించలేదు. ఏచూరి గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచినట్లు ఎయిమ్స్ వైద్యులు చేసిన ప్రకటన దేశ వ్యాప్తంగా దిగ్భ్రాంతిని కలిగించింది. విషయం తెలిసిన వెంటనే సమావేశమైన సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఏచూరి మృతికి సంతాపం ప్రకటించింది. దేశ వ్యాప్తంగా మూడు రోజుల పాటు పార్టీ కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. వామపక్షాలతో పాటు, అన్ని లౌకిక, ప్రజాతంత్ర పార్టీలు సంతాపం ప్రకటించాయి. భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి సంతాపం తెలిపారు. ఏచూరి భౌతిక కాయాన్ని ఢిల్లీలోని వసంత కుంజ్‌లోని ఆయన నివాసానికి శుక్రవారం సాయంత్రం ఎయిమ్స్ నుంచి తీసుకువెడతారు. శనివారం ఉదయం 11 గంటలకు సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. మధ్యాహ్నం మూడు గంటల తరువాత వైద్య పరిశోధనల కోసం ఏయిమ్స్‌లో ఆయన భౌతిక కాయాన్ని అప్పగిస్తారు.

దేశ రాజకీయాల్లో స్థితప్రజ్ఞుడిని కోల్పోయాం

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు



సీతారాం ఏచూరిని కోల్పోవడం బాధాకరం. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. దేశ రాజకీయాల్లో ఒక స్థితప్రజ్ఞుడిని కోల్పోయాం. అలాంటి నేతలను మళ్లీ తయారు చేసుకోవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి.

దేహం కూడా దేశం కోసమే

బోధన, పరిశోధనకు ఏచూరి భౌతిక కాయం

రేపు ఎయిమ్స్‌కు అప్పగింత

15లో..

వామపక్షాలకు దారి దీపం

ఉత్తమ పార్లమెంటేరియన్ : ప్రధాని మోడీ



సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు. రాజకీయాల్లో అందరితో కలిసిపోయే సామర్థ్యం ఏచూరిది. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా తనదైన ముద్ర వేశారు. ఆయన వామపక్షాలకు దారి దీపం. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా"

నిబద్ధత కలిగిన సిద్ధాంతకర్త

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



"సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నిబద్ధత కలిగిన సిద్ధాంతకర్త. అయినప్పటికీ పార్టీ శ్రేణులకు అతీతంగా స్నేహితులను గెలుచుకున్నారు. మొదట విద్యార్థి నాయకుడిగా, ఆ తరువాత జాతీయ రాజకీయాల్లో, పార్లమెంటేరియన్‌గా తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, సహచరులకు నా హృదయపూర్వక సానుభూతి"

న్యూఢిల్లీ : భారత రాజకీయ వినీలాకాశం నుంచి ఓ అరుణ తార రాలిపోయింది. కమ్యూనిస్టు పోరాట యోధుడు, సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఇక లేరు. గత కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్న ఆయన గురువారం న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు. ఏచూరి భౌతికకాయాన్ని ఆయన కుటుంబ సభ్యులు బోధన, పరిశోధన నిమిత్తం ఎయిమ్స్‌కు అప్పగించనున్నారు. న్యుమోనియాతో బాధపడుతున్న ఏచూరిని గత నెల 19వ తేదీన ఎయిమ్స్‌లో చేర్చారు. ఊపిరితిత్తులకు ఇన్‌ఫెక్షన్ సోకడంతో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉంచి చికిత్స అందించారు. ఆయన గత కొన్ని రోజులుగా వెంటిలేటర్ పైనే ఉన్నారు. వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు ఏచూరికి మెరుగైన చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించి గురువారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో కన్నుమూశారు. ఏచూరి భార్య సీమా చిస్తీ 'ది వైర్' పోర్టల్ సంపాదకురాలు. ఏచూరికి కుమార్తె అఖిల, కుమారుడు దానిష్ ఉన్నారు. ప్రకాశ్ కరత్ తర్వాత 2015లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి అప్పటి నుండి ఆ బాధ్యతలలోనే కొనసాగుతున్నారు. పార్టీ నేత హరికిషన్ సింగ్ సూర్జిత్ నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్న ఏచూరి సంకీర్ణ శకం నాటి పాలనలో ప్రధాన భూమిక పోషించారు. తొలుత వీపీ సింగ్ నేతృత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం, ఆ తర్వాత 1996-97లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం... వీటి మనుగడలో ఆయన క్రియాశీలక పాత్ర నిర్వహించారు. ఈ రెండు ప్రభుత్వాలకూ సీపీఐ (ఎం) బయట నుంచి మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే.కాంగ్రెస్ నేతృత్వంలో తొలి యూపీఏ ప్రభుత్వం ఏర్పడినప్పుడు విధాన నిర్ణయాలలో ఏచూరి ముద్ర స్పష్టంగా కన్పించింది. అనేక ప్రజా సమస్యలపై ఆయన ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే వారు. భారత్-అమెరికా అణు ఒప్పందంపై ప్రభుత్వంతో జరిగిన చర్చలలో ప్రకాష్‌కరత్‌తో కలిసి ఏచూరి కీలక పాత్ర పోషించారు. ఆ ఒప్పందం కారణంగానే యూపీఏ-1 ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించాయి.



"నేను 1952లో మద్రాసు జనరల్ హాస్పిటల్‌లో తెలుగు మాట్లాడే బ్రాహ్మణ కుటుంబంలో పుట్టాను. ఇప్పుడు చెన్నై అని పిలుస్తున్నారు. మా తాత న్యాయమూర్తి. 1954లో మద్రాసు హైకోర్టు ఆంధ్రా బెంచ్ గుంటూరు బదిలీ అయినప్పుడు మేం అక్కడికి మారాం. 1956లో హైదరాబాద్‌కు తరలివెళ్లాం. అప్పట్లో హైదరాబాద్‌లో ముస్లిం సంస్కృతి బలంగా వుండేది. తర్వాత ఢిల్లీ వచ్చా. మా అబ్బాయి ఆశిష్...8వ శతాబ్దంలో మైసూరుకు వలస వచ్చిన చిస్తీ సూఫీ మూలాలున్నవాడు. తను హిందువా? బ్రాహ్మణుడా? ఇది...మన దేశం. నాలాంటి వారు మన చుట్టూ ఎంతమంది ఉన్నారు? అటువంటి భారతదేశాన్ని రక్షించే బాధ్యతను మనం నిర్వర్తించాలి.

భారత్ మాతా కీ జై' అని నినాదాలు చేసేవారు మాత్రమే దేశభక్తులు ఎలా అవుతారు? మనం 'జైహింద్' అంటే అది దేశభక్తిని ఎందుకు ప్రకటించదు! భగత్ సింగ్ నినదించిన 'ఇంక్విలాబ్ జిందాబాద్' ఎందుకు దేశభక్తి నినాదం కాదు? అతను దేశభక్తుడు కాదా...! దేశభక్తుడికి ఒకే ఒక అర్థం ఉంటుంది. అతను భారతదేశాన్ని ప్రేమిస్తాడు. మనం హిందూ జాతీయవాదం కోసం కాకుండా భారత జాతీయవాదం కోసం నిలబడాలి. భారత జాతీయతను పెంపొందించుకోవడం మనందరి కర్తవ్యం. అలా చేయకపోవడం వల్లే దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టే శక్తులు పేట్రేగిపోతున్నాయి. మూకదాడులు, హత్యలు చోటు చేసుకుంటున్నాయి. ఇది చాలా బాధాకరం. మోడీ ప్రభుత్వం ఊదరగొడుతున్న జాతీయవాదం హిట్లర్ జాతీయవాదాన్ని పోలి ఉంటుంది. హిట్లర్ జర్మన్ జాతీయవాదాన్ని నాశనం చేయాలని పిలుపునిచ్చాడు. హిందుత్వ జాతీయవాదం హిందువేతరులందరినీ నిర్మూలించాలని చెప్తున్నది"

ఈ దేశం అందరిదీ

- సీతారాం ఏచూరి 2017 జులై 19 రాజ్యసభ

దేశ ఆలోచనకు రక్షకుడు : రాహుల్



"ఏచూరి మరణం పెద్ద షాక్. ఆయన నాకు మంచి మిత్రుడు. అప్పుడు. ఇకపై ఏచూరితో సుదీర్ఘ చర్చలను కోల్పోయా. ఏచూరి మన దేశం పట్ల లోతైన అవగాహన ఉన్న నేత 'ఐడియా ఆఫ్ ఇండియా'కు రక్షకుడు. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అనుచరులకు నా ప్రగాఢ సానుభూతి"

ఏచూరి పన్నెండేండ్ల ప్రస్థానం చిరస్మరణీయం : సోనియా

" ఏచూరి మరణం బాధాకరం. 2004-08లో మేము కలిసి పనిచేశాం. ఆ తర్వాత ఏర్పడిన స్నేహం చివరి వరకూ కొనసాగింది. దేశ రాజ్యాంగం ఉపోద్ఘాతంలో విలువల పట్ల ఆయన నిబద్ధతలో రాజీపడలేదు. దేశ వైవిధ్యాన్ని పరిరక్షించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారు. లౌకికవాదానికి ఆయన శక్తివంతమైన ఛాంపియన్. పార్లమెంట్‌లో ఆయన పన్నెండేళ్ల ప్రస్థానం చిరస్మరణీయం. ఆయన యూపీఏ-1లో కీలక పాత్ర పోషించారు."

జాతీయ రాజకీయాలకు తీరని లోటు :బెంగాల్ సీఎం మమతా



ఏచూరి ఒక ప్రముఖ పార్లమెంటేరియన్. అలాంటి గొప్ప నేత మరణం జాతీయ రాజకీయాలకు తీరని లోటు. ఆయన కుటుంబానికి, స్నేహితులకు ప్రగాఢ సానుభూతి "

ఏచూరిది ప్రత్యేక స్థానం

సీఎం రేవంత్ రెడ్డి

" జాతీయ స్థాయి రాజకీయాల్లో ఎదిగిన అతికొద్ది మంది తెలుగువారిలో ఏచూరి ప్రస్థానం ప్రత్యేకమైనది. నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకం. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు"



దూరదృష్టి గల నాయకుడు

సీపీఐ ప్రధాన కార్యదర్శి డీ.రాజా

" ఏచూరి నిష్ణాతుడైన నాయకుడు, రచయిత. దూరదృష్టి గల నాయకుడు. ఆయన మరణం వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు. దేశంలోని వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యతను బలోపేతం చేసేందుకు కృషి చేశారు. సమకాలీన కాలంలో వామపక్ష, కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యుత్తమ నాయకులలో ఒకరు"

ఇంత త్వరగా వీడావేంటి మిత్రమా

లాలూ ప్రసాద్‌యాదవ్



కామ్రేడ్ సీతారాం ఏచూరికి లాల్ సలామ్. వినయపూర్వక శ్రద్ధాంజలి. ఇంత త్వరగా మమ్ము వీడి వెళ్లకూడదు కదా మిత్రమా!

దేశ రాజకీయాల్లో ఏచూరిది గౌరవస్థానం



"ఏచూరి మరణం తనను తీవ్రంగా కలిచివేసింది. భారత రాజకీయాల్లో ఆయన గౌరవస్థానం పొందారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన మేధావి. అట్టడుగు వర్గాల ప్రజలతో మంచి అనుబంధం ఉన్న నేత. విశాల దక్పథంతో కూడిన రాజకీయ చర్చలు పార్టీకతీతంగా ఆయనకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి"

- ఏపీ సీఎం చంద్రబాబు

నిష్ణాతుడైన రాజకీయ వేత్త

జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్

"ఏచూరి మరణం దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు. ఆయన నిష్ణాతుడైన రాజకీయవేత్త, ఆలోచనాపరుడు. ప్రజా ప్రయోజనాల కోసం పునరంకితమయ్యారు"

కార్మికలోకానికి, లౌకికవాదానికి తీరని లోటు



" ఏచూరి మరణం భారత కార్మిక లోకానికి, లౌకిక వాదానికి తీరని లోటు. సామ్యవాద భావాలు కలిగిన ఆయన.. విద్యార్థి నాయకుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగి ప్రజాపక్షం వహించారు"

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

మీ కష్టాలు..నష్టాలేంటీ..?

బాధితులను ప్రశ్నించిన కేంద్ర బృందాలు

వరద ప్రభావిత ప్రాంతాల్లో..రెండో రోజూ పర్యటన

నష్టాన్ని అంచనా వేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన

పరిస్థితిని కండ్లకు కట్టిచూపిన ఫొటో ఎగ్జిబిషన్ వివరాలు 15లో

సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్న బృంద సభ్యులు



పార్టీ ఫిరాయింపులపై

ఏ ఆర్డర్ వచ్చినా మంచిదే

పక్క పార్టీల వైపు చూసే వారికి అనర్హతే అంటే మొదట సంతోషించేది నేనే

- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ ఢోకా లేదు
- ఉప ఎన్నికల పేరుతో కేటీఆర్ సైకలాజికల్ గేమ్

అసలు ఫిరాయింపులను మొదలుపెట్టిందే బీఆర్ఎస్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



పార్టీ ఫిరాయింపులపై ప్రతిపక్షాలు కోర్టుకు పోయి ఏ ఆర్డర్ తెచ్చినా అది రూలింగ్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీకే మంచిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నుంచి 10 -15 మందిని లాగి ప్రభుత్వాన్ని కూల్చుతామని విపక్షాలు పదే పదే చెప్పాయన్నారు. ప్రభుత్వాన్ని పడగొడతాం అన్న బీఆర్ఎస్, బీజేపీ నేతలే... ఇప్పుడు పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని చెప్పారు. అయినా కలిసి ఉండాలని వాళ్లే కోరుతున్నప్పుడు... తమ దగ్గర ఉన్న 66(65ం1) మంది ఎమ్మెల్యేల బలం తమకు ఉన్నట్లేగా అని చెప్పారు. కేసీఆర్ లక్కీ నెంబర్ 66 ప్రస్తుతం తన దగ్గర ఉందని సీఎం...

15లో

ఏచూరి మృతి దేశానికి నష్టం

పీడిత ప్రజలకు తీరని లోటు

కమ్యూనిస్టు ఉద్యమాల కీలక తరుణంలో దూరం :

పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వివరాలు 15లో

సీపీఐ (ఎం) తెలంగాణ కమిటీ తరపున సంతాపం



పన్నుల్లో రాష్ట్రాల వాటాను 50శాతానికి పెంచాలి

స్థానిక ప్రాధాన్యతకనుగుణంగా ఖర్చుకు అనుమతించాలి

- దక్షిణాది రాష్ట్రాలపై కొనసాగుతున్న పక్షపాతం
- రుణాల సేకరణలో స్వయం ప్రతిపత్తిని మంజూరు చేయాలి
- కేరళలో జరిగిన ఆర్థిక మంత్రుల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 16వ ఆర్థిక సంఘం రాష్ట్రాల్లో పర్యటిస్తున్న నేపథ్యంలో కేరళ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం తిరువనంతపురంలో సదస్సు నిర్వహించారు. కేరళ సీఎం పినరయ్ విజయన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి తమిళనాడు, కర్నాటక, కేరళ, పంజాబ్, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కుల విషయంలో సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదని విమర్శించారు. పన్నుల వాటాల విషయంలో కేంద్రం ఆధిపత్యం వల్ల రాష్ట్రాల అభివృద్ధికి తగినన్ని నిధులు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలు వారి స్థానిక ప్రాధాన్యతకు అనుగుణంగా వ్యయం చేయడానికి అనుమతించడంతో పాటు డీ లిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కేంద్రం ఖాతాలో పెరుగుతున్న సెస్సులు సర్‌ఛార్జీల వినియోగాన్ని నిరోధించాలని సూచించారు. ఆర్థిక వివేకం ఉన్న రాష్ట్రాలు రుణాలు తీసుకోవడంలో అధిక స్వయం ప్రతిపత్తిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ 14వ ఆర్థిక సంఘం చేసిన నిర్ణయం తప్పుదోవ పట్టించేదేనని అభిప్రాయపడ్డారు. సెస్సులు సబ్ చార్జీల ఆదాయాన్ని కేంద్రం రాష్ట్రాలతో పంచుకోవడం లేదనీ, వాటిపై ఆధారపడడం మూలంగా స్థూల పన్ను ఆదాయం 28 శాతానికి పెరిగిందని చెప్పారు. ఈ ధోరణి మూలంగా రాష్ట్రాలకు అందుబాటులో ఉన్న వనరుల్లో గణనీయంగా కోత పడిందనీ, జీఎస్టీ పరిహారంలో వ్యత్యాసం మూలంగా రాష్ట్రాల ఆర్థిక స్థితి దెబ్బ తింటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో 19.6శాతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు జీడీపీలో 30శాతం వాటా అందిస్తున్నప్పటికీ పన్నుల పంపిణీ వాటా కింద 21.073నుంచి 15.800 శాతానికి ఫైనాన్స్ కమిషన్ తగ్గించిందని పేర్కొన్నారు. "రాష్ట్రాలు రుణాలు తీసుకోవాలంటే కేంద్రం అనుమతి తీసుకోవాలి. మరి కేంద్రం సొంత ద్రవ్యలోటు లక్ష్యాలను మించిపోతున్నది. ఇది ప్రస్తుత జీడీపీలో 5.6శాతంగా ఉంది. దీని వల్ల ఆర్థిక బాధ్యత కలిగిన రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది.. రాష్ట్ర ఆర్థిక స్వయం ప్రతిపత్తికి అనుకూలంగా కేంద్రం యొక్క అధికారాలు నిర్వహించబడతాయనీ, కేరళ వివరణను అనుసరించడం అవసరం" అని భట్టి పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలు ఎప్పుడు కేంద్రీకృత ఆర్థిక నియంత్రణను పేర్కొనలేదనీ, కేంద్ర, రాష్ట్రాల మధ్య సమానమైన, న్యాయమైన వనరుల పంపిణీకి ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేయబడిందని గుర్తు చేశారు. పేద రాష్ట్రాలకు అధికంగా నిధులు కేటాయించడం మూలంగా కలిగే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని కోరారు. అవసరమైతే మార్పులను అన్వేషించాలని సూచించారు. తలసరి ఆదాయం, అభివృద్ధి రేటు, సమానత్వ సూచిక వంటి ఇతర సంబంధిత ప్రమాణాలను కూడా కలిగి ఉన్న మిశ్రమ సూచికను పరిగణంలోకి తీసుకోవాల్సిన అవసరముందని అన్నారు, నిజమైన సమాఖ్య వ్యవస్థను నిర్ధారించడానికి కేంద్రం, రాష్ట్రాల మధ్య అధికార సమతుల్యతను పున పరిశీలించాలని కోరారు.

మహిళలకు రూ.3వేలు

- యువతకు లక్ష ఉద్యోగాలు
- మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.5 లక్షల వడ్డీలేని రుణం
- ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా కవరేజ్
- ప్రతి వ్యక్తికీ రేషన్ బియ్యం 11 కేజీలకు పెంపు
- జమ్మూకాశ్మీర్‌కు కాంగ్రెస్ ఐదు వాగ్దానాలు

జమ్మూకాశ్మీర్ : జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీలు దగ్గరపడుతుండటంతో రాజకీయ పార్టీల ప్రచారాలు ఊపందుకున్నాయి. ఎన్నికల మ్యానిఫెస్టోల్లో హామీలతో అక్కడి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఐదు వాగ్దానాలను చేసింది. వీటిని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) కూటమి విజయం సాధిస్తే ఈ ఐదు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. "మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.5 లక్షల వడ్డీలేని రుణం అందిస్తాం. ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కవరేజ్ ఉంటుంది. కాంగ్రెస్-ఎన్‌సీ ప్రభుత్వం వస్తే.. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా వస్తుంది. అందుకోసం పోరాడుతాం. మహిళలకు ప్రతి నెలా రూ.3 వేలు స్టైఫెండ్ అందిస్తాం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి వ్యక్తికీ రేషన్ బియ్యాన్ని 11 కేజీలకు పెంచుతాం" అని దక్షిణ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే అన్నారు.

జమ్మూకాశ్మీర్‌కు అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉభయ సభలు పునరుద్ధరించబడతాయని ఆయన హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే ఒక లక్ష ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. బీజేపీ జమ్మూకాశ్మీర్ ప్రజలను పేదవారిగా ఉంచాలనుకుంటున్నదని ఆరోపించారు. పర్యాటకం, ఉత్పత్తి, ఉద్యోగ, పారిశ్రామిక వృద్ధిని పెంచటం పైనే తాము దృష్టిని సారించబోతున్నట్టు ఖర్గే చెప్పారు. మూసివేయబడిన అన్ని స్కూళ్లను తెరుస్తామనీ, కాశ్మీరీ పండిట్‌ల పునరావాసాన్ని పరిష్కరిస్తామని ఆయన అన్నారు.

జమ్మూకాశ్మీర్‌లోని ఓబీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కుల విషయంలో ఆయన హామీనిచ్చారు. జమ్మూకాశ్మీర్‌లో ఈనెల 18, 25, అక్టోబర్ 1న మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరగనున్న విషయం విదితమే. ఓట్ల లెక్కింపు అక్టోబర్ 8న జరిగి తుది ఫలితాలు వెలువడనున్నాయి.

CSI INSTITUTE OF PG STUDIES
10-3-157/A to 164, East Marredpally, Secunderabad - 500 026.
(Affiliated to Osmania University and Approved by A.I.C.T.E)
A CHRISTIAN MINORITY INSTITUTION
Ph.No. 040-27829066, Website: www.csipgcollege.com

ADMISSION NOTIFICATION FOR (B) CATEGORY/NRI
MANAGEMENT QUOTA (30%) FOR THE ACADEMIC YEAR 2024-2025
MBA - TOTAL INTAKE - 300 SEATS - 90 SEATS
Application forms available at office and website
Last date for submission 05.10.2024 Sd/- Director

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్,4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	బాలాజీ రావు/ ప్రదీప రావు/ LBHYD00001451724	ఆస్తికి సంబంధించి ఆస్తి యొక్క షెడ్యూల్ ప్రకారం పాక్షికంగా నిర్మాణం పూర్తయిన దూప్లెక్స్ నివాసం యొక్క నిర్మిత విస్తీర్ణం 1495చ.అ. (కామన్ ఏరియాస్‌తో పాటుగా) అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 130.00చ.గ. (మొత్తం విస్తీర్ణం 436చ.గ.) కూల్చివేయబడిన ఇంటి నెం.30-84/34, ప్లాట్ నెం.34, సర్వే నెం.405, విస్తీర్ణం 436చ.గ. భానాజీగూడ గ్రామం, అల్వాల్ మున్సిపాలిటీ, మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.40, తూర్పు: ప్లాట్ నెం.35,పడమర: 25" వెడల్పు రోడ్డు. దూప్లెక్స్ నివాసం యొక్క హద్దులు: ఉత్తరం: దూప్లెక్స్ నివాసం యొక్క ప్లాట్ నెం.34 భాగం, దక్షిణం: పొరుగువారి స్థలం, తూర్పు: దూప్లెక్స్ నివాసం యొక్క ప్లాట్ నెం.34 యొక్క భాగం, పడమర: రోడ్డు, / లాంఛనప్రాయంగా స్వాధీనతా తేదీ:09-09-2024	14/06/2024 Rs. 9,13,969.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 13, సెప్టెంబర్, 2024
ప్రదేశం : హైదరాబాద్
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

Piramal Capital & Housing Finance
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN : L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమిటి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పోరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి- 400 070.
బ్రాంచ్ కార్యాలయం: ధీరజ్ బాగ్,బిల్డింగ్ "ఎ", గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, యాక్సిస్ బ్యాంక్ పక్కన, మోనాలిసా భవనం ఎదురుగా, ఆగ్రా రోడ్డు, హరినివాస్ సర్కిల్, నౌపాడ, థానే(వెస్ట్)- 400 602.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని చదవగల సెక్షన్ 3(1) ప్రకారం జారీచేసిన నోటీసు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 (సదరు చట్టం) క్రింద, క్రింది సంతకందారులు **పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (PCHFL)** యొక్క అధీకృత అధికారిగా తనకు సంక్రమించిన అధికారాల ద్వారా డిమాండ్ నోటీసులు జారీ చేశారు. సదరు చట్టంలోని సెక్షన్13(12)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా సెక్షన్13(2) కింద సంక్రమించిన అధికారాల ద్వారా డిమాండ్ నోటీసులు జారీ చేశారు, రుణగ్రహీతలకు ("సదరు రుణగ్రహీతలకు") జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయిల మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరారు. పై విషయానికి సంబంధించి క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని నోటీసు ప్రచురించిన 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ పిసిహెచ్‌ఎఫ్ఎల్ మరోసారి డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీతో సహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న ప్రకారం దిగువ పేర్కొన్న తేదీల నుండి మరియు/వాస్తవంగా, సదరు రుణగ్రహీతలచే నిర్వహించిన ఇతర పత్రాలు/రైటింగ్స్‌తో చదవగల రుణ ఒప్పందం క్రింద, సదరు రుణగ్రహీతలు ఇంకా ఏమైనా ఉంటే చెల్లించాలి. రుణాల చెల్లింపునకు సంబంధించి సెక్యూరిటీగా దిగువ పేర్కొన్న ఆస్తులను పిసిహెచ్ఎఫ్ఎల్ వద్ద సదరు రుణగ్రహీతలు తనఖా పెట్టడం జరిగింది.

రుణగ్రహీత(లు)/ హామీదారుడు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం,ఎన్‌పిఏ తేదీ	సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి)
(LC No. 00700003941 హైదరాబాద్ (బ్రాంచ్), వెంకటేశ్వర్‌రావు (రుణగ్రహీత), శ్రీహరిరావు పాతకోటి (సహ-రుణగ్రహీత 1)	17-08-2024/ రూ.153241/- (రూ.ఒక లక్షా, యాభై మూడు వేల, రెండు వందల నలభై ఒకటి మాత్రమే), ఎన్‌పిఏ (09-08-2024)	ఇ. నెం. 2-2-1125/24/ఎ, నర్సింహా బస్తి, న్యూనల్లకుంట, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500044.

పైన పేర్కొన్నట్లు PCHFLకు సదరు రుణగ్రహీతలు బకాయిలను చెల్లించుటలో విఫలం చెందితే, ఖర్చులు మరియు తదనంతరం పర్యవ పరిణామాలకు సదరు రుణగ్రహీతల యొక్క పూర్తి రిస్క్‌పైన చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులపై PCHFL చే అవసరమైన చర్యలు తీసుకోబడును. PCHFL వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన చెప్పబడిన ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపంలో బదిలీ చేయుట నుండి చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టంలోని నియమాలు లేదా అందులోని రూల్స్‌లోని ఏదేని ఉల్లంఘన లేదా ఉల్లంఘించే ఎవరైనా వ్యక్తి, చట్టం క్రింద పేర్కొన్నట్లుగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

తేది: 13.09.2024,
ప్రదేశం : హైదరాబాద్- ఆంధ్రప్రదేశ్.
సం/- (అధీకృత అధికారి)
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ **IDFC FIRST Bank**
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) | CIN :L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

... యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ & నిబంధనలు పాటించుటలో ఇర్రెగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కి వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదీల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ- రుణగ్రహీతలపేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1	97094767	ఆస్తి పై రుణం	1) బందెల వెంకటమ్మ 2. బందెల నర్సయ్య	24.08.2024	INR 5,66,564.84/-
ఆస్తి చిరునామా: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.7-93, విస్తీర్ణం 146 చ.గ. అర్వపల్లి గ్రామం పంచాయతీ పరిధి, జాజిరెడ్డిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా ,తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: తూర్పు:12 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర:గద్దం ఐక్కయ్య యొక్క నివాసం, ఉత్తరం:10అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: బందెల లచ్చమ్మ నివాసం.					
2	119791098	ఆస్తి పై రుణం	1) బూర లలిత 2. బూర చంద్రకళ	24.08.2024	INR 7,90,967.30/-
ఆస్తి చిరునామా: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.9-1404/4 (పాత), 18-9-140/4/ఎ/1 (కొత్త), సర్వే నెం.1906, విస్తీర్ణం 197చ.గ. సుభాష్ నగర్, శ్రీరామ్ నగర్, పాత బిపి, ప్రశాంత్ నగర్, సిద్ధిపేట మున్సిపాలిటీ, సిద్ధిపేట జిల్లా, ఆంధ్రప్రదేశ్-502103. హద్దులు: వాస్తవిక హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: భూమయ్య నివాసం, ఉత్తరం:వాటర్ ట్యాంక్, దక్షిణం: బాలక్ష్మి యొక్క నివాసం. కన్వేయన్స్ డాక్యుమెంట్ డోర్ నెం.5946 ఆఫ్ 2018యొక్క రిజిస్టర్ డీడ్ ప్రకారం హద్దులు, ఎస్ఆర్ఓ సిద్ధిపేట్, 317చ.గ.: తూర్పు: రోడ్డు, పడమర: భూమయ్య నివాసం, ఉత్తరం: వాటర్ ట్యాంక్, దక్షిణం: రమేష్ నివాసం.					

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥న వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. విఫలం చెందినచో, క్రింది సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) వారికి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరు సెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు.

తేది:13-09-2024
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

Prathibha Biotech Private Limited
#5-36/249, Plot No.148, 1st Floor, Mythri Nagar, Kukatpally, Hyderabad - 72. Telangana State. Phone: 040 2372 0329. Email: prathibha_biotech@yahoo.co.in

NOTIFICATION

In Pursuance to the order no-S O 2900(E) dated 24-10-2015 and its amendment dated 30-12-2017 issued by Department of Agriculture and Co-operation and Farmers Welfare, Ministry of Agriculture, Govt of India -M/s Prathibha Biotech Pvt. Ltd. here by notifies that it intends to introduce new 100% water soluble NPK fertilizers & suspension fertilizers as per specifications given below:

1. NPK 23-15-6 (TERA)
2. NPK 6-5-32 (LAURA)
3. NPK 15-22-10 (FLORA)
4) NPK 15-10-25 (BRAVO)
5) NPK 6-0-18 (KARPOS)

In above 100% water soluble fertilizers the detailed specifications are NPK 23-15-6(+2%Mg+5%S+1%Zn+1%Mn+1%Fe(W/W%)) NPK 6-5-32 (+8%S+2%B+3%MgO+1%Cu (W/W%) NPK 15-22-10 (+6%S+2%B+1% Cu (W/W%) NPK 15-10-25 (Total Nitrogen N-15%, Total Phosphorus P-10%, Total Potassium K-25%) NPK 6-0-18 (+Ca5%+Mg2%+B 0.8%).

We assure that all procedures as laid out in the notification shall be followed and adhered to:

Thanking You,
Yours Truly,
For Prathibha Biotech Pvt. Ltd.
Managing Director

GOWRA LEASING & FINANCE LIMITED
Regd Office:501, 5th Floor, Gowra Grand, Behind Gowra Plaza, #1-8-384 & 385, S.P.Road, Begumpet, Secunderabad - 500003.
CIN : L65910TG1993PLC015349

ప్రకటన

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు ఈక్విటీ షేర్ల బదిలీయింపు

ఇందుమూలంగా సభ్యులందరికీ తెలియచేయునది ఏమనగా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ మరియు రిఫండ్) రూల్స్, 2016 (ద రూల్స్), కంపెనీల వాటాలు, సంబంధిత డివిడెండ్ చెల్లింపులు పొందనట్లయితే లేదా ఏడు లేదా అంతకంటే ఎక్కువ కాలం నుంచి క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్లను భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్(ఐఈపిఎఫ్) సంస్థకు కంపెనీ ట్రాన్స్‌ఫర్ చేయనుందని తెలియజేయనైనది.

2015-16 సంవత్సరం నాటికి క్లెయిమ్ చేసుకోనటువంటి లేదా చెల్లింపు జరగని డివిడెండ్లను ఐఈపిఎఫ్ సంస్థకు చట్టబద్ధమైన సమయంలో కంపెనీ బదిలీ చేసింది మరియు 2016-17 సంవత్సరం నుంచి చెల్లింపులు జరగనటువంటి డివిడెండ్లు ప్రస్తుతం కంపెనీ వద్ద అందుబాటులో ఉన్నాయి. 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించి క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్ మరియు వాటాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.gowraleasing.com వద్ద అందుబాటులో ఉన్నవి. సంబంధిత వాటాదారులంతా 2016-17కు సంబంధించి క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్‌ను క్లెయిమ్ చేసుకునేందుకు కంపెనీ యొక్క సంబంధిత ఫార్మాట్ http://www.gowraleasing.com/dividend.php వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నది. సభ్యులంతా వారి యొక్క వివరాలను తెలియజేస్తూ కంపెనీ యొక్క రిజిస్టర్ కార్యాలయానికి లేదా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ : మెసర్స్ కెఫిన్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ యూనిట్ : గౌర లీజింగ్ అండ్ ఫైనాన్స్ లిమిటెడ్ , సెలీనియమ్ టవర్-బి, ప్లాట్ నెం.31-32, గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032. ఇమెయిల్: einward.ris@kfintech.com చిరునామాకు 10,నవంబర్,2024లోపు అభ్యర్థన పత్రాన్ని పంపి పొందవచ్చును. ఒకవేళ 10,నవంబర్,2024 లోపు సరైన డివిడెండ్ క్లెయిమ్‌లు చేరకపోయినట్లయితే కంపెనీ తమ వద్ద అందుబాటులో ఉన్న డివిడెండ్లను నిబంధనలకు అనుగుణంగా ఐఈపిఎఫ్‌కు బదిలీ చేయనుందని తెలియజేయనైనది. ఒకవేళ వాటాలను మరియు చెల్లించని/ చెల్లింపు జరగని డివిడెండ్లను ఐఈపిఎఫ్‌కు కంపెనీ బదిలీ చేసిన తర్వాత వాటాదారులు డివిడెండ్లను ఐఈపిఎఫ్ అథారిటీ నుంచి మాత్రమే తమ డివిడెండ్లను నిర్దిష్ట నియమాలకు అనుగుణంగా పొందాల్సి ఉంటుంది. ఈ అంశానికి సంబంధించి కంపెనీ వద్ద రిజిస్టర్ అయిన చిరునామాలకు సంబంధిత సభ్యులకు వేర్వేరుగా ఉత్తరాలను పంపడం జరిగిందని తెలియజేయనైనది.

for GOWRA LEASING & FINANCE LIMITED.
సం/-
(గౌర శ్రీనివాస్)
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00286986)
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 12-09-2024

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (Can Fin Homes Ltd)
బ్రాంచి ఆఫీస్: 1-7-96/2, 1వ అంతస్తు, మహేష్ నగర్, ఇసిఐఎల్ పోస్ట్, ఎ.ఎస్.రావు నగర్, హైదరాబాద్-500062, టి.ఎస్.
Tel No: 7625079248, Email:asraonagar@canfinhomes.com
అనుబంధం-4-ఎ (రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనలను చూడుము)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎ.ఎస్.రావు నగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనం చేసుకొని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతలైన శ్రీ గుమ్మడవెల్లి మధు తండ్రి శ్రీ గుమ్మడవెల్లి సాలయ్య (దరఖాస్తుదారు), శ్రీమతి గుమ్మడవెల్లి పుష్పలత భర్త శ్రీ గుమ్మడవెల్లి మధు (సహ-దరఖాస్తుదారు) నుండి తేది: 17-10-2024 నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని రూ.27,72,654/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల డెబ్బై రెండు వేల ఆరు వందల యాభై నాలుగు మాత్రమే) వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన తేది: 12-09-2024న అమ్ముటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క రిజర్వు ధర రూ.26,00,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షలు మాత్రమే) మరియు ధరావతు సొమ్ము రూ.2,60,000/- (రూపాయలు రెండు లక్షల అరవై వేలు మాత్రమే)గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరణ:
తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, కుత్బుల్లాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, పట్ట పుస్తు సర్వే నెం. 126 భాగంలో 77 చ.గ.లు లేదా 64.37 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 11లో నిర్మాణం పూర్తి అయిన గృహం యావదాస్తి, మరియు సరిహద్దులు: భూమి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: 10' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి.

తాకట్టు రుణభారాలు: లేవు

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx) వద్ద లభించును. https://sarfaesi.auctiontiger.net లింకును రెఫర్ చేయండి.

తేది: 12-09-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Bank of India BOI *Relationship beyond Banking*
దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్: 16-11-740/7, నిఖిల్ హాస్పిటల్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060.
Ph: 040-24060384/24151557/9603661666

గోల్డ్ లోన్ రుణగ్రహీతకు జ్ఞప్తికి తెచ్చేందుకు ప్రకటన

Ref. No.: BOI/DSNR/GOLD/24-25/003 Date: 02-09-2024

టు,
శ్రీమతి రెడ్డి శిరీష, ఇంటి నెం.1-4-8/6/130, సత్య నగర్ కాలనీ, కొత్తపేట్, హైదరాబాద్-35.
డియర్ సర్/మేడమ్,

విషయం: తమరి యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.864377610000640. మంజూరైన మొత్తం:రూ.85,000/- ప్రస్తుత బకాయి ఉన్న మొత్తం: రూ.88,872/- + వడ్డీ ప్రకారం

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా మా యొక్క బ్రాంచ్ ద్వారా తేది:21-04-2023న స్థూల బరువు 25.50 గ్రాముల బంగారు ఆభరణాలు/జ్యూయెల్లరీ/కాయిన్స్ తాకట్టుగా పెట్టి రూ.80,000/- (రూపాయలు ఎనభై వేలు మాత్రమే) రుణం పొందారు. పైన పేర్కొన్న రుణ ఖాతా నెంబర్‌కు సంబంధించి బ్యాంక్ వారికి తమరు రూ.88,872/- +వడ్డీతో పాటుగా కలుపుకొని తిరిగి చెల్లించాల్సి ఉన్నది. ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా మీరు బకాయి ఉన్న మొత్తాన్ని తేది:16-09-2024 లోపు తిరిగి చెల్లించి పైన పేర్కొన్న మావద్ద తాకట్టుపెట్టిన జ్యూయెల్లరీ/బంగారు ఆభరణాలు/కాయిన్స్ విడిపించుకోవాల్సిందిగా కోరడమైనది లేదా ఒకవేళ బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే బ్యాంక్ వారు బకాయిలను రాబట్టుకునేందుకు అనగా వ్యయాలు, కాస్ట్స్‌తో కలుపుకొని వసూలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టగలరని తెలియజేయనైనది. బంగారు ఆభరణాలు/జ్యూయెల్లరీ/కాయిన్స్ యొక్క విక్రయం బ్యాంక్ వారి ద్వారా ఇకపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తేది:17-09-2024న లేదా మరేఇతర సౌకర్యవంతమైన తేదీలో నిర్వహించబడును.

తేది:02-09-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- బ్రాంచ్ మేనేజర్

KVB Karur Vysya Bank *Smart way to bank*
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
హైదరాబాద్-ఎస్ఆర్ నగర్ బ్రాంచ్ : 10/ఎ ఎంజజిహెచ్, గ్రౌండ్ ఫ్లోర్, జాస్తి టవర్స్, సంజీవరెడ్డి, హైదరాబాద్,తెలంగాణ-500038.
Email:srnagar@kvbmail.com, Ph: 040-29557907, 29557908 & 29557909

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద జారీచేయబడినది

ఏదైతే, క్రింది సంతకందారు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్-ఎస్ఆర్ నగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.12,12,495.81పై (రూపాయలు పన్నెండు లక్షల, పన్నెండు వేల, నాలుగు వందల తొంభై ఐదు మరియు ఎనభై ఒక్క పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతల అకౌంట్లకు : ఎ.రుణగ్రహీతలు : 1) శ్రీ.దండుగుల రాజు, తండ్రి : శ్రీ.డి.శివయ్య, ఇ.నెం. 13-6-839/1/బి/65, బంజావడి, కార్వాన్, హైదరాబాద్, తెలంగాణ-500067 (రుణగ్రహీత), 2) శ్రీ.రాజు శివరాత్రి, తండ్రి : శివరాత్రి కొమురయ్య, ఇ.నెం. 1-144/1ఎ, ఖిల్లాషాపూర్, వరంగల్-506244 (సహ -రుణగ్రహీత) లను కోరుతూ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని తేది: 11.06.2024న డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత మరియు తనఖాపెట్టినవారు బకాయి ఉన్న మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత & తాకట్టుదారు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడునది ఏమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని 09.09.2024 తేదీన స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత & తనఖాపెట్టినవారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, ఎస్ఆర్ నగర్ బ్రాంచ్ వారికి 05.09.2024 నాటికి బకాయి ఉన్న రూ. 12,06,475.81 పైసలు (రూపాయలు పన్నెండు లక్షల, ఆరు వేల, నాలుగు వందల డెబ్బై ఐదు మరియు ఎనభై ఒక్క పైసలు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీతోపాటు ఖర్చులు, చార్జీలు, వగైరాలతో చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క నియమాల క్రింద రుణగ్రహీత యొక్క శ్రద్ధను కోరుతున్నాం.

షెడ్యూల్ ఆస్తి యొక్క వివరణ

షెడ్యూల్ -ఎ :-(రుణగ్రహీత శ్రీ.దండుగుల రాజు యొక్క తాకట్టు ఆస్తుల వివరాలు) :- మున్సిపల్ నెం. 13-6-839/1/బి/65/ఎ కలిగియున్న మొత్తం భూమి మరియు రెసిడెన్షియల్ భవనం, విస్తీర్ణం : 50 చ.గజాలు(మొత్తం 100 చ.గజాల నుండి), బంజావాడి కార్వాన్ వద్ద ఉన్నది, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా:- వ్యాల్యేషన్ ప్రకారం : ఉత్తరం : ఇంటి నెం. 13-6-839/1/బి/65/ఎ యొక్క పోర్షన్ & రోడ్, దక్షిణం: ఇంటి నెం. 13-6-839/1/బి/68, తూర్పు: 13-6-839/3, పడమర: నిర్మాణంలో ఉన్న ఇల్లు, డాక్యుమెంట్ ప్రకారం : ఉత్తరం : ఇంటి యొక్క పోర్షన్ & రోడ్, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: పొరుగువారి ఇల్లు

ప్రదేశం : హైదరాబాద్,
తేది : 09-09-2024
సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్.

తెలంగాణ ప్రభుత్వము
మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం: వికారాబాద్
వికారాబాద్ జిల్లా

ఎన్ఐటి నెం.ఎంసివి/1123/2024 తేది:12-09-2024

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

... (website: tender.telangana.gov.in) వెబ్‌సైట్ ద్వారా ఆహ్వానిస్తున్నారు. టెండర్ యొక్క షెడ్యూల్: 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభం తేది: 16-09-2024, ఉ.గం.11-00 2. బిడ్ సమర్పణ ముగింపు తేది: 30-09-2024, సా.గం.4-00 3. బిడ్ ప్రారంభం తేది: 30-09-2024, సా.గం.4-01 4. మొత్తం పనుల సంఖ్య : 01 పని 5. మొత్తం: రూ.70.00 లక్షలు పూర్తి వివరాల కోసం దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ యొక్క వెబ్‌సైట్ (website: tender.telangana.gov.in) వద్ద సంప్రదించగలరు.

DIPR. R.O.No. 4107-PP/CL/ADVT/1/2024-25, Dt. 12-09-2024
సం/-కమిషనర్,
వికారాబాద్ మున్సిపాలిటీ

M.B.A./M.C.A. & B.Arch. ADMISSION NOTIFICATION

Applications on the prescribed form of the colleges are invited from the eligible Muslim Minority Candidates for filling up 30% of seats under Management Quota "B" Category into B-Arch./ M.B.A. & M.C.A. Courses for the academic year 2024-2025 in the following self financing Muslim Minority Educational Institutions Established by the Dar-Us-Salam Educational Trust, Hyderabad. The Admissions shall be as per Telangana Government. G.Os in force and amendments (if any) & TG.C.H.E. guidelines and the JNA & FAU University rules for the academic year 2024-2025 in the following courses.

1) Deccan School of Planning & Architecture: (B-Arch.)
"B" Category Management Quota 30% (12) seats, The N.R.I. seat not exceeding 5% of the sanctioned intake with in "B" Category Management quota seats. Tuition fee as per G.O. & AFRC & JNA & FAU fee Rs:-76,500/-
www.deccanschoolofplanningandarchitecture.com
2) Deccan College of Engineering & Technology: (M.C.A.)
"B" Category Management Quota 30% (18) seats.
Tuition fee as per G.O. & AFRC & O.U. special fees Rs. 50,500/
www.deccancollege.ac.in
3) Deccan School of Management: (M.B.A.).
M.B.A. "B" Category Management Quota 30% (54) seats. Tuition fee as per G.O. & AFRC & O.U. special fees Rs. 57,500/- www.deccan.ac.in
15% NRI seats are available within the 30% Management seats of the sanctioned intake for M.B.A & M.C.A. Courses.

Muslim Minority Candidates desirous of seeking admission in the above courses shall obtain and submit the filled in application form during working days between 13-09-2024 to 20-09-2024 along with all relevant Xerox copies of certificates on submission of two (2) separate D.Ds from any Nationalized Bank each amounting to Rs:- 500/- towards the cost of Application & Registration fees. D.Ds shall be Drawn in favor of Principals of Respective colleges. Venue: Admission Cell, situated in the premises of Deccan College of Engineering & Technology, Dar-us-Salam, Hyderabad. Timings 11:00 A.M. to 03:00 P.M. Candidates are advised to follow the Notice Board of the Admission Cell, for further information from time to time...

Date: 12-09-2024 PRINCIPALS

AUROBINDO PHARMA LIMITED
(CIN - L24239TG1986PLC015190)
Regd. Office: Plot No.2, Maithrivihar, Ameerpet, Hyderabad – 500 038. Telangana, India Tel. No. +91 40 2373 6370, Fax No. +91 40 2374 1080
Corp. Office: Galaxy, Floors: 22-24, Plot No.1, Survey No.83/1, Hyderabad Knowledge City, Raidurg Panmaktha, Hyderabad – 500 032, Telangana, India.
Tel No. +91 40 66725000 / 66721200, Fax No. +91 40 67074044
E-mail: info@aurobindo.com; Website: www.aurobindo.com

ప్రకటన
(కంపెనీ యొక్క వాటాదారులు శ్రద్ధ వహించుట కొరకు)
ఇన్వెస్టర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు కంపెనీ యొక్క ఈక్విటీ వాటాల బదిలీ

ఇన్వెస్టర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రిఫండ్) రూల్స్, 2016 ("ది రూల్స్")తో చదువబడే కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 124 (6) యొక్క నియమాలను అనుసరించి, ఇన్వెస్టర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపిఎఫ్) అథారిటీకి వరుసగా ఏడు సంవత్సరాలు కాలవ్యవధికి చెల్లించకుండా లేదా క్లెయిం చేయకుండా మిగిలివున్న డివిడెండ్‌కు సంబంధించి కంపెనీ యొక్క ఈక్విటీ వాటాలను బదిలీచేయాల్సిన అవసరం ఉంది.

సంవత్సరం 2017-18లో కంపెనీచే ప్రకటించబడిన మధ్యంతర డివిడెండ్ నుండి వరుసగా ఏడు సంవత్సరాల కొరకు వారి డివిడెండ్స్‌ను ఎన్‌క్యాష్‌చేయని వారు మరియు ఐఈపిఎఫ్ ఖాతాకు బదిలీ చేయఅవసరం ఉన్న వాటాలుగల సదరు వాటాదారుల జాబితా, కంపెనీ యొక్క వెబ్‌సైట్: www. aurobindo.com పై డిస్‌ప్లే అగును.

సదరు రూల్స్ ప్రకారం 6,డిసెంబర్,2024 నాటికి వారి క్లెయించేయని డివిడెండ్‌ను క్లెయిం చేయుటకు అవసరమైన పత్రాలు దాఖలుచేయుట మరియు తగిన చర్యను చేపట్టుకు ఐఈపిఎఫ్ ఖాతాకు బదిలీచేయాల్సిన వాటాలుగల సంబంధిత వాటాదారులకు కంపెనీ వ్యక్తిగతంగా సమాచారాన్ని పంపించింది. సంబంధిత వాటాదారుల నుండి చెల్లుబాటగు క్లెయిం స్వీకరించని విషయంలో, తదుపరి ఎలాంటి నోటీసు లేకుండా ఐఈపిఎఫ్ ఖాతాకు సదరు వాటాల బదిలీకి కంపెనీ ముందుకుసాగును. సదరు వాటాలపై వచ్చే డివిడెండ్స్‌తోసహా అన్ని భవిష్యత్ ప్రయోజనాలు కూడా ఐఈపిఎఫ్‌కు బదిలీ చేయబడతాయి.

సదరు రూల్స్‌ను అనుసరించి ఐఈపిఎఫ్‌కు బదిలీచేయబడిన వాటాలు మరియు క్లెయించేయని డివిడెండ్ మొత్తాలకు సంబంధించి కంపెనీకి వ్యతిరేకంగా ఏలాంటి క్లెయిం చేయరాదని దయచేసి గమనించగలరు. రూల్స్‌లో పేర్కొన్న తగిన విధానాన్ని అనుసరించడం ద్వారా ఐఈపిఎఫ్‌కు బదిలీచేయబడిన డివిడెండ్ మరియు వాటాలకు సంబంధించి వాటాదారులు క్లెయిం చేసుకోవచ్చు, అట్టి వివరాలు www.iepf.gov.in వద్ద అందుబాటులో ఉంటాయి.

పై విషయాలకు సంబంధించి ఏదేని సమాచారం/స్పష్టీకరణల కొరకు సంబంధిత వాటాదారులు, ig@aurobindo.com వద్ద కంపెనీకి వ్రాయపూర్వకంగా తెలియచేయవచ్చు లేదా సంప్రదించండి: కంపెనీస్ రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్-మెసర్స్ కెఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, సెలెనియం టవర్-బి, ప్లాట్‌నెం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500032, టోల్ ఫ్రీ నెం:1-800-309-4001, ఇ-మెయిల్ ఐడి: einward.ris@kfintech.com.

For Aurobindo Pharma Limited
సం/-
బి. ఆది రెడ్డి
కంపెనీ సెక్రటరీ
M.No:ACS13709
ప్రదేశం: హైదరాబాద్
తేది: 12 సెప్టెంబర్, 2024

ఫారం-సి
ప్రకటన
(10వ విసహాయింపు ఇవ్వబడిన చట్టంలోని సెక్షన్ 11 (క్రింద)
(రూల్ 6/12 చూడండి)
తెలంగాణ ప్రభుత్వం
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) వారి కార్యాలయం & కమీషనర్ జిహెచ్ఎంసి, హైదరాబాద్

గెజిట్ నెం.జిహెచ్ఎంసి-129 తేది: 04-09-2024
నెం.సి/201/2024 తేది: 03-09-2024

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, చందానగర్ గ్రామంలో ప్రజ ప్రయోజనార్థం అనగా నార్నె రోడ్ నుండి ఎన్‌హెచ్-65 (జిపిఎం మాల్) వయా ఆర్‌టిసి కాలనీ రోడ్ వరకు చందానగర్ వద్ద ప్రతిపాదిత ఆర్‌ఓబి నుండి ప్రతిపాదిత 18.00మీ & 24.00 మీ.ల విస్తరణ రోడ్డు క్రింద ప్రభావితమైన మొత్తం 326.34 చ.గ.ల విస్తీర్ణపు స్థలం అవసరమై ఉందని తెలంగాణ ప్రభుత్వం/ స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) & కమీషన్, జిహెచ్ఎంసి హైదరాబాద్ వారు భావిస్తున్నారు.

అందువలన, పైన తెలిపిన సదరు ప్రాజెక్టు కోసం సంబంధిత రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, చందానగర్ గ్రామంలో కొంచెం ఎక్కువ లేదా తక్కువగల 326.34చ.గ.ల విస్తీర్ణపు ప్రామాణిక కొలతలుగల భూమి అవసరమై ఉందని ప్రకటించడమైనది. సేకరణ కోసం ప్రతిపాదించిన భూమి సవివరమైన వివరణ దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	ప్లాట్ నెం.	బ్లాక్ రకం	భూమి రకం	విస్తీర్ణం చ.గలో	ఆసక్తిగల వ్యక్తి పేరు& చిరునామా	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు రకం	చెట్లు సంఖ్య	నిర్మాణాలు రకం	నిర్మాణాలు ప్లింత్ ఏరియా చ.గలో
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	7	-	-	83.25	క్రిష్ణ కుమారి	స్కెచ్ ప్రకారం				-	-	-	-
2	8	-	-	83.25	కొత్త సదానంద్ రావు					-	-	-	-
3	2	-	-	66.59	శ్రీ ఏ.ఆదినారాయణ					-	-	-	-
4	47	-	-	93.25	శ్రీ మన్నె వెంకట రమణ					-	-	-	-
	మొత్తం			326.34									

భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు పరిహారాన్ని పొందేహక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టంనెం.21ఆఫ్ 2017) ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు సముచితమైన పరిహారాన్ని పొందేహక్కు చట్టం 2013లోని సెక్షన్-11 (1) (కేంద్ర చట్టం నెం.30/2013) నిబంధనల ప్రకారం సంబంధితులందరికి తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీచేయబడినది.

ఈ భూమి ప్లాన్‌ను స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), మరియు కమీషనర్ జిహెచ్ఎంసి, హైదరాబాద్ వారి కార్యాలయంలో ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళల్లో తనిఖీ చేసుకోవచ్చును. సదరు చట్టంలోని సెక్షన్ 12లో ఏర్పాటుచేసిన మరియు నిర్దేశించిన విధంగా తగువిధంగా వారి పని నిర్వహించేందుకు భూమిలోకి ప్రవేశించి, సర్వేచేసి, ఏదేని భూమి స్థాయిలను తీసుకొనుటకు సబ్‌సాయిల్ త్రవ్వటకు లేదా బోర్‌చేయుటకు మరియు అవసరమైన అన్నిఇతర చర్యలు చేపట్టుటకు అధీకృత అధికారికి అనగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూ సేకరణ, జిహెచ్ఎంసి, హైదరాబాద్ వారికి మరియు వారి సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం/ స్పెషల్ కలెక్టర్-కమ్-అప్రాప్రియేట్ గవర్నమెంట్ వారు అధికారం ఇచ్చారు.

చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), మరియు కమీషనర్ జిహెచ్ఎంసి, హైదరాబాద్ వారి ముందస్తు ఆమోదం లేకుండా అట్టి ప్రకటన ప్రచురణ తేది నుండి ఏ వ్యక్తి భూమికి సంబంధించి ఎటువంటి వ్యవహారములు చేయరాదు లేదా వ్యవహారములకు కారణం కారాదు అనగా అమ్మకం/ కొనుగోలుమొ॥నవి చేయరాదు లేదాఅట్టి భూమిపై ఎటువంటి తాకట్టు రుణభారాలు కల్పించరాదు.

సేకరణకు అభ్యంతరాలు ఏవైనా ఉంటే మరియు నష్టపరిహారం కోసం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తిగల / ప్రభావితమైన వ్యక్తులందరి నుండి క్లెయింలు గలవారు చట్టంలోని సెక్షన్ 15 క్రింద పేర్కొన్న విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 (అరవై) రోజుల్లోగా అట్టి భూమిలో ప్రయోజనంగల వ్యక్తులు స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), మరియు కమీషనర్ జిహెచ్ఎంసి, హైదరాబాద్ / అధీకృత అధికారి వారి సమక్షంలో వాటిని దాఖలు చేయవచ్చును.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), (ఎఫ్ఏసి) జిహెచ్ఎంసి, హైదరాబాద్.
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) & కమీషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్.

DIPR Ro.No.246/LA-PP/Advt/Pub/2024-25



అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

శుక్రవారం 13-09-2024 | సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 255 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

అమర్‌రహే సీతారాం ఏచూరి

మీ మరణం వామపక్షాలకే కాదు.. యావత్ దేశానికే తీరని లోటు...

నీ ఆశయాలకు అంకితమవుతాం కామ్రేడ్..

కమ్యూనిస్టు యోధుడికి

సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ ఘన నివాళి

ఎంబీ భవన్‌లో ఏచూరి సంతాప సభ

సీతారాం చిత్రపటానికి పూలమాలేసి

నివాళులర్పించిన నేతలు

'నీ ఆశయాల సాధన కోసం కంకణబద్ధులవుతాం కామ్రేడ్, అదే మా ఆశయం, లక్ష్యం...' అంటూ సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి పార్టీ రాష్ట్ర కమిటీ ఘన నివాళులర్పించింది. ఆయన మరణం సీపీఐ(ఎం), వామపక్షాలకేకాదు, యావత్ దేశానికే తీరని లోటని సంతాపం వెలిబుచ్చింది. గొప్ప సైద్ధాంతిక నిబద్ధతగల నేత, మార్క్సిస్టు మేధావి, ఉత్తమ పార్లమెంటేరియన్, సామాజిక, ఆర్థిక, రాజకీయాంశాలపై అనర్గళంగా మాట్లాడిగలిగిన ఏచూరి కన్నుమూయటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. దేశం అత్యంత సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ఆయన మరణంతో పెద్ద దిక్కును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేసింది.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనారోగ్యంతో ఢిల్లీలో కన్నుమూసిన సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను గురువారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో నిర్వహించారు. ఆ పార్టీ సిటీ సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చెరుపల్లి సీతారాములు, జి.నాగయ్య, జూలకంటి రంగారెడ్డితోపాటు పలు ప్రజా సంఘాలకు చెందిన నేతలు, కార్యకర్తలు పాల్గొని ఏచూరికి ఘన నివాళులర్పించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి వీరయ్య, చెరుపల్లి, నాగయ్య, జూలకంటి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని వెలిబుచ్చుతూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ...ఏచూరి ఇక లేరన్న వార్తను జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నైలో పుట్టి, హైదరాబాద్‌లో పాఠశాల విద్యనభ్యసించి, ఢిల్లీ జేఎన్‌యూలో విద్యార్థి నేతగా ఎదిగిన ఆయన... ఎమర్జెన్సీ సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీనే ప్రత్యక్షంగా ఎదుర్కొన్నారని తెలిపారు. ఆ సమయంలో ఆయన జైలు జీవితం గడిపారని చెప్పారు. 1974లో ఎస్ఎఫ్ఐలో చేరిన ఏచూరి, 50 ఏండ్ల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు దశ, దిశా, నిర్దేశం చేశారని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తూ అండగా నిలిచారని గుర్తు చేశారు. అంతకుముందు విద్యుత్ పోరాటం, భూ పోరాటాల సందర్భంగా ఆయన విలువైన సూచనలు, సలహాలనిచ్చారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పోరాటం సందర్భంగా అండగా నిలబడ్డారని అన్నారు. ఏచూరి చూపిన బాటలో పయనించటం ద్వారా ఆయన ఆశయాల సాధనకు ప్రతినబూనాలని వీరయ్య ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

నాగయ్య మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా అందరూ అభిమానించే గొప్ప నేత సీతారాం ఏచూరి అని కొనియాడారు. పాలకుల విధానాలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ వాటిని పార్లమెంటు లోపలా,



బయటా తూర్పారబట్టిన నేత అని నివాళులర్పించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాశ్మీర్ జటిలమైన సమస్యల్లో చిక్కుకున్నప్పుడు వాటిని ఎదుర్కొని ఆ రాష్ట్రంలో అడుగుపెట్టిన ధీశాలి.. ఏచూరి అని తెలిపారు. చెరుపల్లి మాట్లాడుతూ... దేశ రాజకీయాల్లో ఏచూరి సుదీర్ఘకాలంపాటు కీలక, క్రియాశీలక పాత్రను పోషించారని గుర్తు చేశారు. తాను డీవైఎఫ్ఐలో ఉన్నప్పుడు ఆంధ్రా యూనివర్సిటీలో ఆయన చేసిన ప్రసంగం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని అన్నారు. కేంద్రకమిటీ సమావేశాలకు వెళ్లినప్పుడల్లా తెలుగువాడైన ఏచూరిని చూసి తమకు పెద్ద దిక్కు ఉందని అనుకునేవారమనీ, ఇప్పుడా అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఇండియా వేదికను ఏర్పాటు చేయటంలోను, దాన్ని నిలబెట్టటంలోను, ముందుకు నడిపించటంలోనూ ఆయన పాత్ర మరువలేనిదని చెప్పారు.

జూలకంటి మాట్లాడుతూ... ఏచూరితో తనకున్న బంధాన్ని, అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన త్వరలోనే కోలుకుని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అవుతారని భావించామని అన్నారు. కానీ అందుకు భిన్నంగా ఏచూరి మరణ వార్తను వినాల్సి రావటం కలచి వేసిందని వాపోయారు. పార్టీ కార్యకర్తలు, నాయకులను ఆప్యాయంగా, పేరు పెట్టి పిలిచే సీతారాం లేకపోవటం దిగ్భ్రాంతికరమని అన్నారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పుడు 'మా భుజాల మీద తుపాకీ పెట్టి కాల్చొద్దం'టూ ఆయన పార్లమెంటులో వ్యాఖ్యానించటం ద్వారా వాటిని ఎదుర్కొనేందుకు మార్గదర్శనం చేశారని వివరించారు. వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల మధ్య అనేక భిన్నాభిప్రాయాలున్నా వాటిని ఒప్పించి, మెప్పించి ఒకే వేదిక మీదికి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినప్పుడు అక్కడ పరిస్థితిని చక్కదిద్దేందుకు వీలుగా ఆ దేశ వామపక్షాల ఆహ్వానం మేరకు ఏచూరి అక్కడికి వెళ్లారని గుర్తు చేశారు. అంతటి కమ్యూనిస్టు మేధావి అయిన సీతారాం మరణం దేశానికి తీరని లోటని ఆయన నివాళులర్పించారు.

ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటు

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మరణం అభ్యుదయ, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. విద్యార్థి, యువజన, ఉపాధ్యాయ రంగాల ఉద్యమాలతో ఆయనకు విడదీయలేని అనుబంధ మని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యూటీఎఫ్, జాతీయ స్థాయిలో ఎస్టీఎఫ్ఐ నిర్వహించిన విద్యాసదస్సులు, మహాసభల్లో పాల్గొని స్ఫూర్తిదాయక ఉపన్యాసాలతో ఉపాధ్యాయులను ఎత్తేజపరిచారని వివరించారు. రాజ్యసభ సభ్యునిగా యూపీఏ-1 హయాం లో నేషనల్ కరికులమ్ ఫ్రేం వర్క్ రూపకల్పనలోనూ, విద్యాహక్కు చట్టం సాధనలోనూ క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. నూతన జాతీయ విద్యావిధానం-2020తో విద్యా కేంద్రీకరణ, వ్యాపారీకరణ, మతోన్మాద భావజాలం పెరిగి పేదలకు విద్య మరింత దూరమవుతుంది ప్రకటించారని గుర్తు చేశారు. పెన్షన్ ప్రయివేటీకరణలో భాగమే సీపీఎస్ అనీ, దాన్ని రద్దు చేసేదాకా పోరాడాలంటూ ఉద్యోగులకు పిలుపునిచ్చారని వివరించారు. పీఎఫ్ఆర్డీఏ బిల్లును పార్లమెంటులో ఆమోదం పొందకుండా పదేండ్లపాటు అడ్డుకోవడంలో ఆయన ముందున్నారని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి మరణం పట్ల సంతాపం, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జమ్మూకాశ్మీర్ నుంచి ఎలక్టోరల్ బాండ్ల వరకు



ఏచూరి పోరాటాల దశాబ్దం

కోవిడ్ సమయంలో పేదలకు ఆహారధాన్యాల పంపిణీకి డిమాండ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

2019లో మోడీ ప్రభుత్వం మొత్తం జమ్మూ కాశ్మీర్‌ను జైలుగా మార్చినప్పుడు దేశంలో నిరసన స్వరం వినిపించిన తొలినేత సీతారాం ఏచూరి. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు ముహమ్మద్ యూసుఫ్ తరిగామికి వైద్యం నిరాకరణ, గృహనిర్బంధానికి వ్యతిరేకంగా ఏచూరి న్యాయ పోరాటానికి దిగారు. చివరగా, శ్రీనగర్‌లోని తన నివాసంలో తరిగామిని సందర్శించడానికి, నిపుణుల పరీక్ష కోసం ఢిల్లీకి తీసుకురావడానికి సుప్రీంకోర్టు ఏచూరిని అనుమతించింది. ఆ తరువాతే కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలకు జమ్మూకాశ్మీర్ పర్యటనకు మార్గం సుగమమైంది.అవినీతిని సంస్థాగతీకరిం చడానికి, చట్టబద్ధం చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్‌లకు వ్యతిరేకంగా రాజకీయ, న్యాయ పోరాటా నికి కూడా ఏచూరి నాయకత్వం వహించారు. ఈ పోరాటం విజయవంతమై ఎలక్టోరల్ బాండ్ల రద్దుకు దారితీసింది. అవినీతి ఏ స్థాయిలో ఉందో దేశం, ప్రజలు గ్రహించారు. ఈ విషయంలో సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసిన ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ(ఎం). ఎలక్టోరల్ బాండ్లను అంగీకరించబోమని సీపీఐ(ఎం) ప్రారంభంలోనే ప్రకటించింది.2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసిన నోట్ల రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, విద్య, సాంస్కృతిక రంగాల్లో కాషాయీకరణ, మైనారిటీలపై మూక దాడులకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయడంలో ఏచూరి కీలక పాత్ర పోషించారు.అధిక ధరకు కోవిడ్ వ్యాక్సిన్ కొనుగోలుకు వ్యతిరేకంగా కూడా ఏచూరి పోరాడారు. ఇలాంటి సమస్యలపై ఏర్పడిన ప్రతిపక్షాల ఐక్యతే క్రమంగా ఇండియా బ్లాక్‌గా ఎదిగింది. వామపక్షాలు లేవనెత్తిన కార్పొరేట్ వ్యతిరేక నినాదాలను చేపట్టి రైతులు చారిత్రాత్మక ఉద్యమం విజయవంతం కావడం ప్రతిపక్షాలకు స్ఫూర్తినిచ్చింది. గత పదేండ్లుగా బీజేపీ, ఆరెస్సెస్ మతోన్మాద విధానాలు, ఏకపక్ష పాలనపై పోరాటానికి సైతం ఆయన నాయకత్వం వహించారు. యవ్వనంలో చూపిన పోరాట పటిమను చివరి రోజుల వరకూ వదలలేదు. అనారోగ్య సమస్యలున్నా క్లిష్ట ప్రాంతాలను సందర్శించి ప్రజలకు భరోసా కల్పించారు.

పార్లమెంటరీ రాజనీతిజ్ఞుడికి ఆయనొక ఉదాహరణ

"కనీస ఉమ్మడి ప్రోగ్రామ్‌లో పేర్కొన్న అంశాలను అమలు చేయండి. ఎల్లప్పుడూ ప్రజా కనీస కార్యక్రమంలో భాగం అవ్వండి. అదొక్కటే సీపీఐ(ఎం) డిమాండ్" అని సీతారాం ఏచూరి 2005 ఆగస్టు 23న పార్లమెంట్‌లో తన తొలి ప్రసంగంలో మొదటి యూపీఏ ప్రభుత్వానికి సీపీఐ(ఎం) మద్దతునిస్తూ స్పష్టంగా చెప్పారు. బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సీతారాం ఏచూరి ముందు రోజు ప్రమాణ స్వీకారం చేశారు. తన పార్లమెంటరీ జీవితంలో రెండో రోజు, 10వ పంచవర్ష ప్రణాళిక మధ్యంతర సమీక్ష ఆధారంగా వ్యవసాయం, పేదరికం, నిరుద్యోగం సమస్యలపై రాజ్యసభలో ప్రత్యేక చర్చను ప్రారంభించి ఆయన తన తొలి ప్రసంగం చేశారు.ప్రభుత్వానికి మద్దతు ఇస్తూనే, వ్యవసాయ రంగంలో ఉత్పాదకత లేమి, నిరుద్యోగం, పేదరికం ఆధారంగా గణాంకాలను సమర్పించారు. వ్యవసాయ సబ్సిడీలకు కోత విధించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏచూరి మాటలతో కాంగ్రెస్ సీనియర్ నేత, పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణ స్వామి కలవరపడ్డారు. ప్రభుత్వంలో ఎందుకు చేరకూడదని నారాయణ స్వామి ప్రశ్నించడం సభలో నవ్వులు పూయించింది. ప్రభు త్వానికి మద్దతివ్వడంలో సీపీఐ(ఎం) ముందున్న ఏకైక ఎంపిక ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించడమే నని ఏచూరి వివరించారు.ఏచూరి రెండు పర్యాయాల రాజ్యసభ పదవీకాలం ఆగస్టు 2005 నుంచి ఆగస్టు 2017 వరకు ఉంది. ఆరేండ్ల సుదీర్ఘ ఎన్‌డీఏ పాలనకు స్వస్తి పలికి అధికారంలోకి వచ్చిన తొలి యూపీఏ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించిన యూపీఏ-లెఫ్ట్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు ఏచూరి పార్లమెంటుకు రావడంలో రాజకీయ కోణం కూడా ఉంది. పార్లమెంట్‌లో ఏచూరి మాట్లాడిన ప్రతి మాటను ప్రభుత్వం ఖండించింది. ఎంత బిజీగా ఉన్నా ఏచూరి ప్రసంగం వినేందుకు ప్రధాని మన్మోహన్ సింగ్, ఇతర మంత్రులు వచ్చేవారు. మొదటి యూపీఏ ప్రభుత్వంలో జస్వంత్ సింగ్, రెండో యూపీఏ ప్రభుత్వంలో అరుణ్ జైట్లీ ప్రతిపక్ష నాయకులు. ఏచూరి మాటలు వినేందుకే వారు కూడా సభకు ఆలస్యం చేయకుండా వచ్చేవారు. నయా ఉదారవాద విధానాలకు అనుగుణంగా, అమెరికన్ సామ్రాజ్యవాదానికి మరింత లోబడి విదేశాంగవిధానం, సమాఖ్య వ్యతిరేక వైఖరి, క్రోనీ క్యాపిట లిజానికి అనుకూలమైన పరిపాలనా నిర్ణయాలు, పార్లమెంటు అధికారాలను బలహీనపరచడం వంటి అంశాలపై పార్లమెంటులో యూపీఏ ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఏచూరి వెనుకాడలేదు. రెండో యూపీఏ ప్రభుత్వం పూర్తిగా క్రోనీ క్యాపిటలిజంలో మునిగిపోయి, అవినీతిలో కూరుకుపోయినప్పుడు ఏచూరి అధికార పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. చర్చిలోనూ మత తత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. రాముడు పేరుతో సంఘ్ పరివార్ చేస్తున్న పోలరైజేషన్‌ను విమర్శిస్తూ తన ప్రసంగాల న్నింటిలోనూ ఏచూరి 'తన పేరు సీతారాం అని, సీత, రాముడు కలయికో అని గుర్తు చేశారు.దేశంలో విపరీతమైన దోపిడీ, అసమానతలను బహిర్గతం చేస్తూ ఏచూరి అనేక అద్భుతమైన ప్రసం గాలు చేశారు. 'షైనింగ్ ఇండియా, సఫరింగ్ ఇండియా' అనే వ్యక్తీకరణ కూడా ఏచూరి సొంతం. ఆ తరువాత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. అణు ఒప్పందంపై మొదటి యూపీఏతో వామపక్షాలు ఢీకొన్నప్పుడు, ఒప్పందంలోని ప్రతికూల అంశాలను పదేపదే సభ దృష్టికి తీసుకెళ్లారు. వామపక్షాలు అణు శక్తికి వ్యతిరేకం కాదంటూ విమర్శలన్నీ ముందుకొచ్చాయి. అప్పుడు ఇతర ఇంధన వనరులతో పోలిస్తే అణు విద్యుత్ చాలా ఖరీదైనదని సూచించారు. "అణు ఒప్పందం ద్వారా రెండు దశాబ్దాల కాలంలో అదనంగా 40,000 మెగావాట్ల విద్యుత్‌ను కనుగొనడమే లక్ష్యమని ప్రభుత్వ వాదన. కానీ అణువిద్యుత్ ద్వారా 40,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు రూ.మూడు లక్షల కోట్లు అని ఏచూరి ఎత్తిచూపారు. 1980 నుంచి యునైటెడ్ స్టేట్స్ అణుశక్తి నుంచి ఒక్క మెగావాట్ కూడా ఉత్పత్తి చేయలేదు. దాని అణు రియాక్టర్ కంపెనీలకు లాభాలు ఆర్జించడమే లక్ష్యం. భారతదేశం అమెరికాకు పూర్తి సామంత రాజ్యంగా మారుతోంది. వివిధ దశల్లో అణు ఒప్పందానికి వ్యతిరేకంగా తన ప్రసంగా లలో ఏచూరి ఎత్తి చూపారు. అణు ఒప్పందంపై సంతకాలు చేసి 15 ఏండ్లు పూర్తయ్యాయి. భారతదేశ అణు విద్యుత్ ఉత్పత్తి ఇప్పటికీ 7,000 మెగావాట్లకు చేరుకోలేదు. దశాబ్దంన్నర గడిచినా అణు ఒప్పందం వల్ల దేశానికి ఎలాంటి ప్రయోజనం కలగలేదన్న వాస్తవం పార్లమెంటులో ఏచూరి చేసిన హెచ్చరికల్లో ఎంతవరకు నిజముందో తేలిపోయింది.

నిస్సహాయుల ఆశాదీపం : ఎం.వై.తరిగామి

నా దీర్ఘకాల సహచరుడు ఏచూరి మృతి నాకు తీవ్రమైన ఆవేదన కలిగిస్తోంది. ఆయన ఆకస్మిక మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమానికి తీరని లోటు. నిస్సహాయుల ఆశాదీపం. 370వ అధికర ణను రద్దు చేసిన తర్వాత కాశ్మీర్‌లో పర్యటించిన తొలి రాజకీయ నేత. ఇటీవల ఢిల్లీలో కలుసుకున్నప్పుడు కూడా కాశ్మీర్ ప్రజల గురించి తీవ్రంగా ఆందోళన చెందారు. ఆయన మృతి శూన్యాన్ని మిగిల్చింది. రెడ్ శాల్యూట్ కామ్రేడ్.

కోవిడ్‌లో పేదల కోసం

దేశంలోని మెజారిటీ ప్రజలు ఆకలితో అలమటిస్తున్న కోవిడ్ సమయంలో ఉచిత ఆహారధాన్యాల పంపిణీ డిమాండ్‌ను ముందుకు తెచ్చింది సీపీఐ(ఎం). ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఈ డిమాండ్‌ను లేవనెత్తుతూ ఏచూరి ఆన్‌లైన్‌లో వరుస విలేకరుల సమావేశాలు, కరోనా ప్రొటోకాల్ పరిధిలో విస్తృత ఆందోళనలు నిర్వహించారు. ఆ సమయంలో రాజకీయ నేతల ఆన్‌లైన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లకు ఏచూరే నాంది పలికారు. సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం ఏకేజీ భవన్ ఉన్న గోల్ మార్కెట్ వద్ద సీపీఐ(ఎం) నాయకులు నిరసన తెలిపారు. ఆ సమయంలో ఎక్కడికక్కడ నిరసనలు నిర్వహించేందుకు అనుమతి లేదు. ఈ డిమాండ్‌ను మొదట్లో సీపీఐ(ఎం), ఇతర వామపక్షాలు, తరువాత మొత్తం ప్రతిపక్షాలు లేవనెత్తాయి. ఆందోళనల ఫలితంగానే ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ పథకాన్ని ప్రధాని ప్రకటించారు.

పార్లమెంటరీ ప్రయాణంలో 975 ప్రసంగాలు

ఏచూరి తన 12 ఏండ్ల సుదీర్ఘ పార్లమెంటరీ ప్రయాణంలో సభలో 1,689 సార్లు మాట్లాడారు. 975 ప్రసంగాలు చేశారు. ప్రతి ప్రసంగం రాజకీయ నేతలకు, ఇతరులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. అందులో చాలా భాగం చరిత్రలో నిలిచిపోయింది. బీజేపీ, కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తూ వ్యక్తిగతంగా ఎవరినీ నొప్పించలేదు. పార్లమెంటులో రాజనీతిజ్ఞుడు ఎలా జోక్యం చేసుకోవాలో సీతారాం ఏచూరి సరైన ఉదాహరణ.

అరుణసేనానికి విప్లవాంజలి

సంపాదకీయం

పేదలు, శ్రామిక జనుల కోసం, ఈ దేశంలో విప్లవం కోసం జీవిత పర్యంతం పరితపించిన గుండె ఆగిపోయింది. నిరంతరం విప్లవ చైతన్యాన్ని, రాజకీయ కర్తవ్యాన్ని బోధించిన గళం మూగబోయింది. అయిదు దశాబ్దాల ఆశయ గమనం ముగిసింది. అత్యంత సమర్థవంతంగా మూడు పర్యాయాలుగా సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు. 72 ఏండ్ల వయసుకే మన నుండి దూరమవడం అత్యంత బాధాకరం. ఈ వార్త సహచరులకు, పార్టీ శ్రేణులకు, అభిమానులకు తీవ్ర వేదన కలగచేస్తున్నది.

1974లో సీపీఐ(ఎం)లో చేరిన ఏచూరి తెలుగువాడు కావడం మనకీ

బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుతెచ్చుకున్న ఏచూరి విప్లవ రాజకీయాల అధ్యయనంలో, ఆచరణలో నిబద్ధత, ఆశయంపై అంకితభావం కలిగినవారు. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి నాయకుడిగా ఆనాటి ప్రధానమంత్రిని ప్రత్యక్షంగా నిలదీసిన తెగువ, జైలుకు పోవడానికి కూడా వెరవని ధైర్యం ఏచూరిది. చైతన్యంతో కూడిన చొరవ, చతురత, ఒప్పించి మెప్పించగల సామర్థ్యం ఆయన సొంతం. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని దేశ పరిస్థితులకు అన్వయించడంలో, అనేక సంక్లిష్టతలను అధిగమించడంలో ఆయన కనబరిచిన పరిణతి ఎంతో విలువైనది.

ఒకింత గర్వకారణమే. హైదరాబాద్, ఢిల్లీ నగరాలలో విద్యాభ్యాసం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చదువుతూ విద్యార్థి సంఘానికి మూడుసార్లు అధ్యక్షులుగా ఎన్నికైన నాయకుడు. విద్యార్థిగా అత్యంత ప్రతిభను కనపరిచారు. ఆ తరువాత పార్టీ కేంద్ర కమిటీకి, పొలిట్‌బ్యూరోకు అంచలంచెలుగా ఎదుగుతూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకున్న ఏచూరి విప్లవ రాజకీయాల అధ్యయనంలో, ఆచరణలో నిబద్ధత, ఆశయంపై అంకితభావం కలిగినవారు.



ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి నాయకుడిగా ఆనాటి ప్రధానమంత్రిని ప్రత్యక్షంగా నిలదీసిన తెగువ, జైలుకు పోవడానికి కూడా వెరవని ధైర్యం ఏచూరిది. చైతన్యంతో కూడిన చొరవ, చతురత, ఒప్పించి మెప్పించగల సామర్థ్యం ఆయన సొంతం. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని దేశ పరిస్థితులకు అన్వయించడంలో, అనేక సంక్లిష్టతలను అధిగమించడంలో ఆయన కనబరిచిన పరిణితి ఎంతో విలువైనది.

దేశంలో జరిగిన విద్యార్థి ఉద్యమాల్లో, కార్మిక, కర్షక ఉద్యమాల్లో, ఉద్యోగుల ఆందోళనల్లో, సరళీకృత ఆర్థిక ఉదారవాద విధానాలపై పోరాడటంలో, ప్రజాస్వామిక పోరాటాల్లో ముఖ్యంగా మతతత్వ వ్యతిరేక పోరాటంలో, దళిత, ఆదివాసీ హక్కుల రక్షణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన నాయకుడు ఏచూరి. యునైటెడ్ ఫ్రంట్, యూపీఏ ప్రభుత్వాల ఏర్పాటులో పార్టీ తరపున కీలకమైన పాత్రను పోషించారు. నేటి ఇండియా బ్లాక్ ఏర్పాటులో ఆయన కృషి చిన్నదేం కాదు. లౌకిక ప్రజాస్వామిక పార్టీలను ఏకం చేయటంలో అహరహం కృషిచేశారు. రాజ్యసభ సభ్యుడిగా అనేక విషయాలపట్ల లోతైన చర్చలు చేశారు. ముఖ్యంగా మతతత్వ విభజన రాజకీయాలను ఎండకడుతూ ఉదాహరణలతో భారతీయత అంటే ఏమిటో తెలియచేసిన తీరు సభ్యుల ప్రశంసలను అందుకుంది. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా కూడా గుర్తింపును పొందారు.

సీపీఐ(ఎం) జాతీయ నాయకుడిగా దేశదేశాల కమ్యూనిస్టులతో చర్చలు, స్నేహ సంబంధాలను నెలకొల్పడంలో ఏచూరి చేసిన కృషి మరువలేనిది. నేపాల్‌లో కమ్యూనిస్టు పార్టీల ఐక్యతతో అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న సందర్భంలో ఏచూరి సలహాలు, సూచనలు కీలక భూమిక పోషించాయి. ప్రపంచ రాజకీయాలు, సైద్ధాంతిక విషయాలు, ఆర్థిక విశ్లేషణ, తత్వశాస్త్రం మొదలైన అనేక విషయాలను లోతుగా అధ్యయనం చేస్తూ, విశ్లేషించే సామర్థ్యం ఉన్నవాడు కామ్రేడ్ ఏచూరి. రచయితగా ఎన్నో ముఖ్యమైన విషయాలపై రచనలు చేశారు. అనేక భాషలలో మాట్లాడే సామర్థ్యం ఆయనకున్నది. సహచరులపట్ల పార్టీ కార్యకర్తలపట్ల ఎంతో ప్రేమతో, స్నేహంతో వ్యవహరించే వారు. కార్యకర్తలు కూడా ఏచూరిగారంటే అమితంగా ఇష్టపడతారు. అందుకే ఆయన మరణానికి తీవ్ర కలత చెందుతున్నారు.

"వెన్నెలొచ్చి అడిగింది పల్లెను, ఎర్రజెండా బిడ్డ ఏడనీ..
వేకువొచ్చి చూసింది ప్రతి ఊరిలో, ఏడి ఏడా కానరాడేమని
నింగికెగసిన ఓ నేల తారా! నేలకొరిగిన వీరాధివీరా!
నిన్ను విడిచి మేముండేదెలా! నీ ఆశయాన్ని సాధిస్తమయా!"

అని పాడుకుంటున్నారు.

ఏచూరి లేకపోవడం సీపీఐ(ఎం)కు, వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు. ఆయన నడిచిన మార్గంలో అంతే నిబద్ధంగా ఆశయానికి అంకితమవటమే ఆయనకు మనం అర్పించే అసలైన నివాళి. కామ్రేడ్ ఏచూరి అమరుడు. అర్పిస్తున్నాం విప్లవ జోహార్లు!

వ్యవసాయ రంగం-నిజాం కాలం-నేడు



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

తెలంగాణ వ్యవసాయ పరిస్థితులను సమీక్షించినప్పుడు 1712 నుండి 1948 వరకు నిజాం పాలనలో జరిగిన భూ సంస్కరణలు జమిం దార్లకు, దేశ్‌ముఖ్‌లకు, భూస్వాములకు అనుకూలంగానూ, భూమిలేని పేదలకు, కౌలుదార్లకు అత్యంత దారుణంగానూ ఉండేది. 1908లో నిజాం మంత్రివర్గంలో సాలార్జంగ్ తెచ్చిన సంస్కరణల వల్ల భూమిపై హక్కులు జమిందార్లకు, దేశ్‌ముఖ్‌లకు ఏర్పడ్డాయి. వాస్తవ సాగుదార్లయిన కౌలుదార్లు, నిరుపేదలకు ఎలాంటి హక్కులు లేవు. భూ హక్కులు 1. రైత్వారీ (దివానీ) విధానం 2. జమిందారీ విధానం 3. నిజాం స్వంత భూములు (సర్ఫేఖాస్) గా ఏర్పర్చారు. నిజాం పరిపాలనలో ఐదుకోట్ల ఎకరాల సాగుభూమిని ఈ దిగువ విధంగా పంపిణీ చేశారు.

1. రైత్వారీ విధానం (దివానీ విధానం) : ఈ విధానం కింద రైతులకు 3కోట్ల ఎకరాల భూమికి పట్టాలిచ్చారు. ఎకరాకు తరాన్నిబట్టి అనగా భూసారాన్ని బట్టి ఎకరాకు రూ.1.50 నుండి రూ.2ల వరకు నిర్ణయించారు. ఈ శిస్తుకు అదనంగా 25శాతం లోకల్ ఫండ్ నిర్ణయించి వసూళ్లు చేశారు. శిస్తు వసూళు చేయడానికి గ్రామంలో పటేల్, పట్వారీ, మాలీ పటేల్ పదవులు కల్పించారు. వీరికి గ్రామంలో సేథ్ సిందీలు (సుంకరీ) నౌకర్లుగా నియమించారు. పటేల్, పట్వారీలపై గిర్దావరీ ప్రతి 8-10 గ్రామాలకు ఒకరిని నియమించారు. దాదాపు 300 గ్రామాలకు ఒక తహశీల్దారును, ప్రతి 5 తహశీల్‌లకు ఒక రెవెన్యూ డివిజన్ ఆఫీసరును, ప్రతి నాలుగు రెవెన్యూ డివిజన్లకు ఒక కలెక్టర్‌ను నియమించారు. వీరి పని రైతుల నుండి శిస్తులను వసూళ్లు చేయడం. వసూళ్ల సందర్భంగా రైతుల నుండి తిరుగుబాటు వస్తే అణచివేయడానికి పోలీసు వ్యవస్థను ఏర్పర్చారు. రెవెన్యూ అనగా ఆదాయం. ప్రభుత్వ ఆదాయం కోసం రెవెన్యూ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు వారికి రక్షణగా పోలీసు శాఖను ఏర్పాటు చేశారు. రైత్వారీ పద్ధతిలో కూడా ప్రతి గ్రామంలో 5-8 మంది వరకు భూస్వాములు ఉండేవారు. గ్రామంలోని 50శాతం భూమి వీరి చేతుల్లోనే ఉండేది. పటేల్, పట్వారీలు వీరి చెప్పుచేతల్లో ఉండటమో లేక మీ కుటుంబాల నుండే ఉండటమో జరిగింది. గ్రామంలోని మిగిలిన రైతులు భూస్వాముల భూములు సాగుచేసిన తర్వాత తమ భూములు సాగుచేసుకోవాలి. గ్రామాల్లో భూస్వాములు, పటేల్, పట్వారీలు చెప్పిందే వేదంగా అమలు జరిగింది.

2.జమిందారీ - దేశ్‌ముఖ్ విధానం : ఈ విధానం కింద 1.5కోట్ల ఎకరాలు కేటాయించారు. 20-30 గ్రామాలు ఒక జమిందారు లేదా దేశ్‌ముఖ్ ఆధీనంలో ఉంచి ఆ జమిందారీ ఏరియాలో గల భూమిపై హక్కులు కల్పించారు. ఆ భూములు సాగు చేసే కౌలుదార్లనుండి శిస్తు వసూళ్లు చేయడం దేశ్ ముఖ్‌ల పని. ప్రతి సం॥రం మార్చిలో "జమాబంధీ" (శిస్తు ఆడిట్) జరిపి మొత్తం శిస్తు వసూళ్ల లెక్కలు తేల్చేవారు.

3.సర్ఫేఖాస్ విధానం : నిజాం స్వంత భూములను సర్ఫేఖాస్ భూములంటారు. ఈ భూములు హైదరాబాద్ చుట్టూ గల "అత్రాఫ్ బల్దా"గా ఉన్న ప్రాంతంలోను మెదక్ జిల్లాలోను ఎక్కువగా ఉన్నాయి. 55లక్షల ఎకరాలు నిజాం హక్కు కింద ఉన్నాయి. వీటిని కౌలుచేసే వారు శిస్తులు చెల్లించాలి.

జమిందారీ, సర్ఫేఖాస్ భూములలో సాగుచేస్తున్న రైతులు మొదట భూస్వాముల లేదా నిజాం భూములు సాగుచేసిన తర్వాత తమ భూములు సాగుచేసుకోవాలి. అదును పోయిన తర్వాత సాగుచేయడం వల్ల పంటలు పండక శిస్తు చెల్లించలేకపోయేవారు. ఎకరాకు 1 లేదా 2 బస్తాల జొన్నలు మాత్రమే పండేవి. తరి భూములలో 6-7 బస్తా (75కిలోల బస్తా)లు మాత్రమే పండేవి. ఎకరం భూమిలో పండిన పంట అమ్మగా రూ.10ల లోపు ఆదాయం వచ్చేది. కరువులు ఎక్కువగా రావడంతో పంట భూములన్నీ బీళ్లుగా మారాయి. ఆహారం కోసం అడవిలోకి వెళ్లి కందలు తవ్వకొని వచ్చి ఉడకబెట్టుకొని తినేవారు. కొన్ని సందర్భాల్లో రాగడి బురదను పెరుగుతో కలుపుకొని తిని ఆకలిని తీర్చుకున్నారు. శిస్తులు చెల్లించలేక తమ భూ హక్కులకు రాజీనామాలు పెట్టి (ఖారజ్ ఖాతా) భూములు వదిలేశారు. శిస్తు వసూళ్ల సందర్భంగా రైతులపై తీవ్రహింస సాగింది. దుస్తులు లేకుండా ఎండలో పడుకోబెట్టడం, వీపుపై బండరాళ్లు పెట్టడం చేసేవారు. రైతుల నుండి "లెవీ గల్లా" పేరుతో మార్కెట్ ధరలోని 30శాతం ధరకు ధాన్యాన్ని బలవంతంగా తహశీల్దారులు సేకరించేవారు. నాడు రుణ సౌకర్యం లేకపోవడంతో అధిక వడ్డీలు, నాగులు(ధాన్యం అప్పుతీసుకున్నచో 50శాతం అదనంగా చెల్లించాలి) భూస్వాముల ఇళ్లలోకానీ, జమిందార్ల ఇళ్లలో కానీ వివాహాలు కానీ, ఉత్సవాలు కానీ జరిగినప్పుడు గ్రామస్తులంతా ఉచితంగా కోళ్లు, గొర్రెలు ఇవ్వడమే కాక ఆ కార్యక్రమం జరిగే వరకు వారింట్లో ఉచితంగా పనిచేయాలి. వారి ఆడకూతుళ్లతో అత్తవారింటికి గ్రామంలోని వివాహంకాని అమ్మాయిలను "ఆడబాపలు"గా పంపించాలి. ప్రతి పనికి పన్నులు నిర్ణయించారు. ఒక భూమిపై ఒకరికి మించి హక్కులు కలిగి వుంటే జాయింట్ పట్టేదార్లుగా గుర్తించారు. 12 సం॥రాలు సాగులు చేస్తే శిక్మీదారు (భాగస్వామి) గుర్తింపు ఇచ్చేది. 1944లో కౌలుదారుల రక్షణ చట్టం తెచ్చి 5సం॥లు సాగులో ఉంటే నష్టపరిహారం లేకుండా తొలగించే హక్కు లేదు. అందువల్ల ఏ సంవత్సరానికి ఆ సం॥రం కౌలు నిర్ణయించుకొని చెల్లింపులు చేయించుకునే వారు. చెరువు భూములు, ప్రభుత్వ భూములు సాగు చేసినచో శిస్తుకు అదనంగా "తావాన్" (జరిమానా) 16రెట్ల వరకు నిర్ణయించేవారు. నీటి పారుదల భూములకు మెట్ట శిస్తు కన్నా పదిరెట్లు అదనంగా నిర్ణయించారు. దళితులు, వెనుకబడిన తరగతులు, చేతివృత్తుల వారికి ఇనాం పేరుతో భూములు ఉన్నప్ప టికీ ఆ భూములు భూస్వాముల భూములు సాగుచేసిన తర్వాతనే తమ భూములను సాగు చేసుకోవాలి. లేదా రైతులు దున్ని పెట్టాలి. భూమి శిస్తులే కాక పచ్చిక బీళ్లలో ఎడ్లను మేపినందుకు 75 పైసల చొప్పున పన్ను, నాగలిపన్ను, పశువులు మండపెట్టినందుకు పన్ను, ఇంటిపన్ను, నెగడి పన్ను (మంటవేసినందుకు) లు వసూళు చేశారు. గ్రామాలలో చదువుకు ఎలాంటి అవకాశం లేదు. భూస్వాములు తమ స్వంత ఖర్చుతో ఉపాధ్యాయులను నియమించుకునేవారు.

11సెప్టెంబర్1946న రైతుల సాయుధపోరాటం ప్రారంభం కావడంతో జమిందార్లు, దేశ్‌ముఖ్‌లు గ్రామలలోని పెద్ద భూస్వాములు గ్రామాలు వదిలిపెట్టి పట్టణాలకు పారిపోయారు. ఇది అవకాశంగా పేదలు, దళితులు, వెనుకబడిన తరగతుల వారు జమిందార్ల, భూస్వాములు భూములను పది లక్షల ఎకరాల వరకు ఆక్రమించి మూడు వేల గ్రామాలలో గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేసుకొని (పన్నులులేని) కొత్త విధానాన్ని అనుసరించారు. శిస్తు విధానం రద్దు చేసుకున్నారు. గ్రామా లలో వెట్టిచాకిరి, వడ్డీలు, నాగులు, తదితర దోపిడీ పద్ధతులు లేకుండా చేశారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం ప్రాంతం పోలీసుచర్య ద్వారా భారతదేశంలో విలీనం అయ్యింది. అయినప్పటికీ తాము సాధించుకున్న భూములను రక్షించుకోవడానికి 1951 అక్టోబర్ 21 వరకు పోరాటం కొనసాగించారు. కేంద్ర ప్రభుత్వం రక్షిత కౌలుదారీ చట్టం తేవడంతో సాయుధపోరాటం విరమిస్తూ ప్రకటించారు. నిజాం పాలనలో భానిస సమాజంలోని నిర్బంధాలన్నీ రైతాంగం అనుభవించారు.



నేటి వ్యవసాయ పరిస్థితులు

తెలంగాణ 1948 సెప్టెంబర్‌లో భారతదేశంలో విలీనం అయినప్పటికీ, ఎస్టేట్‌ల రద్దు చట్టం వచ్చినప్పటికీ, తెలంగాణలో 1973లో భూసంస్కరణల చట్టం తెచ్చి 1975లో అమలు చేశారు. ఈ రెండు సం॥రాల కాలంలో భూస్వాములు బినామీ పేర్లతో భూములన్నీ మార్చుకొని సీలింగ్ చట్టంలోనికి రాకుండా జాగ్రత్తలు వహించారు. 1985లో ముఖ్యమంత్రి ఎన్టీరామారావు భూమి శిస్తు రద్దు చేశారు. ప్రభుత్వ భూములను పేదలకు లావుణీ పట్టాలు ఇచ్చి పంపిణీ చేశారు. భూ హక్కుల చట్టాలను సవరణలు చేసి సాగు చేసే వారికి హక్కులు కల్పించారు. అన్ని హక్కులున్నప్పటికీ రైతులు భూములను రక్షించుకోలేకపోతున్నారు. బ్యాంకు వడ్డీలు, ప్రయివేటు వడ్డీలు పెరిగి భూములను అమ్ముకోవడమే కాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకవైపున వ్యవసాయ ఉపకరణాల ధరలు విపరీతంగా పెరిగి, మరోవైపున వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోవడంతో పేదలు భూములు కోల్పోతున్నారు. ప్రభుత్వ భూములు పొందిన వారు కూడా చట్టానికి విరుద్ధంగా లక్షల ఎకరాల భూములు అమ్ముకుంటున్నారు. పట్టణ భూసంస్కరణల చట్టం దాదాపు రద్దు చేశారు. గ్రామీణ భూసంస్కరణల చట్టానికి తూట్లు పొడిచి వందల ఎకరాలను ఆక్రమించి ఫ్యాక్టరీలు, ఫామ్‌హౌస్‌ల పేర్లతో కొద్దిమంది పెట్టుబడిదారీ భూస్వాములు భూములు కేంద్రీకరించుకుంటున్నారు. మార్కెట్ అవకతవకల ద్వారా ఆర్థికంగా దెబ్బతినడమే కాక ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏటా రాష్ట్రంలో రూ.5వేల కోట్ల వరకు రైతులు పెట్టుబడిని నష్టపోతున్నారు. వ్యవసాయ పరిశోధనలు తగ్గించివేసి ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. మన వాతావరణానికి ఆ టెక్నాలజీ (బిటి టెక్నాలజీ) సరిపోకపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయి. వ్యవసాయ శాఖలో నలభై శాతం ఉద్యోగాలు ఖాళీలు ఉండటం వల్ల రైతులు ఎరువులు, ఇతర వ్యాపారుల సలహాపై వ్యవసాయాన్ని సాగిస్తున్నారు. నిర్ణయించిన కనీస మద్దతు ధరలు అమలు జరగకపోవడం వల్ల ఒక సర్వే ప్రకారం ఏటా తెలంగాణ రైతాంగం రూ.8వేల కోట్లు నష్టపోతున్నారు. తిరిగి పాతకాలం నాటి జమిందార్ల వలె కొత్తగా కార్పొరేట్ సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. ధరల నిర్ణయంతో పాటు భూముల కేంద్రీకరణకు కార్పొరేటీకరణ ప్రధాన అంశంగా ముందుకు వచ్చింది. ప్రభుత్వాలు కూడా కార్పొరేట్లకు అనుగుణంగా చట్టాలు చేస్తున్నాయి. గత సాయుధ పోరాటం లాగా నేడు రైతాంగం సుదీర్ఘకాలంపాటు పోరాటాలు చేస్తూనే ఉన్నారు. 2020 జూన్ నుండి 2021 నవంబర్ వరకు లక్షల సంఖ్యలో రైతాంగం కనీస మద్దతు ధరలకు, రుణాల రద్దుకు ఉద్యమాలు సాగించారు. నేటికీ ఆ రెండు సమస్యలపై రాష్ట్ర వ్యాపితంగా రైతాంగం పోరాటాలు సాగిస్తూనే ఉంది. నాటి వలె నేడు కౌలుదార్లకు హక్కులు కల్పించాలని చట్టంలో రద్దు చేసిన కౌలు చట్టాలను పునరుద్ధరించాలని నిరంతరం ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నాడు టెక్నాలజీ, చదువు లేకుండా సాగిన రైతాంగ పోరాటాల వలె నేడు టెక్నాలజీ, చదువు ఉన్నప్పటికీ రద్దయిన హక్కులను పునరుద్ధరించడంతో పాటు ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలన్న ఆందోళనలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. కాలం మారినా రైతుల పోరాటాలు కొనసాగుతుండటం గత కాలాన్ని గుర్తు చేస్తున్నది. ■

ధరల నిర్ణయంతో పాటు భూముల కేంద్రీకరణకు కార్పొరేటీకరణ ప్రధాన అంశంగా ముందుకు వచ్చింది. ప్రభుత్వాలు కూడా కార్పొరేట్లకు అనుగుణంగా చట్టాలు చేస్తున్నాయి. గత సాయుధ పోరాటం లాగా నేడు రైతాంగం సుదీర్ఘకాలంపాటు పోరాటాలు చేస్తూనే ఉన్నారు. 2020 జూన్ నుండి 2021 నవంబర్ వరకు లక్షల సంఖ్యలో రైతాంగం కనీస మద్దతు ధరలకు, రుణాల రద్దుకు ఉద్యమాలు సాగించారు. నేటికీ ఆ రెండు సమస్యలపై రాష్ట్రవ్యాపితంగా రైతాంగం పోరాటాలు సాగిస్తూనే ఉంది. నాటి వలె నేడు కౌలుదార్లకు హక్కులు కల్పించాలని చట్టంలో రద్దు చేసిన కౌలు చట్టాలను పునరుద్ధరిం చాలని నిరంతరం ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నాడు టెక్నాలజీ, చదువు లేకుండా సాగిన రైతాంగ పోరాటాల వలె నేడు టెక్నాలజీ, చదువు ఉన్నప్పటికీ రద్దయిన హక్కులను పునరుద్ధరించ డంతో పాటు ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలన్న ఆందోళనలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. కాలం మారినా రైతుల పోరాటాలు కొనసాగుతుండటం గత కాలాన్ని గుర్తు చేస్తున్నది.

1977లో మద్రాస్ హైకోర్టుకు ఒక పిటిషన్ వచ్చింది- తమిళనాడులో పెరియార్ విగ్రహాల కింద రాసిన వాక్యాలు ప్రమాదకరంగా ఉన్నాయనీ, అవి ప్రజల దార్మిక భావనల్ని దెబ్బతీస్తున్నాయని-అందువల్ల వాటిని వెంటనే తొలగించాలన్న ఆదేశాలు కోర్టుఇవ్వాలని- ఆ పిటిషన్ సారాంశం! అందుకు కోర్టు స్పందించింది. వాదనలు, ప్రతి వాదనలు విన్న తరువాత ఇలా తీర్పిచ్చింది- ఇరోడ్ వెంకటప్ప రామసామి పెరియార్ ఏ ఆలోచనా ధోరణితో ఉండేవాడో, ఆ ఆలోచనలనే ఆయన విగ్రహం కింద చెక్కించి పెట్టారు. అందులో తప్పేముంది? పెరియార్ చెప్పని మాటలు ఆయన విగ్రహం కింద చెక్కించలేదు కదా? ఇష్టమైన వారే చదువుకుంటారు. ఇష్టంలేని వారు మానేస్తారు. అందులో బలవంతం ఏమీ లేదు కదా? ఇంకా అభ్యంతరం ఎందుకూ? అని కోర్టు ప్రశ్నించింది. 'పెరియార్ విగ్రహం కింద చెక్కించి పెట్టిన వాక్యాలు తొలగించనవసరం లేదు'-అని కోర్టుతీర్పు చెప్పింది. విగ్రహాల కింద అమర్చిన ఫలకాల మీద పెరియార్ మాటలు ఇలా ఉన్నాయి. "దేవుడు లేడు - దేవుడు లేనే లేడు!! దేవుడు ఉన్నాడనుకుని దేవుణ్ణి సృష్టించిన వాడు మూర్ఖుడు. ఆ భావాన్ని ప్రచారం చేసేవాడు దుర్మార్గుడు. ఇక దేవుణ్ణి పూజించే వాడయితే పరమ నిక్కృష్టుడు."


ఆసియా ఖండపు సోక్రటీస్:పెరియార్



డాక్టర్ దేవరాజు మహారాజు

"ఇంగ్లాండులో బ్రాహ్మణులు లేరు.శూద్రులు గానీ, అస్పృశ్యులు గానీ లేరు. రష్యాలో కులం, మతం అదృష్టాలు లేవు. అమెరికాలో బ్రహ్మముఖం నుండి గానీ, పాదాల నుండి గానీ పుట్టిన వాళ్లు లేరు. జర్మనీలో దేవుడు ఆహారం తీసుకోడు.టర్కీలో దేవుడు పెండ్లి చేసుకోడు. ఫ్రాన్స్‌లో ఆయన పన్నెండు లక్షల విలువైన ఆభరణాలు ధరించడు.ఈ దేశాలలో ప్రజలు తెలివైన వాళ్లు, బుద్ధిమంతులు. వారు, వారి, ఆత్మగౌరవాన్ని వదులుకోవాలని అనుకోరు.వారి దృష్టి కేవలం హక్కుల సాధన మీద, జాతీయ భద్రత మీద, అభివృద్ధి మీద మాత్రమే ఉంటుంది. మరి, మన దేశానికే ఎందుకీ హేయమైన దేవుళ్ల-మత ఉగ్రవాదం?- అని ఆవేదన చెందారు పెరియార్ రామసామి. జనంలోని అమాయకత్వాన్ని మూఢ నమ్మకాల్ని, అర్థం లేని సంప్రదాయాల్ని దునుమాడిన వాడు ద్రవిడ ఉద్యమ పితామహుడైన ఇరోడ్ వెంకటప్ప రామసామి (17 సెప్టెంబర్ 1879 - 24 డిసెంబర్ 1973) అందించిన స్ఫూర్తి దేశానికే పరిమితం కాలేదు. అది ఖండాంతరాలకు పాకింది. THE PROPHET OF NEW AGE అనీ, తూర్పు దక్షిణ ఆసియా ఖండపు సోక్రటీస్-అనీ యునెస్కో గుర్తించి ఆయనకు ఒక ప్రసంసాపత్రం అందించింది.

1977లో మద్రాస్ హైకోర్టుకు ఒక పిటిషన్ వచ్చింది- తమిళనాడులో పెరియార్ విగ్రహాల కింద రాసిన వాక్యాలు ప్రమాదకరంగా ఉన్నాయనీ, అవి ప్రజల దార్మిక భావనల్ని దెబ్బతీస్తున్నాయని-అందువల్ల వాటిని వెంటనే తొలగించాలన్న ఆదేశాలు కోర్టు ఇవ్వాలని- ఆ పిటిషన్ సారాంశం! అందుకు కోర్టు స్పందించింది. వాదనలు, ప్రతి వాదనలు విన్న తరువాత ఇలా తీర్పిచ్చింది- ఇరోడ్ వెంకటప్ప రామసామి పెరియార్ ఏ ఆలోచనా ధోరణితో ఉండేవాడో, ఆ ఆలోచనలనే ఆయన విగ్రహం కింద చెక్కించి పెట్టారు. అందులో తప్పేముంది? పెరియార్ చెప్పని మాటలు ఆయన విగ్రహం కింద చెక్కించలేదు కదా? ఇష్టమైన వారే చదువుకుంటారు. ఇష్టంలేని వారు మానేస్తారు. అందులో బలవంతం ఏమీ లేదు కదా? ఇంకా అభ్యంతరం ఎందుకూ? అని కోర్టు ప్రశ్నించింది. 'పెరియార్ విగ్రహం కింద చెక్కించి పెట్టిన వాక్యాలు తొలగించనవసరం లేదు'-అని కోర్టుతీర్పు చెప్పింది. విగ్రహాల కింద అమర్చిన ఫలకాల మీద పెరియార్ మాటలు ఇలా ఉన్నాయి. "దేవుడు లేడు - దేవుడు లేనే లేడు!! దేవుడు ఉన్నాడనుకుని దేవుణ్ణి సృష్టించిన వాడు మూర్ఖుడు. ఆ భావాన్ని ప్రచారం చేసేవాడు దుర్మార్గుడు. ఇక దేవుణ్ణి పూజించే వాడయితే పరమ నిక్కృష్టుడు."



దేవుణ్ణి దృష్టిలో ఉంచుకుని పెరియార్ రామసామి ఒక పదిహేను ప్రశ్నలు సంధించాడు. అవి ఆ కాలంలోనే సమాజాన్ని అతలాకుతలం చేశాయి. దేవుణ్ణి అమితంగా ఆరాధించేవారు. ఆ ప్రశ్నలు తెలుసుకోకపోవడమే మంచిది. అనవసరంగా వారు, వారి మనోభావాలు దెబ్బతీసుకోకపోతేనే మంచిది. నిజాల్ని నమ్మేవారు, వాస్తవం తెలుసుకుందామని అనుకునే వారు మాత్రమే పెరియార్ ప్రశ్నల గురించి తెలుసుకోవాలి. ఆ ప్రశ్నలు నిత్యనూతనం - దేవుడికి పెరియార్ సంధించిన ప్రశ్నలు ఇలా ఉన్నాయి.

1. నువ్వేమైనా పిరికివాడివా? ఎవరికీ కనపడకుండా ఎందుకు దాక్కుంటావూ? ఎవరి ముందుకూ ఎందుకు రావూ?
2. రాత్రింబవళ్లు పూలు, అర్చనలు చేయించుకుంటూ ఉంటావు. పొగిడించుకోవడమంటే నీకు అంత ఇష్టమా?
3. యేం? నీకు అంత ఆకలిగా ఉంటుందా? జనాల నుండి ఎప్పుడూ మిఠాయి, పాయసం, పాలు, నెయ్యి స్వీకరిస్తూనే ఉంటావూ?
4. నువ్వేమైనా మాంసాహారివా? నోరు లేని పశువుల్ని ఎప్పుడూ బలికోరుతూ ఉంటావూ?
5. నువ్వేమైనా బంగారంతో వ్యాపారం చేసేవాడివా? నీ గుళ్లలో ఎక్కడికక్కడ లక్షల టన్నుల బంగారం నొక్కేసుకుంటావ్?
6. నువ్వేమైనా వ్యభిచారివా? ఆలయాల్లో దేవదాసీలను ఉంచుకుంటావ్?
7. ఇంత బలహీనుడివా? నీ ఎదుట రోజూ సమాజంలో జరుగుతున్న రేప్‌లు, శారీరక హింసలు ఆపలేకపోతున్నావ్?
8. నువ్వేమైనా మూర్ఖుడివా? ప్రపంచంలో ఇంత పేదరికం ఉంటే, సమయానికి ఇంత ముద్ద దొరకని పేదలుంటే, అన్నీ చూస్తూ కూడా అన్నం, పాలు, నెయ్యి, నూనె అన్నీ నదుల్లో పారబోయిస్తున్నావ్?
9. నువ్వేమైనా చెవిటివాడివా? అకారణంగా చనిపోతున్న మనుషుల ఆర్తనాదాలు, బలత్కారానికి గురి అవుతున్న పసి కూనల ఏడ్పులు పెడబొబ్బలు వినిపించడం లేదా?
10. నువ్వేమైనా గుడ్డివాడివా? రోజూ ఇన్నిన్ని అపరాధాలు జరుగుతూ ఉంటే-నీకేమీ కనిపించడం లేదా?
11. నువ్వేమైనా టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యావా? ధర్మం పేరుతో ప్రతి రోజూ లక్షల మందిని చంపిస్తున్నావూ?
12. లేక-నువ్వే ఓ మతోన్మాదివా? ఉగ్రవాదివా? నిన్ను చూసి అందరూ భయపడతూ ఉండాలని కోరుకుంటున్నావా?
13. నువ్వేమైనా మాటలు రాని మూగవాడివా? ఏ విషయం గూర్చీ ఒక్కమాట కూడా మాట్లాడవు.కోట్ల మంది లక్షల ప్రశ్నలు గుప్పిస్తున్నా, నీ దగ్గర దేనికీ ఒక్క సమాధానమైనా ఉండదా?
14. నువ్వేమిటీ? అవినీతిలో అంతగా మునిగిపొయ్యావా? పేదసాదలకు ఎప్పుడైనా, ఏమైనా ఇచ్చావా? ఇవ్వకపోగా, వారు పశువుల్లాగా కష్టపడి సంపాదించిందంతా తెచ్చి నీ కోసం ఖర్చు చేస్తున్నారే? నీకేమీ అనిపించడం లేదా?
15. నువ్వెంత మూర్ఖుడివో ఇక్కడే తెలుస్తోంది. అసలు నీ అస్తిత్వాన్నే ఒప్పుకోని మాలాంటి నాస్తికుల్ని పుట్టించావ్. మాతో నానా విధాలుగా తిట్లు తింటున్నావ్-మాతో రకరకాల విమర్శలు చేయించుకుంటున్నావ్?

పెరియార్ సంధించిన ఈ ప్రశ్నలకు దేవుడు ఎలాగూ సమాధానమివ్వలేడు. దేవుడి వకాల్తా పుచ్చుకుని శివాలూగే వారైనా చెప్పాలి కదా? చెప్పలేదు-పెరియార్ కాలం నుండి ఈనాటి దాకా ఎవరూ ముందుకు రాలేదు. మనోభావాలు దెబ్బతిన్నాయని యాగీ చేయడమో, ప్రత్యర్థుల మీద బూతుల వర్షం కురిపించడమో కాదు కావల్సింది. సంధించిన ప్రశ్నలకు అర్థముందా లేదా? ఉంటే, మనం కూడా ఆ విధంగా ఎందుకు ఆలోచించడం లేదూ అని ఆత్మవిమర్శ చేసుకోవాలి. బూజు పట్టిన భావజాలాన్ని మార్చుకునే ప్రయత్నం చేయాలి.

ఆత్మాభిమానం గల హేతువాదిగా పెరియార్, భారతీయ సమాజంలోని నిచ్చెనమెట్ల కులవ్యవస్థను తీవ్రం గా నిరసించాడు.అధిక సంఖ్యాకులు శూద్రులుగా అవమానాలకు గురికావడం, మరికొంత మంది అస్పృశ్యులుగా బానిసలకన్నా హీనంగా బతకడం ఆయన సహించలేకపోయాడు. తన పేరులో కులాన్ని తెలిపే 'నాయకర్'ను వదిలేశాడు. ఆత్మగౌరవ ద్రవిడ ఉద్యమానికి రూపకల్పన చేశాడు. 'వివేకం ఏ మాత్రం లేని జంతువుల్లో విభజనలు లేవు. బ్రాహ్మణ కుక్క, శూద్రకుక్క, పరియ (అస్పృశ్య) కుక్క అని విడివిడిగా లేవే? గాడిదల్లో, కోతుల్లో ఇలాంటి విభజనలు లేవే?' అని పెరియార్ ఆవేదన చెందాడు. హేతువాదమంటే ఏమిటో తెలియని పక్షుల్లో క్రిమికీటకాల్లో విభజన చేసి, అధిక సంఖ్యాకుల్ని ఎందుకు హింసిస్తున్నట్టు? బ్రాహ్మణుడికి గౌరవనీయ స్థానమెందుకూ? అతని కాళ్లు కడిగి, ఆ నీళ్లు తాగడమెందుకూ? పెండ్లిళ్లలో, శోభన కార్యక్రమాల్లో, నామకరణం, గృహప్రవేశం-బతుకులో, చావులో బ్రాహ్మణుడికి ఆధిపత్య పాత్ర ఎందుకుందీ? ఎక్కడినుంచో వలసవచ్చి ఇక్కడి మూలవాసుల మీద, ద్రావి డుల మీద అధికారం వెలగబెడుతున్న ఈ ఆర్యబ్రాహ్మణుల కుట్రలు బట్టబయలు చేయకుండా ఇంకా నిశ్శబ్దంగా భరిస్తూ ఉండాలా? అని ప్రశ్నించాడాయన! బ్రాహ్మణులు చెప్పారనే కదా? వారు చేసిన కుట్రలు గ్రహించకుండా, నిర్జీవ ప్రతిమలకు భజనలు చేస్తూ బతుకు బాగుపడుతుంది-అని అనుకుంటున్నారు.అలా ఎన్నటికీ జరగదు పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాల్సిందే!

కొంతకాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెరియార్. అక్కడ బ్రాహ్మణాధిక్యతను భరించలేక బయటికొచ్చాడు. గాంధీతో తీవ్రంగా విభేదించాడు. గాంధీ మోసపూరితంగా హిందూధర్మాన్ని పరోక్షంగా ప్రచారం చేశాడనీ అన్నారు పెరియార్. అస్పృశ్యులు బావుల్లోని నీళ్లు తాగొద్దంటే, వారికోసం విడిగా బావులు ఏర్పాటు చేయాలన్నాడు. ఆలయ ప్రవేశం కావాలంటే, వారికోసం విడిగా ఆలయాలు నిర్మించాలన్నాడు- గాంధీ. అంతేగాని-మనుషులంతా ఒక్కటి అనే భావనలోకి ఆయన రాలేదు. జనాన్ని రానీయలేదు. అందుకే పెరియార్ వేదాల్ని కాల్చేయాలని విగ్రహాల్ని పగలగొట్టాలని ప్రజలకు సూచించాడు. స్వయంగా తనే వినాయకుడి మట్టి విగ్రహాన్ని తెచ్చి, రోడ్డు మీదికి విసిరికొట్టి - ఇలా చేయడం వల్ల కనీసం రోడ్లయినా బాగుపడతాయని సూచించాడు.

1952లో రాజాజీ 'కుల కల్విథిట్టమ్' అనే పేరుతో ఒక నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాడు. అది కుల వారసత్వాన్ని కొనసాగించే ఒక పథకం! అందులో - ఉదయం పిల్లలు పాఠశాలల్లో చదువుకుంటారు, మధ్యాహ్నం నుండి ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రుల దగ్గర వారి కులవృత్తిని నేర్చుకుంటారు. వడ్రంగి-వడ్రంగి పని, కంసాలి - కంసాలి పని నేర్చుకుంటే, బ్రాహ్మణ పిల్లలు మంత్రోచ్చారణ నేర్చుకోవాలి. కాలం గడుస్తున్న కొద్దీ, విద్యావకాశాలు మెరుగవుతున్న కొద్దీ-కులవృత్తులు తగ్గిపోతున్నందువల్ల, వాటిని పునరుద్ధరించడానికి చేసిన కుట్రగా-పెరియార్ లోగుట్టు గ్రహించాడు. కుల విభజనని సమర్థించే ఈ నూతన విద్యావిధానం అనర్థదాయకమని పెరియార్ తీవ్రంగా వ్యతిరేకించాడు. రాజాజీయే స్వయంగా 1954లో ఆ విద్యావిధానాన్ని విరమించుకున్నాడు. రాజాజీ తర్వాత ముఖ్య మంత్రిగా వచ్చిన కామరాజ్ ఆ విద్యా విధానాన్ని పూర్తిగా నిషేధించాడు.

పెరియార్ జస్టిస్ పార్టీ ప్రారంభించకముందు 1926-32 మధ్యకాలంలో మలేసియా, యూరోప్, సోవియట్ యూనియన్ వంటి అనేక దేశాలలో విస్తృతంగా పర్యటించాడు. తను చేపట్టిన ఆత్మగౌరవ ఉద్యమం గురించి, నిరీశ్వరవాదం గురించి ప్రసంగించాడు. 1939లో జస్టిస్ పార్టీ స్థాపించి, 1944లో దానిపేరు ద్రవిడ కజగం-గా మార్చాడు. ఇటీవల సనాతన ధర్మం మీద తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు దేశంలో ఎంత దుమారం లేపాయో మనం చూశాం. అంటే పెరియార్ భావజాలం ఆయన మరణాంతరం కూడా ప్రశ్నలు రేకెత్తిస్తూనే ఉందన్నమాట! మనువాదుల్ని వణికిస్తూనే ఉందన్నమాట! ఈ అత్యాధునిక కాలానికి కూడా పెరియార్ అవసరం ఇంకా చాలానే ఉంది. యునెస్కో ఆయన్ను 'దక్షిణ ఆసియా సోక్రటీస్' అని ఊరికే అనలేదు. ఒక సత్యాన్ని సత్యంగా నిరూపించడానికి సోక్రటీస్ ప్రాణాన్ని త్యాగం చేశాడు.పెరియార్ జీవితాంతం అవహేళనకు గురయ్యారు-సత్యశోధనలో! సత్యస్థాపనలో!

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

హైడ్రామా



కౌశిక్‌రెడ్డి ఇంటికి అరెకపూడి గాంధీ.. ఉద్రిక్తత

బీఆర్ఎస్ నేతల అరెస్టు..బెయిల్‌పై విడుదల

నవతెలంగాణ-హైదరాబాద్

ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి సవాళ్లు, ప్రతి సవాళ్లతో తెలంగాణలో పొలిటికల్ హీట్ నెలకొంది. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని ఇటీవల ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనిపై అరెకపూడి గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు.

కౌశిక్‌రెడ్డీ.. నేనే మీ ఇంటికొస్తా.. తట్టుకునే దమ్ముందా?

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఫైర్‌ాజ

ఎన్నికల్లో గెలిపించకపోతే చనిపోతానని భయపెట్టి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్‌రెడ్డిలాంటి కోవర్టులకు తన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. తన ఇంటికి ఆయన రాకపోతే.. తానే ఆయన ఇంటికి వెళతానని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో కౌశిక్‌రెడ్డి ఇంటికి అరెకపూడి గాంధీ వెళ్లారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కొంతమంది అరెకపూడి అనుచరులు కౌశిక్‌రెడ్డి ఇంటి గేటు ఎక్కి లోపలికి వెళ్లేందుకు యత్నించారు.

అరెకపూడి గాంధీ బీఆర్ఎస్‌లో ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలి

కౌశిక్‌రెడ్డి మరో సవాల్అక్కడే బైటయించిన అరెకపూడి గాంధీ.. అరెస్ట్

కౌశిక్‌రెడ్డి ఇంటివద్ద తన అనుచరులతో కలిసి అరెకపూడి గాంధీ బైఠాయించారు. పోలీసులు ఆయన్ను పంపించే ప్రయత్నం చేయగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్‌రెడ్డిని బయటకు పిలవాలని.. లేదంటే తననే లోపలికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు, అరెకపూడి గాంధీ అనుచరుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. కొందరు అనుచరులు గేటు తోసుకుంటూ కౌశిక్‌రెడ్డి ఇంట్లోకి ప్రవేశించారు. అనంతరం గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు.

అంతకుముందు అరెకపూడి గాంధీ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌లోకి వచ్చినప్పటి నుంచి కౌశిక్‌రెడ్డి తీరు సరిగా లేదన్నారు. ఆయన తీరు వల్లే ఆ పార్టీ ఓటమి పాలైందని విమర్శించారు. ఆయన కోవర్టుగా వ్యవహరించారన్నారు. కౌశిక్‌రెడ్డి వ్యక్తిత్వం తెలుసుకోకుండా బీఆర్ఎస్‌లో స్థానం కల్పించారని మండిపడ్డారు. ఆయన ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

రంగారెడ్డి జిల్లా కేశంపేట పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

కేశంపేట: సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుతో పాటు పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరందరిని హైదరాబాద్ నుంచి రంగారెడ్డి జిల్లా కేశంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అనంతరం పోలీసులు హరీశ్‌రావుతో పాటు వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, వివేకానంద, సంజయ్ తదితర నేతలను విడుదల చేశారు. వీరు ప్రస్తుతం హైదరాబాద్‌కు బయలుదేరారు. అంతకుముందు బీఆర్ఎస్ నేతల అరెస్టుతో కేశంపేట పీఎస్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పార్టీ కార్యకర్తలు స్టేషన్‌కు భారీగా చేరుకున్నారు. తమ నేతలను వెంటనే విడుదల చేయాలని వారు ఆందోళన చేశారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలపై లాఠీఛార్జి చేశారు.

కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు..

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై రాయదుర్గం పీఎస్‌లో కేసు నమోదైంది. సైబరాబాద్ అదనపు డీసీపీ రవి చందన్ ఆయనపై ఫిర్యాదు చేశారు. పోలీసు విధులకు ఆటంకం కలిగించారని డీసీపీ ఫిర్యాదు చేయడంతో రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ చట్టం 132, 351(3) ప్రకారం కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. తన విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా అంతు చూస్తానని బెదిరించినట్టు డీసీపీ ఫిర్యాదులో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విడుదల

అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తలకొండపల్లి పీఎస్ నుంచి విడుదలయ్యారు. సొంతపూచీకత్తుపై పోలీసులు వారిని విడుదల చేశారు. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి విడుదలైన వారిలో ఉన్నారు. అనంతరం నేతలు తలకొండపల్లి నుంచి హైదరాబాద్ బయలుదేరారు.

సమస్యల పరిష్కారం కోసం '19న డిమాండ్స్ డే'

ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలి

- మహాలక్ష్మి పథకం అమలులో వస్తున్న సమస్యలను పరిష్కరించాలి
- సీసీఎస్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించేలా అనుమతించాలి :ఎస్‌డబ్ల్యూఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఆర్టీసీతో పాటు, ఆర్టీసీ కార్మికులు కూడా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.గత ప్రభుత్వం ఈ సంస్థను తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసింది. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో సంస్థ రక్షణకు పలు వాగ్దానాలు చేసింది. వాటిని సంపూర్ణంగా అమలు చేస్తేనే సంస్థ మనుగడ నిలబడుతుంది. మహాలక్ష్మి పథకం అమలులో వస్తున్న సమస్యలు, ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి, ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలన్నారు. కార్మికుల స్వంత సంస్థ సీసీఎస్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి'అని పలు కార్మిక,ప్రజాతంత్ర ఉద్యమ నేతలు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19న డిమాండ్స్ డేను పాటించాలని పిలుపునిచ్చారు. టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఆర్టీసీ యూనియన్లు, కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలతో ఫెడరేషన్ అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు తీర్మానాన్ని ప్రవేశపట్టగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ నాయకులు నర్సింహా, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ నాయకులు ప్రవీణ్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రెబ్బరామారావు, ఏఐసీటీయూ నాయకులు దానయ్య, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు మాట్లాడారు.

వీఎస్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ, కార్మికులు ఎదుర్కొంటున్న మౌలికమైన సమస్యల పరిష్కారం కోసం ఆలోచించటం లేదని ఆరోపించారు. ఆర్టీసీపై జరిగిన సమీక్షలో సీఎం మాట్లాడిన తీరు పలు అనుమానాలకు దారితీస్తుందని చెప్పారు. కార్మికుల, సంస్థ సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికుంటే మహాలక్ష్మి పథకం అమలులో వస్తున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మూడు వేల కొత్త బస్సుల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసి, తక్షణమే బస్సులు కొనాలన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ నెలకు కోల్పోతున్న రూ. 430 కోట్లను ప్రతి నెలా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలను ఎత్తివేయాలనీ, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరపాలనీ, ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలనీ, పీఎఫ్,ఎస్ఆర్‌బీసీ,ఎస్‌బీటీ ట్రస్టులకు బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికుల స్వంత సంస్థ సీసీఎస్‌కు తక్షమే ఎన్నికలు నిర్వహించాలనీ, సీసీఎస్‌కు ఆర్టీసీ చెల్లించాల్సిన రూ. వెయ్యి కోట్లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలనీ ఈ నెల 19న 'డిమాండ్స్ డే'ని పాటించాలనీ, కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా సీఎం,రవాణాశాఖ మంత్రి,సహకార శాఖ మంత్రులకు లేఖలు రాయాలనీ,ప్రజలతో ముడిపడి ఉన్న సమస్యలైనందున అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాయాలని ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు.

పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ప్రజారవాణాను ప్రభుత్వాలు క్రమంగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయని వివరించారు. కేసీఆర్ ఆ వైఖరిని స్పష్టంగా అనుసరించారన్నారు.ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరిస్తామనీ, ప్రజాస్వామిక హక్కులు కొనసాగిస్తామంటూ కాంగ్రెస్ నమ్మబలికిందని గుర్తు చేశారు. అధికారంలోకి తొమ్మిదినెల్లయిందనీ, అయినా ఆర్టీసీ కార్మికులు, సంస్థ సమస్యలపై చర్చ చేయటం లేదని వాపోయారు. గత ప్రభుత్వ దుర్మార్గ చర్యలను రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తే కుదరదన్నారు.అత్తెసరు జీతాలతో బతుకుతున్న కార్మికులపై పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజాతంత్ర హక్కులను రద్దు చేస్తే..అవే విధానాలను రేవంత్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని విమర్శించారు.

డీజీ నర్సింహారావు మాట్లాడుతూ 1990 తర్వాత పాలక వర్గాలు క్రమంగా ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటీకరణ మోజులో సర్వీసు రంగాలను దెబ్బతీయటం సమాజ అభివృద్ధి మంచిదికాదన్నారు.

నర్సింహ్మా మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే అవకాశం లేదన్నారు. ఆర్టీసీ నష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

ప్రవీణ్, దానయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు.

కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రచార కార్యదర్శి పి రవీందర్‌రెడ్డి,కార్యదర్శి జీఆర్‌రెడ్డి, చంద్రప్రకాశ్, బిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



1983లో ఖమ్మంలో జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల్లో పోతినేని, ఆనందాచారి మొదలైన వారితో ఏచూరి

కాచీగూడలో అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ - హైదరాబాద్

కాచీగూడ అడ్డా బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో 6వ రోజు నిర్వాహకులు భక్తులకు అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, చరణ్, ప్రదీప్, గణేష్, బన్నీ, శ్రీకాంత్, రేవంత్, ప్రభాకరచారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి : కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

నవతెలంగాణ - కరీంనగర్

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. గతంలో ఇదే పద్ధతిలో విద్యార్థులను విస్మరించడంతో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపారని అన్నారు. విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లో విద్యార్థుల పరిస్థితి అధ్వానంగా ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 25న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పరపు రోహిత్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సందేశ్, సుధీర్, అక్షయ్, సాత్విక్, హరీష్, కరణ్ సింగ్, అంజి, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత్‌తో ఇరాన్‌ది శతాబ్దాల అనుబంధం

- పర్యాటక రోడ్‌షోలో ఇరాన్ టూరిజం శాఖమంత్రి షల్బాఫియాన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత్‌తో ఇరాన్‌ది శతాబ్దాల చారిత్రక, సాంస్కృతిక అనుబంధమని ఇరాన్ టూరిజం శాఖ సహాయ మంత్రి షల్బాఫియాన్ అన్నారు. రెండు దేశాల మధ్య పర్యాటక రంగంలో పరస్పర సహకారం పెంపొందించుకోవడం లక్ష్యంగా గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రోడ్‌షోను తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియాతో పర్యాటక సంబంధాల మార్పిడిని మరింత వేగవంతం చేసుకొనేందుకు నూతన విధానం అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇరాన్ పట్ల సానుకూల వాతావరణాన్ని ప్రమోట్ చేయడం, అంతర్జాతీయ పర్యాటకులను రప్పించడం, కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా పర్యాటక రోడ్ షో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సందర్శకుల మార్పిడి వల్ల రెండు దేశాల్లో ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ రెండు దేశాలను కలిపే వారధిగా నిలుస్తుందని అభివర్ణించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఇరాన్ వారసత్వ సంపద అవగాహనకు రోడ్ షో గొప్ప వేదికగా నిలవనుందని అన్నారు.పర్యాటకమంటే కొత్త ప్రదేశాలను సందర్శించడం మాత్రమే కాదనీ, వేరే సంస్కృతులను అర్థం చేసుకోవడంతో పాటు ఆర్థిక అభివృద్ధికి శక్తివంతమైన సాధనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్, ఇరాన్ కాన్సులేట్ సెకండ్ కన్సుల్ మోహసిన్ మొగద్దమి, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ టూరిజం డైరెక్టర్ జనరల్ షోజేహి, ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి స్నేహజ, తెలంగాణ పర్యాటక శాఖ డైరెక్టర్ ఇలా త్రిపాఠి, వివిధ ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

17న పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ పతాకావిష్కరణ


- సీఎస్ శాంతికుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. ప్రజా పాలనా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని ఆమె గురువారం నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారనీ, అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అక్కడ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, పీఏ సిస్టం, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. 17న గణేష్ నిమజ్జనం ఉన్నందున ఈ సమావేశానికి హాజరయ్యే వారికి ట్రాఫిక్ నియంత్రణ, తగు మార్గాలను ముందస్తుగా తెలియచేయాలని నగర పోలీసు అధికారులకు సూచించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలు, పర్యాటక భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డికి మంత్రి పొంగులేటి, మాజీ ఎంపీ సంతోష్ పరామర్శ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను గురువారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆయన స్వగ్రామం ఆవంచకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ లక్ష్మారెడ్డిని కలిసి పరామర్శించారు. లక్ష్మారెడ్డి భార్య శ్వేతారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు, కోరుకంటి చందర్, విజయ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి కూడా నివాళులు అర్పించారు. లక్ష్మారెడ్డిని పరామర్శించారు.

ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరిని హత్య చేసిన మావోయిస్టులు

నవతెలంగాణ-చర్ల

ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరిని మావోయిస్టులు హత్య చేసిన ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో గురువారం జరిగింది. బీజాపూర్ జిల్లా జప్పెమర్క గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను ఇన్‌ఫార్మర్ నెపంతో రెండ్రోజుల కిందట బైరాన్ ఘడ్ ఏరియా కమిటీ మావోయిస్టులు అపహరించారు. వీరిలో మడివి సౌజా, పొడియం కోసాను ప్రజా కోర్టు నిర్వహించి చెట్టుకు ఉరివేసి హత్య చేశారు. కాగా, అపహరించిన ముగ్గురిలో మిర్తూరు హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థి పొడియం హిడ్మాను విడుదల చేశారు.

కాలుష్య కాసారం 'మూసీ'

మురికి కూపంగా జీవనది

- పరివాహక ప్రాంత భూగర్భజలాలూ కలుషితం
- మూసీ ప్రక్షాళనకు రూ.58 వేల కోట్లు కేటాయించాలి
- సీపీఐ(ఎం) పోరాటం ద్వారానే పిల్లాయిపల్లి కాలువ



ఫార్మా ఇండస్ట్రీ, పరిశ్రమల వ్యర్థాల వల్ల జీవ నది మూసీ విషం, కాలుష్య కాసారంగా మారింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిసర ప్రాంతాల్లో మూసీకి ఇరువైపులా వెలసిన పరిశ్రమల వ్యర్థ రసాయనాలను అందులోకి వదలడం వల్ల పూర్తిగా కలుషితమై నీరు రంగు మారుతోంది. మూసీ పరివాహక ప్రాంతంలోని భూగర్భ జలాలు కూడా కలుషితం అవుతున్నాయి. 40 ఏండ్ల కిందట తాగునీటి అవసరాలు తీర్చిన మూసీ.. ఇప్పుడు మురికి కూపంగా మారింది. నల్లగొండ జిల్లాలోని పంట పొలాలు విషతుల్యంగా మారిపోయాయి. ప్రత్యామ్నాయ సదుపాయాలకు అవకాశం ఉన్నా పాలకులు పట్టించుకోక.. గత్యంతరం లేక.. ప్రజలు ఏండ్ల తరబడి ఈ నీటినే వాడుతూ తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. మూసీ ప్రక్షాళన, గోదావరి జలాల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నో ఏండ్లుగా పోరాటం సాగుతోంది.

నవతెలంగాణ-పోచంపల్లి

మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న పిలాయిపల్లి కాలువ, బునాదిగానిగాని కాలువ, ధర్మారెడ్డి పల్లె కాలువ, 160 చెరువులు ఉన్నాయి. కాలువల నీటి ఆధారంగానే పోచంపల్లి, బీబీనగర్, చౌటుప్పల్, రామన్నపేట, చిట్యాల, ఆత్మకూర్, మోత్కూర్ ఇలా సుమారు పది మండలాల్లో లక్షల ఎకరాల్లో పంటలు పండిస్తున్నారు. అయితే, మూసీ విషతుల్యపు నీటి వల్ల బువ్వ పెట్టే భూమే విషమయమౌతుంటే.. మరోవైపు ప్రజారోగ్యం, పశు, మత్స్య సంపద, జీవజాలం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. కాలుష్యంపై 104 దేశాల్లోని 258 నదులపై సైంటిస్టులు చేసిన పరిశోధనల్లో ప్రమాదకర నదులలో మూసీ 22వ స్థానంలో ఉంది. మూసీ నీళ్లలో కెమికల్స్ విపరీతంగా పేరుకుపోతున్నాయని శాస్త్రవేత్తలు తేల్చారు మూసీ నీటిలో 48 రకాల క్రియాశీలక ఔషధ పదార్థాల ఆనవాళ్లు ఉన్నాయి. యాంటీ బయోటెక్స్ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు వాడే మందులు యాంటీ డిప్రెసెంట్లు ఎక్కువ మోతాదులో ఉన్నాయని వెల్లడించింది. మూసీ ప్రాంత భూగర్భ జలాలు మెడిసిన్‌తో సమానం. ఈ నీరు తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు మందులు పనిచేయవని, కొత్త రోగాలు వస్తాయని తేల్చారు.

ఫార్మా డంపింగ్ యార్డ్‌గా..

ఫార్మాసిటికల్స్‌తో కలిసి మూసీ ఫార్మా డంపింగ్ యార్డ్‌గా మారింది. ఈ పరివాహక ప్రాంతంలో 70 కిలోమీటర్ల దాకా నీరు కలుషితమైంది. భూగర్భంలో నలభై మీటర్ల లోతు వరకు విషతుల్యమైంది. మూసీ పరివాహక ప్రాంతం వెంట 12వేలకు పైగా పరిశ్రమలు ఉన్నాయని, వాటి నుంచి వెలువడే కాలుష్యం, వ్యర్థపదార్థాలతో మూసీ కాలువ మురికి కూపంగా, డంపింగ్ యార్డ్‌గా మారిందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూసీ ప్రక్షాళనకు, కాలుష్య నివారణకు తగు చర్యలు చేపట్టాలని, ప్రత్యామ్నాయ నీటిని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. మూసీ నీళ్లతో రకరకాల క్యాన్సర్లు, కిడ్నీ వ్యాధులు, చర్మ వ్యాధులు, గర్భస్రావాలతో మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కమ్యూనిస్టుల పోరాటం ద్వారానే పిల్లాయిపల్లి కాలువ

ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని గతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు 90 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ప్రాంత రైతాంగం బాధలను పాదయాత్ర ద్వారా తెలియపరచడంతో పిల్లాయిపల్లి కాలువ మరమ్మతుల కోసం రూ.23 కోట్ల 52 లక్షలతో పనులను ప్రారంభించింది. పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట, చిట్యాల మండలాల వరకు కాలువ పనులు చేపట్టారు. విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ధర్మారెడ్డి, బునాదిగాని, పిల్లాయిపల్లి కాలువల మరమ్మతుల కోసం సుమారు రూ.280 కోట్లు కేటాయించారు. కేటాయించి సంవత్సరాలు గడిచినప్పటికీ కాల్వ పనులు పూర్తికాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్టు మూసీ ప్రక్షాళనకు వెయ్యి కోట్లు కాదు రూ.58 వేల కోట్లను కేటాయించాలని నిపుణులు సూచిస్తున్నారు. మూసీ నది సుందరీకరణ చేయడం కాదు నీటిని శుద్ధీకరణ చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.

చట్టసభలో కమ్యూనిస్టులు లేకపోవడం వల్లే నిర్లక్ష్యం

చట్టసభల్లో కమ్యూనిస్టులు లేకపోవడం వల్లే పిల్లాయిపల్లి కాలువ పనులు, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. పేదోడిని గెలిపిస్తే పేదల సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు. ధనవంతులను గెలిపిస్తే వారు మరింత ధనవంతులు ఎలా అవ్వాలనే ఆలోచనతో పని చేస్తారు. భూమి, భుక్తి కోసం జరిగిన పోరాటాల్లో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారు. ప్రజలు ఆలోచించి.. ప్రజల పక్షాన పోరాడే.. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కొట్లాడుతున్న వారిని చట్టసభలకు పంపించాలి.

-సీపీఐ(ఎం) యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

అదానీకి మరో షాక్ ..!

- విద్యుత్ ఒప్పందాన్ని పరిశీలిస్తాం
- ఇతర భారతీయ వ్యాపారాలను కూడా : బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ కీలక నాయకుడు వెల్లడి


(ఫైల్)

ధాకా : భారత బడా పారిశ్రామికవేత్త అదానీకి చెందిన విద్యుత్ ఒప్పందాన్ని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం పరిశీలించనున్నది. ఈ జాబితాలో భారత్‌కు చెందిన ఇతర వ్యాపారాలూ ఉన్నాయి. ఈ విషయాన్ని తాత్కాలిక ప్రభుత్వంలోని కీలక నాయకుడొకరు చెప్పారు. షేక్ హసీనా ప్రభుత్వంలో 2017లో అదానీ గ్రూపుతో ఒప్పందం జరిగింది. దీని ప్రకారం తన జార్ఖండ్ యూనిట్ నుంచి అదానీ గ్రూపు బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను సరఫరా చేస్తుంది. కొన్ని రోజుల క్రితమే బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం రద్దవటం, ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిన విషయం విదితమే. దీంతో షేక్ హసీనా నేతృత్వంలో జరిగిన వ్యాపార ఒప్పందాలపై అక్కడి ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగానే అదానీ గ్రూపుతో పాటు ఇతర భారత వ్యాపారాలను పరిశీలించనున్నట్టు అక్కడి ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. అసలు అదానీ గ్రూపుతో జరిగిన ఒప్పందంలోని నిబంధనలేంటి అని తెలుసుకోవటంపై బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం చాలా ఆసక్తి కనబరుస్తున్నట్టు తెలుస్తున్నది. విద్యుత్ కోసం జరిపే చెల్లింపులు సమర్థనీయమేనా అన్నదాని పైనా దృష్టి సారించింది. "ఎలాంటి కాంట్రాక్టులపై సంతకాలు జరిగాయి? నిబంధనలు, షరతులు ఏమిటి? అనే విషయంలో అదానీ బిజినెస్ వంటి భారత వ్యాపారాలపై పరిశీలన ఉంటుంది. దేశ చట్టాన్ని అనుసరించని విదేశీ కంపెనీ ఉండకూడదు. కాబట్టి, ఈ దర్యాప్తులు జరుగుతాయి. భారత వ్యాపారాలను లక్ష్యంగా చేసుకుంటున్నారన్న వార్తలు వస్తాయి. కానీ అలాంటిదేమీ లేదు. జరుగుతున్న వ్యాపారాల గురించే పరిశీలన ఉంటుంది. బంగ్లాదేశ్ ఎంత చెల్లిస్తుంది, అది సరియైనదేనా అనే ఇలాంటి ప్రశ్నలన్నీ వస్తాయి" అని తాత్కాలిక ప్రభుత్వంలోని ఒక సీనియర్ నాయకుడు తెలిపాడు. భారత్‌తో తాము మంచి సంబంధాలనే కోరుకుంటున్నామని ధాకా అంటున్నది. "భారత్‌తో మేము స్థిరమైన, తటస్థ సంబంధాలను కావాలనుకుంటున్నాం. కానీ, షేక్ హసీనాకు ఆశ్రయమివ్వటమే సమస్య. తొలుత ఆమె అక్కడ(భారత్) కొంతకాలమే ఉంటారనుకున్నాం. కానీ, బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలను సాగించటానికి ఆమెకు అక్కడ చోటు దక్కుతున్నది" అని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా వ్యాఖ్యలను ఉటంకిస్తూ సదరు సీనియర్ నాయకుడు తెలిపారు. దేశ ఆర్థిక పరిస్థితిపై యూనస్ దృష్టి సారిస్తున్నారని చెప్పారు. దేశంలో యంత్రాంగాన్ని, ఆర్థిక పరిస్థితులను షేక్ హసీనా భ్రష్టు పట్టించారనీ, అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని సదరు నేత ఆరోపించారు. ప్యూన్ స్థాయి వ్యక్తులు కూడా కోట్ల టకా(బంగ్లాదేశ్ కరెన్సీ)లను పోగేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.


(ఫైల్)

ఏచూరి పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే..

- ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరనిలోటు : కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి జీవితాంతం ప్రజల పక్షాన చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా ఉంటాయని కరీంనగర్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సీతారాం మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఏచూరి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయనతో తనకున్న పరిచయం, ఆయన ప్రజా పోరాటాల స్ఫూర్తి తెలుపుతూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. నాలుగు దశాబ్దాల కాలం నుంచి సీతారాంతో వ్యక్తిగత పరిచయం ఉందని, గత ఏడాది వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయనతో కలిసి పాల్గొన్నట్టు పేర్కొన్నారు.

ఏచూరి మరణం పట్ల మంత్రి పొన్నం సంతాపం

సీతారాం ఏచూరి మరణం తనని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సీతారాం ఏచూరి కార్యకర్త నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు అంచెలంచెలుగా ఎదిగిన గొప్ప నాయకుడు అని, ప్రజల పక్షాన ఎన్నో ఉద్యమాల్లో పోరాడారని గుర్తు చేసుకున్నారు. సీతారాం ఏచూరి మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు.

అన్నారం గ్రామంలో పీఎన్ఎం శౌర్యయాత్ర

ఆటపాటలతో కళా ప్రదర్శనలు

నవతెలంగాణ- తుంగతుర్తి

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో చేపట్టిన శౌర్యయాత్ర గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా తుంగుతుర్తి మండలం అన్నారం గ్రామానికి చేరుకుంది. ఈ శౌర్యయాత్రను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ప్రారంభించారు. ప్రజానాట్యమండలి కళాకారులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వివరిస్తూ ఆటపాటల ద్వారా కళా ప్రదర్శనలు ఇచ్చారు. నిజాం సర్కార్ రాక్షస పాలన నుంచి ప్రజలను విముక్తి చేయడం కోసం నాడు కమ్యూనిస్టులు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని మల్లు నాగార్జున్‌రెడ్డి చెప్పారు. ఆ పోరాటానికి బీజేపీకి ఎలాంటి సంబంధమూ లేకున్నా నాటి పోరాట చరిత్రను వక్రీకరిస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కళారూపాల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కేవలం ఎర్రజెండాకు మాత్రమే ఉందని, ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, ప్రజా పాలన సాగించాలని కోరారు.



సీతారాం ఏచూరి మృతికి సంతాపం

ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపం ప్రకటిస్తూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్, కట్ట నరసింహ, సీపీఐ(ఎం) నాయకులు బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, శ్రీనివాస్, పల్లా సుదర్శన్, తాటి విజయమ్మ, యాదగిరి, జానయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవర్ధన్, కళాకారులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటు

- సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టుఉద్యమాలకు తీరనిలోటని సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన మరణం బాధాకరమని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల లోతైన అవగాహన ఉందని వివరించారు. ప్రకాశ్‌కరత్, సీతారాం ఏచూరి, బర్ధన్, డి రాజాలతో కలిసి పనిచేశామని తెలిపారు. వామపక్ష ఐక్యతను విస్తృతం చేసేందుకు మంచి కృషి చేశారని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆయన మరణం పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాలకు అంకితమై పనిచేశారని తెలిపారు. మార్క్సిస్టు సైద్ధాంతిక అంశాల్లో నిష్ణాతులని వివరించారు. ఆయన మరణం వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. మతోన్మాద పార్టీలు విజృంభిస్తున్న తరుణంలో ఆయన సమర్థవంతంగా గళాన్ని వినిపించారని గుర్తు చేశారు.

ఎంసీపీఐ(యూ) సంతాపం

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల ఎంసీపీఐ(యూ) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సంతాపం ప్రకటించారు. నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకున్ని కోల్పోయామని తెలిపారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని పేర్కొన్నారు.

వామపక్ష దిగ్గజం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆయన మరణం సామ్యవాద, ప్రజాస్వామ్య, వామపక్ష భావజాలానికి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని కొనియాడారు. రాజ్యసభ సమావేశాల్లో క్రమం తప్పకుండా పాల్గొనే వారని తెలిపారు. మతతత్వం, నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా చేసిన ప్రసంగాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు.

ఏచూరి మరణం జాతీయ రాజకీయాలకు తీరని లోటు : టీపీసీసీ నూతన అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆర్థికవేత్త, మేధావి ఏచూరి సీతారాం ఏచూరి మరణం జాతీయ రాజకీయాలకు తీరని లోటని టీపీసీసీ నూతన రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. తెలుగు వాడిగా తన రాజకీయ వాణిని జాతీయస్థాయిలో అద్భుతమైన ప్రతిభ చూపిన గొప్ప నాయకులు అని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసిన యోధుడు ఏచూరి అన్నారు. సీతారామ్ ఏచూరి భార్య సీమా చిస్తీ (సీనియర్ జర్నలిస్ట్)ను కలిసి పరామర్శించారు. ఆయనతోపాటు సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ సప్పల్ తదితరులు ఉన్నారు.

భారత రాజకీయాల్లో అరుదైన వ్యక్తి ఏచూరి : బి వెంకట్

భారత రాజకీయాల్లో సీతారాం ఏచూరికి అరుదైన వ్యక్తి అని అఖిలభారత వ్యవసాయ సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ తెలిపారు. సీతారాం ఏచూరికి ప్రగాఢ విప్లవ జోహార్లు అర్పించారు. ఎత్తిన జెండాను దించకుండా, నమ్మిన సిద్ధాంతంతో రాజీపడకుండా అందరి అభిమానాన్ని చూరగొన్న నేత ఏచూరి అని కొనియాడారు. తెలుగు కుటుంబంలో పుట్టడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు.

పి. సుందరయ్య తర్వాత జాతీయ స్థాయిలో ఏచూరి ప్రసిద్ధి సీతారాం ఏచూరి మేధావిగా అందరికీ తెలిసిన నేత అన్నారు. విద్యార్థి దశలోనే యూనివర్సిటీ అధ్యక్షుడిగా ఎన్నికై , ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆనాడే అందరినీ సంఘటితం చేశారనీ, ఇందిరాగాంధీ రాజీనామా చేసేదాకా కదలనని బీష్మించుకుని కూర్చున్నారని తెలిపారు.

ఏచూరి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు : టీఎస్ యూటీఎఫ్

మార్క్సిస్టు యోధుడు, సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దిగ్భ్రాంతికరమనీ, అభ్యుదయ ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని టీఎస్ యుటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. జంగయ్య, చావ రవి పేర్కొన్నారు.

విద్యారంగానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి విడదీయలేని అనుబంధం ఉందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యుటీఎఫ్, జాతీయ స్థాయిలో ఎస్టీఎఫ్ఐ నిర్వహించిన విద్యాసదస్సులు, మహాసభల్లో ఎస్ఎఫ్ఐ అధ్యక్షునిగా, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా పాల్గొని స్ఫూర్తిదాయక ఉపన్యాసాలతో ఉపాధ్యాయులను ఉత్తేజపరిచారని గుర్తు చేశారు. ఎంపీగా యూపీఏ హయాంలో నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ రూపకల్పనలోనూ, విద్యాహక్కు చట్టం సాధనలోనూ క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. జాతీయ విద్యావిధానం-2020తో విద్యలో కేంద్రీకరణ, వ్యాపారీకరణ పెరిగి పేదలకు విద్య మరింత దూరమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ ప్రయివేటీకరణలో భాగమే జాతీయ పెన్షన్ విధానమనీ, దానిని రద్దు చేసేదాకా పోరాడాలని పిలుపునిచ్చారు. పీఎఫ్, ఆర్‌డీఏ బిల్లును పార్లమెంటులో ఆమోదం పొందకుండా పదేండ్లపాటు అడ్డుకోవటంలో సీతారాం ఏచూరి ముందున్నారని కొనయాడారు. ఆయన మరణం పట్ల టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు, పార్టీకి సానుభూతిని తెలియజేశారు.

క్లిష్ట సమయాల్లో ఏచూరి దిశా నిర్దేశం : బెఫి ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య

సీతారాం ఏచూరి ఎన్నో క్లిష్ట సమయాల్లో దిశానిర్దేశం చేశారని బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య గుర్తు చేశారు. ప్రత్యేకంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచారని తెలిపారు. ఆయన మరణం కార్మికోద్యమానికి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పలువురు ప్రముఖుల సంతాపం

ఏచూరి మరణం పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.

వామపక్ష మేధావిని కోల్పోయాం

- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీల నివాళి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ జాతీయ మాజీ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరనిలోటని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీలు తెలిపాయి. గురువారం హైదరాబాద్‌లో ఆయన చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. సీతారాం ఏచూరి విద్యారంగ సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడారని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై కొట్లాడారని గుర్తు చేశారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగ హక్కులు, సామాజిక తరగతుల హక్కుల కోసం అలుపెరుగని ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేశారని తెలిపారు. ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన వివిధ విశ్వవిద్యాలయాల్లో ఆయన ఉపన్యాసాలు చేశారని వివరించారు. భారత్ వామపక్ష మేధావిని కోల్పోయిందని పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్, సహాయ కార్యదర్శులు కిరణ్, అశోక్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, నాయకులు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆమె చిత్రహింసలు భరించలేం..

- పీఈటీ వేధిస్తున్నారని గురుకుల విద్యార్థినుల ఆందోళన
- తెల్లవారుజామునే రోడ్డుపై బైటాయింపు
- సదరు ఉపాధ్యాయురాలిపై సస్పెన్షన్ వేటు
- పాఠశాలను సందర్శించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్



నవతెలంగాణ - తంగళ్లపల్లి

పీఈటీ వేధింపులు తట్టుకోలేకపోతున్నామంటూ గురుకుల విద్యార్థినులు ఆందోళకు దిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పీఈటీ జ్యోష్ణ తమ పట్ల అరాచకంగా ప్రవర్తిస్తున్నారంటూ గురువారం తెల్లవారుజామున ఐదు గంటలకు విద్యార్థినులు సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. పీఈటీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ.. పీఈటీ జ్యోష్ణ తమను ఇష్టం వచ్చినట్టుగా బూతులు తిడుతూ, ఎలాపడితే అలా కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా బుద్ధులు నేర్పే గురువే.. అసభ్యంగా దూషిస్తే ఆమె నుంచి ఏం నేర్చుకోవాలి.. ఎవరికి చెప్పాలని ప్రశ్నించారు. క్లాస్ సమయంలో కూడా వేధిస్తున్నారని, రక్తం వచ్చేలా కొడుతున్నారని వాపోయారు. ప్రిన్సిపల్, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 580మంది విద్యార్థులు ఉన్న పాఠశాల, కళాశాలలో కనీస వసతులు కూడా లేవన్నారు. విషయం తెలుసుకున్న ఎంఈవో, పోలీసులు ఘటనాస్థలానికి వచ్చి విద్యార్థినులకు నచ్చజెప్పినా నిరసన విరమించేందుకు ఒప్పుకోలేదు. దీంతో ఎంఈవో రఘుపతి అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా కొనసాగుతున్న పీఈటీ జ్యోష్ణను విధుల నుంచి తప్పిస్తున్నట్టు ప్రకటించారు.

గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సాయంత్రం సందర్శించారు. పీఈటీతో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ విద్యార్థినులు ఆందోళన చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈఓ రమేష్ కుమార్ వచ్చారు. విద్యార్థులతో మాట్లాడారు. వెంటనే పీఈటీని తొలగించారు. అనంతరం కలెక్టర్ విద్యాలయానికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపల్‌కు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.



పీసీసీలో వెనకబడిన వర్గాలకు పెద్దపీట

- రాష్ట్రంలో ఉప ఎన్నికలకు అవకాశం లేదు
- ఒకవేళ వచ్చినా అవి మా ఖాతాలోకే :కాంగ్రెస్ చీఫ్ ఖర్గేను కుటుంబ సభ్యులతో కలిసిన నూతన టీపీసీసీ మహేశ్ కుమార్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పీసీసీ అధ్యక్షులు మారిన ప్రతిసారి కొత్త కమిటీలు ఏర్పడతాయని... తన కమిటీల్లో వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేస్తామని నూతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కొత్త కమిటీల విషయంలో ఏఐసీసీ పెద్దలతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ముఖ్యమంత్రి, పార్టీ పెద్దల చేతిలో ఉంటుందని వెల్లడించారు. ఈ దిశలో ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. గురువారం ఢిల్లీలో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను సతీమణి తో కలిసి మహేశ్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన పీసీసీగా అవకాశం కల్పించినందుకు హైకమాండ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

దాదాపు గంట పాటు సాగిన ఈ సమావేశంలో పార్టీ చీఫ్ కీలక సూచనలు చేసినట్టు మహేశ్ కుమార్ గౌడ్ మీడియాకు వెల్లడించారు. కింది స్థాయి కార్యకర్త నుంచి... సీనియర్ల వరకు సమన్వయం చేసుకుంటూ తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేశారన్నారు. అన్ని వర్గాలను కలుపుకుని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించినట్టు తెలిపారు. ఆ దిశలో అట్టడుగున ఉన్న కార్యకర్త నుంచి అన్ని స్థాయిల్లో బలోపేతం చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీకి మరిన్ని ఎక్కువ సీట్లు వచ్చేలా పనిచేస్తానని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తామన్నారు.

ఉప ఎన్నికలకు వచ్చినా... అవి మా ఖాతాలోకే

పార్టీ ఫిరాయించిన అంశంలో హైకోర్టు నిర్ణయాన్ని గౌరవిస్తూనే.. న్యాయపరమైన ప్రత్యామ్నాయాలు చూస్తామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. రాజ్యాంగబద్ధంగా పార్టీ మార్పులపై నడచుకుంటామని వెల్లడించారు. తమ పార్టీ విధానాలు, పాలన చూసి కొందరు నేతలు వస్తే చేర్చుకున్నట్టు చెప్పారు. ప్రతిపక్ష పాత్ర నిర్వహించే స్థితిలో బీఆర్ఎస్ పార్టీ నేతలు లేరన్నారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వారికి సున్నా ఇచ్చారన్నారు. ఆ పార్టీ నాయకత్వం పై నమ్మకం లేకనే నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశం లో ఉప ఎన్నికలు వస్తాయని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ ఎన్నికలు జరిగినా, అవి తమ ఖాతాలోనే పడతాయని ధీమా వ్యక్తం చేశారు.

గురుకులాల సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు

- 28న హైదరాబాద్‌లో మహా ధర్నా
- టీఎస్‌యూటీఎఫ్,గురుకుల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గురుకుల పాఠశాలల, విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్, గురుకుల జేఏసీ డిమాండ్ చేశాయి. ఈ మేరకు దశలవారీ ఆందోళనలతో పాటు ఈ నెల 28న హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహించనున్నట్టు టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి, జేఏసీ నేతలు మామిడి నారాయణ, డాక్టర్ మధుసూదన్, కే జనార్ధన్, నరసింహులు గౌడ్, ఎస్ గణేశ్,బి బిక్షం యాదవ్, ఏ వేదాంత చారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18, 19న పాఠశాలల్లో భోజన విరామ నిరసన ప్రదర్శనలు నిర్వహించాలనీ, 22,23 జిల్లా కలెక్టర్లకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 1022 గురుకుల పాఠశాలలు ఐదు శాఖల పరిధిలో ఆరు సొసైటీల కింద నడుస్తున్నాయని తెలిపారు. వీటిలో సుమారు 30 వేల వరకు ఉపాధ్యాయ, ఉద్యోగులు, ఆరు లక్షల మంది విద్యార్థులు ఐదో తరగతి నుంచి పీజీ వరకు చదువుతున్నారని పేర్కొన్నారు. సుమారు 700 వరకు గురుకులాలు అద్దె భవనాల్లో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు సౌకర్యాలు లేకుండా, స్టాఫ్ ఉండేందుకు క్వార్టర్స్ లేకుండా నడుస్తున్నాయని పేర్కొన్నారు. అయినా ఉపాధ్యాయులు, ప్రధాన ఆచార్యులు శక్తివంచన లేకుండా నాణ్యమైన విద్యను అందించడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. ఎనిమిదేండ్ల క్రితం పెంచిన మెస్ చార్జీలు, మంచాలు తదితర మౌలిక వసతులు లేవని పేర్కొన్నారు. ఆ సమస్యలను పరిష్కరించాలని పలుసార్లు అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినట్టు గుర్తు చేశారు. అన్ని గురుకులాలకు కాల నిర్ణయం పట్టికను మార్పు చేయటం విడ్డూరంగా ఉందని తెలిపారు. దీనిపై విద్యార్థి, ఉపాధ్యాయ వర్గంలో తీవ్రమైన అసంతృప్తి వ్యక్తమవుతున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అనేక సౌకర్యాలను గురుకుల ఉపాధ్యాయులకు వర్తింప చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి, ఆయా శాఖల ప్రధాన కార్యదర్శులకు దశలవారీ ఆందోళన కార్యక్రమాల నోటీసులను అందించినట్టు తెలిపారు. 24 డిమాండ్ల పైన పూర్తిస్థాయి చర్చ జరపాలనీ, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాలు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దశలవారీ ఆందోళనా కార్యక్రమాల్లో విద్యార్థి సంఘాలు, యువజన, ప్రజాస్థానిక సంఘాలు పాల్గొనున్నట్టు తెలిపారు.

బీసీ గురుకుల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

- ఎంజేసీ కార్యదర్శి బడుగు సైదులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బీసీ గురుకుల విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తున్నామని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024- టెక్‌ఏరోస్ ఇన్నోవేషన్స్, ఎంజేపీ టీఎస్‌బీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ సహకారం, తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో , తుర్కపల్లిలోని(బాలుర)పాఠశాలలో నిర్వహించిన రోబోటిక్స్, డ్రోన్స్ టెక్ ఎక్స్‌పోను ప్రారంభించినట్టు తెలిపారు.

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచుతూ వారికి అవసరమైన సాంకేతిక నైపుణ్యం అందించే లక్ష్యంతో ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రేపటి ప్రపంచాన్ని శాసించే రోబోటిక్స్, డ్రోన్స్ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలుస్తుందనీ, రేపటి సైంటిస్టులుగా తయారు చేసేలక్ష్యంతోనే విద్యార్థులకు సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకువచ్చామని బడుగు తెలిపారు.

చిన్నారిపై లైంగికదాడి, హత్య కేసులో దోషికి మరణ శిక్ష

- సంగారెడ్డి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు సంచలన తీర్పు
- బాధితురాలి కుటుంబానికి రూ.10 లక్షలివ్వాలని ఆదేశం
- 27ఏండ్ల తరువాత జిల్లాలో తొలిసారి మరణ శిక్ష
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి, పటాన్‌చెరు

అభం శుభం తెలియని ఓ చిన్నారిపై తాగిన మత్తులో లైంగికదాడికి పాల్పడి.. నిర్దాక్షిణ్యంగా హత్య చేసిన వ్యక్తికి సంగారెడ్డి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు మరణ శిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్.. అదనపు ఎస్పీ సంజీవరావుతో కలిసి గురువారం వెల్లడించారు.పటాన్‌చెరు మండలంలోని భానూర్ శివారులో గల ఆదిత్రి కన్‌స్ట్రక్షన్ కంపెనీలో లేబర్ మేస్త్రి చింతల శ్రీనివాసరావు వద్ద శంకర్- ఉమాదేవి దంపతులు పనికి వెళ్తుండేవారు. అయితే, 16-10-2023న చైతన్య కంపెనీలో పనికి వెళ్లాలని వారికి శ్రీనివాసరావు చెప్పాడు. దాంతో వారి మనుమరాలు(5)ను సెక్యూరిటీ గార్డ్ వద్ద ఉంచి.. పనికి వెళ్లారు. కాగా, వారి పక్క గదిలో నివాసం ఉండే బీహార్‌కు చెందిన గఫాపర్(55) ఆ రోజు పనికి వెళ్లకుండా మద్యం తాగి రూంలో ఉన్నాడు. సుమారు ఉదయం 11 గంటల సమయంలో సెక్యూరిటీగార్డ్ వద్ద ఉన్న చిన్నారిని చూసి.. బాలిక తనకు తెలుసని, కూల్‌డ్రింక్ తాగించి తీసుకొస్తానని చెప్పి తీసుకెళ్లాడు. మద్యం కలిపిన కూల్ డ్రింక్‌ను చిన్నారికి తాగించి కొద్ది దూరంలో ఉన్న పత్తి చేనులోకి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడు. ఆ తర్వాత ఎవరికైనా చెబుతుందేమోనన్న భయంతో పాపను హత్య చేశాడు. మృతదేహాన్ని అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. విషయం తెలుసుకున్న మేస్త్రి చింతల శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అప్పటి సీఐ రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేశారు. డీఎస్పీ పురుషోత్తంరెడ్డి చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను విన్న స్పెషల్ ఫోక్సో న్యాయమూర్తి జయంతి.. దోషికి మరణ శిక్ష విధించారు. అతను చనిపోయే వరకు ఉరి తీయాలంటూ సంచలన తీర్పునిచ్చారు. అలాగే, చిన్నారి కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించారు. 27 ఏండ్ల తర్వాత జిల్లాలో మొదటిసారి ఫోక్సో కేసులో దోషికి ఉరిశిక్ష విధించడం సంచలనంగా మారింది. దోషికి శిక్షపడేలా కృషి చేసిన అదనపు ఎస్పీ సంజీవరావు, అశోక్, అప్పటి బిడియల్ భానూర్ సీఐ రవీందర్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు పురుషోత్తం రెడ్డి, పిపిలు అనంత రావ్ కులకర్ణి, కృష్ణ, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ సౌజన్య, కోర్ట్ డ్యూటీ అధికారులు వెంకటేశ్వర్లు, రఫీక్, సీత నాయక్, కోర్ట్ లైజనింగ్ అధికారి కె.సత్యనారాయణ, ఎస్ఐ, డీసీఆర్బీ సీఐ బి.రమేష్‌ను ఎస్పీ అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ అమలుపై అధ్యయన కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ కమిటీ వర్గీకరణ అమలుపై అధ్యయనం చేసి సిఫారసులను చేయనున్నది. కమిటీ చైర్మెన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మెన్‌గా దామోదర రాజనర్సింహ, కమిటీ సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఉన్నారు.

నవచిత్రం

వరద బాధితులకు అండగా..

తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ విరాళం



ప్రసాద్, ప్రభాకర్, వినోద్ బాల

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరద బాధతుల సహాయార్థం తమ వంతు ఆర్థిక సహాయాన్ని తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (టీటీడీపీసీ) ప్రకటించింది.

ఈ సందర్భంగా ఫిలింఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగు టీవీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. టీటీడీపీసీ సెక్రటరీ వినోద్ బాల మాట్లాడుతూ, 'ఎలాంటి ప్రకృతి విపత్తులు ఎదురైనా అండగా నిలబడేందుకు సిద్ధంగా ఉన్నాం' అని చెప్పారు. '260 మంది సీరియల్ ప్రొడ్యూసర్స్‌లో 60 మందే ఇప్పుడు యాక్టీవ్‌గా సీరియల్స్ చేస్తున్నారు. అయినా 5 వేల నుంచి 25 వేల వరకు మీకు తోచినంత విరాళం ఇవ్వాలని కోరాం. ఈ డబ్బుకు మరికొంత మా అసోసియేషన్ ఫండ్ నుంచి యాడ్ చేసి 10 లక్షల నుంచి 15 లక్షల వరకు ఎంత కలెక్ట్ అయితే అంత డబ్బు రెండు తెలుగు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌కు డొనేట్ చేస్తాం' అని టీటీడీపీసీ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు చెప్పారు.

ప్రకృతిని కాపాడే పాత్ర




ఆదిత్య ఓం

ఆదిత్య ఓం నటిస్తున్న 'బంది' సినిమాని గల్లీ సినిమా బ్యానర్ మీద వెంకటేశ్వర రావు దగ్గు, తిరుమల రఘు నిర్మిస్తుండగా.. తిరుమల రఘు దర్శకత్వం వహించారు.

తాజాగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు.

దర్శక, నిర్మాత రఘు తిరుమల మాట్లాడుతూ, 'ఇది నాకు మొదటి చిత్రం. ఆదిత్య ఓం సపోర్ట్ వల్లే ఈ మూవీని చేయగలిగాను. సినిమాలో కేవలం ఒక్క క్యారెక్టరే ఉంటుంది. ఆదిత్య వర్మ అనే పాత్రతోనే ఈ మూవీ ఉంటుంది. ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పోరేట్ కంపెనీలకు సపోర్ట్ చేసే పాత్రలో ఆదిత్య కనిపిస్తారు. అలాంటి లీగల్ అడ్వైజర్ పాత్రని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది? అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ప్రకృతిని ఎలా కాపాడుతాడు? అనేది చివరకు చూస్తారు' అని అన్నారు.



సుధీర్‌బాబు, ఆర్ణ

తండ్రీ కొడుకుల అనుబంధం

హీరో సుధీర్ బాబు నటిస్తున్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో సీఏఎం ఎంటర్‌టైన్‌మెంట్, వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. గురువారం హీరో నాని ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు.

హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ,'నాన్న గురించి ఎంత చెప్పినా సరిపోదు. టీజర్ చూస్తే ఈ సినిమా థీమ్ అందరికీ అర్థమై ఉంటుంది. ఇది మార్వెల్ సూపర్ హీరో సినిమా కాదు. కానీ ఆ సినిమాల్లో హీరోలకి ఉండే సూపర్ పవర్ ఈ సినిమాలో ఉంది. ఆ పవర్ పేరు ప్రేమ. ఇద్దరు సూపర్ హీరోల మధ్య జరిగే లవ్ స్టోరీ ఇది. నా కెరీర్‌లో బాగా సంతృప్తినిచ్చిన చిత్రమిది. దర్శకుడు అభిలాస్ సినిమాని అత్యద్భుతంగా తెరకెక్కించాడు. అతని ప్రతిభని వెండితెరపై చూస్తారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. అక్టోబర్ 11న విడుదల చేస్తున్నాం' అని అన్నారు.

'ఫాదర్ సన్ మధ్య జరిగే బ్యూటీఫుల్ స్టోరీ ఇది.ఇందులోని భావోద్వేగాలు అందరి మనసుల్ని తాకుతాయి' అని డైరెక్టర్ అభిలాష్ కంకర అన్నారు.

కుటుంబమంతా చూడొచ్చు



మనీషా కంద్కూర్, రాజ్‌తరుణ్

హీరో రాజ్ తరుణ్ నటించిన న్యూ ఏజ్ ఎంటర్‌టైనర్ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్వి కిరణ్ కుమార్ నిర్మించిన ఈ చిత్రానికి జె.శివసాయి వర్ధన్ డైరెక్టర్. దర్శకుడు మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. మనీషా కంద్కూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా నేడు (శుక్రవారం) విడుదల కానుంది.

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, 'ఎప్పుడో వచ్చిన ఒక థాట్‌ని సాయికి చెప్తే దాన్ని చాలా అద్భుతంగా మలిచి ఈ సినిమాని చేశాడు. ఇలాంటి పాయింట్‌ని ఫ్యామిలీ అంతా చూసే విధంగా మలిచాడు. కథ, మాటలు, సాంగ్స్, డైలాగ్స్, ఎమోషన్స్ అన్ని పక్కాగా కుదిరాయి. మంచి మెసేజ్ కూడా ఉంటుంది. ప్రజెంట్ జనరేషన్ ఎదుర్కొంటున్న సమస్య ఇందులో ఉంది. ఈ సినిమా ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రేక్షకులను నిరుత్సాహపర్చదు. అంత అద్భుతంగా దర్శకుడు శివసాయి దీన్ని తెరకెక్కించాడు' అని తెలిపారు.

ఆటలు



త్వరలో సీఎం కప్ పోటీలు

- కాంట్రాక్టు కోచ్‌లను క్రమబద్ధీకరిస్తాం
- శాట్జ్ చైర్మెన్ శివసేనా రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ ఏర్పడిన పదేండ్లలో క్రీడా రంగానికి తీరని అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తొమ్మిది నెలల స్వల్ప సమయంలోనే క్రీడా రంగానికి స్వర్ణయుగం వచ్చిందని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్) చైర్మెన్ కే. శివసేనా రెడ్డి తెలిపారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఇటీవల ఇంటర్‌కాంటినెంటల్ కప్ అంతర్జాతీయ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఎల్బీ స్టేడియంలోని శాట్జ్ కార్యాలయంలో శివసేనా రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ క్రీడా రంగంలో గుణాత్మక మార్పులు తీసుకురావటంలో భాగంగా శాట్జ్ చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా శివసేనా రెడ్డి వెల్లడించారు.

సీఎం కప్ పోటీలు

అతి త్వరలోనే సీఎం కప్ పోటీలను నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. గతంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహించగా.. ఇక నుంచి గ్రామ స్థాయి క్రీడా పోటీలను సైతం చేర్చనున్నాం. రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నగదు బహుమతి సైతం అందించనున్నాం. శాట్జ్ యంత్రాంగం సీఎం కప్ రోడ్‌మ్యాప్ రూపకల్పన చేస్తోంది. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం.

సమగ్రంగా క్రీడా విధానం

తెలంగాణ క్రీడా విధానంపై గత ప్రభుత్వం పదేండ్లు కాలయాపన చేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో సహా విదేశీ పర్యటనలు చేసి అధ్యయనాల పేరిటి కాలక్షేపం చేసింది. పాలసీ రూపకల్పనకు ప్రయివేటు ఏజెన్సీకి కాంట్రాక్టు ఇచ్చినా.. ఇప్పటికీ అతిగతీ లేదు. స్పోర్ట్స్ పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. ఇప్పటికే క్రీడా విధానంపై సమావేశాల్లో చర్చించాం. క్రీడా రంగంలో అన్ని అంశాలను మిళితం చేస్తూ సమగ్రంగా స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తున్నాం. మరో ఆరు నెలల్లో స్పోర్ట్స్ పాలసీ ప్రజల ముందు ఉంచుతాం. కాంట్రాక్టు కోచ్‌లను సైతం క్రమబద్దీకరణ చేస్తాం. శాట్జ్ తరఫున కొత్త కోచ్‌ల నియామకాలు చేపట్టనున్నాం.

క్రీడలకు భారీ బడ్జెట్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడాభిమాని. రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడా రంగానికి పెద్ద పీట వేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా రూ.364 కోట్లు క్రీడలకు కేటాయించారు. ప్రతి జిల్లాకు ఓ క్రీడా పాఠశాల ఏర్పాటుతో త్వరలో ఏర్పాటు కానున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీకి అనుసంధానం చేయాలనే సీఎం ఆలోచనతో ముందుకెళ్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దనున్నాం.

సాకర్‌కు పూర్వ వైభవం

శాట్జ్ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే అంతర్జాతీయ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించటం సంతోషంగా ఉంది. జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను సైతం తెలంగాణ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరిపాం.

భారత్, మారిషస్, సిరియాలు పోటీపడిన ఇంటర్ కాంటినెంటల్ కప్‌ను గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాం. రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, శాట్జ్ యంత్రాంగం సిద్ధంగా ఉంది.ఇంటర్‌కాంటినెంటల్ కప్ నిర్వహణతో హైదరాబాద్‌లో సాకర్‌కు మళ్లీ పూర్వ వైభవం రానుంది.

ఇషాన్ సెంచరీ



అనంతపురం : ఇషాన్ కిషన్ (111) సెంచరీతో చెలరేగాడు. అపరాజీత్ (78), రుతురాజ్ (46 నాటౌట్), సాయి సుదర్శన్ (43), పాటిదార్ (40) సైతం రాణించటంతో ఇండియా-బితో మ్యాచ్‌లో ఇండియా-సీ తొలి ఇన్నింగ్స్‌లో 357/5 పరుగులు చేసింది. ముకేశ్ కుమార్ (3/76) మూడు వికెట్లతో మెరిశాడు. ఇండియా-డితో మ్యాచ్‌లో ఇండియా-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 288/8 పరుగులు చేసింది. ములాని (88), తనుశ్ (53) అర్థ సెంచరీలతో ఆదుకున్నారు. హర్షిత్ రానా, కావేరప్ప, అర్షదీప్‌లు రెండేసి వికెట్లు పడగొట్టారు.

అజేయ భారత్



బీజింగ్ : ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో హాకీ ఇండియా అజేయంగా నిలిచింది. దక్షిణ కొరియా 3-1తో గెలుపొంది వరుసగా నాల్గో విజయం సాధించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ (9, 43వ నిమిషం), అరాజీత్ సింగ్ (8వ నిమిషం) గోల్స్ కొట్టారు. ఇప్పటికే సెమీఫైనల్స్‌కు చేరుకున్న హాకీ ఇండియా.. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది.

బంగ్లా టెస్టు జట్టు ఎంపిక



ఢాకా : భారత్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు బంగ్లాదేశ్ జట్టును గురువారం ప్రకటించింది. నజ్ముల్ శాంటో కెప్టెన్‌గా ఎంపిక కాగా.. మర్డర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న షకిబ్ అల్ హసన్‌కు సైతం జట్టులో చోటు దక్కింది. యువ వికెట్ కీపర్, బ్యాటర్ జేకర్ అలీ టెస్టులో తిరిగి చోటు సాధించాడు. భారత్, బంగ్లాదేశ్ తొలి టెస్టు సెప్టెంబర్ 19న చెన్నైలో షురూ కానుండగా.. సెప్టెంబర్ 27 నుంచి కాన్పూర్‌లో రెండో టెస్టు జరుగనుంది. సెప్టెంబర్ 15న బంగ్లా జట్టు చెన్నైకి చేరుకోనుంది.

బంగ్లాదేశ్ టెస్టు జట్టు : నజ్ముల్ శాంటో (కెప్టెన్), మహ్మదుల్ హసన్, జాకిర్ హసన్, ఇస్లామ్, మోమినుల్ హాక్, ముష్ఫీకర్ రహీమ్, షకిబ్ అల్ హసన్, లిటన్ దాస్, మెహిది హసన్ మిరాజ్, తైజుల్ ఇస్లామ్, నయిం హసన్, నహిద్ రానా, హసన్ మహ్మద్, టస్కిన్ అహ్మద్, సయ్యద్ అహ్మద్, జేకర్ అలీ.



తెలుగు రాష్ట్రాలతో ఏచూరికి ప్రత్యేక అనుబంధం

- విభజన సమయంలో క్రియాశీలక పాత్ర
- ఉభయ రాష్ట్రాలకు నష్టం జరగకుండా పార్లమెంటులో వ్యవహారం
- విద్యుత్ ఉద్యమం, భూపోరాటం, మహాజన పాదయాత్రలో భాగస్వామ్యం
- అనేక ఉద్యమాలకు దిశానిర్దేశం చేసిన సీపీఐ(ఎం) అగ్రనేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు రాష్ట్రాలతో, ముఖ్యంగా ప్రజలతో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ప్రత్యేక అనుబంధం ఉన్నది. ఆయన సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత ఉభయ రాష్ట్రాల్లోనూ అన్ని కీలక సమయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రత్యక్షంగా పార్టీ సమావేశాల్లో పాల్గొని ఉద్యమాల రూపకల్పనకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లో ఆయన బాల్యం గడపడంతోపాటు విద్యాభ్యాసం చేశారు. దీంతో ఈ నగరంతో ఆయనకు విడదీయలేని అనుబంధ ఉన్నది. ఇక్కడికి వచ్చినపుడు అనేక సభల్లో మాట్లాడేటపుడు 'నేను ఢిల్లీకి వెళ్లి చాలా కాలం అయ్యింది. అక్కడ తెలుగు మాట్లాడే అవకాశం రాదు. ఇంగ్లీష్, హిందీలోనే మాట్లాడాలి. ఇప్పుడు తెలుగులో మాట్లాడ్డం కష్టమే. అయినా మీకోసం మాట్లాడ్డానికి ప్రయత్నిస్తాను. ఏమైనా తప్పులు మాట్లాడితే క్షమించండి.'అన్న ఏచూరి మాటలు అందరికీ గుర్తుకొస్తాయి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రపంచబ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంతోపాటు విద్యుత్ ఉద్యమంలో తనదైన పాత్రను నిర్వహించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఏడు నెలలపాటు సాగిన భూపోరాటంలోనూ ముఖ్యభూమికను పోషించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ సాధనలో కూడా ఆయన పార్టీకి అనేక సూచనలు ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో సున్నితమైన వాతావరణం నెలకొన్న సందర్భంలోనూ పార్టీ తీసుకున్న సైద్ధాంతిక నిర్ణయాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో ఎత్తుగడలను రూపొందించడంలో ఆయన తోడ్పాటునందించారు. తెలంగాణ అంశంపై యూపీఏ-1 హయాంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోకుండా ఇతర పార్టీలపై నెట్టివేయడంపై 'మా భుజాల మీద తుపాకీ పెట్టి ఎందుకు కాల్చుతారు'అన్న సీతారాం ఏచూరి మాటలు రాజకీయ పార్టీల నాయకులతోపాటు ప్రజలను ఆలోచింపజేశాయి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహాజన పాదయాత్ర సుదీర్ఘంగా సాగింది. అందులోనూ ప్రత్యక్షంగా భాగస్వాములయ్యారు. పాదయాత్రలో నడిచి ప్రజలతో మమేకమయ్యారు. మహాజన పాదయాత్ర ప్రారంభసభలో ప్రకాశ్ అంబేద్కర్, ముగింపు సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో కలిసి సీతారాం ఏచూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇలా అనేక ఉద్యమాలు, కీలక సమయాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆయన తన పాత్రను నిర్వహించారు.

మానసిక రోగి దాడికి యత్నం

- వెంటనే నిలువరించాం : వైద్యవిద్య సంచాలకురాలు డాక్టర్ వాణి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో బుధవారం ఒక మానసిక రోగి దాడికి ప్రయత్నించగా వెంటనే నిలువరించినట్టు రాష్ట్ర వైద్యవిద్య సంచాలకురాలు డాక్టర్ వాణి తెలిపారు. ఈ మేరకు ఆమె గురువారం వివరణ ఇచ్చారు. ఆ ఘటన తర్వాత సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేశామనీ, వారంతా షిఫ్టుల వారీగా భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. కొన్ని పత్రికల్లో రోగి సహాయకుడు దాడికి ప్రయత్నించినట్టుగా పేర్కొన్నారనీ, అయితే అది సరి కాదని ఆమె స్పష్టం చేశారు.

లేనిది ఉన్నట్టు.. ఉన్నది లేనట్టు..!

తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్ల మాయాజాలం

- అక్రమార్కులతో కొందరు కుమ్మక్కు
- సర్కార్, భూదాన్ భూములే టార్గెట్
- కేసులు నమోదవుతున్నా మారని తీరు
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

కొందరు తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్ల తీరుమొత్తం రెవెన్యూ వ్యవస్థకే మచ్చగా మారింది. వారి మాయాజాలంతో 'ఉన్నది లేనట్టుగా.. లేనిది ఉన్నట్టుగా' చూపుతున్నారు. అక్రమార్కులతో చేతులు కలిపి ప్రభుత్వ భూములకే ఎసరు పెట్టేందుకు యత్నిస్తున్నారు. అక్రమార్జనకు అలవాటుపడి అడ్డదారులు తొక్కుతూ.. డాక్యుమెంట్ రైటర్లు కబ్జాకోరు కుమ్మక్కై ప్రభుత్వ ఉత్తర్వులను సైతం పక్కన పెట్టేస్తున్నారు. ప్రభుత్వ భూములను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోనూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక.. ఆయా శాఖలపై ఎప్పటికప్పుడూ సమీక్షలు జరగకపోవడంతో సదరు అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతున్నట్టు తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేసులు నమోదవుతున్నా.. సదరు అధికారుల్లో ఏ మాత్రం మార్పు రావడం లేదు.



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు, 15 తహసీల్దార్ కార్యాలయాలు, 12 సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు ఉన్నాయి. దుండిగల్, కుత్బుల్లాపూర్, కాప్రా, మేడ్చల్, కీసర, శామిర్‌పేట, మూడుచింతలపల్లి, ఘట్‌కేసర్, అల్వాల్ మండలాలపై రియల్ ఎస్టేట్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాలు, మున్సిపాల్టీలు కావడంతో వెంచర్లు, వ్యవసాయ, ప్రభుత్వ భూములు, చెరువులు కూడా బాగానే ఉన్నాయి. ఈ ఏరియాల్లో రియల్ ఎస్టేట్, వెంచర్ల వ్యాపారం జోరుగా జరుగుతోంది. ఇక్కడ ఆర్థిక లావాదేవీలతోపాటు చిక్కులు సైతం అధికంగానే ఉంటాయి. వీటిని ఆసరాగా చేసుకుంటున్న కొందరు తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లు చేతులు తడిపితే కానీ పని చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. సర్కార్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ భారీగా అవకతవకలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ లే అవుట్లలో రిజిస్ట్రేషన్లు చేయొద్దని 2020 ఆగస్టులో గత ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. హెచ్‌ఎండీఏ, గ్రామ పంచాయతీల అనుమతి లేని ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు చేయొద్దని ఉత్వర్వుల్లో పేర్కొంది. అయినా కొందరు తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూములను ప్రయివేటు భూములుగా మార్చడం.. తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి చనిపోయిన వారి భూములను స్వాహా చేసేందుకు యత్నించడం, గిఫ్ట్ డీడీ పేపర్స్‌తో వ్యాలీడ్ కాని పత్రాలతో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయడం, ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం, ప్రభుత్వ, భూదాన్ భూములను పట్టాగా మార్చేందుకు యత్నించడం తదితర పనులు జిల్లాలో జోరుగా సాగాయి. ఇలాంటి అధికారులపై అక్కడక్కడ కేసులు నమోదవుతున్నా.. వారిలో మాత్రం పెద్దగా మార్పు రాకపోగా.. అక్రమ రిజిస్ట్రేషన్లలో మరింత జోరు పెరిగింది.

చాకచక్యంగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు

రెవెన్యూ విషయంలో ఉన్నతాధికారులు చాకచక్యంగా వ్యవహరిస్తున్నా.. కొందరు తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లు లెక్క చేయడం లేదు. జిల్లా కలెక్టర్ విచారణ చేపడుతున్నా.. సదరు అధికారుల్లో మార్పు రావడం లేదు. ఇటీవల కాప్రా మండలంలో ప్రభుత్వ భూమిని ప్రయివేటు భూమిగా రిజిస్ట్రేషన్ చేసిన విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో జిల్లా కలెక్టర్ విచారణ జరిపి, అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, చర్యలు తీసుకోవాలని సీసీఎల్‌ఏ కమిషనర్‌ను కోరారు. అలాగే, ఇటీవల మేడ్చల్ తహసీల్దార్ రూ.100 కోట్ల భూదాన్ భూమిని పట్టాగా మార్చేందుకు ఏకంగా కీసర ఆర్డీఓను బురిడీ కొట్టించి జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్‌ఓసీ తీసుకునే ప్రయత్నం చేశారు. కానీ కలెక్టర్ చాకచక్యంగా వ్యవహరించి తహసీల్దార్ సిఫారసును హోల్డ్ చేసి అంతర్గత విచారణ చేపట్టగా.. అది భూదాన్ భూమిగా తేలింది. విషయం తెలుసుకున్న సదరు తహసీల్దార్ లాంగ్ లీవ్‌లో వెళ్లారు. మేడ్చల్ నుంచి బదిలీ చేయించుకునే ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం.

కేసులు నమోదు ఇలా..

1. నిజాంపేట మున్సిపాల్టీ పరిధిలోని ఎర్రకుంట చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలకు సహకరించినట్టుగా స్థానిక తహసీల్దార్‌పై కేసు నమోదైంది. వీటిపై హైడ్రా కమిషనర్ ఫిర్యాదు మేరకు ఆగస్టు 30వ తేదీన పోలీసులు నిజాంపేట తహసీల్దార్‌పై కేసు నమోదు చేశారు.

2. ప్రగతినగర్ వాసవీ ఎన్‌క్లేవ్ సమీపంలో ప్లాట్‌ను తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేశారని కుత్బుల్లాపూర్‌లో పని చేసిన ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లపై కేసు నమోదైంది. తప్పుడు పత్రాలతో గిఫ్ట్ డీడీ పేపర్స్‌తో వ్యాలీడ్‌కాని పత్రాలతో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి.

3. ప్రభుత్వ భూమిని ప్రయివేటు భూమిగా రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. కాప్రా మండలంలో సర్వే నెంబర్ 199లోని ప్రభుత్వ భూమిని.. సర్వే నెంబర్ 177లో పట్టా భూమిగా చూపిస్తూ.. కొంత మంది భూ విక్రయదారులతో కలిసి అప్పటి కాప్రా తహసీల్దార్ మరికొందరు అధికారులతో కలిసి తప్పుడు పత్రాలు సృష్టించారు. అప్పటి సబ్ రిజిస్ట్రార్ సహకారంతో ప్రభుత్వ భూమిని ప్రయివేటు భూమిగా రిజిస్ట్రేషన్ చేశారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో కలెక్టర్ విచారణ చేపట్టి అధికార దుర్వినియోగం జరిగినట్టు నిర్ధారణ కావడంతో చర్యలు తీసుకోవాలని సీసీఎల్‌ఏ కమిషనర్‌ను కోరారు.

4. బౌరంపేటలో చనిపోయిన మహిళ పేరిట ఫేక్ డాక్యుమెంట్లు తయారు చేసి ఆమెకు చెందిన రూ.20 కోట్ల విలువైన 1950 గజాల స్థలాన్ని కాజేశారు. నిందితులను పోలీసులు అరెస్టు చేసినా.. కేసును వెలుగులోకి రాకుండా ప్రయత్నించడం, అధికారులు సైతం డాక్యుమెంట్లను పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.

మున్సిపల్ సిబ్బందికి రూ.26 వేల వేతనం ఇవ్వాలి

- అక్టోబర్ 8న చలో హైదరాబాద్ : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



మున్సిపల్ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం రూ.26 వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ సమావేశం పాలడుగు సుధాకర్ అధ్యక్షతన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. నివేదికను ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు ప్రవేశపెట్టారు. అనంతరం పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించబోయే రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ హక్కుల కోసం కార్మికులంతా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఈనెల 21న మున్సిపాల్టీల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలనీ, 25న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేయాలని కోరారు. అక్టోబర్ 8న హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, ఆ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యర్రా నర్సింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్‌పిల సమస్యలను పరిష్కరించాలి

- కనీస వేతనం అమలు చేయాలి : పాలడుగు భాస్కర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మెప్మా ఆర్‌పీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలనీ, వారికి కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్‌పీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో 17 ఏండ్లుగా మున్సిపాల్టీల్లో ఉన్న ఎస్‌హెచ్‌జీ, ఎస్‌ఎల్‌ఎఫ్, ఈఎల్‌ఎఫ్, టీవీఎఫ్‌లకు బుక్ కీపింగ్, మహిళలకు బ్యాంకు రుణాలు, స్త్రీనిధి నుంచి రుణాలిప్పించడంలోనూ, సకాలంలో చెల్లించేలా సభ్యులను ఒప్పించడంలోనూ ఆర్‌పీల పాత్ర కీలకమని చెప్పారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సీఐటీయూ ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ మాట్లాడుతూ.. తెలంగాణకు హరిత హారంలో పట్టణ ప్రగతి, తడి - పొడి చెత్తను వేరు చేయడం, తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేయించడం, స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా ఫోన్‌లో ఓటింగ్, ఫీడ్ బ్యాక్ పనులు చేయడం, మున్సిపాలిటీని ఓడిఎఫ్‌గా మార్చడానికి ఇంటింటికీ తిరిగి మరుగుదొడ్లు నిర్మించుకోవడంలో ఆర్‌పీలు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. డబుల్ బెడ్‌రూమ్ సర్వే, అనాథ పిల్లల సర్వే, బతుకమ్మ చీరల పంపిణీ, కరోనా సమయంలో కూడా కుటుంబాన్ని లెక్కచేయకుండా బాధ్యతగా ప్రజలకు సేవ చేశారని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు విజయవంతంగా అందించడంలో వారి పాత్ర కీలకమన్నారు. ఆర్‌పీలకు తక్షణమే కనీస వేతనం ఇవ్వాలనీ, డ్రస్ కోడ్, గుర్తింపు కార్డుల సౌకర్యం వంటివి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాజుల చంద్రకళ, దుంబాల శ్రీరేవతి, బాలమణి, మంజుల, రజిత తదితరులు పాల్గొన్నారు.

మైక్రోసాఫ్ట్ 'ఎక్‌బాక్స్'లో 650 ఉద్యోగులపై వేటు

ఈ ఏడాదిలో మూడోసారి ఉద్వాసనలు



న్యూఢిల్లీ : దిగ్గజ టెక్ కంపెనీ మైక్రోసాఫ్ట్‌కు చెందిన వీడియో గేమ్స్ డివిజన్ ఎక్స్‌బాక్స్‌లో వందలాది మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారు. ఈ సంస్థ 650మంది ఉద్యోగులపై వేటు వేయనుందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. కంపెనీ ఖర్చులను తగ్గించడానికి తోడు యాక్టివిజన్ బ్లిజార్డ్ ఇంక్‌ను 69 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తోన్న నేపథ్యంలో ఉద్వాసనలు చేపడుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు మైక్రోసాఫ్ట్‌లో మూడోసారి తొలగింపులు చేపట్టడం గమనార్హం.

సిబ్బందిని తొలగిస్తున్నప్పటికీ తమ గేమ్‌లు, పరికరాలు, సేవలు రద్దు చేయడం లేదని.. స్టూడియోలను మూసివేయడం లేదని ఆ కంపెనీ పేర్కొన్నట్టు బ్లూమ్‌బర్గ్ తెలిపింది. ఈ ఏడాది జనవరిలోనూ మైక్రోసాఫ్ట్ 1,900 మంది ఉద్యోగులకు కోత పెట్టింది. వాటిలో చాలా ఉద్యోగాలు యాక్టివిజన్ యూనిట్లు, స్టూడియోల్లోనే చోటుచేసుకున్నాయి. మరోమారు గడిచిన మే లోనూ మైక్రోసాఫ్ట్ నాలుగు స్టూడియోలను మూసి వేసింది. జెనిమాక్స్‌ను 7.5 బిలియన్ డాలర్లకు స్వాధీనం చేసుకునే ప్రక్రియలో స్టూడియోలను మూసి వేయడం ద్వారా అనేక మంది సిబ్బందిని ఇంటికి పంపించింది.

ఇది కేవలం మైక్రోసాఫ్ట్‌లో మాత్రమే జరగడం లేదని.. గేమింగ్ పరిశ్రమలోనే ఏదో సంక్షోభానికి సంకేతమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సోనీ గ్రూపు కార్ప్‌నకు చెందిన ఇంటరాక్టివ్ సాఫ్ట్‌వేర్ ఐఎన్‌సీ, ఎలక్ట్రానిక్ ఆర్ట్స్‌లోనూ ఇటీవల ఉద్యోగులకు ఉద్వాసనలు జరిగాయి. మరోవైపు మార్కి ప్రాజెక్ట్‌ను పూర్తిగా మూసివేశారు. గేమింగ్ రంగంలో మందగమనం వల్లే ఈ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని అంచనా.

పిడబ్ల్యుసిలో 1800 మందికి కోత

అమెరికాలోని ఆర్థిక సేవల దిగ్గజం ప్రైస్ వాటర్ హౌస్‌కూపర్స్ (పీడబ్ల్యూసీ) ఉద్యోగులకు కోత పెడుతోంది. ఆ సంస్థ 2009 తర్వాత తొలి సారి ఉద్వాసనలకు పాల్పడనుంది. అమెరికాలో దాదాపు 1800 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగిం చేందుకు తాజాగా సిద్ధమయ్యింది. అసోసి యేట్స్, మేనేజింగ్ డైరెక్టర్లు, బిజినెస్ సర్వీసులు, ఆడిట్, పన్ను విభాగాల్లో పనిచేసే ఉద్యోగులపై ప్రధానంగా ప్రభావం పడనుందని రిపోర్టులు వస్తున్నాయి. ప్రధానంగా పీడబ్ల్యూసీ అడ్వైజరీ, ప్రోడక్ట్స్, టెక్నాలజీ ఆపరేషన్స్ విభాగాలపై పెను ప్రభావం పడనుందని తెలుస్తోంది. బాధితుల్లో సగం మంది అమెరికా వెలుపల పనిచేసే ఉద్యో గులేనని సమాచారం. విస్తృత పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పీడబ్ల్యూసీ యూఎస్ లీడర్ పౌల్ గ్రిగ్స్ తెలిపారు.

బిజినెస్

మారుతి స్విఫ్ట్‌లో సిఎన్‌జి ఆవిష్కరణ

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల విక్రయ కంపెనీ మారుతి సుజుకి అందిస్తున్న స్విఫ్ట్‌లో తాజాగా సీఎన్‌జీ వేరియంట్‌ను ఆవిష్కరించింది. గురువారం విడుదల చేసిన ఈ వాహనం ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.8.19 లక్షలుగా నిర్ణయించింది. దీంతో తమ పోర్టుపోలియోలో 14 సీఎన్‌జీ మోడల్స్ అందుబాటులోకి తెచ్చినట్లయ్యిందని మారుతి సుజుకి తెలిపింది. కొత్త స్విఫ్ట్ సీఎన్‌జీ వేరియంట్ 1.2 లీటర్ల జడ్ సిరీస్ డ్యూయల్ వివిటి ఇంజిన్‌తో లభిస్తుందని.. కిలో సీఎన్‌జీకి 32.85 కిలోమీటర్ల మైలేజీ అందిస్తుందని వెల్లడించింది.

ఇంధన ధరలు తగ్గొచ్చు

పెట్రోలియం శాఖ కార్యదర్శి అంచనా

న్యూఢిల్లీ : అధిక ధరల దెబ్బకు ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో భారీగా పతనమైన బీజేపీ ప్రభుత్వం.. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తమవుతోంది. హెచ్చు పెట్రోల్ ధరలపై ప్రజలు ఆగ్రహంతో ఉండటంతో ఉపశమనం చర్యలపై ఆలోచనలు చేస్తోందని సమాచారం. దీర్ఘకాలంలో ముడి చమురు ధరలు నిలకడగా కొనసాగితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపునకు ఆయిల్ కంపెనీలు మొగ్గు చూపుతాయని పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ అన్నారు. దీంతో ఆయన ధరల తగ్గింపునపై సంకేతాలు ఇచ్చినట్లయ్యింది. చమురు ధరలు ఇటీవల మూడేళ్ల కనిష్ట స్థాయికి తగ్గాయి. అయినప్పటికీ దేశంలోని అనేక నగరాల్లో లీటర్ పెట్రోల్ ధరలు రూ.100 పైనే కొనసాగుతున్నాయి. కాగా.. త్వరలో మహారాష్ట్ర, హర్యాణ వంటి కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పెట్రో ధరలపై దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.

ఎన్‌బీఎఫ్‌సీలతో సర్వేశ్వర్ ఫుడ్స్ భాగస్వామ్యం

హైదరాబాద్ : రైతులకు ఆర్థిక సహాయాన్ని పెంపొందించడానికి బ్యాంకింగేతర విత్త సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ తెలిపింది. తమ సంస్థకు వెన్నెముక అయిన వ్యవసాయ రంగంలో మెరుగుదలను పెంచుతుందని పేర్కొంది. ఆర్థిక వనరులను అందించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అవస్థాపనలో రైతులు పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సర్వేశ్వర్ ఫుడ్స్ సీఎండీ రోహిత్ గుప్తా పేర్కొన్నారు.

జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసమే

ఏచూరి మరణం బాధాకరం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



సీతారాం ఏచూరి కమ్యూనిస్టు భావజాలంతో నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు సీపీఐ(ఎం)లోనే కొనసాగుతూ అత్యున్నతమైన జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వర్తిస్తూ తుది శ్వాస విడవటం బాధాకరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మరణవార్త తనను తీవ్రంగా బాధించిందని తెలిపారు. ఆయన మృతి తెలుగు ప్రజలకు తీవ్ర విషాదకరమైన అంశమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, శ్రామిక, రైతు వర్గంల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. సీతారాం ఏచూరి మృతికి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సైద్ధాంతిక విభేదాలు, భిన్నాభిప్రాయాలున్నా ఏచూరి అంటే గౌరవం : కేంద్ర మంత్రి బండి సంజయ్



సైద్ధాంతిక విభేదాలు, భిన్నాభిప్రాయాలు ఎన్ని ఉన్నా నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన సీతారాం ఏచూరిని గౌరవిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ మరణించడం బాధారమని తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు ప్రజలు ఆయన్ను ఎప్పటికీ గుర్తుకుంటారని పేర్కొన్నారు. ఏచూరి మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఏచూరి మరణం బాధాకరం : డాక్టర్ కె.లక్ష్మణ్



ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం బాధాకరమని బీజేపీ పార్లమెంట్ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివి పేదల కోసం నిరంతరం పనిచేయాలన్న ఆయన తపనను అందరూ గుర్తించే వారనీ, గౌరవించేవారని తెలిపారు. దేశ రాజకీయాల్లో సుపరిచితులని పేర్కొన్నారు. ఏచూరి మృతి దేశ రాజకీయాలకు, కార్మిక వర్గానికి, లౌకికవాదానికి తీరని లోటు అని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రూ.7,390కే బ్యాంకాక్‌కు విమానయానం

హైదరాబాద్ నుంచి డైరెక్ట్ ప్రయాణం : ఎయిర్‌ఏసియా వెల్లడి

నవతెలంగాణ - బిజినెస్ బ్యూరో



హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌కు డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఎయిర్ ఏషియా వెల్లడించింది. గురువారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో థాయ్ ఎయిర్‌ఏషియా హెడ్ ఆఫ్ కమర్షియల్ తన్సితా అక్రరిత్‌పిరోమ్ మాట్లాడుతూ.. ఈ సేవలను అక్టోబర్ 27 నుంచి అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రమోషనల్ ఆఫర్‌లో భాగంగా వన్ వేలో టికెట్ ధరను రూ.7,390గా నిర్ణయించామన్నారు. అక్టోబర్ 27 నుంచి 2025 మార్చి 29లోగా ప్రయాణించడానికి వీలుంగా ఈ నెల సెప్టెంబర్ 22లోపు బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వారంలో నాలుగు విమానాలు అందుబాటులో ఉంటాయన్నారు. అదే విధంగా చెన్నయ్ నుంచి బ్యాంకాక్‌కు అక్టోబర్ 30 నుంచి డైరెక్ట్ సేవలను అందించనున్నామన్నారు. తద్వారా దేశంలోని రెండు ముఖ్య నగరాల నుంచి ప్రయాణికులు నేరుగా థాయిలాండ్‌కు వెళ్లడానికి వీలుంటుందన్నారు.

పీసీ జ్యువెలర్స్ ఓటీఎస్‌కు కొటాక్ బ్యాంక్ ఆమోదం

హైదరాబాద్ : తమ రుణ బకాయిల చెల్లింపునకు ప్రతిపాదించిన వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)కు కొటాక్ మహీంద్రా బ్యాంక్ ఆమోదం తెలిపిందని ఆభరణాల రిటైల్ చెయిన్ పీసీ జ్యువెలర్స్ తెలిపింది. కంపెనీ మొండి బాకీలను చెల్లించడానికి ఓటీఎస్‌ను ఎంచుకున్నట్లు పేర్కొంది. ఈ సెటిల్‌మెంట్ కింద నగదు, ఈక్విటీ భాగాలు, సెక్యూరిటీల విడుదల, తనఖా పెట్టబడిన ఆస్తులు మొదలయినవి ఉన్నాయని పేర్కొంది. ఈ సంస్థ తీసుకున్న అప్పులు మొండి బాకీలుగా మారడంతో ఓటీఎస్ ద్వారా ఇటీవల పలు బ్యాంక్‌లతో ఒప్పందం కుదుర్చుకుంది.

ఎంఐసీ ఎలక్ట్రానిక్స్‌కు దక్షిణ రైల్వే నుంచి ఆర్డర్

హైదరాబాద్ : దక్షిణ రైల్వే జోన్‌లోని సాలెం డివిజన్ నుంచి తమకు కొత్త ఆర్డర్ లభించిందని ఎంఐసీ ఎలక్ట్రానిక్స్ ఓ ప్రకటనలో తెలిపింది. ఎల్‌ఈడీ డిస్‌ప్లేల రూపకల్పన, అభివృద్ధి, తయారీలో ఎంఐసీ కీలకంగా ఉంది. ఈరోడ్‌లోని ఎస్‌జీఈ, ఎస్‌ఏ వద్ద ప్రయాణీకుల సౌకర్యాల కోసం డిస్‌ప్లేలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. దీనికి దక్షిణ రైల్వే జోన్‌లోని సేలం డివిజన్ నుండి అంగీకార పత్రం లభించినట్లు పేర్కొంది. ఇటీవల పశ్చిమ రైల్వే నుంచి 14 స్టేషన్లలో తమ ఉత్పత్తుల ఏర్పాటుకు కాంట్రాక్టు దక్కినట్లు తెలిపింది.

హైదరాబాద్‌లో కిస్నా జ్యువెలరీ విస్తరణ

నవతెలంగాణ - హైదరాబాద్



కిస్నా డైమాండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ హైదరాబాద్‌లో రెండు కొత్త షోరూంలను తెరిచింది. ఎఎస్‌రావు నగర్, సోమాజిగూడలో తమ 3వ, 4వ స్టోర్లను ఏర్పాటు చేసింది. గురువారం వీటిని హరికృష్ణ గ్రూపు వ్యవస్థాపకుడు ఘనశ్యామ్ ధోలాకియా, కిస్నా డైమాండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ డైరెక్టర్ పరాగ్ షా లాంచనంగా ప్రారంభించారు. దీంతో దేశ వ్యాప్తంగా 37, 38 షోరూంలకు విస్తరించినట్లయ్యిందని ఘనశ్యామ్ తెలిపారు. హైదరాబాద్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు సంతోషిస్తున్నామన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్



నవతెలంగాణ-చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. స్థానిక కార్పొరేటర్లు గురువారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సమస్యలు ఏమైన ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్‌లో తెలంగాణ భాషా దినోత్సవం



నవతెలంగాణ - చంపాపేట్

కర్మన్‌ఘాట్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో కాళోజి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలలో భాగంగా బోనాలు, పోతురాజులు, బతుకమ్మలు విచిత్ర వేషధారణలతో విద్యార్థులు మన తెలంగాణ గొప్పతనాన్ని తెలియజేసేటట్టు ప్రదర్శించారు. ఈ వేడుకలలో ఎ.జి.యం సతీష్, ఆర్.ఐ రవీందర్ రెడ్డి, కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపాల్ ఫణి మాధవి, వైస్. ప్రిన్సిపాల్ సుందర్ సింగ్, డీన్, వెంకటరమణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్‌లోని ఎస్ఆర్ హిల్స్ కాలనీలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డితో కలిసి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, నాయకులు మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అదేవిధంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్‌లోని రంగనాయకుల కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్‌తో కలిసి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ గౌడ్, సతీష్, భాస్కర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కోనో కార్పస్ మొక్కలు మానవజాతికి హానికరం





నవతెలంగాణ-ఎల్బీనగర్

గత ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కోనో కార్పస్ మొక్కలను రాష్ట్రంలో నాటారు. మానవజాతి మనుగడకు హాని కలిగించే మొక్కలు రాష్ట్రంలో విరివిగా పెరుగుతున్నాయి. అధికారులు ఆలస్యంగా ఈ మొక్కల వలన మనుషులకు హాని కలుగుతుందని గుర్తించారు. ఈ మొక్కలను తొలగించకపోవడంతో నగరంలో అనేక పార్కుల్లో, రోడ్లపైన ఈ మొక్కలు వేపుగా పెరుగుతున్నాయి. అధికారులు ఈ మొక్కల గురించి పట్టించుకోవడం లేదు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోనో కార్పస్ చెట్లు ప్రమాదకరమని, వాటిని పెంచొద్దని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో కోనో కార్పస్ చెట్ల విషయం తెర మీదకు వచ్చింది.

తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కోనో కార్పస్ మొక్కలను రాష్ట్ర అంతా నాటారు. ఆ మొక్కలు నేడు చెట్లుగా పెరిగాయి. ఈ చెట్లు హానికరమని, వీటి వలన మనుషులకు అనారోగ్య సమస్యలు వస్తాయని గుర్తించారు. ఈ మొక్కలు మన దేశానికి సంబంధించినవి కావు. ఇవి అన్యజాతుల మొక్కలు. అరబ్ దేశాల్లో కోనో కార్పస్ చెట్లు విరివిగా పెంచారు. కొంతకాలం తర్వాత ఈ మొక్కలు మనిషి ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని గుర్తించారు. ఈ మొక్కలు పర్యావరణానికి హానికరమని ప్రమాదకరమని తెలిసి అరబ్ దేశాలో వాటిని తొలగించారు. అనేక దేశాలలో ఈ మొక్కలను నిషేధించారు. తెలంగాణ రాష్ట్రంలో కోనో కార్పస్ చెట్లు పెరగడం వలన మానవజాతి మనుగడకు ఈ చెట్లు హాని కలిగిస్తున్నాయి అని పర్యావరణ ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు.

ఈ చెట్ల వలన కలిగే హాని..

కోనో కార్పస్ చెట్ల వలన పర్యావరణానికి, మానవునికి ఎంతో హాని కలిగిస్తున్నాయి. ఇది మనిషి మనగడకు ప్రమాదకరం, ఎలాంటి ఉపయోగకరం లేదు. ఈ మొక్కలపైన, చెట్ల పైన పక్షులు కూడా వాలవు. అంతేకాదు పక్షులు గూళ్ళు ఏర్పరుచుకోవు. ఇంకా ఆకులను ఏ జంతువులు కూడా తినవు. ఈ మొక్కల వలన మనుషులకు దగ్గు, జలుబు, శ్వాసకోశ రుగ్మతలు వస్తాయి. ఆస్తమా పేషెంట్లు ఈ చెట్టు దగ్గరికి వెళితే తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి. ఈ మొక్కలకు వర్షపు నీరు లేక పోయినా ఎండల్లో తట్టుకొని వేపుగా ఎదుగుతాయి. నీటి అవసరం లేకపోయినా ఈ చెట్లు ఎదుగుతాయని అధికారులు రాష్ట్రవ్యాప్తంగా నాటి పెంచారు. ఈ మొక్కలు సంవత్సరానికి రెండుసార్లు పరాగ సంపర్కం చేయడంతో మనిషి ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. పొరపాటున ఈ చెట్ల వద్దకు మనుషులు వెళ్తే అనారోగ్య బారిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయి. వీటిని తొలగించాలన్న ఆలోచన అధికారులకు రావడం లేదు. ఈ చెట్లు రాబోయే తరానికి హాని కలిగిస్తాయి. ఎలాంటి మొక్కలను మనం పెంచుతున్నామో గుర్తించలేకపోతున్నాం. ఇప్పటికైనా అధికారులు పార్కుల్లో, కాలనీలో పెంచిన కోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వాపోతున్నారు. ఎల్బీనగర్‌లో అనేక పార్కులో ఈ మొక్కలు పెరుగుతున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే ఈ చెట్లను తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.







క్రీడలతో మానసికోల్లాసం : శ్రీనివాస్ గుప్త





నవతెలంగాణ-నాగోల్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ ఉప్పల్ జోన్ లెవల్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం, ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయని చెప్పారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా పాలసీని అమలు చేసి క్రీడల్లో రాణించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు అని, క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి.. రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. 33 జిల్లా కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని, కబడ్డీ పోటీల్లో వివిధ పాఠశాలల నుండి 128 టీంలు పాల్గొన్నాయని వెల్లడించారు. క్రీడల్లో రాణించిన వారిని మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. క్రీడారంగం నుంచి నేర్చుకున్న పాఠాలు ఎవరినైనా జీవితంలో ముందుకు తీసుకెళ్తాయన్నారు. నిజానికి క్రీడలు జీవితానికి అండగా నిలిచే సిసలైన వ్యవస్థ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డిసి తిపర్తి యాదయ్య, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్ ఎంఈఓ రామ రావు, హెడ్ మాస్టర్ లక్ష్మి, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ, నాసా ప్రెసిడెంట్ కన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి పల్లె లింగం గౌడ్, మహేశ్వర్ గుప్త, వెంకట్ రెడ్డి, మహేందర్ సాయి బాబా గౌడ్, కర్నాకర్, పద్మావతి, విమల, రవి కుమార్, మాధవి, లత తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ షాప్స్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- హయత్‌నగర్

హయత్ నగర్ మొబైల్ షాప్స్ అసోసియేషన్‌లో ఎలక్షన్స్ పెట్టుకొని నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. హయత్ నగర్ మొబైల్ షాప్స్ అసోసియేషన్ పరిధిలో ఉన్న అన్ని మొబైల్ షాప్స్ వాళ్ళు ఎలక్షన్‌లో పాల్గొని, ఓటింగ్ ద్వారా అభ్యర్థులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా క్లాసిక్ మొబైల్స్ కొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా హనుమాన్, మొబైల్స్ గంగాధరి నరేష్, కోశాధికారిగా శ్రీను, మొబైల్స్ శ్రీను, భూతరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి వాసుదేవ చారి, గంగాధర్, అఖిల్ చారి, కిరణ్, మల్లేష్ తదితరులు అధ్యక్షత వహించి విజయవంతం చేశారు.

ఎల్బీనగర్ కాంగ్రెస్‌లో పన్యాలది కీ రోల్



నవతెలంగాణ-హయత్ నగర్

2014 తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చాలా మంది పీసీసీ అధ్యక్షులను మార్చినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇక పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో 2021 జూలైలో రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు అయ్యాక ఆయన వయసులో చిన్న వాడు కావడం, పార్టీ మారిన వ్యక్తికి అధ్యక్ష పదవి కట్టబెట్టడం జీర్ణించుకోలేని సీనియర్లు కొంతమంది అలక చూపడం, ఆయనకు సహకరించక పోవడంతో పాటు ఒకానొక దశలో బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ పార్టీని విలీనం చేశారు. అయినా కూడా జంకకుండా, జైలుకు పంపినా బెదరకుండా ఎవరు సహకరించిన సహకరించక పోయినా ప్రభుత్వంపై తన పోరాటాన్ని మాత్రం ఆపలేదు. రేవంత్ రెడ్డి 2018లో కొడంగల్ నుండి ఎమ్మెల్యే గా ఓడిపోయిన తర్వాత 2019 లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలవగా ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వచ్చిన అత్యధిక ఓట్లతో అఖండ మెజారిటీతో ఎంపీగా విజయం సాధించారు. రేవంత్ రెడ్డి గెలుపునకు కారణమైన అతి కొద్ది మంది ముఖ్య నాయకులలో ఎల్బీనగర్ నుండి కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంలో పనిచేస్తున్న పన్యాల జైపాల్ రెడ్డి ఒకరు. పార్టీలో ఎంత మంది మారినా అతను మాత్రం పార్టీని అంటిపెట్టుకుని ఉంటూ ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఏ ఎన్నికలు వచ్చినా ముందుండి తన వంతు పాత్ర పోషిస్తాడని కార్యకర్తలు చెబుతుంటారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజల్లో ఉంటూ కార్యకర్తలకు తోడుగా వుండే వాడు, లీడర్ అనేలా పనిచేసాడని సదరు కార్యకర్త చెప్పుకునే ఎల్బీనగర్ ప్రజలకు సుపరిచితుడు అయిన పన్యాల జైపాల్ రెడ్డి గురుంచి తెలుసుకుందాం.

ఇతను 2009లో పార్టీలో చేరాక ఎన్ఎస్‌యూఐ లీడర్‌గా, మన్సూరాబాద్ డివిజన్ యూత్ అధ్యక్షుడుగా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఎల్బీనగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగాడు. ఆ తర్వాత రాష్ట్ర యువజన కార్యదర్శిగా కూడా పనిచేశారు. 2021 ఉప ఎన్నికలలో లింగోజిగూడ కార్పొరేటర్‌గా పోటీచేసే అవకాశం ఉన్నా పార్టీ ప్రయోజనాల కోసం త్యాగం చేశారని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. ప్రధానంగా 2018లో ఎల్బీనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేని, 2019లో మల్కాజిగిరి ఎంపీగా రేవంత్ రెడ్డిని గెలిపించుటలో ఒకరిగా నిలిచాడని చెప్పవచ్చు.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి సంతాపం



నవతెలంగాణ - హస్తినాపురం

భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అనారోగ్యంతో మరణించడం తీవ్ర విషాదకరమని హస్తినాపురం డివిజన్ నందనవనం సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి మంథని యాదయ్య అన్నారు. భూపేష్ గుప్తా నగర్ సర్కిల్ వద్ద పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి ఏచూరి చేసిన సేవలు మరువలేనివని, వారి సిద్ధాంతాలను, ఆశయాలను కొనసాగిస్తామని శాఖ ప్రతినిధులు, సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కమిటీ సభ్యులు గడ్డం రవీందర్, కస్తూరి శ్రీను, లక్ష్మయ్య, కే.సంతోష్, మోహన్ దాస్, పులిజాల రాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్



సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్, ఎం.మీనా, ఎం.శ్రావణ్ కుమార్, అబ్దుల్ సత్తార్, మహేష్ దుర్గే తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం

కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం చాలా బాధాకరం అని మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ అన్నారు. భారత రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడి, ప్రజాస్వామిక హక్కులు, విలువలతో పాటు పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం పరితపించిన గొప్ప మహోన్నత వ్యక్తి ఏచూరి అని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరనిలోటు. అని అన్నారు. అనంతరం ఆయన మరణం పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



నవతెలంగాణ-నాగోల్



సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల సీపీఐ(ఎం) న్యూ నాగోల్ శాఖ ఆధ్వర్యంలో పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కోశాధికారి జి. చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ఆ పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.కిషన్ అధ్యక్షతన గురువారం తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో ఏచూరిది చెరగని ముద్ర అని అన్నారు. విద్యార్థి దశలోనే సీపీఐ(ఎం) విధానాలకు ఆకర్షితులైన ఎస్ ఎఫ్ ఐ జాతీయ కార్యదర్శిగా పనిచేశారన్నారు. పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ అంచెలంచెలుగా జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారని అన్నారు. మతతత్వం, నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తన గళం విన్పించిన నాయకుడు ఏచూరి అని కొనియాడారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో కాంగ్రెస్, ఇతర పక్షాలతో కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన ఘనత ఏచూరికే దక్కిందన్నారు. ఏచూరి మరణం సీపీఐ(ఎం) పార్టీకి, పేదల ప్రజలకు, కార్మిక కర్షకులకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు డి. జగదీశ్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శులు బి.శంకర్, ప్రకాశ్ కారత్, మండల కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, శ్రీరామమూర్తి, భాస్కర్, కొండిగారి శంకర్, ఆశీర్వాదం, జిల్లా ఆఫీసు కార్యదర్శి విజయ్, ప్రేమాజి, ఐ.కృష్ణ, మాల్యాద్రి, ఎస్.యాదగిరి, పి.మధు, ఎం.యాదయ్య, పల్లె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు అని సీపీఐ(ఎం) సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సి రెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వద్ద ఆయన మరణానికి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి దోనూరు కృష్ణారెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు భీమనపల్లి కనకయ్య, చింతపల్లి కృష్ణయ్య, పిసాటి నర్సిరెడ్డి, గంటపాక ముత్యాలు, ఏ బూసి నరసింహ, రాజు, ఐతరాజు గాలయ్య, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, బాలగోని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి బాధాకరం అని ఆ పార్టీ రంగా రెడ్డి జిల్లా నాయకులు చంద్రమోహన్ అన్నారు. ఎల్బీనగర్‌లోని భైరమలగూడ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. చంద్రమోహన్, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, చంపాపేట శాఖ కార్యదర్శి బీ దుర్గారావు, భూపేష్ గుప్తా నగర్ శాఖ కార్యదర్శి దండు అంజమ్మ, రెండు శాఖల సభ్యులు సాలమ్మ, ప్రభాకర్, మూర్తి , లింగమ్మ, ప్రేమ, గణేష్, స్టాలిన్, శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | సెప్టెంబర్ 13, 2024 | www.navatelangana.com

నకిలీ వైద్యుడిని అరెస్టు చేసిన ఎస్‌వోటీ పోలీసులు



- కారు, రూ.8500 నగదు, స్టెతస్కోప్ స్వాధీనం

నవతెలంగాణ-కీసర

మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపాలిటీ పరిధిలో నకిలీ వైద్యుడిని ఎస్‌వోటీ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. దమ్మాయిగూడకు వెళ్ళే దారిలో డీ ఫార్మసి చేసిన బండ సాయి వర్ధన్‌రెడ్డి అనే వ్యక్తి వైరమ్ లతాశ్రీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభించి ఏకంగా వైద్యుడి అవతారమెత్తాడు. తనకు వచ్చీరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన ఎస్‌వోటీ పోలీసులు, డీఎంహెచ్‌వో ఇతర జిల్లా వైద్యాధికారులతో కలిసి నకిలీ వైద్యుడు సాయి వర్ధన్ రెడ్డి ఆటకట్టించారు. అతడిని నుంచి ఒక కారు, రూ.8500 నగదు, స్టెతస్కోప్, రోగులకు సంబంధించిన ఫైల్స్ స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు.



శ్రీరాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస నాయకులు సాయి జెన్ శేఖర్, శేఖర్ గౌడ్, యాదగిరి తదితరులున్నారు. -నవతెలంగాణ,కాప్రా

సీతారాం ఏచూరికి నివాళి



నవతెలంగాణ-కాప్రా

సీపీఐ(ఐ)ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి శ్వాసకోశ సమస్యతో బాధపడుతూ గత నెల 19 తేదీ నుండి ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మరణించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింగ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు. బడుగు బలహీన వర్గాల, కార్మిక, కర్షక, విద్యార్థి సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేసేవారని గుర్తు చేశారు. సీతారాం ఏచూరిగా రు1952 ఆగస్టు12న కాకినాడలో జన్మించారని పేర్కొన్నారు. ఆయన విద్యాభ్యాసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాగిందని, తరువాత ఢిల్లీ సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థిక శాస్త్రంలో బీఏ, ఏఎన్‌యూ యూనివర్సిటీలో ఎంఏ పూర్తి చేశారని తెలిపారు. 1974లో ఎస్ఎఫ్ఐలో సభ్యుడిగా చేరి మూడుసార్లు జేఎన్‌యూ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. 1978లో ఎస్ఎఫ్ఐ అఖిలభారత సహాయ కార్యదర్శిగా ఎన్నియ్యారని చెప్పారు. 1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికై 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. 1992 నుంచి ఇప్పటి వరకు అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలు ఉన్నారని డీజి నరసింహారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు జే .వెంకటేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె .చంద్రశేఖర్, ఏ .అశోక్, కే రవి జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసులు, జిల్లా నాయకులు ఎం. శ్రీనివాసరావు దేవీ రెడ్డి ,పి .గణేష్, కె .శోభారాణి, కె .ఉన్నికృష్ణన్, కె.వి.ఆర్ డంపింగ్ యార్డ్ కార్మికులు పాల్గొన్నారు.

దేశం గొప్ప మేధావిని కోల్పోయింది

- సీపీఐ(ఎం) అగ్రనేత సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్.సబిత, మండల నాయకులు యాదయ్య

నవతెలంగాణ-ఘట్కేసర్

సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో ఢిల్లీ ఏయిమ్స్ హాస్పిటల్ లో మరణించడం దేశంలోని పీడిత ప్రజానీకానికి, సెక్యులర్, భారత రాజకీయాలకు, దేశ ప్రజలందరికీ తీరని లోటని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్. సబిత, మండల నాయకులు చింతల యాదయ్యలు అన్నారు. గురువారం ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజీగూడ రాజీవ్ గృహకల్పలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. జోహార్ ఏచూరి, అమరహై ఏచూరి, సాధిస్తాం ఏచూరి ఆశయాలను అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ నేపాల్‌లో కమ్యూనిస్టులను ఐక్యం చేయడంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం లో కీలక పాత్రను పోషించారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న పేదల ప్రతినిధి అని కొనియాడారు. దేశం ఒక కమ్యూనిస్టు దిగ్గజాన్ని కోల్పోయిందని, వారి మరణం ప్రజాస్వామిక శక్తులకు, కష్టజీవులకు తీరనిలోటన్నారు. 1974లో విద్యార్థి ఉద్యమం ద్వారా విప్లవ రాజకీయాల వైపు వచ్చారని తెలిపారు. 1975 ఎమర్జెన్సీ కాలంలో ఇందిరా గాంధీని ఎదిరించి అరెస్ట్ అయ్యారని గుర్తు చేశారు. అనేక సంక్లిష్ట సమయాల్లో ఆయన గొప్ప మేధోసంపత్తితో పార్టీని నడిపించారన్నారు. బీజేపీయేతర లౌకికశక్తుల ఏకీకరణకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆయన ఆశయాల ను సాధించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అలివేల, నాగమణి, అరుణ, గ్రామ కార్యదర్శి సునీత దేవి, రాజిరెడ్డి, భారతమ్మ, పార్వతమ్మ మహేందర్ రెడ్డి, ధన, ప్రమీళ, కొండమ్మ పాల్గొన్నారు.



ఘట్కేసర్‌లో సీతారాం ఏచూరికి నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులు



నేరేడ్‌మెట్‌లో సీతారాం ఏచూరికి నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులు

ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

సీపీఐ(ఎం) మౌలాలి డివిజన్ కార్యదర్శి మంగ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీతారాం ఏచూరి మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని మౌలాలి డివిజన్ కార్యదర్శి పి.మంగ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ పరిధిలోని పిల్లి నరసింహారావు నగర్‌లో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీతారాం పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమన్నారు. రానున్న కాలంలో ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో పిల్లి నర్సింగ్ రావు నగర్ కాలనీ వాసులు లక్ష్మి, పుష్ప, షైన్, లలిత, పద్మ నరసమ్మ, మల్లేష్, వెంకటయ్య, యాదగిరి, సురేందర్, చందర్, రేణుక, శోభ, కవిత,బాలమ్మ, ఎల్లమ్మ, పుణ్యమ్మ, లక్ష్మి, నాగలక్ష్మి, స్వప్న, బాలాజీ, ప్రమీల, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి నిమజ్జనంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ పరిధిలో ఎల్లారెడ్డి గూడలో సాయిబాబా గుడి మండప నిర్వాహకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం ఊరేగింపులో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి గురువారం హాజరయ్యారు. వారి వెంట లింగంపల్లి రామకృష్ణ, నాగేషు, పూర్ణ యాదవ్ ,రాకేష్ యాదవ్ ,విట్టల్ నాయక్ శ్రీధర్ రెడ్డిమల్ల రెడ్డి ,బాబు ,పవన్ ,నాగరాజ్ యాదవ్ ,సుధాకర్ యాదవ్ ,కే నాగరాజ్ ,టీ సాయికుమార్ గౌడ్ ,జ్ఞేనశ్వర్ బాబు గౌడ్ సుధాకర్ యాదవ్ తదితరులున్నారు.

వినాయకుడికి కార్పొరేటర్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కాప్రా

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ నవోదయనగర్, ఇంద్రానగర్ ఫేజ్-2 కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలను కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ గురువారం సందర్శించానెరు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సతీష్, జగన్, కత్తుల రాజ్ కుమార్, లింగం, సంపత్, అశోక్ రెడ్డి, నిస్సార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, చందు, మనోజ్, బాచీ, భాస్కర్, మహేష్, దినేష్, నాగరాజు, వినోద్, చిన్న చందు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తా



- ఆర్యవైశ్య సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా

నవతెలంగాణ-జవహర్‌నగర్, కీసర

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆర్య వైశ్య సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం జగదీర్‌గుట్టలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా మహాసభలో ఉన్న 239 ఓట్లకుగాను 218 సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అధ్యక్ష బరిలో బెలిదే రమేష్ గుప్తా, రేబల్లి శ్రీనివాస్ గుప్తాలు పోటీలో నిలిచారు. రేబల్లి శ్రీనివాస గుప్తాపై 110 ఓట్ల భారీ మెజార్టీతో కీసర గ్రామానికి చెందిన బెలిదే రమేష్ గుప్తా విజయం సాధించారు. బెలిదే రమేష్ గుప్తాకు 164 ఓట్లు, రేబల్లి శ్రీనివాస్‌కు 54 ఓట్లు వచ్చాయి. తన గెలుపునకు కృషి చేసిన బల్లి శ్రీనివాస్, బచ్చు నాగేశ్వర్, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

గణనాథుడికి చిన్నారులు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో చిన్నారులు గణనాథుడికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహభరితంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

స్టిచ్చింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి మహిళల వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మహిళలకు ఉపాధి కల్పించేందుకు స్టిచ్చింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి డివిజన్ ఎస్‌పీ నగర్ మహిళా సమైక్య సభ్యులు గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ నగర్ కాలనీలోని మహిళా భవన్‌లో మహిళలకు ఉపాధి కోసం స్టిచ్చింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి తనవంతు కృషిగా అన్ని ప్రయత్నాలు చేస్తానని, సొంతంగా స్టిచ్చింగ్ యూనిట్ ఏర్పాటు చేయడమే కాకుండా తమ విద్యా సంస్థలలో విద్యార్థుల యూనిఫారంలు కుట్టేందుకు కూడా అవకాశం కల్పిస్తానన్నారు. తద్వారా మహిళలకు ఉపాధి కోసం ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిరిగొండ జగదీష్ గౌడ్, తుపాకుల జనార్ధన్, సమైక్య అధ్యక్షురాలు ప్రేమలత, కార్యదర్శి లలిత, కోశాధికారి శారద, తదితరులు, పాల్గొన్నారు.

అరుంధతి హాస్పిటల్‌కు ఉచిత అంబులెన్స్ సర్వీస్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ప్రజలకు నేటి నుంచి వారానికి నాలుగు రోజుల పాటు దుండిగల్‌లో ఉన్న అరుంధతి హాస్పిటల్ వరకు ఉచిత అంబులెన్స్ సర్వీస్ సేవలు ఉంటున్నాయని, ఉచిత అంబులెన్స్ సర్వీస్, ఉచిత వైద్య సేవలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేకల సునీత రాము యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌లు కోరారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ సాయి నగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. దుండిగల్‌లో ఉన్న అరుంధతి హాస్పిటల్‌కు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో మల్కాజిగిరి ప్రజలు అక్కడికి వెళ్లి ఉచితంగా వైద్య సేవలు చేయించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, స్పందించిన ఎమ్మెల్యే ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం రోజు మల్కాజిగిరి ప్రజల కోసం ఉచితంగా అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అందుకోసం మల్కాజిగిరి ప్రజల కోసం వారంలో నాలుగు రోజులు మల్కాజిగిరి నుండి అరుంధతి హాస్పిటల్‌కు వెళ్లడానికి అంబులెన్స్ అందుబాటులో ఉంటుందన్నారు. మల్కాజిగిరి నుంచి రెండు రూట్లుగా అంబులెన్స్ వెళ్లే రూట్ మ్యాప్‌ను తెలిపారు.

మొదటి రూట్ మ్యాప్


సోమవారం నుండి గురువారం వరకు మల్కాజిగిరి నుంచి అరుంధతి హాస్పిటల్ కు అంబులెన్స్ వెళ్లే రూట్ మ్యాప్ వివరాలు...

సోమవారం ఉదయం 8 గంటలకు మల్కాజ్గిరి గాంధీ పార్క్ గాంధీ పార్క్, 8.15 కి మల్కాజిగిరి ఎక్స్ రోడ్, 8:30 పోలీస్ స్టేషన్ రోడ్డు మీదుగా 8:30 కి ఎస్పీ నగర్ ,9 గంటలకి ఉప్పరిగూడ, 9:15 గంటలకు ఆర్టీసీ కాలనీ, 9:30 కి మౌలాలి కమాన్, 9:45 కి సంతోషిమా నగర్, 10 గంటలకు కాకతీయ నగర్, 10:15 పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వాయుపురి,10:30 కి జీకే కాలనీ, 10:45 కి ఆర్ కే పురం, ఆశా ఆఫీసర్స్ కాలనీ, 11 గంటలకు భవాన్స్ కళాశాల,11:15 నిమిషాలకు యాప్రాల్ బస్టాండ్, 11:30 కు కౌకూర్, 11:45 నిమిషాలకు బటన్ తుర్కపల్లి మీదుగా దుండిగల్ లో ఉన్న అరుంధతి హాస్పిటల్ కు రోగులను ఎక్కించుకొని తీసుకు వెళుతుందన్నారు. సాధ్యమైనంత తొందరగా అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తిరిగి మళ్లీ ఎవరిని ఎక్కడ ఎక్కించుకున్న స్థానాల్లో వారిని అంబులెన్స్ దించుకుంటూ వెళ్తుందని తెలిపారు.

2వ రూట్ మ్యాప్ వివరాలు

మంగళవారం నుండి శుక్రవారం 8 గంటలకు సాయి నగర్ చౌరస్తాలోని షికారి మల్లయ్య గార్డెన్, 8:15 గంటలకు ఇందిరా నెహ్రూ నగర్, 8:30 గంటలకు దయానందనగర్, 8:45 గంటలకు ఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్, 9 గంటలకు, కృపా కాంప్లెక్స్ 9:15 నిమిషాలకు వినాయక్ నగర్ ఎక్స్ రోడ్ 9:30 కు ఓల్డ్ పోలీస్ స్టేషన్ నేరేడ్ మెట్ కు 9:45 నిమిషాలకు నేరేడ్ మెట్ జీకే కాలనీ సికింద్రాబాద్ సెంట్రల్, 10 గంటలకు ఆర్కేపురం బ్రిడ్జి ఆశా ఆఫీసర్స్ కాలనీ, 10:15 గంటలకు అల్వాల్ ఎక్స్ రోడ్, 10:30 ఓల్డ్ అల్వాల్, 10.45 గంటలకు ఇందిరాగాంధీ విగ్రహం, 11 గంటలకు అంబేద్కర్ నగర్, శివనగర్ మీదుగా 11:10 నిమిషాలకు అరుంధతి హాస్పిటల్ కి చేరుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని మల్కాజిగిరి సర్కిల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, జీకే హనుమంతరావు, భాగ్యానందరావు, సిద్ధి రాములు, తుపాకుల జనార్ధన్, శ్రీరాములు యాదవ్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

పోచారంలో విలీన గ్రామాల రికార్డుల అప్పగింత



నవతెలంగాణ-ఘట్కేసర్

పోచారం మున్సిపాలిటీలో విలీనమైన చౌదరి గూడ, వెంకటాపూర్ గ్రామాల రికార్డులను సెక్రటరీ శశికుమార్ పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, చైర్మెన్ బోయ పల్లి కొండల్‌రెడ్డికి గురువారం వెంకటాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అప్పగించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించి పోచారం మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. అనంతరం చైర్మెన్, బోయపల్లి కొండల్ రెడ్డి, కమిషనర్ వీరారెడ్డి మాట్లాడుతూ.. పోచారం మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలను తగిన రీతిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను మున్సిపల్ కార్యాలయానికి తెలియపరచాలని సూచించారు. ప్రతి సమస్యను ఆ సొంత సమస్యగా భావించి వెంటనే పరిష్కరించేందుకు కృషిని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ వైస్ చైర్మెన్ రెడ్డి నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రామారావు, వెంకటాపూర్ మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి శివాలయం వీధిలో గురువారం కార్పొరేటర్ శ్రవణ్ బస్తీ వాసులతో కలిసి సమస్య లను తెలుసుకున్నారు. కాళీ స్థలాలలో చెత్త వేస్తున్నారని మహిళలు ఫిర్యాదు చేయడంతో స్థలం యజమానిని పిలిపించి చెత్తను తొలగించారు. మంచి నీటి ప్రెషర్ మెరుగు కోసం నూతన జంక్షన్ వేయించామని, త్వరలో సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శశి, శివ, రవి, సుబ్బారావు, మోసిన్, పాల్గొన్నారు. -నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- వివిధ శాఖల అధికారులతో సమావేశం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ముంపు ప్రాంతాలైన షిరిడీ నగర్, కల్యాణ్ పురి కాలనీ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి గురువారం రైల్వే శాఖ ఆర్.పి.ఎఫ్ కమాండెంట్ రాంజిలాల్ తోమర్‌తో బల్దియా అధికారులు, కాలనీ సంఘాలు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్.పి.ఎఫ్. ప్రహరీ దిగువన షిరిడీ నగర్, కల్యాణ్‌పురి కాలనీలు ఉండడంతో ఎగువనున్న ఆర్.పి.ఎఫ్‌కు సంబంధించిన స్టార్మ్ వాటర్ డ్రైన్ ఔట్లేట్ షిరిడీ నగర్‌లోని ఇండ్ల మధ్యలో ఉన్న కారణంగా వర్షాలు పడ్డప్పుడు షిరిడీ నగర్ తీవ్రమైన ముంపునకు గురవుతుందని, ఈ సమస్యను పరిష్కరించడం కోసం ఆర్.పి.ఎఫ్‌లోని వరద నీటి కాలువను బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలోనే రైల్వే, బల్దియా ఇంజనీర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి, సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని, కామాండెంట్ రాంజీలాల్ తోమర్ కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్, స్థానిక కాలని సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్‌లో సభ్యత్వ నమోదు ప్రారంభం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీజేపీ రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మౌలాలి డివిజన్‌లో గురువారం స్థానిక కార్పొరేటర్ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు అధ్యక్షతన మౌలాలి డివిజన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదులో తన వంతు సహకారం ఉంటుందన్నారు. డివిజన్ అధ్యక్షులు సాయిబాబు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ బీజేపీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి తద్వారా సభ్యత్వ నమోదును చేయాలన్నారు. ఈ సమావేశంలో జగదీష్ యాదవ్, మురళీకృష్ణ, ఫణింద్రరావు, శివా గౌడ్, రామకృష్ణ, మోహన్ రావు, వెంకటేష్, రాధాబాయి, పోశెట్టి సాయిబాబా, గణేష్, జగదీష్, యాదగిరి, సత్యవతి, వాసుదేవురావు, తదిరతరులు పాల్గొన్నారు.

వినాయకుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

- అన్నదాన సత్రం నిర్మాణానికి రూ. లక్ష చెక్కును మూడుగుళ్ల ఆలయ కమిటీ సభ్యులకు అందజేత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీ, సాయినాథ్ పురం, ఆఫీసర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫెడరేషన్ అధ్యక్షులు చంకు శ్రీనివాస్ ముదిరాజ్ మూడు గుళ్ళు ఆలయ అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.లక్ష చెక్కును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా మూడు గుళ్ళు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి ఎస్ వి సతీష్ కుమార్, శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, సంతోష్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, ఆగమయ్య, సంపత్ గౌడ్, సయ్యద్ మబ్బు, ఫరూక్, మంద భాస్కర్, బాలరాజు యాదవ్, మూడు గుళ్ళు ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీపర్ష ఈశ్వర్ యాదవ్, కావలి ఈశ్వర్ యాదవ్, కోశాధికారి బళ్ళారి అశోక్ ముదిరాజ్, సభ్యులు పూల పల్లి సుందర్ యాదవ్, గొట్టే రాజ మల్లేశ్ యాదవ్, మానుక రామ కృష్ణ గౌడ్, ఆకుల అశోక్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ అభివృద్ధే లక్ష్యం



- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్ లలితా యాదవ్
- రాంకీ ఫౌండేషన్ సహకారంతో సీసీ రోడ్లు, డ్రయినేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ - జవహర్‌నగర్

జవహర్ నగర్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్‌డబ్ల్యూ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో రాంకీ ఫౌండేషన్ వారితో జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని కార్మిక నగర్‌లో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల లలిత యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, స్థానిక డివిజన్ నాయకులు, రాంకీ సిబ్బంది, రాంరెడ్డి, కార్మిక నగర్ వాసులు కన్నయ్య రాజు, గడ్డం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

19వ డివిజన్‌లో డ్రయినేజీ పనులు

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ పరిధిలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను స్థానిక కార్పొరేటర్ మేకల లలిత యాదవ్‌తో కలిసి మేయర్ ప్రారంభించారు.

రెడ్ సెల్యూట్ కామ్రేడ్ సీతారాం ఏచూరి



నవతెలంగాణ-బాలానగర్

శ్రీ శ్రీ నగర్ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికి సంతాపం ప్రకటించడం జరిగింది. ఏచూరికి నిజమైన నివాళులు అర్పించడం అంటే ఆయన కోరుకున్న ఆశయం కోసం కృషి చెయ్యడమే నిజమైన నివాళి అని బిఎస్ సుదర్శన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బిఎస్ సుదర్శన్, చెన్నకేశవులు ఏచూరి ఫొటోకి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్‌పల్లి కార్యదర్శి ఎం.శంకర్ సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ , మండల కమిటీ సభ్యులు వెంకట్ నర్సయ్య, కృష్ణ నాయక్, రమ దేవి, సత్తయ్య, శ్రీధర్, శంకర్, యాదగిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కేపీహెచ్‌బీ డివిజన్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు బాదర్ల భవాని ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రాజేష్ రాయ్, కన్నాలత, రమాదేవి, కృష్ణ కుమారి, రాధా, లక్ష్మి, మనీ తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నల్ల చెరువుపై చిన్న చూపేలా!

- చెరువు నిండా పరుచుకున్న గుర్రపు డెక్క
- వాకింగ్ ట్రాక్‌లో వెలగని విద్యుత్ దీపాలు
- ఔట్ డోర్ జిమ్‌లో పని చేయని పరికరాలు
- ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పార్కుల
- నిర్వహణను అధికారులు పట్టించుకోరా







నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి డివిజన్‌లో నల్ల చెరువుపై చిన్న చూపు చూస్తూ, నల్ల చెరువు వద్ద ఏర్పాటు చేసిన పార్క్ నిర్వహణను సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు గాలికొదిలేశారు. గత ప్రభుత్వ హయంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ జూపల్లి కృష్ణారావుల చొరవతో, రూపాయలు పదహారున్నర లక్షల నిధులు వెచ్చించి... నల్ల చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, ఔట్ డోర్ జిమ్, పార్క్‌లో ఫౌంటెన్‌లు అధికారులు ఏర్పాటు చేసి, అభివృద్ధి చేశారు. ప్రస్తుతం నల్ల చెరువును పూర్తిగా విస్మరించడంతో చెరువు నిండా గుర్రపు డెక్కతో నిండిపోయి ఉంది. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన పార్క్‌లో కనీసం విద్యుత్ దీపాలు వెలగని స్థితిలో ఉన్నప్పటికీ.. అధికారులు పట్టించు కోవడం లేదని పార్క్‌కి వచ్చే వాకర్స్ తెలుపుతున్నారు.

ఆకు పచ్చగా పరచుకున్న గుర్రపు డెక్క..

నల్ల చెరువు నిండా ఆకు పచ్చగా పరచుకున్న గుర్రపు డెక్క కనపడుతుంది.. తప్ప చెరువులో నీరు కనపడదు. చెరువులో కలుస్తున్న మురుగు నీటి వల్ల గుర్రపు డేక్క పెరగడమే కాదు, పరిసర ప్రాంతాల్లో చెరువు నుంచి వెదజల్లే దుర్గంధం వల్ల కంపు కొడుతూ.. విపరీతమైన దోమలు పెరిగి పోయి, పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది. కాబట్టి చెరువులోని గుఱ్ఱపు డెక్క ను పూర్తిగా తొలగించి, మురుగు నీరు చెరువులో కలవకుండా చర్యలు తీసుకుని ప్రజల ఇబ్బందులు పరిష్కరించాలని, స్థానిక ప్రజా ప్రతినిధులను, అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కారు చీకట్లో నల్ల చెరువు వాకింగ్ ట్రాక్..

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్థానికుల సౌకర్యార్థం నల్ల చెరువులో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌కు ప్రతి నిత్యం ఉదయం, సాయంత్రం కూకట్‌పల్లిలోని పరిసర కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో వాకింగ్, జాగింగ్ చేసుకోవడానికి వస్తుంటారు. వాకింగ్ ట్రాక్‌లో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ఉదయం 5:00 గం॥ నుంచి వాకింగ్ చేసే వారు చీకట్లోనే, అలాగే సాయంత్రం నుండి రాత్రి 8:00 గం॥ వరకు వాకింగ్ చేసే వారు చీకట్లోనే వాకింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పూర్తిగా చీకటి ఉండటం వల్ల, ముఖ్యంగా వృద్ధులు మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కావున విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలి. వాకింగ్ ట్రాక్‌తో పాటు కూకట్‌పల్లి నుంచి ప్రకాష్ నగర్‌కు వెళ్ళే వారికి సైతం ఉపయోగకరంగా ఉంటుంది. కావున విద్యుత్ దీపాలు వెలిగేల చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పని చేయని ఔట్ డోర్ జిమ్ పరికరాలు..

పార్క్‌లోని ఔట్ డోర్ జిమ్‌లోని ఉన్నటువంటి జిమ్ పరికరాలు చాలా వరకు పని చేయడం లేదని.. అందువల్ల వాకింగ్‌కు వచ్చే వారికి ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి జిమ్ పరికరాలను మరమ్మతు చేసి ప్రజలకు పూర్తిగా ఉపయోగపడేలా చూడాలని స్థానికులు అన్నారు. అలాగే ఔట్ డోర్ జిమ్ ప్రాంతంలోని ఫ్లోరింగ్ మ్యాట్‌లు పూర్తిగా పాడైపోయి ఉండటం వల్ల, జిమ్ ప్రాంగణంలో అటు, ఇటు నడిచే సమయంలో కింద పడి గాయాల పాలవడం జరుగుతుందని. కావున ఫ్లోరింగ్ మ్యాట్‌లు సైతం మరమ్మతులు చేయించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, స్థానిక కార్పొరేటర్ స్పందించి మరమ్మత్తులు చేయించాలని స్థానికులు, వాకర్స్ కోరారు.

సిల్క్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో-2024



నవతెలంగాన-సిటీబ్యూరో

ప్రతిష్టాత్మకమైన సిల్క్ ఇండియా హ్యాండ్‌లూమ్ ఎక్స్‌పో 2024 ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు, హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో భారతదేశం శక్తివంతమైన చేనేత సంప్రదాయాన్ని చాటి చెప్పి, విశేషమైన శ్రేణిని ప్రదర్శిస్తుంది. దేశం నలుమూలల నుండి సున్నితమైన చేతితో తయారు చేసిన బట్టల, దేశీ కళా ద్వారా బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్‌తో కలిసి హస్త కళాకారులు, నేత కార్మికులు, డిజైనర్లు, టెక్స్‌టైల్ ఔత్సాహికులను ఒకే తాటిపైకి తీసుకువచ్చింది. ప్రేరణ సింహా డొమెస్టిక్ వయొలెన్స్ కౌన్సెలర్, రాచకొండ కమిషనరేట్, ఉమెన్ సేఫ్టీ వింగ్ (షీ-టీమ్స్) అండ్ ఇంటర్నేషనల్ పొలిటికల్ సైకాలజిస్ట్, డాక్టర్ సుధా జైన్ ఎంఎస్.ఇండియా ఆసియా పసిఫిక్ అండ్ సోషలైట్‌తో పాటు నిర్వాహకులు జితేందర్ త్యాగి, సోమనాథ్ బౌమిక్ లతో కలిసి ఈ ఎక్స్‌పోను లాంఛనంగా ప్రారంభించారు. 'భారతదేశం చాలా కాలంగా సంస్కృతి, రంగు, హస్తకళల భూమిగా ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా చేనేత రంగం ఒక పరిశ్రమ మాత్రమే కాదు మన దేశ విభిన్న సంప్రదాయాలకు నిదర్శనం' అని ప్రేరణ అన్నారు. 'సిల్క్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో ఒక ప్రదర్శన కంటే ఈ కళారూపాలను సంరక్షించడానికి తమ జీవితాలను అంకితం చేసిన కళాకారుల కృషి, నైపుణ్యాన్ని గౌరవించే వేదిక ఇది. ఈ నేత కార్మికులు కేవలం బట్టల సృష్టికర్తలు మాత్రమే కాదు, మన జాతీయ గుర్తింపు, మన సాంస్కృతిక వారసత్వానికి సంరక్షకులు. వినియోగదారులు, ఆరాధకులుగా, మేము వారి పని విలువను గుర్తించాలి, మగ్గం మీద నేసిన ప్రతి దారం గత వారసత్వాన్ని, వర్త మానం సృజనాత్మకతను, భవిష్యత్తుపై ఆశను కలిగి ఉంటుంది' అని డా.సుధా జైన్ అన్నారు. ఈ సందర్భంగా బనారసి చీర, భాగల్‌పురి సిల్క్, బెంగుళూ రు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జమ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి మొదలైన వాటిలో తమ కళను ప్రదర్శిస్తున్నారు.

ఆపదలో ఉన్నవారికి 'ఎల్‌ఓసి' వరం



- కార్పొరేటర్ రషీద మొహమ్మద్ రఫీ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆపదలో ఉన్న వారికి "ఎల్‌ఓసి"ఒక వరం అని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా మొహమ్మద్ రఫీ అన్నారు. డివిజన్ పరిధి వల్లభాయ్ పటేల్ నగర్ కు చెందిన బాలుడు టి.చందు తండ్రి నరసింహ అనారోగ్యం తో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2 లక్షలు మంజూరు చేయించగా.. గురువారం కార్పొరేటర్ బాధితులకు ఎల్‌ఓసీ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లభాయ్ పటేల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేఖర్ రావ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేపీ.వెంకటేష్ గౌడ్, బసవరాజు, ప్రభాకర్ గుప్తా, ప్రకాష్, సుదర్శన్ రెడ్డి,కుమార్ యాదవ్, నరసింహ యాదవ్, వెంకటేష్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయి



- డీసీపీ కోటి రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

మానసీక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని డీసీపీ కోటి రెడ్డి అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండిమైసమ్మ పరిధిలోని జ్యోతి రావు పూలె స్టేడియంలో దుండిగల్ పోలీసులు 2 రోజులు కమ్యూనిటీ పోలీసింగ్ మేడ్చల్ జోన్ సైబరాబాద్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా పోలీస్ టీమ్, మున్సిపల్ టీమ్, ప్రింట్, ఎలాక్ట్రానిక్ మీడియా టీమ్, స్థానిక బస్తీలు గండిమైసమ్మ, బౌరంపేట్ టీమ్‌లు పాల్గొన్నారు. దుండిగల్ సీఐ సతీష్ ఆధ్వర్యంలో.. గురువారం ఫైనల్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డీసీపీ కోటి రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మీడియా మిత్రులతో పాటు విజేతలుగా నిలిచినా జట్లు బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ, పోలీస్ జట్లకు ట్రోపీలు అందజేశారు. అలాగే బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో... గెలుపొందిన రెండు జట్లకు రూ. 20,000 నగదు పరితోషికం అందచేశారు. ఈ సందర్భంగా డీసీపీ, ఏసీపీలు మాట్లాడుచూ క్రీడలపోటీలుతో వ్యక్తిత్వవికాసం, ఫ్రెండ్లీ వ్యవస్థ, ఆరోగ్యం ఫిజికల్ ఫిట్నెస్‌లు దురలవాట్లకు దూరంగా ఉండడానికి అనేకవిధాలుగా తొడపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సీఐ సతీష్, ఎస్ఐలు రాజేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు, అన్నదానం





- సీఐ.క్రాంతికుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారని జగద్గిరిగుట్ట సిఐ.కే.క్రాంతికుమార్ అన్నారు. గణేషుని నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్ స్టాప్‌లో స్థానిక యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద గురువారం సీఐ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలు (చాపత్త రాజు) సంతోష్, నరేష్, రవి, సాయి, సతీష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలో...

వినాయక నవరాత్రులు పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలతో పాటు సూరారంలో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద పద్మశాలి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, సంఘ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

గాజులరామారం డివిజన్ పరిధిలో..

గణనాథుని నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మంటపాల వద్ద గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ రావుల శేషగిరితో పాటు రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సులోచన, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్‌తోపాటు పలువురు బీజేపీ శ్రేణులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, పత్తి సతీష్, పులి బలరాం, నరేందర్ చౌదరి, నాని, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



గణేశ నిమజ్జనంలో ఏఐఎన్‌యూ వైద్యులు



- కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువులో నిమజ్జనం

నవతెలంగాన-సిటీబ్యూరో

గణేశుని చతుర్థి ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలని, కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాల్లో అందరూ పాల్గొనడం మన దేశంలోని పలు ప్రాంతాల్లో చూస్తుంటామని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆస్పత్రికి చెందిన పలువురు వైద్యులు పేర్కొన్నారు. పర్యావరణహితంగా ఉండేందుకు మట్టి వినాయకుడినే తాము ప్రతిష్ఠించామని వైద్యులు, సిబ్బంది తెలిపారు. ఈ విషయంలో క్రమంగా అందరికీ అవగాహన పెరుగుతోందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులు మట్టి విగ్రహాలను పూజిస్తే చెరువులు కూడా కలుషితంగా కాకుండా ఉంటాయని అన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అందరి పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జనోత్సవాన్ని గురువారం కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువులో ఘనంగా నిర్వహించారు. ఈ నిమజ్జనోత్సవంలో సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ దీపక్ రాగూరి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ క్రాంతికుమార్, సీనియర్ ఎనెస్థటిస్టు డాక్టర్. సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

విడిసీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శాతవాహన నగర్ కాలనీలోని రాంకీ పెరల్ మెయిన్ గేట్ వద్ద, ఇరవై ఐదు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న, విడిసీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను, నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును ప్రణాళికతో లెవెలింగ్ చేసి, వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా.. ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, అందే నరసింహ, యాదిరెడ్డి, పి.విష్ణు, కృష్ణమూర్తి, వెంకటరామి రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కుత్బుల్లాపూర్‌లోనే ఏర్పాటు చేయాలి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/కుత్బుల్లాపూర్

సీపీఐ చేసిన అనేక పోరాటాల వల్ల మెడికల్ కాలేజ్‌ను కుత్బుల్లాపూర్‌లో ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కానీ ఇక్కడ మెడికల్ కాలేజ్ నిర్వహణ కోసం భవనం లేదని నేడు ఇతర ప్రాంతాలో మన పేరుతో నిర్వహించడం దురదృష్టకరమని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. కావున వెంటనే స్థానిక శాసనసభ్యుడు వివేకానంద, మెడికల్ కాలేజ్ మన ప్రాంతంలోనే ఉండేలా చర్యలు చెప్పటలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్‌లోనే మెడికల్ కాలేజ్ సాధన కొరకు అన్ని రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించి పోరాటం కొనసాగిస్తామని అన్నారు. అధికారంలో ఉన్న నాయకులకు దూరదృష్టి లేకపోవడం వల్ల గతంలో జగద్గిరిగుట్టకు మంజూరు అయ్యిన ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యాలయం తరలిపోవడం, మళ్ళీ ఇప్పుడు మెడికల్ కాలేజ్ పోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న పార్టీల నాయకులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యుడు హరనాథ్, ప్రజానాట్యమండలి జిల్లా, మండల అధ్యక్షుడు ప్రవీణ్, బాబు, కార్యదర్శి భాస్కర్, మండల కోశాధికారి సదానంద్, కార్యదర్శి సహదేవరెడ్డి, సీపీఐ నాయకులు దప్పురామస్వామి, సామెల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడికి పూజలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించినటువంటి కల్చరల్ ప్రోగ్రాంలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు ..

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ అన్నారు. గురువారం వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ వినాయక ఉత్సవ కమిటి వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఐదవరోజు బుధవారం విఘ్నేశ్వరుడుకి బీజేపీ స్టేట్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ-దుండిగల్

డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలోని అన్ని విశ్వావిద్యాలయాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ కాంట్రాక్టు ఉద్యోగులు గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కా మల్లును కలిసి వినతిపత్రం అందజేశారు. తొందరలో కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యపై మాట్లాడ్తామని డిప్యూటీ సీఎం చెప్పినట్టు కాంట్రాక్టు ఉద్యోగులు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అల్ యూనివర్సిటీస్ జాయింట్ ఆక్షన్ కమిటీ వైస్ చైర్మెన్ ఏడ్ల అంజయ్య వైస్ ప్రెసిడెంట్ లు రాము మైలారం , పి.సురేష్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపీనాథ్ ఎర్రగడ్డ డివిజన్‌లోని హేమావతి నగర్ లో 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ్, యాదగిరి, నర్సింగరావు, బాలు, రాము, జంగయ్య, టింకు, నర్సింగ్, యాదగిరి, గణేష్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్పొరేటర్ నూతన కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, తన మాతమూర్తి రజియా సుల్తాన, సతిమనిహబీబా సుల్తానా, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి బోరబండ ఎస్ ఆర్ ఆర్ పురం సైట్ -2 లోగల నూతన క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మైనారిటీ హాఫిజ్ - మైయూద్దీన్, పూజారి - హేమ, కేశవ చార్యులు, క్రిస్టియన్ పాస్టర్ - హెర్బర్ట్, ప్రత్యేక ప్రార్థన చేశారు.



ఏచూరి మరణం వామపక్ష, ప్రగతిశీల శక్తులకు బాధాకరం

- **సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ**

నవతెలంగాణ-హిమాయత్ నగర్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వామపక్ష, ప్రగతిశీల శక్తులకు బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ అన్నారు. సీపీఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో ఏచూరి చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ.టి.నరసింహ మాట్లాడుతూ ఏచూరి చదువుకునే రోజుల్లో విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఎన్‌యూ విద్యార్థి యూనియన్ ఎన్నికల్లో మూడు సార్లు అధ్యక్షుడిగా గెలిచారని గుర్తు చేశారు.అనంతరం సీపీఐ(ఎం)లో చేరి అంచలంచెలుగా ఎదిగి పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారన్నారు.ఒక మేధావిగా అంతర్జాతీయ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని కొనియాడారు.దేశంలో ఉన్న పాలక వర్గాలు అవలంబిస్తున్న ఫాసిస్టు విధానాలపై తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. దేశంలో మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష పార్టీలు ముందుకు రావాలని కోరుకున్నారన్నారు.ఏచూరి మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఏచూరి కార్మిక, కర్షక ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ ఐదు దశాబ్దాల పాటు ప్రజా పోరాటాలలో ముందు వరుసలో నిలిచిన వ్యక్తి అని, ఆయన మరణం కార్మిక ఉద్యమానికి నష్టం అని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ అన్నారు. సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, జిల్లా సహాయ కార్యదర్శులు బి.స్టాలిన్, కమతం యాదగిరి, కార్యవర్గ సభ్యులు నెర్లకంటి శ్రీకాంత్, కౌన్సిల్ సభ్యులు కళ్యాణ్, అనిల్, నరసింహ, కృష్ణమూర్తి, రమేష్, జగన్, సంతోష్, చెట్టు కింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




టీపీసీసీ ప్రమాణ స్వీకారానికి గౌడ కులస్తులు భారీ సంఖ్యలో రావాలి

- **తెలంగాణ గౌడ సంఘం...**

నవతెలంగాణ-బంజారా హిల్స్

ఈ నెల 15న జరిగే టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాల నుంచి బీసీ,గౌడ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ పిలుపునిచ్చారు. గౌడ సామాజికవర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించడం అభినందనీయమని అన్నారు. నెక్లెస్‌రోడ్డులోని నీరా కేఫ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కులగణనతో పాటు బీసీ రిజర్వేషన్లు పెంపునకు సానుకూలంగా ఉందని, బీసీ సామాజికవర్గాలన్ని ఏకతాటిపై నిలబడుతాయన్నారు. ప్రభుత్వం గౌడలకు ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 150 సేఫ్టీ మోకులను అందించడాన్ని స్వాగతిస్తున్నామని, వాటి సంఖ్య మరింత పెంచాలన్నారు. అలాగే ప్రస్తుతం వైన్ షాపులలో వాటా 15 శాతం ఉండగా, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా 25 శాతం వాటా కల్పించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గౌడల ఆత్మగౌరవ భవనం కోసం ఐదెకరాలు, ఐదుకోట్లు కేటాయించిందని, అది పూర్తయ్యేందుకు ప్రభుత్వం తన వంతు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్ల ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు ధనుంజయ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటనారాయణ గౌడ్, గట్టు రమేశ్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దేవేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి. రవీందర్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు జి. అనురాధ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ గురువారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో గుత్తా మనోహర్, వేదపండితులు, పూజారులు ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మర్రి శశిధర్ రెడ్డి, శ్యామ్ సుందర్ గౌడ్, కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, పురూరవ రెడ్డి, అనేకమంది పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట

జీహెచ్ఎంసీ 5వ స్టాండింగ్ కమిటీ సమావేశం

- **వివిధ 14 అంశాలకు కమిటీ ఆమోదం**

నవతెలంగాణ-సిటీబ్యూరో



నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 5వ స్టాండింగ్ కమిటీ సమావేశం జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగింది. కమిటీ సమావేశంలో 14 అంశాలకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. సీఎస్ఆర్ పద్ధతిలో చెరువుల అభివద్ధికి, చెరువులలో దోమల నివారణకు డ్రోన్‌ల ద్వారా స్ప్రే చేసేందుకు ముందుకు వచ్చే వారిని గుర్తించాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆమ్రపాలి కాట, స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఫాహెద్ బిన్ అబ్దుల్ సమద్, మహమ్మద్ ఖాదీర్, పొడవు అర్చన, మహమ్మద్ నజీర్ ఉద్దీన్, రఫత్ సుల్తానా, గౌస్ ఉద్దీన్ మహమ్మద్, మన్నె కవితా రెడ్డి, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, ఉప్పలపాటి శ్రీకాంత్, సబీహా బేగం, ఆవుల రవీందర్ రెడ్డి, చింతల విజయ్ శాంతి, కంది శైలజ, సెక్రటరీ సత్యనారాయణ, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, పంకజ, మంగతాయారు, సిసిపి శ్రీనివాస్, చీఫ్ ఎంటమాలజీ డా.రాంబాబు, చీఫ్ వెటర్నరి డాక్టర్ అబ్దుల్ వకీల్, అకౌంట్స్ ఎగ్జామినర్ వేంకటేశ్వర రెడ్డి, జోనల్ కమిషనర్లు అపూర్వ్ చౌహాన్, హేమంత్ కేశవ్ పాటిల్, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, ప్రాజెక్టు సి ఈ దేవానంద్, హౌసింగ్ సి.ఈ అనిల్ రాజ్, ఖైరతాబాద్ జోన్ ఎస్.ఈ రత్నాకర్, ఇంజనీరింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు

కేబీఆర్ పార్కు ఎంట్రీ వన్ గేట్ వద్ద మల్టీలెవల్ స్మార్ట్ కార్ అండ్ మోటార్ సైకిల్ పార్కింగ్ అభివృద్ధి, జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న 90 మంది కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు/ కమ్యూనిటీ ఆర్గనైజర్ల పే స్కేల్, బండ్లగూడ జంక్షన్ నుండి ఎర్రకుంట జంక్షన్ వరకు 100 అడుగుల రహదారి విస్తరణ అభివద్ధికి కమిటీ ఆమోదం లభించింది. షేక్ పేట్ మండలం వార్డు నం .10 బంజారాహిల్స్ రోడ్ నెం 14లో యాక్సెస్ రోడ్డు కేటాయింపునకు హైకోర్టు ఆదేశాల మేరకు డా.టి.సురేఖ, ఎ.విజయలక్ష్మి లకు చెందిన ప్లాట్లకు 70.04 చదరపు గజాల స్థలానికి మార్కెట్ విలువ చదరపు గజానికి ఒక లక్ష రూపాయల చొప్పున చెల్లింపు పై ఎన్.ఓ.సి జారీ చేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది. శేరిలింగంపల్లి, సికింద్రాబాద్‌లో పలు పార్కులు, ఇతర అభివృద్ధికి కమిటీ ఆమోదించింది. బంజారాహిల్స్, ఎన్.బి.టీ. నగర్ లో ఏ.సి.బీ. కార్యాలయం వెనుక వైపు రూ.3.85 కోట్ల అంచనా వ్యయంతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు పరిపాలన అనుమతికి ఆమోదించారు. శేరిలింగంపల్లి మండలం, గోపన్ పల్లి గ్రామంలో 500 గజాల స్థలంలో పెంపుడు జంతువుల స్మశాన వాటిక నిర్మాణం, మూడు సంవత్సరాల పాటు నిర్వహణను తమ సొంత నిధులతో చేపట్టుటకు మేసర్స్ రాగ ఫౌండేషన్‌తో జోనల్ కమిషనర్ ఒప్పందంతోపాటు జూన్, 2024 నుండి జులై 2024 వరకు జీహెచ్ఎంసీకి సంబంధించిన ఆదాయ, వ్యయాలకు కమిటీ ఆమోదం తెలిపింది.

సీతారాం ఏచూరికి ఎమ్మెల్యే నివాళ్లు

నవతెలంగాణ-ఓయూ

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మతి బాధాకరమని, ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన తెలంగాణ సెట్ పరీక్షలు

- **సెట్ పాస్ వర్డ్ విడుదల చేసిన ఓయూ వీసీ**

నవతెలంగాణ-ఓయూ



లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అవసరమైన అర్హత పరీక్ష తెలంగాణ సెట్ గురువారం 2024 పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. చివరి రోజు టీజీ సెట్ పరీక్షల ప్రశ్నాపత్రానికి పాస్ వర్డ్‌ను ఓయూ ఇన్‌చార్జి వీసీ ఎం. దానకిశోర్ విడుదల చేశారు. టీజీ సెట్ 2024 పరీక్షలకు హాజరయ్యేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 33 వేల 764 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, పెద్దపల్లి. సిద్దిపేట్, మహబూబ్ నగర్, వరంగల్, ఖమ్మం సహా జిల్లాల్లో 24 కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ) కేంద్రాలను ఏర్పాటు చేశారు. చివరి రోజు మొదటి సెషన్‌లో 79.05 శాతం, మధ్యాహ్నం సెషన్‌లో 79 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. మూడు రోజుల పాటు సాగిన టీజీ సెట్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన టీజీసెట్ సభ్యకార్యదర్శి ప్రొ. జి. నరేష్ రెడ్డి బందాన్ని వీసీ దానకిశోర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొ. బి. రెడ్యానాయక్, టీజీసెట్ సభ్య కార్యదర్శి ప్రొ. నరేష్ రెడ్డి, ఈఎంఆర్సీ డైరెక్టర్ పి. రఘుపతి, పాల్గొన్నారు.

అనుమతులున్నా ఇండ్లను కండ్లముందే కూల్చేస్తున్నారు



- **కబ్జాకోరులని నింద వేయడం సమంజసమా?**
- **ఎస్ఐఈటీ హౌజింగ్ సొసైటీ ప్లాట్ల యజమానులు**

నవతెలంగాణ - బంజారాహిల్స్

పదవీ విరమణ పొందాక వచ్చిన సొమ్ముతో అన్ని అనుమతులు పొంది నిర్మించుకున్న ఇండ్లను కండ్లముందే అధికారులు కూల్చేస్తున్నారని తమను ఆదుకోవాలని స్మాల్ ఇండస్ట్రీస్ ఎక్స్ టెన్షన్ ట్రెనింగ్ యూనిట్ (ఎస్ఐఈటీ) ఎంప్లాయిస్ కో ఆపరేట్స్ హౌజింగ్ సొసైటీ ప్లాట్ల యజమానులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సొసైటీ ప్రతినిధులు బిఎస్ఎస్ రాజు,చుక్క కొండయ్య,సదానందంలు మాట్లాడారు. పేద,మధ్యతరగతి కి చెందిన తాము నిస్వార్థంగా ప్రజలకు సేవలందించి ప్రభుత్వ శాఖల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన 236 మంది సున్నం చెరువు 1990లో మొట్టమొదటి లోకయుక్త సాంబశివరావు సతీమణి జయప్రద దేవి భూమిని సర్వే నంబర్ 12 12 ఏ 13 గుట్టల బేగంపేట్ విలేజ్ శేర్లింగంపల్లి మండల్ రంగారెడ్డి జిల్లాలోని 24 ఎకరాలను ఎస్ఐఈటి ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ద్వారా ఈ భూమిని కొనుగోలు చేశామన్నారు. తాము కొనుగోలు చేసిన భూమినీ 1993లో ప్లాట్లుగా మార్చడానికి అప్పటి హుడా లేఅవుట్లో వేసుకోవచ్చు అంటూ ప్రత్యేక అనుమతులు జారీ చేసిందని గుర్తు చేశారు.సున్నం చెరువు తమ ఇండ్లకు చాలా దూరంలో ఉన్నాయని బౌండరీలు వేసేటప్పుడు 80 ఫీట్ల రోడ్డు 60 ఫీట్ల రోడ్లు వేయడంతో పాటు కమర్షియల్ నాన్ కమర్షియల్ అంటూ తమకు దిక్సూచి చేసిన అధికారులే ఇప్పుడు బఫర్ జోన్,ఎఫ్‌టీఎల్ పేర్లతో కనీస సమాచారం,నోటీసు ఇవ్వకుండా నివాసాలను కూల్చివేస్తే రహదారులపై ఉండే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తపరిచారు.

తమ ఇంటి నిర్మాణం అనుమతులు ఇచ్చింది ప్రభుత్వమే అనుమతులు లేవంటూ కూల్చివేసేది ప్రభుత్వమేనా? అని ప్రశ్నించారు. అప్పుడు తాము కొన్న స్థలం ఎఫ్‌టీఎల్ పరిధిలో లేదని అధికారులు అనుమతిని ఇచ్చారని,2013-14 కాలంలో బౌండరీలు మార్చారని దీనిపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా బౌండరీలను ఫిక్స్ చేయలేదన్నారు. ప్రభుత్వం రీ సర్వేలు నిర్వహించి తమను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములుగా గుర్తిస్తే వాటిని స్వాధీనం చేసుకొని తాము కొనుగోలు చేసిన వ్యయం చెల్లించి లేదా ఎక్కడైనా తమకు పునరావాసం కోసం భూమినైన కేటాయిస్తే అక్కడే తాము నివాసం ఉంటామని విజ్ఞప్తి చేశారు.

ఇరిగేషన్ అధికారులు గతంలో తమను కలిసి 1000 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారనీ లేనిపక్షంలో ఈ స్థలం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని రిపోర్ట్ ఇస్తానని బెదిరించారని ఆరోపించారు. తామందరం ప్రభుత్వ ఉద్యోగులైనా కార్యాలయాల చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతూ చివరికి న్యాయస్థానానికి జూన్ 2024 మాసంలో కౌంటర్ దాఖలు చేసి రీ సర్వే చేయమని కోరామన్నారు. ప్రభుత్వం చిన్న రూములు షెడ్డులు వేసుకుని ఉన్న నివాసాలు కూల్చివేయడం జి ప్లస్ నాలుగు అనుమతులు ఉన్న భవంతులను రెండింటిని కూల్చివేయడం ఏంటని ప్రశ్నించారు.కనీసం సామాగ్రి బయట పెట్టుకునే సమయం కూడా ఇవ్వకుండా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులనే కనీస మర్యాద లేకుండా తమను బతికున్న శవంలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి దారుణం జరిగిన తాము ప్రభుత్వానికి వ్యతిరేకులం కాదని.. తమకు న్యాయం చేయాలని మాత్రమే కోరుతున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల అనుమతులు తమ వద్ద ఉన్నాయని పత్రాలను చూపారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఎల్ఆర్ఎస్, ప్రతి అనుమతి తీసుకోవడమే కాక పన్నులు సైతం ప్రతి ఏటా చెల్లిస్తున్నామని ఇంత పకడ్బందీగా ఉన్న తమను భూ కబ్జాదారులు అనడం సమంజసం కాదన్నారు. తమను మానసిక క్షోభకు గురి చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివశంకర్,హందూస్,నాగేందర్,రవి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్నియా మార్పిడులలో ప్రపంచానికి దారిచూపిన ఎల్‌వీపీ

- **ఎల్‌వీపీ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రపంచంలో ఏ సంస్థ కూడా ఎన్నడూ సాధించని విధంగా అత్యధిక కార్నియా మార్పిడులు చేసిన విశిష్టతను ఎల్‌వీ ప్రసాద్ లోని శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ సాధించింది. 1987లో స్థాపించినప్పటి నుంచి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 50 వేలకు పైగా కార్నియా మార్పిడులు చేసిన ఘనత సాధించిన మొట మొదటి ఆస్పత్రిగా ప్రపంచ స్థాయిలో ఖ్యాతి సంపాదించింది. గురువారం బంజరహిల్స్ లోని ఆస్పత్రి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావు, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్,శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా ప్రవీణ్ వడ్డవల్లి ప్రసంగించారు.

ఓ రోగికి మానవతా దృక్పథంతో వైద్య సహాయం అందించడంలో అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆధునికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తూ వైద్య చికిత్స అందిస్తూ పట్టణ నగరీకరణ ప్రాంతాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలకు సైతం వైద్య సేవలు విస్తరించడం వల్ల ఈ బృహత్తరమైన విజయం సాధ్యమయిందన్నారు. ఇదంతా తమ శోక సమయంలో కార్నియా దాతల కుటుంబాలు చూపిన ఉదారతవలన మాత్రమే సంభవమయిందనీ ఎల్విపిఇఐలో రూపొందించబడిన అత్యుత్తమ కేంద్రాలలో మొట్ట మొదటిది శాంతిలాల్ సంఘ్వి కార్నియా ఇన్స్టిట్యూట్ (ఎస్ఎస్సిఐ),ఒక ప్రపంచ వనరుల కేంద్రంగా ఆశించబడిన ఈ కేంద్రం ప్రపంచంలోని కార్నియా వైకల్యం,అంధత్వ కారణాలు రూపాలన్నిటినీ ప్రభావితం చెయ్యడానికి పనిచేస్తుందనీ సంస్థ వైద్య నిపుణులు అభిప్రాయాలను వెల్లడించారు.

ఎల్‌వీపీ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ లాభ పేక్ష లేని సంస్థగా 1989లో స్థాపించబడినప్పటి నుంచీ, రామాయమ్మ అంతర్జాతీయ నేత్ర నిధి (ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో అతి పెద్దది) 51 వేలకు పైగా కార్నియాలను భద్రపరిచే మాధ్యమంగా (ఎంకే మీడియం) వయల్స్ ఉత్పత్తి చేసి సుమారు 1,29500 ప్లస్ కార్నియాలను సేకరించిందనీ అన్నారు. అలాగే సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ సంస్థ లక్ష్యాన్ని పునరుద్ఘాటిస్తూ "కార్నియా వ్యాధుల ఫలితంగా వచ్చే కంటి సమస్యలకు సరైన చికిత్స అందుబాటును కొనసాగించడంపై శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ కేంద్రీకరిస్తుందన్నారు.ప్రపంచవ్యాప్తంగా కార్నియా సంరక్షణా సౌకర్యాల సామర్థ్య నిర్మాణం,అభివృద్ధికై ఒక పెద్ద వనరుగా ఇది ప్రపంచంలోనే అతి పెద్ద కార్నియా సేవలలో ఒక దానిని నిర్వహిస్తున్నదనీ సంరక్షణ నాణ్యత అందుబాటుకు గణనీయమైన సహకారాన్ని అందిస్తు అధిక నాణ్యత గల శిక్షణ కార్యక్రమాలు పరిశోధనలో అగ్రగామిగా ఉందనీ తెలిపారు. ఎల్విపి తన ఐదు-శ్రేణి "నేత్ర ఆరోగ్య పిరమిడ్" నమూనాద్వారా, సంస్థ ఇప్పటివరకూ 3 కోట్ల 89 లక్షలకు పైగా ప్రజలకు సేవ చేసిందనీ అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధం లేకుండా అందులో 50 శాతం పూర్తిగా ఉచితంగా సేవలందించిందన్నారు. మరింత సమాచారానికి సంస్థ వెబ్‌సైట్ www.lvpei.org ని సందర్శించాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు చెత్త బండ్ల పంపిణీ

నవతెలంగాణ-ఓయూ



పారిశుధ్య కార్మికులకు చెత్తను సేకరించే తోపుడు బండ్లను కార్పొరేటర్ హేమ గురువారం సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీహెచ్ఎంసీ వారు ఏర్పాటు చేసిన ఈ తోపుడు బండ్లను కార్మికులకు పంపిణీ చేసినట్టు తెలిపారు. చెత్త బండ్లు వెళ్ళని స్థితిలో ఉన్న గల్లీల్లో చెత్త సేకరించడానికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఉంటుందని డీసీ సుభాష్ రావు తెలిపారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని కార్మికులకు సూచించారు. చెత్త బయట వేసే వారికి జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు సహకరించాలని వారి సహకారంతోనే మన వీధులు శుభ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు, డీఈఈ వెంకటేష్, ఎస్ఎఫ్ఐలు పాల్గొన్నారు.

మహిళలను అవమానించడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తగదు : ఐద్వా

నవతెలంగాణ - బంజారాహిల్స్...

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పార్టీ ఫిరాయించిన నాయకులను వాళ్ళు మగవాళ్లు కాదని, అందువల్ల చీరలు, గాజులు పంపిస్తానని, ప్రెస్, మీడియా సాక్షిగా చాలా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసాడని ఇది చాలా అభ్యంతరకరమనీ మహిళలను అవమానించడమేనని.. అతనిపై మహిళా కమిషన్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏ పద్మ, కె.నాగలక్ష్మీ లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇదే కౌశిక్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సమయంలో భార్య, కూతురును చూపించి తనకు ఓట్లు వేసి గెలిపించక పొతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించటం, అతని కుమార్తె మీరందరూ మా నాన్నని గెలిపించాలని అభ్యర్థించిందన్నారు. ఆడవాళ్ళని అడ్డుపెట్టుకుని ఓట్లు అడుక్కుని, ఇప్పుడు అదే ఆడవాళ్లను అగౌరవపరుస్తూ వ్యాఖ్యానించటం అతని అవకాశ వాదాన్ని చూపిస్తోందన్నారు. ఇది బీఆర్ఎస్ లో ఉన్న మహిళా ఎమ్మెల్యేలకు కూడా అవమానకరమేనని మహిళల వస్త్రాలను ఉటంకిస్తూ మహిళలు చేతగాని వాళ్లుగా భావించడంలో అతని మనసులోని కుంచిత స్వభావం పురుషాధిక్య భావజాలం బయటపడుతోందన్నారు .మహిళా కమిషన్ దీనిపై స్పందించి ఇటువంటి వ్యాఖ్యలు భవిష్యత్తు లో ఎవరూ చేయకుండా సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చిన్నపాటి కోతలతో కాలేయ మార్పిడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో వైద్యులు దేశంలోనే తొలిసారిగా చిన్నపాటి కోతలతోనే (మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతి) కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేసి చరిత్ర సృష్టించారు. లివర్ సిరోసిస్ వ్యాధితో బాధపడుతున్న 63 ఏండ్ల వ్యక్తికి ఈ పద్ధతిలో కాలేయ మార్పిడి విజయవంతంగా చేయడంతో.. ఆయన శస్త్రచికిత్స జరిగిన తర్వాత కేవలం ఐదు రోజుల్లోనే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యి ఇంటికి వెళ్లిపోయారు. వివరాలను సీనియర్ కన్సల్టెంట్ హెపటో బైలియరీ పాంక్రియాస్, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ సచిన్ డాగా తెలిపారు. "కాలేయ మార్పిడి శస్త్రచికిత్సను సైతం చిన్నపాటి కోతలతోనే చేసినందుకు ఎంతో ఆనందంగా ఉంది. రోగికి శరీరం మీద శస్త్రచికిత్స ప్రభావం వీలైనంత తక్కువగా ఉంటూనే వాళ్లకు అత్యున్నత స్థాయి వైద్యం అందించాలన్నదే ఎప్పుడూ మా లక్ష్యం. ఈ విధానం కాలేయమార్పిడి శస్త్రచికిత్సలలో ఒక కొత్త శకానికి నాంది పలికింది. ప్రాణాలు కాపాడే ఇలాంటి శస్త్రచికిత్సలతో రోగులకు సరికొత్త అవకాశాలు లభించినట్లయింది" అని తెలిపారు. ఇకపై కిమ్స్ ఆస్పత్రులలో కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలన్నీ ఇలా చిన్నపాటి కోతలతోనే జరుగుతాయని ఆయన వివరించారు.

28 నుంచి ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు

- **ఐఎఫ్‌డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య, జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం**



నవతెలంగాణ- కంటోన్మెంట్

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్‌డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మథుర(బృందావన్)లో జరుగుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్‌డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య, ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే. విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటు మథుర(బందావన్)లో జరగనున్న ఈ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో తెలంగాణ ప్రతినిధులతో పాటు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు యూనియన్ ల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్, న్యూస్ ఏజెన్సీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ల సమావేశం కూడా జరుగుతుందని, దీనికి కాన్ఫడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకాంత్ దీక్షిత్ నేతత్వం వహిస్తారని తెలిపారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఆయా రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై సమావేశాల్లో చర్చించి కార్యాచరణను రూపొందిస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియ కౌన్సిల్ గా మార్పు, డిజిటల్, సోషల్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలు, జాతీయ పెన్షన్ విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర అంశాలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలలో తెలంగాణ నుంచి దాదాపు 50 మంది జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వివిధ జిల్లాల ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొంటారని, వీరంతా ఈనెల 27న బయలుదేరి 28వ తేదీన సమావేశాలకు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ యర్రమిల్లి రామారావు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి నివాళి

నవతెలంగాణ-సిటీబ్యూరో

'సీతారాం ఏచూరి మరణం పట్ల నా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నాను. సీతారాం జేఎన్‌యూలో నాకు సీనియర్. నేను 1977-81లో జేఎన్‌యూలో చదివేటప్పుడు మాకు ఆయన స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఒక వైపు ఎస్ఎఫ్ఐ నాయకుడిగా విద్యార్థి ఉద్యమాల్లో, సీపీఐ(ఎం) విప్లవ రాజకీయ కార్యక్రమాల్లోనూ పాల్గొంటు పేదల సమస్యలపై పోరాటాలు చేస్తూన్నా, తన చదువులోనూ ఆయన అసమాన ప్రతిభ కనపరిచేవారు. చక్కటి వాగ్ధాటితో ఏ జాతీయ అంతర్జాతీయ విషయంపైనైనా సాధికారతతో మాట్లాడుతూ తోటి విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచేవారు. జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికలు మిగిలిన విశ్వవిద్యాలయాల కంటే భిన్నంగా ఉండేవి. ఎన్నికలకు ముందు పోటీ చేసే అభ్యర్థులు అనేక జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై ఎవరైతే అందరినీ కన్విన్స్ చేసేలా మాట్లాడుగలుగుతారో వారే విద్యార్థి సంఘం నాయకత్వ పదవులకు ఎన్నికయ్యేవారు. ఈ డిబేట్‌లలో సీతారాం ఏచూరి చేసే ప్రసంగాలు నాకు ఈనాటికీ గుర్తు ఉన్నాయి. మేము ఆయనను ప్రేమతో 'సీతా' అని సంబోధించే వాళ్లం. ఆయనకు నా లాల్ సలాం" అని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తన సంతాపం వ్యక్తం చేశారు.

భార్యాభర్తల మధ్య గొడవ.. పిల్లలతో భార్య అదృశ్యం

నవతెలంగాణ- జవహర్ నగర్



భార్యా భర్తల మధ్య గొడవ జరిగి పిల్లలతో సహా భార్య అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇందిరా రాజీవ్ నగర్, అంబేద్కర్ నగర్ కాప్రాకు చెందిన సురపల్లి సుభాషిని (36)కి జనార్ధన్‌తో వివాహం జరిగింది. వారి సంతానంగా పాప పునర్విక (7), బాబు బాలాజీ (12) ఉన్నారు. సోమవారం రాత్రి భార్య భర్తలకు ఇంట్లో చిన్న గొడవ జరిగింది. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో జనార్ధన్ డ్యూటీకి వెళ్లి పోయాడు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో తన భార్య సుభాషిని, తన ఇద్దరు పిల్లలు కనపడలేదు. వెంటనే జనార్ధన్ తన భార్య పిల్లల గురించి బంధువుల దగ్గర, తెలిసిన వారి దగ్గర వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం భర్త జనార్ధన్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వినాయకుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్‌లోని పలు మండపాల్లోని వినాయకులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు భక్తి శ్రద్దలతో వినాయకున్ని పూజించి, ఆ స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినాయకుని మండపాల నిర్వహకులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరి మరణంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పేదల పక్షాన అలుపెరగాకుండా కొట్లడిన నాయకుడని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. -నవతెలంగాణ,కాప్రా

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Balam Dharma Rao s/o.Balam VeeramSetti, R/o.H.NO.9-6/257, Road No.5, Near Vijetha Back Side, Beeramguda, Ameenpur Mandal, Sanga Reddy District is absolute Owner of Plot No.236/ South part, admeasuring 100 sq.yds in Sy.No.162 to 164,166 to173 & 181 situated at Royal NRICT Associales of Indresham Village, Palancheru Mandal, Sanga Reddy Dist. and bounded by

North: Plot No.236/North part
South: 30' wide road
East: Plot No.237
West: 30' Wide Road

by virtue of Regd Sale Deed No.6626/2024 at SRO Patancheru from its lawful owners O.Narayana Swamy. It is relevant to state that My Clients' Vendor has purchased the same from P.Indira w/o Late P.Srinivas Reddy vide document No.17045/2015, that Late P.Srinivas Reddy was the actual Owner of the foresaid property, however he died and his wife P.Indira & 2 Children's as his legal heirs & Successors become the absolute owners. However P.Indira has executed the Sale Deed, as the 2children's are the minors at the time of executing the sale Deed. My client in order to show his Bonafede is hereby issuing this Public Notice informing the Public in General that if any person or persons, Legal heirs & Successors, Bank or Financial Institutions etc., are having any claims, rights and interest over the above said Property can contact me, the undersigned Advocate along with the necessary and relevant documents within a period of 10 days from the date of publication of this Public Notice, failing which any objection or claims whatsoever will not be considered and my client will proceed to Sale, mortgage etc., believing that nobody is having any objection or claim in respect of the title of the aforesaid property.

K.Uma Maheswara Rao, LLM Advocate,
H.No.1-7-100/1/8, Reddy Enclave,
Old Alwal, Secunderabad-10,
Mobile: 9394766138.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI

O.S.No.814 OF 2023

BETWEEN:
Smt. KOMARIGIRI LALITHA ...PLAINTIFF
AND
1)THE TAHSILDAR, Kapra Mandal
2)M/s. SUTHERLAND GLOBAL SERVICES PVT. LTD.,
3)ALL CONCERNED ...DEFENDANTS

PUBLIC NOTICE

To
M/s. SUTHERLAND GLOBAL SERVICES PVT. LTD., Rep. by its Senior Associate Manager Human Resources, Office at Survey No. 201 Ltd99LD, Lanco Hills Private Rd. Sai Vaibhav Layout, Manikonda Jagir, Hyderabad-500 089

Whereas the above named plaintiff herein had filed the above suit for Declaration of Legal Heirs of deceased KOMARAGIRI SRINIVAS against you & others. The case is posted on 23-09-2024 for your appearance. Therefore, you are hereby directed to be present yourself or through Advocate, positively, on the above said court on the above said date i.e. **23-09-2024 at 10.30 A.M.** failing which the matter will be heard and determined in your absence, exparte.

(By the Order of the Hon'ble Court)
Sd/-
B.RATHNAKAR RAO
ADVOCATE
24-22, Sivapuri, Malkajgiri
Hyderabad-500 047
Ph. No. 9247383014

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE; AT MALKAJGIRI COURTS, MEDCHAL MALKAJGIRI DISTRICT.

O.S. NO. 268 OF 2024

BETWEEN:
1.M. Shashidhar Reddy,
2.M. Pushpalatha,
3.M. Chandra SekharReddy, ... Plaintiffs
AND
All concerned. ....Defendants

NOTICE

To
All concerned

Please take Notice that the above Plaintiffs filed a suit for Declaration of Plaintiffs as Legal heirs and successors of Late. M.Krishna Reddy, S/o.Late.M.Narayana Reddy.

The said Suit is posted to 04-10-2024 at 10-30 a.m. in the above Court. If anybody is having any claims or objections may approach the Hon'ble Court with valid documents either in person or through an Advocate, failing which the Suit will be heard and decided on merits.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
DONTULA RAVINDER
DASARI VENUGOPAL
ADVOCATES
Office at # 1-9-1122/9/30, First Floor, K.B.Complex, Beside Petrol pump, Vidyanagar, Hyderabad-500 044. TS.

COURT NOTICE

COURT NOTICE BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-III, 5th FLOOR, CHANDRA VIHAR COMPLEX, TELANGANA, AT. HYDERABAD

E.. A NO 26 OF 2023
IN
C.C.No.447 OF 2021

Between:
Mr.Akhilesh Washikar ....Petitioner/Complainant
AND
Mr. Farid Ahmed .....Respondents/Opposite Parties

TO,
Mr. Farid Ahmed, The Proprietor Cosmic Cars R/o. 8-1-284/OU/241, O.U. Colony, Shaikpet, Hyderabad-500008. Telangana State.

Take notice that the above EA is filed by the Petitioner/Complainant directing you to comply with order passed in C.C.No. 447 of 2021. The above EA is posted for your appearance on 13.09.2024 at 10.30 am in the above Commission-III either in person(s) or through an Advocate, failing which the matter will be heard and decided in your absence.

(BY ORDER OF THE HON'BLE DISTRICT COMMISSION)

Akhilesh Washikar
H.No 2-2-1132/11A, Flat no 102,
Sri Balaji constructions,
Shivam Road, Hyderabad - 500044
Cell: 9949700611

Date: 13/09/2024
Place: Hyderabad

SUIT SUMMONS AND I.A. Notices

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL

O.S.No.161 of 2021

Between:
Rayalapuram Raja Reddy ...Petitioner/plaintiff
A n d
P.V Janaki Rama Raju and others ...Respondent/Defendant

To
1.Seeta Rama Raju S/o. Subha Raju, Aged Major, Occ: Business, R/o North NCL Colony, Opp: Ganaga Apartments, Kompally Municipality, Medchal-Malkajgiri District, C/o Tinesipo Hotel, beside Tanishq Jewellers, NCL Colony, Kompally Municipality, Medchal Malkajgiri District. ...Defendant 4
2.S.K.Kamala, D/o.Subha Raju, Aged Major, Occ:Housewife, R/o North NCL Colony, Opp: Ganaga Apartments, Kompally Municipality, Medchal-Malkajgiri District, C/o Tinesipo Hotel, beside Tanishq Jewellers, NCL Colony, Kompally Municipality, Medchal Malkajgiri District. ...Defendant 5

WHEREAS the plaintiff has filed the above suit for Declaration, Recovery of Possession, Perpetual Injunction & Mandatory Injunction against you and others inrespect of the suit schedule property and also I.A No. 484 of 2021 for restraining you from alienation etc., as you evading service of above suit Summons and notices in the above suit and I.A. addressed to you. Therefore, please take summons and notices in suit of O.S.No.161 of 2021 and I.A No. 484 of 2021 are now stands posted **to 23/09/2024 at 10.30 a.m.** for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.

(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
OFFICE:
Flat no 105, 2nd floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal court complex, Medchal-Municipaty, Medchal ,Malkajgiri Dist 501401

PUBLIC NOTICE

This is to inform to the General public at large that my clients **Sri.C.Buchi Reddy S/o.C. Narayanamma, and T. Nandini D/o.T.Linga Reddy,** R/o.H.No. 2-067/317 & 318/A1/2P, Karanam Kamalamma Colony, Mahadevapuram, Gajularamaram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, are the absolute owners and possessors of the open Plot No.53, in Sy.No.287, Admeasuring 200 Sq.Yards, situated at , in Sy.No.116/A, Admeasuring 120 Sq. Yards, situated at Gajularamaram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, they purchased the above plot under a registered Sale Deed No.14993/2024, dt: 10-6-2024, registered with the SRO Quthbullapur. That my clients states that they lost their original link document i.e. registered Sale Deed No.3327/1992, dt:25-4-1992, while were went on work at Kukatpally, Hyderabad. That my clients here by request any person who found above said document may return to under signed here in, if any person claiming any right, interest or any objections in respect of the above said property may raise objections or contact me within 7 days of this publication, otherwise no claims will be entertained thereafter.

K. VIJAY KUMAR,
ADVOCATE,
SANGAREDDY
CELL: 9440398966

BEFORE THE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD

F.A.No.197 OF 2024

Between:
Mr.B.Nageswar Rao ...Appellant/Opposite Party
And
1.Mr.Amjad Mohammed Ghori ...Respondent/Complainant
2.Dillu Cine Enterprises Pvt. Limited & Others ...Respondents/Opposite Parties

To,
Dillu Cine Enterprises Pvt. Limited, represented by its Directors, Mr. D.Vijay Sen Reddy and Mr.Sumit Sen Represented by their duly constituted GPA, RDB Legend Infrastructure Pvt. Ltd. R/o Plot No. 502B, Amara Jyothi Building, 4 th Floor, 4A, Road No. 31, Jubilee Hills, Hyderabad-500033.

Please take notice that the above named Appellant have filed an appeal aggrieved by order dated 11.08.2022 passed in C.C.No. 333/2022 by the District Consumer Disputes Redressal Forum-I, against you, arraying you as Respondent No.2.

That the above appeal is posted **on 03-10-2024 at 10.30 AM** for your appearance/through Advocate and if you do not appear on the above said date, the matter will be decided exparte as per law

//BY ORDER OF THE COURT//
D.SHIVA SHANKER
Advocate
Office At: 14/11/666,
Jhinsi Chowrhe, Hyderabad
Ph No.8801362218

IN THE COURT OF HON'BLE I JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT:HYDERABAD

O.S.NO.668/2014

Between:
Laxmi Devi Sekani & Others ....Plaintiffs
Vs.
MRO, Balanagar Mandal&Anr. ...Defendants

SUMMONS THROUGH PUBLICATION

To
1.Mandal Revenue Officer, Balanagar Mandal
2.All Concerned

WHEREAS, the Plaintiffsnamely Laxmi Devi Sekhani, Nishant Sekhani&Rahul Sekhanihave filed Original Suit in OS No.668/2024 on the file of the I Junior Civil Judge, City Civil Courts at Hyderabad seeking the court to declare them as legal heirs of the deceased Late Sri Raj Kumar Sekhaniwho died intestate on 16.10.2023 to enjoy all the benefits as per law.

If any person(s)has / have any objection in respect of the said claim, he/she/they may file objection by appearing before the court **on 17-09-2024 at 10.30 a.m.** personally or through Advocate along with sufficient proof of the objection, failing which the case will be decided in accordance with law.

Raghu Gurram
Counsel for Plaintiff
6-3-883/A/I, Flat No 302, 3rd Floor, Imperial Plaza, Situated at Panjagutta, Hyderabad-500 0082
Mobile: 8096032018

IN THE COURT OF THE DISTRICT JUDGE AT ; MAHABUBNAGAR

A.S No. 12 of 2020

BETWEEN :-
K.Ramakrishna ...Appellant
AND
K.Balakistaiah & others ... Respondents

To,
K.Sathaiah S/o late K.Masaiah, R/o H.No.30-1494,Vinayaka Nagar,Neredmet,Secunderabad.
(Respondent No.3)

WHEREAS the Appellant has filed above Appeal against the Judgment and Decree passed in O.S.No. 72/2008 by the Junior Civil Judge, Jadcherla.The said appeal stands posted on 30-09-2024 for your appearance.You are hereby directed to appear before the above Court on said date at 10-30 a.m. either in person or through Advocate in default the matter will be decided on the material available on record.

//BY ORDER OF THE COURT//
Counsel for Appellant
K.PRATAP KUMAR
Krishna Nivas
H.No.1-4-130/A/7/B.
Kamala Nehru Colony,
Bayamma Thoga,
Mahabubnagar-509001,
Telangana State
(Mobile:9848069541)

CHANGE OF NAME

I, **KUNDUR UMA RANI W/o KUNDUR SURESH REDDY**, Aged About 54Yrs, R/o H.No: 2-8-509/1, happy homes appartment flat No.302, Srinagar Colony, Hanamkonda, Warangal,T.S. 506370. I have Change My Name from KANDUR UMA RANI W/o KUNDUR SURESH REDDY To **KUNDUR UMA RANI W/o KUNDUR SURESH REDDY.** For all future purposes

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, R.R.DIST AT: HAYATHNAGAR

O.S.No.643 OF 2024

Between:
Samala Bal Reddy, S/o Late Samala Buchi Reddy, aged about 58yrs.Occupation: Agriculture, R/o H.No. 8-185, Koheda Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District-501511, T.S. & others. ...Plaintiffs
AND
1.The Tahsildar Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District.
2.All concerned. ...Defendants

To,
All concerned

Know all men by these presents that the plaintiffs Samala Bal Reddy & other had filed the above suit against the Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and All Concerned for Declaring them as Legal Heirs of deceased Late Samala Lakshmamma, Vide O.S. No. 643 of 2024 on the file of the Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the same is posted **to 20/09/2024** So, all concerned people are hereby informed that if they got any interest or objection regarding the above case, they may appear before above said Hon'ble court.

AKKI SHEKAR,
A.NAGI REDDY,
Advocates

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR

A.R.B.NO: 258/2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Karimnagar Branch, ...Disputant
AND
Chinthalapally Jeevan Reddy & Others ...Opponents

OP.No: 01. Chinthalapally Jeevan Reddy, S/o: Hanumantha Reddy, Age: 44 Years, Occu: Business, R/o: H.No. 1-9/1, Begampet, Bejjanki, Dist. Siddipet.
OP.No: 06. Teepireddy Venkat Reddy, S/o: Adi Reddy, Age: 47 Years, Occu: Business, Sri Sapthagiri Tyre Traders, Karimnagar, R/o: H.No. 3-2/1, Madhapur, Chinnakodur, Dist. Siddipet.
OP.No: 07. Musku Thirupathi Reddy, S/o: Venkat Reddy, Age: 39 Years, Occu: Business, Anjana Auto Mobiles, Vemulawada, R/o: H.No. 6-53, Ramaraopally, Sanugula, Dist. Karimangar.
OP.No: 08. Kandukuri Suresh Babu, S/o: Kishan, Age: 45 Years, Occu: Private Employee, R/o: H.No. 1- 6-212/65/107/59, Gangaputhra colony, Near Blue birds High school, Musheerabad, Hyderabad.

TO.
Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you but you failed to received the same. The above dispute is posted on: **8th OCT 2024** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Karimnagar.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client is intending to purchase the property of T.RATNA MANIKYAM who is the sole and absolute owners and peaceful possessor of the House bearing B-538. Municipal No. 6-2- 586, Category LIG, Phase II, of Vanasthali puram Residential Complex, admeasuring 150 Square Yards or its equivalent to 125.00 Square Meters, having the Plinth area 383 Sft., with R.C.C Roof, in Survey No.201, Situated at SAHEBNAGAR KALAN Village, Hayanthnagar Revenue Mandal, Ranga Reddy District. Subsequently the said T. RATNA MANIKYAM, died on 28-11-2022, her legal heirs viz. (1) Smt. DHAVALA SATYAJANAKI, W/o. DHAVALA SURYA PRAKASH RAO, (2) Sri.TADI NAGA GOPAL RAO, S/o. LATE TADI KRISHNA MURTHY, (3) Smt. GOPISETTI VENKATA TRINADHA LAKSHMI, W/o G.VENKATA RADHA KRISHNA RAO, and (4) Smt. KOPPARTHI NAGA DURGA BHAVANI, W/o. KOPPARTHI BRAHMAJI KUMAR, have become absolute owners and peaceful possessors of the above said property. Except the above co-owners, no other legal heirs have been left out. If anybody is having any objection, claim, interest, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with documentary proof substantiating his/her/ their objections/ claims/details of dispute/s within Seven(7) days from the date of the publication, failing which, my client will proceed to complete the sale transaction with the above owners as if there are no third party claims/objections/disputes in respect of the above mentioned Property H.No.B-538 and thereafter no claims/objections/disputes will entertained.

Eswaraiah
Advocate
18-7-658/24/1 Sree Ram Nagar colony, Outside Gowlipura, Hyderabad, Telangana No: 9295758019

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE AT:SANGAREDDY

M.V.O.P. No. 178 of 2023

Between:-
Smt. T. Srilatha. ...Claimant.
And
J V. Naga Kumar and other. ...Respondents

To
Resp. No. 1. J V. Naga kumar, S/o J VV, Nagabhushanamaiah, Aged about: 43 years, Occ: driver of Crime Vehicle bearing No. AP 29 AH 9459, R/o. F.No.T-7, Sri Tirumala Towers, Old Bownpally.

Take notice that, the above O.P for claiming compensation towards injuries against the respondents. The said O.P vide M.V.O.P.No. 178 of 2023 stands posted to 26-09-2024 at 10.30 a.m., for your appearance before the Hon'ble III ADDL District judge at Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//
K.Narsing Rao
Advocate, Sangareddy.
#H.NO-5-1-16/1
Shanthi Nagar,
Sangareddy - 502001.

IN THE COURT OF THE HON'BLE 1ST ADDL. JCJ CUM VIII MM AT : ATHEVELI, MEDCHAL-MALKAJGIRI

O.S.NO. 422 OF 2022

Between:
UNION BANK OF INDIA (e-ANDHRA BANK), Rajeev Nagar Branch ....PLAINTIFF
AND
M/S Sai Ganga Enterprises .....DEFENDANTS

SUMMONS

To,
1) M/S Sai Ganga Enterprises, Rep.by its Prop. Sri. Pittla Hari Prasad, S/o P. Ganesh, Age: 40 years, Plot No. 22, Gajularamaram (V), Quthbullapur (M), Hyderabad-500055. Cell No: 9502413693.
2) SRI. Pittla Hari Prasad, Prop. for M/S Sai Ganga Enterprises, S/o P. Ganesh, Age: 40 years, Plot No. 22, Gajularamaram (V), Quthbullapur (M), Hyderabad-500055. Cell No: 9502413693

Take Notice that the Plaintiff has filed the above O.S. for recovery of money of **Rs.3,36,696.14 Ps**. along with cost and subsequent interest against you. The summons/ notices sent to you have been returned unserved now this Hon'ble Court doth order you to appear before this Hon'ble Court on **23-09-2024** at 10.30 A.M. either in person or through a pleader and show cause the prayer should not be considered failing which the O.S. will be decided as per law in your absence.

//BY ORDER OF THE COURT//
P.NAGA DURGA PRASAD
Advocate

IN THE COURT OF THE HONBLE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL

O.S.NO.292 OF 2024

BETWEEN:
Mamindla Krishnaveni ....Plaintiff
AND
Mamilla Laxmi ...Defendant

NOTICE

To,
Smt.Mamilla Laxmi W/o. Late. M.Shankaraiah Aged: 63 years, Occ: House wife,R/o.H.No-1-1-32 /716, Sai Ram Nagar Colony Kapra, ECIL post, Hyderabad, Telangana- 500062.

That the plaintiff had filed Seeking Suit for Specific Performance against you before Hon'ble I Additional Junior Civil Judge at Medchal and that as notice through court is not served on you and the Hon'ble court was pleased to order notice to you on 06-09-2024 by way of Paper Publication and posted the matter for your appearance **on 30-09-2024 at 10.30 AM** either personally or through advocate to answer the claim of the plaintiff falling of which the case will be heard and decided in your absence in accordance with law basing on record. Given under my hand and seal of the court on this day 06-09-2024 at Medchal.

// By order of the court //
Pavan Kumar Palakurthi
Advocates
Off at: G2, Ganesh Nilayam
G2, Ganesh Niliyam , Besides Medchal Court Complex
Medchal Mandal
Medchal-Malkajgiri District.
Cell No : 9948291871

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST. AT: HAYATHNAGAR

I.A.No.662 of 2024
in
O.S.No.172 of 2018

BETWEEN:-
S. Sudhakar Reddy ... Petitioner/Plaintiff
AND
1)Smt.P.Vijaya Laxmi ...Respondent/Defendant
2)Smt.Bonala Vijaya Kumari and others ...Resp/ proposed Defendant No. 2 to 5

To,
1)Smt.Bonala Vijaya Kumari W/o. Paka Srinivas Aged 56 yrs, Occ: Govt. Employee, R/o.B-27, B-Blocks, New Malakpet Colony, Asmanghad, Malakpet, Hyd – 36
2)Smt.Begari Punyamma W/o. B.Pentaiah Aged 53 yrs, Occ: House wife, R/o.H No.4-58/1, Raikode Village, Medak Town and District, Telangana.
(proposed Defendants No.2 and 3)

Please take notice that, the Plaintiffs have filed the above SUIT for specific performance of Agreement cum cash Receipt dated 21-17-2017 in respect of suit schedule property and subsequently filed the above IA against you in respect of suit schedule property and upon hearing the Plaintiff the Hon'ble Court was pleased to order the service of summons against you (proposed Defendants No. 2 and 3) by way of the publication and the matter has been posted **to 01-10-2024 at 10:30 AM** for your appearance. Hence, you are advised to appear before the Hon'ble Court on the said date and time, otherwise the matter will be decided against you.

\\ **By order of the court** \\
M/s.K.Surender Reddy
Advocates
Plot No. 31, Sushma Sai Nagar,
Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

IN THE COURT OF THE VIIth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD

O.S.2436 OF 2024

Punjab National Bank, Saifabad Branch Rep. by it's Manager, Hyderabad. ...Plaintiff
Vs.
01.M/s.Mayuri Jewellery,
02.Mayuri Dhammpal Raut, ...Defendants

To
1)M/s.Mayuri Jewellery Rep by its prop, Mayuri Dhammpal Raut, R/o.11-1-1205/1/A, Fourth Floor, 403,Sam Enclave, Vijayanagar Colony, Near Unik Care Hospital, Afzal Sagar, Mallepally, Nampally, Hyderabad-01
2)Mayuri Dhammpal Raut, R/o.11-1-1205/1/A, Fourth Floor, 403,Sam Enclave, Vijayanagar Colony, Near Unik Care Hospital, Afzal Sagar, Mallepally, Nampally, Hyd-01

Take notice that plaintiff have filed the above suit being O.S. 2436 of 2024 on the file of the Hon'ble 7th Junior Civil Judge's Court, City Civil Courts, Hyderabad for recovery of Rs. 13,35,273/- against the defendants 1 and 2. The Hon'ble Court ordered serve the summons to defendants by way of publication and the above suit stands posted **to 19.09.2024 at 10-30 A.M.** for your appearance in the above court, if both of you failed to appear on the said date, the case will be heard and decided against you in your absence.

(BY ORDER OF THE COURT)
KURANGI MANOJ
"ADVOCATE"
#12-10-163,
Near Dattatreya Temple,
Ramalayam Street Sitaphalmandi
Secunderbad-61.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, CUM XIVth METROPALITAN MEGISTRATE RANGA REDDY DISTRICT, AT: HAYATNAGAR

O.S.NO.710 OF 2024

Between:-
Katta Vidyavathi and Others ...Plaintiffs
And
1.Kothakurma Kumar
2.All Concerned ...Defendants

To All concerned

NOTICE

Whereas the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs and successors of Late Katta Jagan Mohan Reddy who died on 23.09.2010 in respect of the suit schedule property i.e open Plot No.8, admeasuring 300 Sq. yards or 250.8 Sq.Mtrs, in Sy. No.5 and 6, situated at Turkyamjal Village, Hayathnagar Rev. Mandal, Under Turkyamjal Grampan chayath, Ranga Reddy District, Registration Sub-District, Hyderabad-East and bounded by North Plot No.6, South : 30' Wide Road, East: Plot No.5, West: 25' Wide Road and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court **on 03.10.2024 at 10.30 AM,** either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court //
K.RAJ REDDY
B.MADHUSUDHAN REDDY,
Advocates,
Off: 17-1-386/SN/168/16/1, S.N. Reddy Nagar, Sama Saraswathi Garden lane Champapet, Saidabad, HYD-59.
Ph.No.8688882754

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, AT: SANGAREDDY

O.S.No.18 OF 2024

Between:
Smt.Sarojini & others ...Plaintiffs
And
Nayakwadi Narsingh Rao & others ...Defendants

To.
Def.No.2
Nayakwadi Srinivas Rao S/o. late N.Narsingh Rao, Aged 55 yrs, Occ: Agriculture, R/o.16-11-317, Turabis Archies Enclave, Flat No. 302, 3rd Floor, Moosarambagh, Hyd-06.

That the above-named Plaintiffs have filed the O.S.No.18/2024 before the Hon'ble III Addl. District Judge, at: SANGAREDDY, against you and others for Partition and separate possession. That the Hon'ble court was pleased to post the above case on 03-10-2024 for your appearance and defend the same.

Therefore, you are hereby required to appear either in person, or through your counsel, before the Hon'ble III Addi. District Judge Court, at: SANGAREDDY, **on 03-10-2024 at 10-30 A.M.,** to defend the same. Failing which, the matter will be

(BY THE ORDER OF THE COURT)
Sd/-
Ch.Bhoopathi
Counsel for Plaintiffs

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT; AT: HYDERABAD

O.S.No. 3551 OF 2023

Between:
STATE BANK OF INDIA, RACPC-III, A.O. Himayathnagar, Hyderabad. Rep.by its Chief Manager, Sri CH.V.R.V.Subba Rao ...Plaintiff
And
Sri Smt.Paras Devi & another ...Defendants

To, Defendants,
1.SMT.PARAS DEVI W/o Sri Shankerlal Rajpurohit, Aged about 40yrs., Occ: Business, Proprietor Kamal Tailoring Materials, H.No. 5-3-784/2, Topkhana Road, Goshamahal, Hyd-12, R/o.H.No.5-1-153/3/1, 1st floor Pusal basti, Jambagh, Hyderabad-12.
2.SRI.SHANKERLAL RAJ PUROHIT S/o.Chhogaji, Aged about 41 yrs., Occ: Business, At: 5-3-784/2, Topkhana Road, Goshamahal, Hyd-12, R/o.H.No.5-1-153/3/1, 1st floor, Pusal basti, Jambagh, Hyd-12.

Take notice that the plaintiff above named has filed the suit for recovery of Rs.1,26,479/- against you for the recovery of the arrears of car loan amount on the file of the said Court. The summons sent to you through court and RP were returned unserved. The suit is posted to 07-10-2024 for your appearance. You are therefore summoned to appear before to the said Hon'ble Court **on 07-10-2024 at 10.30 am** to answer your claim. In default, the matter will be heard, and decided exparte in your absence.

(By Order of the Court)
N.AMARNATH
Advocate
#1-8-307, Chikkadpally,
Hyderabad-500020
Cont: 9849020247
Counsel for plaintiff

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE: AT: RAJENDRA NAGAR: RANGA REDDY DISTRICT

O.S.NO. 726R OF 2022

Between:
Sri R. Ravi Kumar & Another ...Plaintiff's
AND
01.The Tahsildar, Shamshabad Mandal, Ranga Reddy Distict.
02.The Tahsildar, Sanga Reddy Mandal, Sanga Reddy District.
03.To All Concerned ...Defendant's

Whereas the above named Plaintiff's has filed a Suit for Declaration of Legal Heirs of Late R. Bharathi, W/o. R. Ravi Kumar, in respect of the property No. 1. All that the Farm Site Plot No. 1050, admeasuring: 404 square yards, or 337.7 sq meters, in survey nos. 124/A-8, 124/A-9, 125/E & 125/VU, in "Moghul Gardens" situated at: Kothwalguda Village, and Grampanchayath, Shamshabad Mandal, Ranga Reddy District, Telangana State, Property No.2 All that part and parcel of the land marked as plot no.73/15, in Survey nos. 120, 121 and 125 admeasuring 300 square yards equivalent to 250.83 square meters situated at Pedda Kanjarla Kalan, Sangareddy District, and Property No.3 All that piece of land marked as Plot No. 377 in Block No. D admeasuring 200 square yards or equivalent to 167.2 square meters forming part of land bearing Survey Nos. 61 situated at Ameenpur, within the limits of Ameenpur Gram Panchayat, Patancheru Mandal, Sanga Reddy District, and any person having any right, claim, title interest of any nature whatsoever may appear in the above court in person or by pleader duly instructed **on 25th September 2024, at 10.30 A.M.** to answer the claim. Take notice that in default of appearance on that day, the case will be heard and determined in absence.

//By Order of the Court//
B.MAHESH KUMAR,
ADVOCATE,
H.No. 1-3-3/B/1, Kawadiguda, HYDERABAD -500080, TS, Cell No. 8639476649 (COUNSEL. FOR PLAINTIFF's)

PROCLAMATION OF SALE

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD

E.P. No. 380 of 2024

BETWEEN:
B AVINASH, S/o. Late B. Sriramulu Goud, Aged 39 years. Occ: Advocate, R/o. H. No.. 7-I-395/11, Plot No.133/B, S.R. Nagar, Ameerpet Mandal. Hyderabad-500038 ... **Plaintiff/Decree Holder(DHR)**
And
1.Meghana Chillies Curry Point, Rep by its proprieter, Sri Chalanti Praveen Kumar, S/o Vijay Mohan Raju. Aged about: 41 years. occ; Business, Business at H. No. 7-1-282/C/1/4, Balkampet Main Road, Ameerpet Main Road. Hyderabad-38
2. Sri Chalanti Praveen Kumar, S/o Vijay Mohan Raju, Aged about: 41 years, occ: Business, Business at H. No. 7-1- 282/C/1/4, Balkampet Main Road, Ameerpei Main Road, Hyderabad-38. R/o, H. No. 7-1-41, Flat No-103. Ankita Avenue. SBI Colony. D. K. Road, Begumpet, Hyderabad-16
....Defendants/Judgement Debtors (JDRs)

General public are hereby informed that the Decree Holder has filed suit in 0.S. No. 5201/2022 for recovery of Rs. 10,00,000/- along with interest, vide an order dated. 08.11.2023 has been passed under which the judgment Debtor became liable to pay an amount of Rs 11,47,445/- The Decree Holder filed E. P. NO. 380 OF 2024 on the file of the Hon'ble V Junior Civil Judge: CCC at Hyderabad, for sale of below mentioned Execution Petition Schedule of Properties "IN AS IT IS, WHERE IT IS BASIS' as per the Direction of the Court on 28.09.2024 at 10:30 am. Auction will be conducted at the Place, whom so ever is interested kindly consult Bailiff or central Nazarat on or before between 10.30 am to 5 pm,

All the movables attached in pursuant to warrant dated 12.12.2022 in EP No. 380/2024 in IA No. 1725/2022 in O.S. No. 5201/2022 on the file of the Hon'ble V Junior Civil Judge; CCC at Hyderabad, as per list or Panchanama dated 17.01.2023 stationed at the Place list annexed

SCHEDULE OF PROPERTY

S. No.	Description of Property	Quantity	Registration No.	S. No.	Description of Property	Quantity
				24	Aluminum Pressure Cooker	1 Nos
1	Microwave Oven	3 Nos		25	Aluminum Handi	6 Nos
2	Stainless Steel Two-Burner Stoves	8 Nos		26	Jilebi Kadai	1 Nos
				27	Aluminum Round Vessel (big)	3 Nos
3	S.S. Racky Stand	5 Nos		28	Steel Drum	5 Nos
4	S.S. Single Burner Stove	4 Nos		29	Aluminum Vessels	33 Nos
5	S.S. Six Burner Stove	1 Nos		30	Aluminum Planter	6 Nos
6	S.S. Six Vessel Curry Heater	1 Nos		31	Steel Basin	1 Nos
7	S.S. Veg Cutting Machine	1 Nos		32	Hot Pack Boxes	2 Nos
8	Voltas Air Conditioner	1 Nos		33	Steel Kitchenware	5 Bags
9	Daiken A/c	2 Units		34	Dining Tables	5 Nos
10	S.S. Mixer Grinder	I Nos		35	Dining Chairs	65 Nos
11	Iron Kadai (Big)	19 Nos		36	Iron Cots	8 Nos
12	S.S. Wet Grinder Machine	1 Nos		37	Steel Buckets	3 Nos
13	S.S. Table Stand	2 Nos		38	Wall Mount Fans	8 Nos
14	Dough Mixing Machine	1 Nos		39	Ceiling Fans	2 Nos
15	Electronic Weighing Machine	1 Nos		40	Fire Extinguisher (expired) Cylinders	8 Nos
16	Idli Maker	1 Nos				
17	Tandoor Batti	1 Nos		41	Inverter with Battery	1 Unit
18	Biryani Handi	6 Nos		42	LEDTV(43")(Aiwa Company)	2 Nos
19	Plastic Plates	80 Nos		43	Steel Chair (2 seater)	1 Nos
20	S.S. Queue Manager Rods	4 Nos		44	Deep Freezer (not working)	1 Nos
21	Aluminum Vessels	13 Nos		45	CurryWarmerUnit(big&small)	2 Nos
22	Aluminum Kadai	7 Nos		46	Refrigerator (150 ltrs)	2 Nos
23	S.S. Tiffin Box Carriage	2 Sets		47	Water Purifier	1 Nos

// By Order of the Court //

Advocate for Decree Holder
MOOLA MURALI MOHAN, Advocate,
Flat No.3, Dharani Sai Shelters, Opp. Sai Baba Temple, Padmarao Nagar, Secunderabad-25

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ అన్నారు. గురువారం వివేక్ వర్ధిని కళాశాల చెందిన ట్రాఫిక్ అవేర్‌నెస్ (ఫీల్డ్ వర్క్) ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కోఠి ఉమెన్స్ కళాశాల చౌరస్తా వద్ద ట్రాఫిక్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ ప్రభాకర్, కానిస్టేబుల్ రవి కుమార్, హెూంగార్డులు శివయ్య, వెంకట్, స్వామి, వివేక్ వర్ధిని కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు తల్లా సింధుజ వాలంటీర్లు ఆకాంక్ష మిశ్రా శ్రియాల్ దివ్య,కె. జయంత్,త్రిష, ఆర్. భరత్ సాయి, నిక్షిత్, శశాంక్, అనిల్ ,వేదిక తదితరులు పాల్గొన్నారు.

కొత్త 33/11కేవీ ఎస్ఎస్‌కు భూమి కేటాయింపు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

అత్తాపూర్ సెక్షన్‌లోని హైదర్‌గూడ వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ పార్క్‌లో కొత్త 33/11కెవి ఎస్ఎస్ కోసం భూమి కేటాయింపు చేయాలని మీరాలం ఏడీఈ వెంకటేష్ గౌడ్ కోరారు. అత్తాపూర్ ఏఈ సత్య నారాయణ గౌడ్‌తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనావలతో, అపార్ట్‌మెంట్‌లతో స్థానికంగా లోడ్ పెరుగుతుందన్నారు. ఒకే సారి లోడ్ పెరగడంతో అంతరాయం, ఇబ్బందులు ఏర్పడతాయనీ తెలిపారు. 33/11కెవి ఎస్-ఎస్ ఏర్పాటు చేయడంతో కొన్నేళ్ల వరకు సరఫరాకు, ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి అలట్మెంట్ చేశామని, దీని పై వెంటనే కేటాయించాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఎమ్మెల్యే లేఖ రాశారనీ ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్‌తో ఏచూరికి విడదీయలేని బంధం

- 'సీఏఏ' నిరసన సభలో మైనార్టీలకు అండగా నిలిచిన నేత
- ప్రజా ఉద్యమాల్లో, బహిరంగ సభల్లో పాల్గొని కార్యకర్తల్లో నూతనోత్తేజం
- బాల్యం మొత్తం నగరంలోనే..
- ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి
- 1969 నాటి తెలంగాణ ఉద్యమంతో ఢిల్లీకి పయనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

వామపక్ష యోధుడు, సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటనే చెప్పవచ్చు. విద్యార్థి నేతగా మొదలై సిద్ధాంత వేత్తగా, వామపక్ష మేధావిగా దేశ రాజకీయాలపై అత్యంత ప్రభావాన్ని కలిగించాడు. ఆయనకు హైదరాబా ద్ నగరంతో వీడదీయలేని అనుబంధం ఉన్నది. హై స్కూల్ వరకు హైదరాబాద్‌లో విద్యన భ్యసించారు. సీపీఐ(ఎం) నాయకుడి గా హైదరాబాద్ కేంద్రంగా జరిగిన అనేక ప్రజా ఉద్యమాల్లో, బహిరంగ సభల్లో పాల్గొని కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. ఉద్యమాలకు దిశా నిర్దేశం చేశారు.



పాత నగరంలో జరిగిన అనేక సభల్లో సీతారాం ఏచూరి పాల్గొని మైనార్టీ సోదరులకు ఆప్తమిత్రుడుగా మర్చిపోలేని ముద్ర వేశారు. ఇండో- అరబ్ లీగ్ ఏర్పాటు చేసిన అనేక బహిరం గ సభ లో ఉత్తేజకర ప్రసంగాలు చేశారు. భారత రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా ఉన్న కామ్రేడ్ ఏచూరి మృతితో ఇటు సీపీఐ(ఎం)తో పాటు కార్యకర్తలు, అభిమా నుల్లో తీవ్ర విషాదం నెలకొంది. సీతారాం ఏచూరి మరణం పట్ల సీపీఐ(ఎం) హైదరాబాద్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ.. వారికి నివాళి అర్పించింది.

నగరంలోనే పదో తరగతి వరకు..

సీతారాం ఏచూరి 12 ఆగస్టు 1952న చెన్నైలో జన్మిం చారు. ఆయన తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ వాస్తవ్యులు. తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్ లో ఇంజినీర్. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎస్ మోహన్ కందాకు మేనల్లుడు. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే గడి చింది. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. 1969లో తెలంగాణ ఉద్యమం కారణంగా ఉన్నత విద్యాభ్యాసం కోసం ఢిల్లీకి వెళ్లారు. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడం తో పీహెచ్‌డీ పూర్తిచేయలేకపోయారు. 1974లో సీపీఐ (ఎం) విద్యార్థి విభాగం ఎస్ఎఫ్ఐలో చేరి.. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, రాజ్యసభ్య సభ్యుడిగా ఎన్నో ప్రజా సమస్యలను పార్లమెంటు దృష్టికి తీసుకువచ్చారు. 2018లో హైదరాబాద్‌లో జరిగిన మహా సభల్లో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక య్యారు. 2015, 2022లోనూ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆయన సేవలందించారు.

'పాలస్తీనా'కు పార్టీ సంఘీభావం ప్రకటించడంలోనూ..



బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మంద బలంతో మతం ఆధారంగా పౌరసత్వాన్ని ఇచ్చే సీఏఏ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తున నిరసన సభ నిర్వహించి మైనార్టీలకు అండగా నిలబడడంలో సీతారాం ఏచూరి కృషి మరువలేనిది. పాలస్తీనాకు సంఘీభావంగా అనేక సందర్భాలలో ఇజ్రాయిల్ దుర్మార్గాలనీ, అమెరికా దాష్టీకాలనీ ఎండగడుతూ హైదరాబాద్‌లో జరిగిన అనేక సభల్లో పాల్గొని ప్రసంగించారు. పాలస్తీనా ప్రజలకి సీపీఐ(ఎం) సంఘీభావం ప్రకటించడంలోనూ సీతారాం ఏచూరి ముందు నిలిచారు.

ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

ఎం.శ్రీనివాస్, కార్యదర్శి, సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ



సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమా నికి తీరని లోటు. సీపీఐ(ఎం) నాయకుడిగా హైదరాబాద్ కేంద్రంగా జరిగిన అనేక ప్రజా ఉద్యమాల్లో, బహిరంగ సభ ల్లో పాల్గొని కార్యకర్తలను ఉత్తేజపర్చి.. దిశా నిర్దేశం చేశా రు. పాత నగరంలో జరిగిన అనేక సభల్లో పాల్గొని మైనార్టీ సోదరులకు ఆప్తమిత్రుడుగా మర్చిపోలేని ముద్ర వేశారు. నగరంతో విడదీయలేని అనుబంధం కలిగిన సీతారాం ఏచూరి మరణం పట్ల సీపీఐ(ఎం) నగర కమిటీ తరపున తీ వ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ.. వారికి నివాళి అర్పిస్తున్నాం.

ఏచూరి వారసత్వం కొనసాగిస్తాం

ఎండీ అబ్బాస్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, సీపీఐ(ఎం)



ప్రియతమ నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం చాలా బాధాకరం. శ్రామికవర్గ విప్లవం, సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం అతని అవిశ్రాంత కృషి అంకితభావం, పార్టీ ఆదర్శాల పట్ల అతని అచంచల మైన నిబద్ధత అందరికీ స్ఫూర్తినిస్తుంది. నిజమైన ప్రజా నాయకుడిని, ప్రతిఘటన, పోరాట స్ఫూర్తి మూర్తీభవించిన నాయకుడిని కోల్పోయాం. ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలియజేస్తున్నాం. అందరితో స్నేహంగా ఉండే మృదు స్వభావాన్ని, సైద్ధాంతిక పటుత్వం ఆయన వారసత్వం కొనసాగిస్తాం. ఆయన నెలకొల్పిన విలువల కోసం పోరాడుతూనే ఉంటాం. ఆయన అందించిన సేవల ను స్మరిస్తూ, ఆయన ఆశిం చిన లక్ష్యానికి మేము పునరంకితం అవుతాం. రెడ్ సెల్యూట్, కామ్రేడ్ సీతారాం ఏచూరి! మీరు చూపిన మార్గం మా అందరికీ మార్గదర్శకంగా ఉంటుంది.

సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు

- యంసీపీఐ(యు) కేంద్ర కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

సీపీఐ (ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ మృతి చెందిన కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల యంసీపీఐ(యు) కేంద్ర కమిటీ తరపున అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కామ్రేడ్ ఏచూరి కుటుంబ సభ్యులకు, సీపీఐ(ఎం) కేంద్ర, రాష్ట్ర కమిటీకి, సీపీఐ(ఎం) శ్రేణులకు సానుభూతి తెలిపారు. కామ్రేడ్ ఏచూరి మరణం ఇండియాలో నేడు నెలకొన్న రాజకీయ సంక్లిష్ట పరిస్థితుల్లో ఎంతో తీరని లోటన్నారు. భారత కమ్యూనిస్ట్ ఉద్యమంలో రెండో తరానికి చెందిన సిద్ధాంత నిబద్ధత కలిగిన నాయకున్ని భారత కమ్యూనిస్ట్ ఉద్యమం కోల్పోవటం బాధాకరమన్నారు. కామ్రేడ్ ఏచూరి పార్లమెంటులో నిర్వహించిన పాత్ర కానీ దేశంలో క్లిష్ట రాజకీయ పరిస్థితులు నెలకొన్న సమయంలో కానీ బహుభాషా కోవిదుడిగా నిర్వహించిన పాత్ర యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక చుక్కాని లా ఉండేదన్నారు. ఏచూరి మరణం పట్ల యంసీపీఐ(యు) కేంద్ర, రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపం తెలుపుతుందన్నారు.

సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

- బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు దండి వెంకట్

నవతెలంగాణ-ముషీరాబాద్

సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు దండి వెంకట్ అన్నారు. ఈ మేరకు పత్రికా ప్రకటన ద్వారా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధ పడుతున్న కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి చెందడం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వామపక్ష ఉద్యమానికి తీరనిలోటుగా బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటి భావిస్తుందని ఆయన మృతి భారతదేశ వామపక్ష ఉద్యమానికి కోలుకోలేని దెబ్బలాంటిదన్నారు.

సీతారాం ఏచూరి మరణం తీరని లోటు

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

నవతెలంగాణ-ముషీరాబాద్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ సీతారాం ఏచూరి మరణ వార్త తనకు చాలా దుఃఖాన్ని, బాధను కలిగించిందని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. ఈ మేరకు గురువారం పత్రిక ప్రకటన ద్వారా సంతాపం తెలిపారు. వారు తనకు అత్యంత ఆత్మీయ సన్నిహితులని, చిన్న వయస్సులోనే సీపీఐ(ఎం) పార్టీలో సైద్ధాంతిక బలంతో తర్కబద్ధంగా విషయాలను చక్కగా వివరించే మేధావి అని, తాను కేంద్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించినప్పుడు తాము అనేక సార్లు కలుసుకున్నామని, రాజ్య సభలో తాను ప్రశ్నలకు జవాబు లు చెబుతున్నప్పుడు వారు కొన్నిసార్లు మద్దతు తెలిపారని, తాను కార్మిక శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహించినప్పుడు కార్మిక సంస్కరణాల మీద తనతో చర్చించేవారని, వారితో తనకున్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ గుర్తుచేసుకున్నారు. ఒక ఉత్తమ పార్లమెంటేరియన్‌ను కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) అరుణపతాకం ఏచూరికి సౌత్ కమిటీ నివాళి..



నవతెలంగాణ-ధూల్ పేట్

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించిన వార్త విని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కమిటీ తీవ్ర దిగ్భాంతి చెందింది. ఈ సందర్భంగా ఐఎస్ సదన్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్, ఎం.మీనా, ఎం.శ్రావణ్ కుమార్, అబ్దుల్ సత్తార్, మహేష్ దుర్గే తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ 3వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలి



- 3వ రాష్ట్ర మహా సభల గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఈ నెల 22, 23వ తేదీల్లో కొత్తగూడెం పట్టణంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 3వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం హిమాయత్ నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో యూనియన్ 3వ మహా సభలకు సంబంధించిన గోడ పత్రికను సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.వెంకటేశంతో కలిసి వీ.ఎస్.బోస్ మాట్లాడుతూ ఏఐటీయూసీ భారతదేశం మొదటి సెంట్రల్ ట్రేడ్ యూనియన్ అని, 31 అక్టోబర్, 2020 నాటికి దాని అద్భుతమైన చరిత్ర 100 సంవత్సరాలను పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. ఏఐటీయూసీ అనుబంధ సంస్థ తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ అనేక పోరాటాలు నిర్వహించి రవాణా రంగా హక్కులను సాధించి వారికి అండగా నిలబడిందన్నారు. అనంతరం బి.వెంకటేశం మాట్లాడుతూ ఈ నెల 22, 23వ తేదీల్లో జరిగే యూనియన్ 3వ మహా సభలు రెండు రోజుల పాటు కొత్తగూడెం పట్టణంలో జరుగునున్నాయని, మొదటి రోజు 50 వేల రవాణా రంగా కార్మికులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమవుతుందని, ఈ ప్రతినిధుల సభకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి దాదాపు 1,000 మంది ప్రతినిధులు పాల్గొంటారని, రవాణా రంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు డిమాండ్‌తో పాటు అనేక సమస్యలపై ఈ మహా సభలలో చర్చిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర నేతలు ఎ.బిక్షపతి, అశోక్, ఎం.కృష్ణయ్య, బి.కృష్ణమూర్తి, శ్రీనివాస్, యాదయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో బీసీలకు నాలుగు స్థానాలు కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

త్వరలో విస్తరించబోయే మంత్రివర్గంలో బీసీలకు నాలుగు మంత్రివర్గ స్థానాలు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ గత మంత్రివర్గంలో బీసీలకు కేవలం 2 మాత్రమే ఇచ్చారు. అవి కూడా ప్రాధాన్యత లేని శాఖలు బీసీలను చిన్నచూపు చూసినా నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ జనాభా ప్రకారం సామాజిక వర్గానికి వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని స్వాతంత్రం వచ్చి 76 సం. గడిచిన బీసీల వాటా బీసీలకు ఇవ్వలేదని ఇంకా ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. కాంగ్రెస్ గత ఎన్నికల్లో బీసీల మద్దతుతోనే అధికారం లోకి వచ్చారని కానీ బీసీలను పట్టించుకోకపోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల తన వైఖరి మార్చుకొని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ చైర్మెన్ లలో కూడా బీసీలను అతి తక్కువ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో బలమైన బీసీ నాయకులు ఉన్నారని కానీ వారికి పదవులు ఇవ్వకుండా తొక్కి పెట్టారని ఇంకా తొక్కాలని చూస్తున్నారని బీసీల అభివృద్ధికి ఒక చిన్న స్కీం కూడా పెట్టలేదని బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియమించాలని డిమాండ్ చేశారు. బీసీ కులాల జనాభా లెక్కలు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే చేపట్టి పంచాయతీరాజ్ రిజర్వేషన్లు జనాభా ప్రకారం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకిష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, సతీష్, రాజేందర్ నిఖిల్, రవి ,బాలస్వామి, మణికంఠ, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం..

- ఘనంగా ఉపాధ్యాయుల వారోత్సవాలు
- హాజరైన తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొ. విజ్జులత



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజ్జులత అన్నారు. కోఠిలోని తెలంగాణ మహిళ విశ్వవిద్యాలయంలోని పీజీ బ్లాక్‌లోని ఆడిటోరియంలో ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్, డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్, టీఎంవీ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల వారోత్సవాలు-2024 కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు సాధికారత అనే అంశంపై ఉపాధ్యాయులకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అనంతరం వాణిజ్య, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ నజియా సుల్తానా పలు అంశాలపై ఉపాధ్యాయులకు వివరించారు. లైఫ్ స్కిల్స్ అండ్ లైఫ్ స్టైల్ మేనేజ్మెంట్, కార్పొరేట్ రంగంలో సెక్రటరీ, జీఎస్టీ అంశంపై ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ కె.సరస్వతమ్మ, ఐసీఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు సీఎస్ రాజవోలు వెంకటరమణ, ఉమెన్స్ కళాశాల హెచ్ఆర్‌డీసీ డైరెక్టర్ భవాని, సిఎస్ శిల్ప కోటగిరి, హైదరాబాద్ చాప్టర్ చైర్మెన్ సీఎస్‌జీఎస్ఎల్ఎస్ గుప్తా, రాష్ట్రంలోని డిగ్రీ పీజీ కళాశాల కు చెందిన వివిధ జిల్లాల నుంచి వచ్చిన 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరదలను 'జాతీయ విపత్తుగా' ప్రకటించాలి



- రూ.2,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని విడుదల చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఇటీవల సంభవించిన వరదలను 'జాతీయ విపత్తు'గా పరిగణించి, వెంటనే రూ.2,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని విడుదల చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో గురువారం హిమాయత్ నగర్ 'వై' జంక్షన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.టి నరసింహ మాట్లాడుతూ తెలంగాణలో వినాశకరమైన వరదల వల్ల లక్షలాది మంది ప్రజల జీవితాలు, జీవనోపాధి, భవిష్యత్తు ప్రమాదంలో పడ్డాయని, కేంద్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి విడనాడి వరద బాధితుల ను వెంటనే ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వరదలు ప్రజా మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడమే కాకుండా లెక్కలేనన్ని మంది జీవితాలను అతలాకుతలం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలస్యం చేయకుండా తెలంగాణ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి, ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం జాతీయ విపత్తు సహాయ నిధి (ఎన్‌డీఆర్ఎఫ్) నుండి తగినన్ని నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీ.ఎస్.బోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అన్ని విధాలా సాయం అందిస్తామని ప్రధాని మోడీ ప్రకటించాడే తప్ప ఇప్పటి వరకు ఏమి చేయలేదని విమర్శించారు. .ఈ కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, సీపీఐ నేతలు చందు నాయక్, పల్లె నరసింహ, లక్ష్మి నారాయణ, కళ్యాణ్, అనిల్, బిక్షపతి యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిడ్డు వదలట్లేదా...?

వంట నూనె నిల్వ చేసే బాటిల్స్ శుభ్రం చేయడం అంత సులువుకాదు. వాటి జిడ్డు అంత త్వరగా తొలగిపోదు. అలాగే ఆయిల్ బాటిల్‌ని డిష్ సోప్‌తో శుభ్రం చేసినా జిడ్డుగానే అనిపిస్తుంటుంది. ఈ సింపుల్ ట్రిక్ వాడితే జిడ్డు క్షణాల్లో తొలగిపోతుంది. అందుకు ఏం చేయాలంటే..



ముందుగా ఆయిల్ బాటిల్‌ను వేడి నీళ్లలో నానపెట్టాలి. నూనె జిడ్డు చాలా వరకు పోతుంది. నీటి నుండి సీసాలను తీసివేసి, టిష్యూ పేపర్‌తో తుడవాలి. లేదంటే టవల్‌తో కూడా తుడవవచ్చు.

అలాగే సీసాలు లేదా పాత్రలను డిష్ సోప్‌తో శుభ్రం చేయవచ్చు. ముందుగా లిక్విడ్ సోప్, స్క్రబ్బర్‌తో బాగా స్క్రబ్ చేయాలి. తర్వాత శుభ్రమైన నీటితో కడగాలి. వెనిగర్‌తోనూ బాటిల్‌లను శుభ్రం చేయవచ్చు. ఒక గిన్నెలో నీరు తీసుకుని, అందులో వెనిగర్, నిమ్మరసం కలపాలి. అందులో నూనె సీసాలు, బాటిల్స్ వేయాలి. అనంతరం సబ్బుతో కడిగేస్తే సరి. బేకింగ్ సోడాతో బాటిల్‌ను సులువుగా శుభ్రం చేయవచ్చు. బేకింగ్ సోడా జిడ్డును తొలగిస్తుంది. వేడి నీటిలో బేకింగ్ సోడా కలుపుకోవాలి. అందులో బాటిల్‌లను ముంచి కాసేపు నాననివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే నూనె జిడ్డు తొలగిపోతుంది. వంటగదిలో ఏదైనా పాత్రలు, సీసాలు శుభ్రం చేయడానికి ఈ పద్ధతిని ఉపయోగించవచ్చు. వారానికి ఒకసారి ఈ విధంగా నూనె సీసాలు, మసాలా దినుసుల పాత్రలను శుభ్రం చేయవచ్చు.

సాయుధ పోరులో రంగక్క సమరం



దళ కమాండర్‌గా తెలంగాణా సాయుధ పోరాటంలో మహబూబ్‌నగర్ జిల్లాను వణికించింది కామ్రేడ్ రంగక్క. ఆమె పోరాటం గురించి స్వయంగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అసెంబ్లీలో ప్రస్తావించాల్సి వచ్చింది. ఇంతటి చరిత్ర గల ఆ వీరవనితే కామ్రేడ్ కె.సత్యవతి. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆ ధీశాలి పరిచయం నేటి మానవిలో...

నల్గొండ జిల్లా చివ్వెంల మండల కేంద్రం సత్యవతి జన్మస్థలం. మధ్య తరగతి కుటుంబానికి చెందిన యల్క అప్పారెడ్డి, వెంకటమ్మ దంపతులకు జన్మించిన ఎనిమిది మంది సంతానంలో ఈమె పెద్దవారు. మూడవ తరగతి వరకు సొంత ఊరిలోనే చదువుకున్నారు. సత్యవతికి 13 ఏండ్ల నాటికే ఆమె కుటుంబానికి పార్టీతో సంబంధాలు ఉన్నాయి. దేవులపల్లి వెంకటేశ్వరరావు, రాచకొండ రంగయ్య, కిషన్‌రావు(చందుపట్ల) వంటి నాయకులు వీరింటికి వస్తుండేవారు. దాంతో ఆ ఇంటిపై పోలీసులకు ప్రత్యేక దృష్టి ఉండేది. పోలీసుల ఒత్తిడి పెరగడంతో కొన్ని సందర్భాల్లో ఊరు విడిచి వెళ్లిపోయేవారు. ఆ పరిస్థితుల్లో ఆమె పార్టీకి మరింత చేరువయ్యారు.

ఉద్యమంవైపు ఆకర్షించబడి

డి.వి. వంటి నాయకులు రక్షణ కోసం వీరి ఇంటికి వెళ్లేవారు. వారికి భోజనాలు ఏర్పాటు చేసేవారు. ఇలా పార్టీకి ఆమె కుటుంబం సహకరిస్తూ వుండేది. తన 13 ఏండ్ల వయసులో వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా సూర్యాపేట చుట్టుపక్కల గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహించేవారు.

మూడు నెలల బాబుతో...

రైతు మహాసభ నుండి సాయంత్రం ఇంటికి వచ్చీ రాగానే పోలీసులు వచ్చారు. సత్యవతిని అరెస్టు చేస్తామంటే పార్టీ వారు అడ్డుపడ్డారు. మహిళను సాయంత్రం పూట అరెస్టు చేసి తీసుకెళ్లడమేంటని ప్రశ్నించారు. దీంతో ఎస్ఐ హామీ ఇచ్చి సత్యవతిని ఆ రాత్రి అతని ఇంట్లో ఉంచుకొని మర్నాడు కోర్టులో హాజరుపర్చారు. కాకి చంద్రారెడ్డి ఈమెను విడుదల చేయించారు. అయితే ఇంటికి వచ్చిన రెండు, మూడు గంటలలోపే మహబూబ్‌నగర్ నుంచి వచ్చిన పోలీసులు మళ్లీ అరెస్టు చేసి నాగర్‌కర్నూల్ తీసుకెళ్లారు. అప్పుడు ఆమె వెంట మూడు నెలల బాబు ఉన్నాడు. చేతికి బేడీలు వేసి రక్షణ కల్పించిన వారి అచూకీ తెలుపమంటూ అడవంతా తిప్పారు. ఒకచేతికి బేడీలు, మరో చేతిలో చంటిపిల్లోడు. మే నెలలో పదిహేను రోజుల పాటు ఎర్రని ఎండలో అడవిలో నడిపించారు. అయినా వారు ఆమె నుండి ఎలాంటి సమాచారాన్ని రాబట్టలేకపోయారు. తొమ్మిది కేసులు మాత్రం బనాయించారు. చివరకు నాగర్‌కర్నూల్ జైల్లో నెల రోజులు ఉంచారు. అక్కడ నుండి మహబూబ్‌నగర్ జైలుకు తరలించారు.

లెవీ-గల్లా చెల్లింపుకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టేవారు. లెవీ కింద వసూలు చేసిన ధాన్యాన్ని దాడుల ద్వారా స్వాధీనం చేసుకుని పంచిపెట్టేవారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం సాగించాలని ప్రజలకు పిలుపిస్తే వేలాదిగా పాల్గొనేవారు. ఇవన్నీ ఆమెను ఉద్యమంవైపు ఆకర్షించబడి దళంలో చేరేలా చేశాయి.


దళ కమాండర్‌గా...

ఒకసారి వీరు అచ్చంపేట తాలుకా బల్మూర్ వద్ద హోంగార్డుపై దాడి చేశారు. అతని వద్ద ఉన్న ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరోసారి హుజూర్ నగర్ సమీపంలోని చౌటపల్లి వద్ద వీరి దళం విశ్రాంతి తీసుకుంటుంది. భూమి లోపలకు ఒక గుహ ఉండేది. పైన చిన్న రంధ్రం ఉండి లోపల విశాలంగా అరలుఅరలుగా ఉండేది. అందులో ఉండగా మంచినీటి కోసం వీరి సభ్యులు బయటకు వచ్చారు. పిచ్చివాని రూపంలో ఉన్న పోలీసు ఇన్ఫార్మర్ చూసి సమాచారం అందించాడు. దీంతో పోలీసులు వీరిని చుట్టుముట్టారు. దళం అప్రమత్తమై అక్కడ నుండి సురక్షితంగా తప్పుకుంటుంది. అదే సమయంలో మిలట్రీ యాక్షన్ జరిగింది. దీంతో దళాలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ప్రజలను మిలట్రీ భయభ్రాంతులకు గురిచేయడంతో దళాలు అడవుల్లోకి వెళ్లాయి. అందులో భాగంగా సత్యవతి దళం నల్లమల్ల అటవీ ప్రాంతంలోకి వెళ్ళింది. అక్కడే ఈమెకు దళ కమాండర్ బాధ్యతలు అప్పగించారు.

అంత జ్వరంలోనూ...

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట, అమ్రాబాద్, నాగర్‌కర్నూల్ ప్రాంతాల్లోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో వీరి దళం సంచరించేది. అక్కడి చెంచులను, గిరిజనులను కూడగట్టి పోరాటాలు నిర్వహించేవారు. లెవీ కింద వసూలు చేసిన ధాన్యాన్ని స్వాధీన పరుచుకొని ప్రజలకు పంచిపెట్టేవారు. ఒకసారి అచ్చంపేట తాలుకా లక్ష్మాపురం వద్ద బోటిపై వీరి దళం విశ్రాంతి తీసుకుంటుంది. ఆ సమయంలో సత్యవతికి జ్వరం వచ్చింది. ఆహారం దొరిక్క తేనే, తునికిపండ్లు, ఇతర దుంపలు తింటూ కాలం వెళ్లదీసేవారు.

మిగతా సభ్యులు చెరువు వద్దకు నీళ్ళ కోసం వెళ్ళగా ఈమె ఒంటరిగా అక్కడే ఉన్నారు. శత్రువులు బైనాక్యులర్‌తో సత్యవతిని కనిపెట్టారు. పోలీసు అధికారి ఆమెపై కాల్పులు మొదలుపెట్టారు. అంత జ్వరంలోనూ ఆమె వెంటనే పోజిషన్ తీసుకుని కాల్పులు జరుపుతూ తప్పించుకున్నారు. అక్కడ నుండి రాత్రి సమయంలో మూడు మైళ్ళ దూరం నడిచారు. నీరసం ఎక్కువవడంతో కానుగు చెట్టు ఆకులు కప్పుకుని ఆ రాత్రి గడిపారు. మరునాడు దగ్గర్లోని చెంచుగూడెనికి చేరుకుంటే వారు ఆమెను ఆదరించారు. నాలుగు రోజులు అక్కడే ఉండి జ్వరం తగ్గిన తర్వాత తిరిగి దళాన్ని కలుసుకున్నారు. అయితే అప్పటికే ఆమె చనిపోయిందని దళ సభ్యులు భావించారు. ఇలాంటి సంఘటనలు కామ్రెడ్ సత్యవతి జీవితంలో ఎన్నో.



జిల్లాను వణికించింది

పోరాట విరమణ తర్వాత కూడా వీరి దళం అచ్చంపేట తాలుకా వల్లభాపురం, లక్ష్మాపురం తదితర ప్రాంతాల్లో ఉండేది. ప్రజలను కూడగట్టి పోరాటాలు నిర్వహించేవారు. దీంతో ఆమె గురించి అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఆనాటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అసెంబ్లీలో మాట్లాడుతూ 'ఒక లేడీ మహబూబ్‌నగర్ జిల్లాను వణికిస్తుంది' అన్నారు. ఆమెను లొంగిపోవల్సిందిగా సుందరయ్య ద్వారా బూర్గుల విజ్ఞప్తి చేశారు. దీంతో సుందరయ్య ఆమెను హైద్రాబాదుకు పిలిపించారు. నల్లకుంటలోని ఒక డెన్లో రక్షణ కల్పించారు. ఆ సమయంలో ఆమె గర్భవతిని (నల్లమల్ల ప్రాంతంలో ఉండగానే సహచరుడు. కె. నారాయణతో పార్టీ ఆధ్వర్యంలో వివాహం జరిగింది). కొద్దిరోజుల తర్వాత సత్తెనపల్లిలోని మిషనరీ హాస్పిటక్‌కు డెలివరీ కోసం పంపించారు. తర్వాత మూడు మాసాల పాటు పార్టీ ఆదేశాల మేరకు అజ్ఞాతంలోనే గడిపారు. తర్వాత సూర్యాపేటకు వచ్చి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సూర్యాపేటకు వచ్చిన రెండు రోజులకు ఆత్మకూర్ (ఎస్)లో జరిగిన సూర్యాపేట రైతు మహాసభకు సత్యవతి, స్వరాజ్యం ప్రతినిధులుగా హాజరయ్యారు.

జైల్లోనూ పోరాటం

జైలు పరిస్థితులు అద్వానంగా ఉండేవి. చంటిపిల్లవాడు ఉండడంతో తన వంట తానే చేసుకుంటానని సత్యవతి మొండికేశారు. తన కోసం ఓ ఆయాను కూడా నియమించాలని కోరారు. చివరకు జైలు అధికారులు ఒప్పుకుని వంట చేసుకోనిచ్చారు. అంతేకాదు ఓ వృద్ధురాలిని సాయంగా కూడా ఇచ్చారు. వారానికి ఒకసారే సబ్బు, బకెట్ నీళ్ల ఇస్తానని జైలర్ నిబంధన పెట్టారు. దీన్ని వ్యతిరేకించి వారం రోజులు ఆందోళన చేశారు. చివరకు వారంలో రెండు సబ్బులు, రెండు బకెట్ల నీళ్ల ఇచ్చేలా ఒప్పుకున్నారు. తర్వాత సత్యవతిని చంచల్ గూడ జైలుకు తరలించారు. అక్కడ ఏడాది ఉన్నారు.

ఇలా ఆమె చేసిన సాహసాలు ఎన్నో. పోరాట విరమణ తర్వాత కూడా ఈమె పార్టీలో చాలా కాలం కొనసాగారు. హుజూర్‌నగర్‌లో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. మోటూరు ఉదయం, మానుకొండ సూర్యావతితో కలిసి ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పని చేశారు. ఈమెకు ఏడుగురు కొడుకులు, ఒక కూతురు.

సేకరణ : 'వీర తెలంగాణ మాది' పుస్తకం నుండి

విప్లవమేధావి

(మొదటిపేజీ తరువాయి)

ఒక శక్తిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. 1975లో సీతారాం ఏచూరి సిపిఎంలో చేరారు. ఆయన చేపట్టిన రాజకీయ కార్యకలాపాల కారణంగా ఎమర్జన్సీ సమయంలో అరెస్టయ్యారు. 1985లో పార్టీ 12వ మహాసభల్లో కేంద్ర కమిటీకి ఎన్నికైన ఆయన చివరి వరకు కొనసాగారు. 1989లో కేంద్ర కార్యదర్శివర్గానికి ఎన్నికయ్యారు. 1992లో పార్టీ 14వ మహాసభల్లో పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. 2015లో పార్టీ 21వ మహాసభల్లో సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి చివరి వరకు అదే పదవిలో కొనసాగారు. మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర పార్టీ నాయకత్వ బృందంలో భాగంగా ప్రతీసారీ పలు అంశాలపై పార్టీ రాజకీయ వైఖరులను రూపొందించడంలో ముఖ్య భూమిక పోషించారు. సైద్ధాంతిక విభాగంలో సీతారాం ఏచూరి విశిష్టమైన పాత్ర పోషించారు. సోషలిజానికి ఎదురుదెబ్బలు తగలడంతో పార్టీ సైద్ధాంతిక వైఖరులను రూపొందించిన 14వ మహాసభల్లో నిర్దిష్టమైన సైద్ధాంతిక అంశాలపై పార్టీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని కామ్రేడ్ సీతారాం ఏచూరి రూపొందించి మహాసభ ముందుంచారు. ఆ తర్వాత, 2012లో పార్టీ 20వ మహాసభల్లో సైద్ధాంతిక వైఖరులను సవరించిన తీర్మానాన్ని మొదటగా బలపరిచింది కూడా ఏచూరే. తదనంత రం ఆ తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది.

దేహం కూడా దేశం కోసమే

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి భౌతిక కాయాన్ని బోధన, పరిశోధన నిమిత్తం ఎయిమ్స్‌కు అప్పగించనున్నారు. ఏచూరి భౌతిక కాయానికి ఎయిమ్స్ వైద్యులు ఎంబామింగ్ చేసిన అనంతరం నేడు (శుక్రవారం) సాయంత్రం కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు. ఎయిమ్స్ నుంచి వసంత్ కుంజ్‌లోని ఆయన నివాసానికి భౌతిక కాయాన్ని తీసుకెళ్తారు. కుటుంబ సభ్యులు, బంధువుల సందర్శనార్థం అక్కడ ఉంచుతారు. అనంతరం రేపు (శనివారం) ఉదయం 11 గంట లకు సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయానికి (ఏకేజీ భవన్) ఏచూరి భౌతిక కాయాన్ని తీసుకు వస్తారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం మధ్యాహ్నం 3 గంటల వరకు అక్కడే ఉంచుతారు. అక్కడి నుంచి ఎయిమ్స్‌కు తరలించి, వైద్యులకు అప్పగిస్తారు.

ఘన నివాళి

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సీపీఐ(ఎం) నేతలు ఘన నివాళులర్పించారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయం (ఏకేజీ భవన్)లో ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, బృందాకరత్, బీవీ రాఘవులు, సుభాషిణీ అలీ, తపన్ సేన్, ఎంఎ బేబి, ఎ.విజయరాఘవన్, కేంద్ర కమిటీ సభ్యులు కె.హేమలత, ఆర్. అరుణ్ కుమార్, బి.వెంకట్, ఎఆర్ సింధూ, మురళీధరన్, విక్రమ్ సింగ్, పార్టీ కార్యాలయం సిబ్బంది తదితరులు నివాళులర్పించారు.

పార్టీ ఫిరాయింపులపై ఏ ఆర్డర్ వచ్చినా మంచిదే

(మొదటిపేజీ తరువాయి)

చమత్కరించారు. అసలు అలా ఇతర పార్టీలు తీసుకోవద్దని హైకోర్టు తన తీర్పులో పకడ్బందీగా విపక్షాలను కట్టేస్తే ప్రతిపక్షాల కన్నా ఫస్ట్ తామే ఫుల్ హ్యాపీగా ఉంటామని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డిని గురువారం తుగ్లక్ రోడ్‌లో ఢిల్లీ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జవహర్ సొసైటీలో లబ్ధి పొందిన పలువురు ఢిల్లీ జర్నలిస్టులు సీఎంను శాలువాలతో సత్కరించారు. అనంతరం సీఎం కాసేపు మీడియాతో ముచ్చటించారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ఐదేండ్లు ఉండాలని బీఆర్ఎస్, బీజేపీ కోరుకోవడం లేదని ఫైర్ అయ్యారు. మూడున్నెలలో, ఆరు నెలల్లో ప్రభుత్వం కూప్పకూలుతుందని, ప్రభుత్వాన్ని పడగొడతాం అని విపక్షాలు తిరుగుతున్నాయని మండిపడ్డారు. అసలు విపక్షాలుగా ప్రభుత్వాలను కూల్చడం కోసం తిరగడం కాదు... ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలు, స్కీంల అమలు కోసం పోరాటం చేయాలని సూచించారు.

బై ఎలక్షన్స్ పేరుతో సైకలాజికల్ గేమ్...

బై ఎలక్షన్స్ పేరుతో బీఆర్ఎస్ సైకలాజికల్ గేమ్ ఆడుతోందని కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం కామెంట్ చేశారు. బై ఎలక్షన్స్ వస్తాయనుకుంటే... దేశంలో ఎన్నో ప్రతిపక్ష, పాలక పక్షంలో ఫిరాయింపులు జరిగాయని గుర్తు చేశారు. అలా కాకుండా కేసీఆర్, కేటీఆర్ కోసం ప్రత్యేక రాజ్యాంగం ఉండదన్నారు. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టేందుకు ఫిరాయింపులపై ఒకవేళ బీఆర్ఎస్, బీజేపీలు కలిసి కోర్టులను ఆశ్రయించినట్లైనా... తమకు వచ్చే నష్టమేమీ లేదన్నారు. వీళ్లిద్దరూ కలిసి ఫిరాయింపులపై స్పష్టమైన కోర్టు ఆర్డర్ తెస్తే... ఉన్న ప్రభుత్వం ఇంకా పకడ్బందీగా ఉన్నట్టేగా అని అభిప్రాయపడ్డారు. విపక్షాలు ఒకటి, రెండు, మూడు బై ఎలక్షన్లు తెస్తామనే దానిపై తాను డిబేట్ చేయదలుచుకోలేదని చెప్పారు. అయితే... పక్క పార్టీల వైపు చూస్తే అనర్హత వేటు పడుతుందంటే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ధోకా ఏముందని ప్రశ్నించారు. రాబోయే కోర్టు తీర్పుతో ప్రభుత్వానికి మేలే జరుగుతుంటే... ఈ పంచాయితీలు ఎక్కడివన్నారు. ఫిరాయింపులపై స్పష్టమైన చట్టమే వస్తే... బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయం పక్కనపెడితే, కాంగ్రెస్‌లోని 65 మంది ఎమ్మెల్యేల సంఖ్య బలం తమతో ఉన్నట్టేగా అని అన్నారు. ఈ 65 మంది కలిసి ఉంటే.... వచ్చిన సమస్య ఏముంటుందన్నారు. అసలు ఈ ప్రభుత్వాన్ని కూల్చుతామని ప్రతిపక్షాలు స్టేట్మెంట్లు ఇచ్చినప్పుడే ఫిరాయింపులు మొదలయ్యాయని గుర్తు చేశారు.

మీ హయాంలో ఓవైసీ ఎలా పీఏసీ చైర్మెన్ అయ్యారు...

అసెంబ్లీ చివరి రోజు బీఆర్ఎస్ సంఖ్య 38 అని స్పీకర్ ప్రకటించారని సీఎం చెప్పారు. ఆ రోజు ఎందుకు తమ సంఖ్య 38గా లేదని, పార్టీ ఫిరాయింపులపై ఎందుకు బీఆర్ఎస్ నేతలు నోరుమెదపలేదని ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరి స్తోందన్నారు. అరికపూడి గాంధీ బీఆర్ఎస్‌కి చెందిన ఎమ్మెల్యే అని, ప్రతిపక్ష పార్టీకి చెందిన ఆయనకు పీఏసీ చైర్మెన్‌గా అవకాశం ఇచ్చామన్నారు. కానీ 2018-2023 వరకు కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉన్నా... ఎంఐఎం పార్టీకి చెందిన అక్బరుద్దీన్ ఓవైసీ ఎలా పీఏసీ చైర్మెన్ అయ్యారని బీఆర్ఎస్ నేతల్ని ప్రశ్నించారు. అప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తే... స్పీకర్ విచక్షణాధికారం అన్నారని గుర్తు చేశారు. ఇక 2014 లో టీడీపీ నుంచి బీఏసీలో ఎర్రబెల్లి, రేవంత్ రెడ్డి పేర్లతో చంద్రబాబు లేటర్ ఇస్తే... కనీసం తనను స్పీకర్ లోనికి కూడా అనుమతివ్వలేదని చెప్పారు. అనంతరం ఎర్రబెల్లి బీఆర్ఎస్ పార్టీలో చేరితే... టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా బాబు మరోసారి లేటర్ ఇచ్చారన్నారు. కానీ తనకు టీడీపీ ఫ్లోర్ లీడర్ గా కూడా గుర్తింపు ఇవ్వలేదని గుర్తు చేశారు. తన పాలనతో మాత్రం... బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం, లెఫ్ట్ పార్టీలు బీఏసీలో సముచిత న్యాయం చేశాయని చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ లైన్‌లోనే కౌశిక్ వ్యాఖ్యలు...

బ్రతకడానికి వచ్చిన వారిపై బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ లైన్‌లోనే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని సీఎం విమర్శించారు. బ్రతకడానికి వచ్చిన వారి ఓట్లతోనే హైదరాబాద్ లో ఆ పార్టీ గెలిచిందని గుర్తుంచుకోవాలన్నారు. ఏపీ వాసులను అవమానించేలా కౌశిక్ మాట్లాడిన దానిపై ఆ పార్టీ అధినేత సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుకి చెప్పి మాట్లాడిస్తే ప్రజలకు క్షమాపణ చెప్పాలని... వారికి తెలియకుండా కౌశిక్ రెడ్డి మాట్లాడి ఉంటే.... పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బ్రతకడానికి వచ్చినవారి ఓట్లు మాత్రమే కావాలి, వారికి టిక్కెట్లు ఇవ్వకూడదు అన్నదే మీ విధానమా? అని బీఆర్ఎస్ నేతల్ని ప్రశ్నించారు. పార్టీ సిఫారసుల తర్వాత మంత్రి వర్గ విస్తరణపై నిర్ణయం ఉంటుందని చెప్పుకొచ్చారు.

ఫిల్టర్ చేస్తేనే ప్రొఫెషనల్స్‌కు గౌరవం...

జర్నలిస్టలలో వడపోత(ఫిల్టర్) చేస్తేనే ప్రొఫెసనల్స్‌కు గౌరవం దొరుకుతుందని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు గౌరవం ఉంటేనే మిగతా వ్యవస్థలు గౌరవిస్తాయన్నారు. జర్నలిస్టులకు గౌరవం పోతే సమాచారం కూడా దొరకదన్నారు. ఈ వత్తిలో ప్రొఫెషనల్ ఎథిక్స్, ప్రొఫెషనల్స్‌కు ఎలా గుర్తింపు దక్కాలో చూడడమే తన ఉద్దేశమ న్నారు. ఇప్పుడు కొత్త అక్రిడేషన్ల మంజూరులో విధివిధానాలు రూపొందించడంలో జర్నలిస్ట్ సంఘాలు కీలకపాత్ర పోషించాలని కోరారు. అర్హత, అనుభవం వంటి విషయాలు ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సూచనలు చేయడానికి సిద్ధంగా లేదన్నారు. ప్రెస్ అకాడమీ, జర్నలిస్ట్ సంఘాలు నిర్ణయం తీసుకుని చెప్తే దాన్ని ప్రభుత్వం అమలు చేయడానికి విధాన నిర్ణయం తీసుకుంటుందని క్లారిటీ ఇచ్చారు. అక్రిడేషన కార్డుల విషయంలో సీనియారిటీ ప్రతిపాదికన కార్డులు వేర్వేరుగా ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. సీనియారిటీ ఉంటేనే అసెంబ్లీ, సచివాలయంలోకి అనుమితిచ్చేలా విధానాలు ఉంటాయన్నారు. అసెంబ్లీ, సచివాలయంలో ఎవరూపడితే వారువచ్చి కార్యకర్తల్లా ప్రవర్తిస్తున్నారని ఫైర్ అయ్యారు. అందువల్ల క్వాలిటీ ఉన్నవాళ్లకు కార్డులు ఇచ్చి జర్నలిస్టును చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం ఎవరికీ పడితే వారికి... నచ్చినోళ్లకు కార్డులు ఇచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 14 వేల అక్రిడేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు ఆ ట్యూబ్, ఈ ట్యూబ్ అంటూ... ప్రెస్‌మీట్లు, చిట్‌చాట్‌లు అంటే ఉన్న సీట్లలో మొత్తం వారే కూర్చుంటున్నారు. అడ్డగోలు ప్రశ్నలు, ఇష్టారీతిన మాట్లాడుతున్నారని అసంతప్తి వ్యక్తం చేశారు. 'అయితే జర్నలిస్టులు ఎవరో మీరు నిర్వచించాలి. లేకపోతే అంతిమంగా మీరే అనుభవిస్తారు. మాకు పోయేదేం లేదు' అని కామెంట్ చేశారు.

మూడ్రోజుల పాటు సంతాప దినాలు

వారం రోజుల పాటు పార్టీ జెండా అవనతం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలుపుతూ మూడ్రోజుల పాటు సంతాప దినాలు, వారం రోజుల పాటు పార్టీ జెండా అవనతం చేయాలని దేశంలో అన్ని రాష్ట్ర కమిటీలకు సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. ఈ మేరకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్ ప్రకటన విడుదల చేశారు. పార్టీ కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకోవాలని సూచించారు.

ఏచూరి మృతి దేశానికి నష్టం

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మతోన్మాదం పెచ్చరిల్లుతున్న తరుణంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి చెందడం దేశానికి తీరని నష్టమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కార్మికవర్గానికి, పీడిత ప్రజలకు ఆయన మరణం అత్యంత లోటని పేర్కొన్నారు. 2025 ఏప్రిల్‌లో తమిళనాడులో జరగనున్న పార్టీ జాతీయ మహాసభల్లో కీలక కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టాల్సిన తరుణంలో ఏచూరి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు దూరమవడం విషాదకరమని అన్నారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో గురువారం ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి ఆయన మృతికి సంతాపం తెలిపారు. అనంతరం తమ్మినేని మీడియాతో మాట్లాడారు. 24 రోజుల పాటు మృత్యువుతో పోరాడిన ఆయన మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టినా వామపక్ష భావాలవైపు ఆకర్షితుడై ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించడంలో కీలక భూమిక పోషించారని తెలిపారు. 5వ తరగతి వరకు హైదరాబాద్‌లో చదివిన ఏచూరి వామపక్ష భావాలవైపు ఆకర్షితుడవుతుండటంతో ఆయన తల్లిదండ్రులు ఢిల్లీ తీసుకువెళ్ళారని చెప్పారు. అయినప్పటికీ ఆయనలోని వామపక్ష భావజాలాన్ని దూరం చేయలేకపోయారన్నారు. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ అధ్యక్షునిగా మూడు దఫాలు ఎన్నికయ్యారని, అక్కడ ప్రకాష్ కరత్‌తో సహచరునిగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. 1985లో కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన సీతారాం ఏచూరి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంబంధాల విభాగాలకు నేతృత్వం వహించారని తెలిపారు. వియత్నాం, చైనా, రష్యా తదితర దేశాలతో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తిపై సైద్ధాంతిక చర్చలు జరిపారని గుర్తు చేశారు. ఆర్థిక రంగాన్ని విశ్లేషించడంలో దేశంలోనే ఏచూరిని మించిన వారు ఉండకపోవచ్చని అన్నారు. పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యునిగా ఆయన ఉపన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని గుర్తు చేశారు. సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ లాంటి వారు కూడా వారి సెషన్ లేనప్పటికీ, ఏచూరి ప్రసంగాలు వినేందుకు పార్లమెంట్‌కు హాజరైన సందర్భాలున్నాయని అన్నారు. సైద్ధాంతిక, రాజకీయ ధృఢచిత్తం, స్నేహపూర్వకంగా మెలిగేతత్వం, నేర్చుకునే గుణగణాలున్న వ్యక్తి ఏచూరి అని విశ్లేషించారు. 2015 విశాఖపట్నం మహాసభల్లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి ఎన్నో వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి సైద్ధాంతిక వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాతో ఆయన అనుబంధం ప్రత్యేకమైనదని తెలిపారు. జిల్లాలో అనేక రాజకీయ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య వక్తగా హాజరైన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఎన్నికల క్యాంపెయిన్‌లోనూ పాల్గొన్నారన్నారు. ఆయన నుంచి అనేక విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ఏచూరి మృతి దేశానికి, కార్మికవర్గానికి, పీడిత ప్రజలకు ఎంతో నష్టమని చెప్పారు. 14వ తేదీ మధ్యాహ్నం వరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఏకేజీ భవన్‌లో సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని ఉంచుతారని, ఆ తర్వాత పరిశోధనల నిమిత్తం హాస్పిటల్‌కు అప్పగిస్తారని చెప్పారు. ఏచూరి మృతికి పార్టీ తెలంగాణ కమిటీ తరఫున సంతాపం ప్రకటిస్తున్నట్టు చెప్పారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ సంతాప కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, బండి రమేష్, వై.విక్రం, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, సీనియర్ నాయకులు పి.సోమయ్య, ఎం.సుబ్బారావు, ఐలు రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ, సీతారాం ఏచూరితో ప్రత్యక్ష సంబంధం ఉన్న అనేకమంది న్యాయవాదులు, ఇతర ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మీ కష్టాలు..నష్టాలేంటి..?

నవతెలంగాణ-విలేకరులు

ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందం గురువారం రెండో రోజు ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలో మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్కె. కుష్వాహ, టి.నియాల్ కన్సన్, డాక్టర్. శ్రీ శశివర్ధన్‌రెడ్డితో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాల్లో పర్యటించింది. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మొదటి బృందం ఖమ్మంరూరల్ మండలం పోలేపల్లి రాజీవ్ గృహకల్ప, ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు బొక్కలగడ్డ, ప్రకాష్‌నగర్ మున్నేరు బ్రిడ్జి, మోతీనగర్ ప్రాంతాల్లో, రెండో బృందం ఖమ్మంరూరల్ మండలం దానవాయిగూడెం, తల్లంపాడు-తెల్దారుపల్లి, తనగంపాడు, నగరంలోని ప్రకాష్‌నగర్‌లో పర్యటించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత స్థాయిలో పరిశీలన చేశారు ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ, మున్నేరు ఉధృతిని, ప్రవాహం ఏ మేరకు వచ్చిందని, ప్రవాహం ఎంత సమయం మేర నిలిచింది, నష్ట వివరాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందానికి వివరించారు. దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం సభ్యులు కలిసి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.

వరదల్లో నష్టపోయిన ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని, తక్షణమే సాయం కింద.. కేంద్రం రూ.3 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని కోరుతూ కేంద్ర బృందానికి, ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలోని పద్మావతినగర్, వెంకటేశ్వరనగర్, బొక్కలగడ్డ, మంచికంటినగర్, మోతీనగర్, పంపింగ్‌వెల్ రోడ్, పెద్దమ్మతల్లిగుడి, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్, ఎఫ్‌సీఐ పాత గోదాము వెనుక ప్రాంతాలు మున్నేరు వరద ముంపునకు గురయ్యాయని తెలిపారు.

కోదాడ నియోజకవర్గంలో..

సూర్యాపేట జిల్లా, కోదాడ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ముంపు ప్రాంతాలైన అనంతగిరి మండలం గోండ్రియాల, తొగర్రాయి, నడిగూడెం, కాగిత రామచంద్రపురంలను క్షేత్రస్థాయిలో కేంద్ర అధికారుల బృందం పరిశీలించింది. నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ఇండ్లతో పాటు ఇసుక మేటలు పెట్టిన పొలాలను, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. గోండ్రియాలలో వరదలకు కూలిన గూటి పార్వతమ్మ గంటు గరతయ్య ఇండ్లని, పాఠశాలలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో వరద బాధితులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు వరద వల్ల తమకి జరిగిన నష్టాన్ని కేంద్ర అధికారులకు వివరించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్ చల్లించాలని, యాంటీ లార్వా స్ప్రే చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామంలో 15 రోజుల్లో 3 సార్లు డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే చేయాలని వైద్యాధికారులకు సూచించారు. తదుపరి తొగర్రాయి గ్రామంలో తెగిన రోడ్డు, వంతెనల పరిస్థితిని ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా జిల్లా కలెక్టర్ బృందానికి వివరించారు. నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద ఎన్నెస్పీ ఎడమ కాలువకు పడిన గండిని పరిశీలించారు. పాలేరు రిజర్వాయర్‌లో 9 అడుగులు మేర నీరు ఎక్కువ రావటంతో అవి వెనక్కి వచ్చి గండి పడిందని కలెక్టర్ వివరించారు. వేగవంతంగా కాలువ లైనింగ్ పనులు, గండి పూడ్చటం పూర్తి చేసి ఆయకట్టుకి నీరు విడుదల చేయాలని కేంద్ర అధికారుల బృందం ఇరిగేషన్ అధికారులను ఆదేశించగా.. వారం రోజుల్లో గండి పూడ్చి నీరు విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.



రచయితగా...

ఏచూరి రచయితగా అనేక పుస్తకాలు రాశారు. వాట్ ఈజ్ దిస్ హిందూ రాష్ట్ర ? : ఆన్ గోల్వాల్కర్ ఫాసిస్టిక్ ఐడియాలజీ అండ్ శాఫ్రాన్ బ్రిగేడ్స్ ప్రాక్టీస్, సూడో హిందూయిజం ఎక్స్‌పోజ్డ్ : శాఫ్రాన్ బ్రిగేడ్ మైత్స్ అండ్ రియాలిటీ, కాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే, ఆయిల్ పూల్ డెఫిసిట్ ఆర్ సెస్ పూల్ ఆఫ్ డెసిట్, సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్, లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ : కాంక్రీట్ అనాలసిస్ ఆఫ్ కాంక్రీట్ కండిషన్స్, మోడీ గవర్నమెంట్ : న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం, కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం, గ్రినా కీ రాజ్‌నీతి వంటి పుస్తకాలను ఏచూరి రచించారు. పీపుల్స్ డెయిరీ ఆఫ్ ఫ్రీడమ్ స్ట్రగుల్, ది గ్రేట్ రివోల్ట్ ఎ లెఫ్ట్ అప్రైజల్, గ్లోబల్ ఎకనమిక్ క్రైసిస్ : ఏ మార్క్సిస్ట్ పర్‌స్పెక్టివ్ అనే పుస్తకాలు ఆయన సంపాదకత్వంలో వెలువడ్డాయి.

రాజ్యసభ సభ్యుడిగా....



ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలకాంశాలను పార్లమెంట్ దృష్టికి తెచ్చేవారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించేవారు. పార్లమెంట్ సమావేశాలకు తరచూ అంతరాయం కలిగిస్తున్నారంటూ పాలక పక్షం విమర్శలు చేస్తుంటే 'సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించు కోలేదు' అని బదులిచ్చారు. పార్లమెం టును అడ్డుకోవడం ప్రజా స్వా మ్యంలో చట్టబద్ధమైన ప్రక్రియ అని చెప్పారు. భారత్-అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమ యంలో దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏచూరి రాజ్యసభలో ప్రస్తావించారు. సీపీఐ(ఎం) షరతులు ప్రధాని మన్మోహన్ సింగ్‌ను సంతృప్తి పరిచాయి. 2015 మార్చి 3న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ఏచూరి సవరణ ప్రతిపాదించారు. దానిని రాజ్యసభ ఆమోదించడం మోడీ ప్రభుత్వానికి తలవంపులు తెచ్చిపెట్టింది.ఏచూరి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వెంకయ్య నాయుడు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి సవరణ ప్రతిపాదించడం సంప్రదాయం కాదనీ, దానిని ఉపసంహరించుకోవాలని సూచించారు. మామూలుగా అయితే ఈ అభ్యర్థనను అంగీకరించే వాడినని, అయితే 14 గంటల చర్చ తర్వాత కూడా ప్రభుత్వం దిగిరాకపోవడంతో సవరణ కోసం పట్టుబడుతున్నానని ఏచూరి బదులిచ్చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన సవరణ సభ ఆమోదం పొందడం రాజ్యసభ చరిత్రలో ఇది నాలుగోసారి.

వ్యక్తిగత జీవితం



తల్లి కల్పకంతో ఏచూరి...

ఏచూరి భార్య సీమా చిస్తీ పాత్రికేయురాలు. ఆమె 'ది వైర్' పోర్టల్‌కు సంపాదకురాలిగా, అంతకు ముందు బీబీసీ హిందీ సర్వీసులకు సంపాదకురాలిగా పనిచేశారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ఢిల్లీ రెసిడెంట్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. ఏచూరి కుమార్తె అఖిల ఏచూరి యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్, యూనివర్సిటీ ఆఫ్ సెయింట్ ఆండ్రూస్‌లో ఉపాధ్యాయురాలు. ఏచూరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి మోహన్ కందా మేనమామ. ఏచూరి కుమారుడు అశిష్ ఏచూరి కోవిడ్ కారణంగా 2021 ఏప్రిల్ 22న కన్నుమూశారు.

ఉద్యమాల రహదారి
సీతారాం ఏచూరి


సీతారాం ఏచూరి 1952 ఆగస్ట్ 12వ తేదీన మద్రాసులో తెలుగు కుటుంబంలో జన్మించారు. తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి, తల్లి కల్పకం ఏచూరి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన వారు. ఏచూరి తండ్రి ఏపీఎస్ ఆర్టీసీలో ఇంజినీర్‌గా పని చేశారు. ఆయన తల్లి ప్రభుత్వ ఉద్యోగి. ఆమె ఇటీవలే కన్నుమూశారు. పుట్టింది మద్రాసులో అయినా ఏచూరి హైదరాబాద్‌లోనే పెరిగారు. పదో తరగతి వరకూ ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేశారు. 1969లో వచ్చిన తెలంగాణ ఉద్యమం సమయంలో ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. అక్కడ ప్రెసిడెంట్ ఎస్టేట్ స్కూలులో చేరి సీబీఎస్ఈ హయ్యర్ సెకండరీ పరీక్షలో అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించారు. ఆ తర్వాత ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థిక శాస్త్రంలో బీఏ (ఆనర్స్), జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఏ చదివారు. రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ కోసం ఆయన జేఎన్‌యూలో చేరారు. అత్యవసర పరిస్థితి సమయంలో ఆయనను అరెస్ట్ చేయడంతో చదువు మధ్యలోనే ఆగిపోయింది.

రాజకీయ జీవితం

ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐలో చేరారు. ఆ మరుసటి సంవత్సరం సీపీఐ (ఎం)లో చేరారు. జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడే 1975లో ఆయనను అరెస్ట్ చేశారు. అరెస్టుకు ముందు ఏచూరి కొంతకాలం అజ్ఞాతంలో గడిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పనిచేశారు. ఎమర్జెన్సీ తర్వాత 1977-78లో జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా మూడు సార్లు ఎన్నికయ్యారు. ప్రకాష్ కరత్‌తో కలిసి జేఎన్‌యూలో అబేధ్యమైన వామపక్ష కోటను నిర్మించేందుకు కృషి చేశారు. 1978లో ఏచూరి ఎస్ఎఫ్ఐ జాతీయ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడు అయ్యారు. 1984లో ఆయనను సీపీఐ (ఎం) కేంద్ర కమిటీకి ఎన్నుకున్నారు. 1985లో ఏర్పడిన పార్టీ కేంద్ర కార్యదర్శివర్గంలో ఆయన సభ్యుడు. ఏచూరి, కరత్, సునీల్ మొయిత్రా, పి.రామచంద్రన్, ఎస్.రామచంద్రన్ పిళ్లైలతో ఏర్పడిన కేంద్ర కార్యదర్శివర్గం పొలిట్‌బ్యూరో ఆదేశానుసారం పనిచేసేది. 1986 వరకూ ఏచూరి ఎస్ఎఫ్ఐలోనే కొనసాగారు. 1992లో జరిగిన సీపీఐ (ఎం) 14వ జాతీయ మహాసభలలో ఆయన పార్టీ పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. 2015 ఏప్రిల్ 19న విశాఖపట్నంలో జరిగిన పార్టీ 15వ జాతీయ మహాసభలలో సీపీఐ (ఎం)కు ఐదవ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2018 ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో జరిగిన సీపీఐ (ఎం) 22వ జాతీయ మహాసభలలో మరోసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

2022 ఏప్రిల్‌లో కేరళలోని కన్నూర్‌లో జరిగిన పార్టీ 23వ జాతీయ మహాసభలలో ఏచూరి మూడోసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సంకీర్ణ రాజకీయాలలో సీపీఐ (ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి హరికిషన్ సింగ్ సూర్జిత్ నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసికెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదాను రూపొందించారు. 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. తన రాజకీయ జీవితం ప్రారంభమైనప్పటి నుండే కేంద్రంలో లౌకిక, ప్రజాతంత్ర ప్రజానుకూల ప్రభుత్వం ఏర్పాటు కావాలని ఆశించే వారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉండేవారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్ధాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి వ్యతిరేకంగా గళం విప్పే వారు పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాలలో పార్టీ మహాసభలు జరిగినప్పుడు ఆయనను సౌహార్ద్ర ప్రతినిధిగా పంపేవారు. ఏచూరి రచయిత కూడా. ఆయన అనేక పుస్తకాలు రాశారు. హిందుస్తాన్ టైమ్స్ పత్రిక కోసం ప్రతి పదిహేను రోజులకు ఒకసారి 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' అనే కాలమ్ రాసే వారు. పార్టీ పక్ష పత్రిక పీపుల్స్ డెమొక్రసీకి గత 20 సంవత్సరాలుగా సంపాదకత్వం నెరపుతున్నారు.

ధృవతార



మన తరం ప్రజామేధ
నిశ్శబ్దంగా నేలరాలింది
విశ్వ పరిణామాలపై విస్పష్టావగాహన
పసిపిల్లలకు సైతం విప్పిచెప్పాలనే ఆర్తి
మృదుత్వానికే ముద్దులొలికే పరిణతి
పైన కఠిన రాజకీయ పరిణామాలు
లోన కఠోర అంతరంగ చర్చలు
తొణకని చిరునవ్వే నీ సమాధానం
రామాయణం
రాజకీయ స్వార్థపరులకు
అస్త్రమైన వేళ
నిజసీతారామునివై
రాక్షస దుర్నీతిని దునుమాడావు
పురాణాలైనా, చరిత్రలైనా..
వర్తమానమైనా..
వాస్తవ శాస్త్రగతి తప్పవు
స్థల కాలాదులు ఏవైనా...
వాస్తవంలో సత్యాన్ని శోధించి దర్శించే
మార్క్సిస్టు దిగ్దర్శివి
భారత ప్రజా ఉద్యమాలకు
నీవిక నిత్యం వెలిగే ధృవతారవి.

- కె. శాంతారావు, 9959745723.



ఎమర్జెన్సీని నిరసిస్తూ ప్రధాని ఇందిరాగాంధీతో విద్యార్థినేతగా ఏచూరి...

ఎమర్జెన్సీ వ్యతిరేక పోరులో...
రాజకీయ రంగ ప్రవేశం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అధికార దుర్వినియోగ గడ్డు రోజుల్లో ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడిన పాలకవర్గంపై పోరాడి సీతారాం ఏచూరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ కన్వీనర్‌గా, తరువాత జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా జేఎన్‌యూలో అనేక ఆందోళనలకు నాయకత్వం వహించారు. ఎమర్జెన్సీ సమయంలో అజ్ఞాతంలోకి వెళ్లిన ఏచూరి, ఆ తరువాత అరెస్ట్ అయ్యారు. ఎమర్జెన్సీ తర్వాత, బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఏచూరి నాయకత్వంలో పెద్ద పెట్టున నిరసనలు జరిగాయి.

1977 సెప్టెంబర్ 5న జేఎన్‌యూ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఏచూరి నేతృత్వంలో 500 మందికిపైగా విద్యార్థులు ఇందిరాగాంధీ నివాసానికి ప్రదర్శన నిర్వహించారు. ఇందిరా ఛాన్సలర్‌గా కొనసాగే అర్హత లేదంటూ నినాదాలు చేస్తూ ఇందిర నివాసం ఎదుట పాదయాత్ర సాగింది. ఇందిరను కలవాలని, ఆమెపై విద్యార్థులు తయారు చేసిన చార్జిషీటును చదవాలని ఏచూరి భద్రతా సిబ్బందిని కోరారు. సెక్యూరిటీ అధికారులు లోపలికి వెళ్లి పరిస్థితిని 'మేడమ్'కి తెలియజేశారు. నలుగురైదుగురు లోపలికి రావచ్చునని సమాధానం వచ్చింది. అయితే ఇప్పటి వరకు అందరం కలిసి వచ్చామని, లోపలికి వెళ్లాలంటే అదొక్కటే మార్గమని ఏచూరి బదులిచ్చారు. అనంతరం విద్యార్థులంతా ప్రాంగణంలోని లాన్‌పై బారులు తీరారు. కొద్దిసేపటికే ఇందిరా గాంధీ స్వయంగా విద్యార్థులను కలవడానికి బయటకు వచ్చారు.

వారిని సాక్షులుగా ఉంచి, అప్పటికి కేవలం 25 ఏండ్ల వయసున్న ఏచూరి, ఇందిరా గాంధీ ఛాన్సలర్ పదవికి ఎందుకు రాజీనామా చేయాలో విద్యార్థుల చార్జిషీట్‌ను గట్టిగా చదివారు. ఆ వెంటనే ఇందిరా ఛాన్సలర్ పదవికి రాజీనామా చేశారు.

జేఎన్‌యూలోనే కాక దేశంలో ఎక్కడైనా అణచివేత పాలకుడి ముందు తన తప్పులను ఎత్తిచూపే హక్కును మన రాజ్యాంగం సాధారణ పౌరుడికి కల్పించిందని ఈ సంఘటన గుర్తు చేస్తోందని ఏచూరి తరువాత గుర్తు చేశారు. ఇందిర తనపై ఉన్న చార్జిషీట్‌ని చదువుతున్న యువకుడు చిన్నగా నవ్వుతూ వింటున్న బ్లాక్ అండ్ వైట్ ఫొటో ప్రజాస్వామ్య భారతదేశంలోని ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబించే అపూర్వ స్మారక చిహ్నం.

1977 అక్టోబరులో విద్యార్థి సంఘం 'నేరస్తులను శిక్షించండి' పేరుతో ఆందోళనను ఉధృతం చేసింది. జేఎన్‌యూ గేటు వద్ద విసి బిడి నాగచౌదరి కారును ఏచూరి ఆపారు. ఈ సమయంలో మీరు యూనివర్శిటీలో అడుగుపెట్టడం సరికాదన్నారు. కారులో తిరిగి వెళ్లిన విసి 40 రోజులుగా వెనుదిరిగి చూడలేదు. అవసరాలకు నిధులు కేటాయించకుండా ప్రతీకార చర్యలకు శ్రీకారం చుట్టారు. దీంతో ఏచూరి నేతృత్వంలో విద్యార్థులు సరోజినీనగర్ మార్కెట్, కన్నాట్ ప్లేస్‌కు వెళ్లి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారు. 'విసి సెలవులో ఉన్నారు.. జేఎన్‌యూ పని చేస్తుంది' అనే ప్లకార్డులు పట్టుకుని నిధి వసూలు చేశారు.

ఏచూరికి సీఐటీయూ నివాళి

న్యూఢిల్లీ : సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సీఐటీయూ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. కార్మిక వర్గం, దోపిడీకి గురయ్యే ప్రజల సంక్షేమానికి కట్టుబడిన నేత ఏచూరి అని కొనియాడింది. ప్రముఖ మార్క్సిస్ట్ తత్వవేత్తల్లో ఒకరని పేర్కొంది. 2005 నుంచి 2017 వరకు రెండు పదవీ కాలాలు రాజ్యసభ సభ్యునిగా పని చేసిన కాలంలో పార్లమెంట్‌లో కార్మిక వర్గం తరపున తన గళాన్ని సమర్థవంతంగా వినిపించారని పేర్కొంది. వివిధ రంగాలకు చెందిన కార్మికుల సమస్యను లేవనెత్తిన ఆయన పాలక పక్షం అనుసరించే ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన, కేంద్ర ప్రభుత్వం అనుసరించే నయా ఉదారవాద విధానాల ఫలితంగా జరుగుతున్న అవినీతి కుంభకోణాలను చాలావరకు వెలికితీయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకుంది.

సీతారాం ఏచూరి మృతికి సంతాప సూచకంగా వారం రోజుల పాటు సీఐటీయూ పతాకాన్ని అవనతం చేసింది.



సోనియాతో...



రాహుల్‌తో....



పినరయ్ విజయన్‌తో...

దేశ రాజకీయాల్లో ఏచూరి మార్క్

ఆయన మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు
నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్, ఎడిటర్ ఆర్. సుధాభాస్కర్

సీతారాం చిత్రపటానికి సిబ్బంది నివాళి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశ రాజకీయాల్లో ప్రముఖమైన వ్యక్తి సీతారాం ఏచూరి అని నవతెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) పి ప్రభాకర్ అన్నారు. ఊపిరితిత్తుల వ్యాధితో ఏచూరి గత కొద్ది రోజులుగా ఢిల్లీలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. గురువారం మధ్యాహ్నం ఆయన మృతి చెందటంతో నవతెలంగాణ కార్యాలయంలో చిత్రపటానికి పత్రిక ఎడిటర్ ఆర్ సుధాభాస్కర్, టెన్‌టీవీ మాజీ ఎండీ కె వేణుగోపాల్, నవతెలంగాణ బుక్‌హౌస్ మేనేజర్ కె ఆనందాచారి, న్యూస్ ఎడిటర్ ఆర్ రమేష్, ఎలూరి నర్సింహారావు, ఎస్‌బీహెచ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆఫీసర్స్ నాయకులు పి రామకోటేశ్వరరావు, సిబ్బంది పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ తాను ఏ పదవీ బాధ్యతలు చేపట్టినా సమర్థవంతంగా నిర్వర్తించారని వివరించారు. విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యులుగా, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా మంచి పాత్ర పోషించారన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీని ఎదిరించిన వ్యక్తి ఏచూరి అని చెప్పారు. రాజ్యసభలో ఆయన ఉపాన్యాసం కోసం ఎదురుచూసేవారనీ గుర్తు చేశారు. దేశంలో ఏదైనా కొత్త సమస్య వస్తే ఆ సమస్య పరిష్కారానికి తగిన సలహాలు, సూచనలు చేయటంలో ఆయనకు ఆయనే సాటని చెప్పారు. రాహుల్‌గాంధీ సంతాపంలో కూడా ఏచూరి గొప్ప వ్యక్తిత్వం గురించి పేర్కొన్నారని గుర్తు చేశారు. ఆయన గొప్ప ప్రతిభాశాలనీ, ఆయన లేని లోటు ఉద్యమానికి, భారత రాజకీయాలకు తీరని లోటని చెప్పారు.

సుధాభాస్కర్ మాట్లాడుతూ తుది శ్వాస వరకు ఆయన నమ్మిన సిద్ధాంత కోసం పనిచేశారని గుర్తు చేశారు. గొప్ప కమ్యూనిస్టు నాయకున్ని కోల్పోయామన్నారు. ప్రత్యేకంగా మా కుటుంబానికి అత్యంత దగ్గరగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు.

వేణుగోపాల్ మాట్లాడుతూ వామపక్ష, ప్రజాస్వామిక శక్తుల ఐక్యతకోసం నిరంతరం పరితపించారని తెలిపారు. మనుషుల 'మొఖాలను కాదు.. విధానాలను మార్చాలని పదేపదే చెప్పేవారని గుర్తు చేశారు. నిబద్ధతతో సూటిగా అభిప్రాయాలు చెప్పగల మనస్తత్వం ఆయనదన్నారు.

ఆనందాచారి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే కాదు.. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ శ్రేణులకు కూడా ఆయన లేని లోటు ఉంటుందని తెలిపారు. ఆయనో గొప్ప మేధావి అన్నారు. ఏచూరితో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

ఏచూరి సహచరుడు నెల్లూరి నర్సింహారావు మాట్లాడుతూ ఎట్లాంటి క్లిష్ట సమస్యలనైనా ప్రాపంచిక దృక్పథంతో పరిష్కారం చూపే వారన్నారు. దేశ రాజకీయాల పట్ల స్పష్టత కలిగిన నాయకుడన్నారు. భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని చెప్పారు. రామకోటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజకీయాలను అత్యంత సునిశిత పరిశీలన చేసిన ఏచూరి ఇక లేరు అనటం బాధగా ఉందన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో ఆయన అవసరం బాగా ఉందన్నారు. వామపక్ష, ప్రజాస్వామిక శక్తులను కూడగట్టటంలో ఆయనకు ఆయనే సాటని చెప్పారు.









Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఏచూరి ప్రస్థానంలో విశేషాలు

1952-2024


కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి రాజా, పలువురు ప్రతిపక్ష నేతలతో




ఇందిరాగాంధీ ఓటమి అనంతరం జెఎన్‌యు ఛాన్సలర్ పదవికి రాజీనామా చేయాలని ఆమె సమక్షంలోనే నేరుగా డిమాండ్ చేసిన ఏచూరి. ఆ మరుసటి రోజే ఆమె ఛాన్సలర్ పదవి నుంచి తప్పుకున్నారు.


పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్‌కరత్, మాణిక్ సర్కార్‌తో


కింద కూర్చున్న వారిలో మధ్యలో ఉన్నది ఏచూరి, రెండో వరుసలో కుడి వైపు చివరన ఏచూరి తల్లి కల్పకం, నిల్చొన్న వారిలో కుడివైపు ఉన్న మొదటి వ్యక్తి ఆయన తండ్రి సర్వేశ్వరశర్మ


కామ్రేడ్స్ సూర్జిత్‌సింగ్, జ్యోతిబసు తదితరులతో


భార్య సీమా చిస్తీతో


విశాఖలో 2015లో జరిగిన సిపిఎం అఖిల భారత మహాసభ సందర్భంగా ఏర్పాటైన బహిరంగ సభలో మాట్లాడుతు్న ఏచూరి


కేరళ సిఎం పినరయి విజయన్‌తో



హైదరాబాద్ నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో 2014లో జరిగిన బహిరంగ సభలో మత్స్యకారుని వేషధారణలో ఏచూరి, పక్కన బివి రాఘవులు, తమ్మినేని


విజయవాడలో జరిగిన సిపిఐ అఖిల భారత మహాసభ సందర్భంగా డి.రాజా, పి.మధు, వి.శ్రీనివాసరావులతో


2009 ఫిబ్రవరి 10 న హైదరాబాద్‌లో మోటూరి హనుమంతరావు భవనం ప్రారంభిస్తున్న సీతారాం ఏచూరి, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తదితరులు

పీడిత ప్రజలకు తీరనిలోటు

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పీడిత ప్రజలకు తీరనిలోటని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఏచూరి అందించిన సహకారం మరువలేనిదని చెప్పారు. ఆయన ఎంత బిజీగా ఉన్నా సమయం వెచ్చించే వారనీ, వర్గీకరణ కోసం అనేక సలహాలు, సూచనలు ఇచ్చారని వివరించారు. వామపక్ష భావజాలంతో విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగి దేశాన్ని ప్రభావితం చేశారని అన్నారు. మేధావిగా, ఆర్థికవేత్తగా, వక్తగా, రాజకీయ విశ్లేషకులుగా, రాజ్యసభ సభ్యులుగా నిరంతరం పేద ప్రజల పక్షం వహించారని గుర్తు చేశారు.

టీజీ బీపాస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

- పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ వెరిఫికేషన్ సిస్టమ్ (టీజీ బీపాస్) దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్ అధికారులను ఆదేశించారు.

లేఅవుట్, భవన నిర్మాణాలకు ఆన్‌లైన్ ద్వారా నిర్ణీత గడువులో అనుమతులిచ్చే టీజీ బీపాస్ దరఖాస్తుల పరిష్కార పురోగతిపై గురువారం సచివాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుతో జత చేయాల్సిన డాక్యుమెంట్లు తక్కువగా ఉంటే ఆ విషయాన్ని వారికి తెలియజేసి సవరించాలని సూచించారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ టీఎస్ బీపాస్ కింద హెచ్ఎమ్‌డీఏ, జీహెచ్ఎమ్‌సీలకు వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రగతిపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇకనుంచి ప్రతి శనివారం టీజీ బీపాస్ దరఖాస్తుల పరిష్కార ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. సమావేశంలో డీటీసీపీ దేవేందర్ రెడ్డి, హెచ్ఎమ్‌డీఏ ప్లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్, రాజేంద్రప్రసాద్ నాయక్, జీహెచ్ఎమ్‌సీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అందరిపై హిందీ రుద్దడం దేశానికి మంచిది కాదు : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హిందీని ఎక్కువగా ప్రమోట్ చేయాలంటూ నొక్కి చెప్పడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుపట్టారు. ఈ మేరకు గురువారం ఆయన ట్వీట్ చేశారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ, ఒరియా, గుజరాతీ తదితర భాషలను ఎక్కువ మంది మాట్లాడేలా ప్రమోట్ చేయొచ్చు కదా ? అని ప్రశ్నించారు. భారతదేశంలోని 22 అధికారిక భాషలలో హిందీ ఒకటని గుర్తుచేశారు. భిన్న భాషాల వైవిధ్యమే భారతదేశం యొక్క ప్రత్యేకత, బలమని తెలిపారు. అలాంటి భాషల విషయంలో హిందీని మాత్రమే అందరిపై రుద్దాలని అమిత్‌షా చేస్తున్న ప్రయత్నం దేశానికి మంచిది కాదని పేర్కొన్నారు.

అదృశ్యమైన ఉద్యోగి అనుమానాస్పద మృతి

- ఫార్మా కంపెనీ మిథనాల్ ట్యాంకులో మృతదేహం

అనకాపల్లి జిల్లా : జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని ఏడ్మేరాన్ లైఫ్ సైన్సెస్ ఫార్మా కంపెనీలో అదృశ్యమైన ప్రొడక్షన్ మేనేజర్ శవమై కనిపించారు. కంపెనీలోని మిథనాల్ ట్యాంకులో ఆయన మృతదేహం బయటపడింది. కంపెనీ యాజమాన్యం తీరు పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతుని కుటుంబసభ్యుల కథనం ప్రకారం... మంగళవారం ఉదయం జనరల్ డ్యూటీకి కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ రంది సూర్యనారాయణ (40) వెళ్లారు. ఆ తర్వాత కంపెనీ నుంచి ఇంటికి రాలేదు. దీంతో, ఆయన కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. సూర్యనారాయణ వాహనం కంపెనీ వద్దే ఉంది. కంపెనీ బయోమెట్రిక్ హాజరులో కంపెనీ లోపలికి వచ్చినట్టు నమోదైంది. విధులు ముగించుకొని బయటకు వచ్చే హాజరు పట్టికలో అవుట్ లేదు. దీనిపై కంపెనీ యాజమాన్యం ఎటువంటి విషయమూ చెప్పకపోవడంతో కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం కర్మాగారం ఎదుట బైఠాయించారు. ఈ నేపథ్యంలో సూర్యనారాయణ మృతదేహం 20 వేల లీటర్ల కెపాసిటీగల మిథనాల్ ట్యాంకులో గురువారం బయటపడింది. దీని మ్యాన్‌హోల్ కవర్ బోల్టు ఎప్పుడూ బిగించే ఉంటుంది. అవసరమైనప్పుడు మెకానిక్‌లు మాత్రమే మాన్‌హోల్ కవర్ బోల్ట్‌ను ఓపెన్ చేసి లోపలికి వెళ్తుంటారు. ప్రొడక్షన్ మేనేజర్ మృతదేహం దీనిలో ఉండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రూ.కోటి పరిహారం ఇవ్వాలి : సిఐటియు

ఘటనా స్థలానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, పరవాడ జడ్‌పిటిసి సభ్యులు ఎస్.రాజు చేరుకున్నారు. అనుమానాస్పదంగా మృతి చెందిన ప్రొడక్షన్ మేనేజర్ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని, ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి పరవాడ సిఐ ఆర్.మల్లికార్జునరావు తన సిబ్బందితో వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై పూర్తి విచారణ చేపడతామని సిఐ తెలిపారు. కాగా, మృతుని కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం, దహన ఖర్చులకు లక్ష రూపాయలు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించింది.

ఎన్‌జిటి ఆదేశాలపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ : పూణేలో గణేష్ ఉత్సవాల్లో పాల్గొనే ధోల్-తాషా గ్రూపుల్లో వుండే వ్యక్తుల సంఖ్యను 30కి నియంత్రిస్తూ జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు గురువారం స్టే ఇచ్చింది. పూనేలో ధోల్-తాసాకు చాలా సాంస్కృతిక ప్రాధాన్యత వుందని, వందేళ్లకు పైగా ఇది అమలవుతోందని, లోక్‌మాన్య బాల గంగాధర్ తిలక్ దీన్ని ప్రారంభించారని లాయర్ అమిత్ పాయ్ పేర్కొన్నారు. ఆగస్టు 30వ తేదీన ఎన్‌జిటి జారీ చేసిన ఈ ఆదేశాలు ఇటువంటి గ్రూపులను ప్రభావితం చేస్తాయని ఆయన అన్నారు. దీనిపై వెంటనే నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణ వరకు ఆ ఆదేశాల అమలుపై స్టే విధించాల్సిందిగా బెంచ్ ఆదేశించింది. ప్రతి గ్రూపులోనూ ధోల్ తాషా జంజ్ సభ్యులు 30 కన్నా ఎక్కువ మంది వుండరాదని ఎన్‌జిటి పూనే పోలీసులను ఆదేశించింది. గణపతి ఉత్సవాలు కొనసాగుతున్నాయని, అందువల్ల త్వరగా విచారణ చేపట్టాల్సిందిగా న్యాయవాది సుప్రీం కోర్టును కోరారు.

హర్యానాలో 90 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఆప్

హర్యానా : హర్యానా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. మొన్నటి వరకూ కాంగ్రెస్‌తో దోస్తీ కోసం చర్చలు జరిపింది. అయితే ఆ చర్చలు ఫలవంతం కాలేదు. దీంతో అన్ని స్థానాల్లోనూ ఒంటరిగానే పోటీ చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే విడతల వారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తోంది. గురువారం తన చివరి జాబితాను విడుదల చేసింది. ఏడో జాబితాలో భాగంగా ముగ్గురు అభ్యర్థులను ప్రకటించింది. దీంతో మొత్తం 90 స్థానాలకు ఆప్ అభ్యర్థులను ప్రకటించినట్లైంది.

గత ప్రభుత్వ నిర్వాకంతో విద్యుత్ సంస్థలకు భారీ షాక్

హైకోర్టు జోక్యంతో త్రుటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థలకు భారీ షాక్ తగిలింది. ఏకంగా రాష్ట్రమంతటా విద్యుత్తు సరఫరా నిలిచిపోయే ప్రమాదం హైకోర్టు జోక్యం చేసుకోవటంతో త్రుటిలో తప్పినట్లయింది. ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు సరఫరాకు పవర్‌గ్రిడ్‌తో చేసుకున్న కారిడార్ ఒప్పందం చినికి చినికి గాలివానగా మారింది. కారిడార్‌కు సంబంధించి తమకు చెల్లించాల్సిన రూ.261 కోట్లు బకాయి పడిందని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్‌కు ఫిర్యాదు చేసింది. తెలంగాణను డిఫాల్టర్ జాబితాలో చేరుస్తూ ప్రాప్టీ పోర్టల్‌లో నమోదు చేసింది. పవర్ గ్రిడ్ ఫిర్యాదు ఆధారంగా నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ తెలంగాణ డిస్కంలు విద్యుత్తు బిడ్లలో పాల్గొనకుండా నిలిపేసింది. బకాయిలు ఇచ్చేంత వరకు పవర్ ఎక్ఛేంజీల నుంచి విద్యుత్తు కొనుగోళ్ల లావాదేవీలు ఆపాలని నిర్ణయం తీసుకుంది. గురువారం ఉదయం నుంచి పవర్ ఎక్ఛేంజీలు.తెలంగాణ డిస్కంలను విద్యుత్తు కొనుగోలుకు బిడ్లు వేయకుండా నిలిపేశాయి. ఈ విషయం తెలిసిన వెంటనే ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యుత్తు శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం రాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వెంటనే హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయాలని ఆదేశించారు.

సీఎం సూచనలతో డిస్కం, ట్రాన్స్‌కో అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం తలెత్తే ప్రమాదముందని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. కారిడార్‌కు రీలింక్విష్మెంట్ ఛార్జీల చెల్లింపు వ్యవహారం సెంట్రల్ ఈఆర్సీ విచారణలో ఉండగా.. ఈ లోపు పవర్ గ్రిడ్ వ్యవహరించిన తీరును డిస్కం



అధికారులు తప్పు బట్టారు. తెలంగాణను డిఫాల్టర్‌గా ప్రకటించి, విద్యుత్తు కొనుగోళ్ల లావాదేవీలను నిలిపేయటం అన్యాయమనీ, రాష్ట్రంలో విద్యుత్తు అంతరాయం తలెత్తకుండా వెంటనే తగిన ఆదేశాలు జారీ చేయాలని డిస్కంల తరఫున ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రాప్టీ పోర్టల్‌లో పవర్ గ్రిడ్ నమోదు చేసినా.. మరో 75 రోజుల పాటు చెల్లింపులకు గడువు ఉంటుందని, అదేమీ పట్టించుకోకుండా కరెంట్ కొనుగోళ్లపై ఆంక్షలు విధించటం సరైంది కాదని నివేదించారు.

ఈ వ్యవహారంపై స్పందించిన హైకోర్టు డిస్కంలకు వెంటనే పవర్ ఎక్ఛేంజీల లావాదేవీలను పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం తలెత్తకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, సంబంధిత బాధ్యులకు తెలియజేయాలని సూచించింది. కారిడార్ ఛార్జీలు, బకాయిల విషయంలో సెంట్రల్ ఈఆర్సీలో ఉన్న కేసు విచారణ పూర్తయ్యేంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని పవర్ గ్రిడ్‌కు సూచించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తును తెచ్చుకునేందుకు గత ప్రభుత్వం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (పీజీసీఐఎల్)తో విద్యుత్తు సరఫరాకు కారిడార్ బుక్ చేసుకుంది. ఈ కారిడార్ వివాదం ఇప్పుడు తెలంగాణ డిస్కంల మెడకు చుట్టుకుంది. అవసరం లేకున్నా.. గత ప్రభుత్వం అనాలోచితంగా కారిడార్లను ముందుగానే బుక్ చేసుకుంది. కేవలం 1,000 మెగావాట్ల కారిడార్ సరిపోతుండగా.. అనవసరంగా మరో 1,000 మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు అడ్వాన్సు కారిడార్ బుక్ చేసింది. తెలంగాణ డిస్కంలు ఛత్తీస్‌గఢ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌తో మర్వా థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి 1,000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు 2015 సెప్టెంబర్ 22న 12 ఏండ్ల కాలానికి బ్యాక్-టు-బ్యాక్ లాంగ్ టర్మ్ విద్యుత్తు కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుంది.

ఛత్తీస్‌గఢ్ విద్యుత్తును రాష్ట్రానికి తెచ్చుకునేందుకు డిస్కంలు పవర్ గ్రిడ్‌తో 2,000 మెగావాట్ల సామర్థ్యముండే కారిడార్ బుక్ చేసింది. 25 సంవత్సరాల పాటు విద్యుత్తు సరఫరాకు పవర్ గ్రిడ్‌కు దరఖాస్తు చేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి ఆశించిన విద్యుత్తు రాకపోవటంతో డిస్కంలు కారిడార్ విషయంలోనూ వెనుకడుగు వేశాయి. కేవలం 1,000 మెగావాట్ల విద్యుత్తు కారిడార్‌కు సంబంధించిన పీపీఏపై పవర్ గ్రిడ్ ఒప్పందంపై డిస్కంలు సంతకం చేశాయి. కానీ పవర్ గ్రిడ్ మొత్తం 2,000 మెగావాట్ల ఒప్పందంపై సంతకం చేయాలని పట్టుబట్టింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో పవర్ గ్రిడ్‌తో ఆ ఒప్పందం చేసుకున్నట్లు డిస్కం చెబుతోంది. అందులో వెయ్యి మెగావాట్లు 2017 ఏప్రిల్ 1 నుంచి అమలు కావాలి. మిగిలిన 1000 మెగావాట్లు 2018 నవంబర్ నుంచి అందుబాటులోకి రావాలి. కానీ.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వస్తుందనుకున్న విద్యుత్తు రావటం లేదనీ, డిస్కంలు అదనంగా తీసుకున్న 1,000 మెగావాట్ల కారిడార్‌ను మినహాయించాలని పవర్ గ్రిడ్‌ను అభ్యర్థించాయి. కానీ పవర్ గ్రిడ్ అంగీకరించలేదు. ఈలోపు రిలింక్విష్‌మెంట్ ఛార్జీలుగా రూ.261 కోట్లు తమకు చెల్లించాలని పిటిషన్ వేసింది. ఈ విషయంలో తెలంగాణ డిస్కంలు సీఈఆర్సీని ఆశ్రయించాయి. అక్కడ విచారణ కొనసాగుతోంది.

రుణమాఫీ, రైతుభరోసాపై త్వరలో హైదరాబాద్‌లో దీక్ష

- అర్హులందరికీ రేషన్‌కార్డులివ్వాలి : ఏలేటి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అర్హులందరికీ రూ.2 లక్షల లోపు రుణమాఫీని భేషరతుగా మాఫీ చేయాలనీ, రైతుభరోసా పథకాన్ని అమలు చేయాలని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులందరికీ రేషన్‌కార్డులివ్వాలని కోరారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో అసెంబ్లీలోని బీజేపీ ఎల్పీ కార్యాలయంలో ఏలేటి అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎంపీలు సమావేశమయ్యారు. అందులో ఎంపీలు డాక్టర్ కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, అర్వింద్‌కుమార్, గోడెం నగేశ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాయల శంకర్, వెంకట రమణ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు, రామారావు పాటిల్, ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ ఏవీఎన్.రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలతో కలిసి ఏలేటి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు




గ్యారెంటీలను భేషరతుగా అమలు చేయాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సర్వే చేయించి బాధిత రైతులకు ఆర్థిక సహాయం అందించాలని విన్నవించారు. 'హైడ్రా' నిష్పక్ష పక్షపాతంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యే లపై హైకోర్టు ఆదేశాలను స్పీకర్ తప్పకుండా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించామన్నారు. ఎండోమెంట్ భూములను రక్షణకోసం పోరాటం చేస్తామని చెప్పారు.

నష్టం.. రూ.6,882 కోట్లు

జాతీయ విపత్తుగా ప్రకటించి ఉదారంగా ఆదుకోండి

వరద నష్టంపై కేంద్ర బృందానికి సిఎం చంద్రబాబు వినతి



అమరావతి : రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఊహించని విపత్తు తలెత్తి రూ6,882 కోట్ల అపార నష్టాన్ని, తీవ్ర కష్టాన్ని కలిగించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భారీ వర్షాలు, వరదలు రైతులకు, ప్రజలకు తీవ్రమైన నష్టాన్ని మిగిల్చాయని, ఈ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం సాధారణ విపత్తులా చూడకుండా జాతీయ విపత్తుగా ప్రకటించి ఉదారంగా సాయం చేయాలని కోరారు. వరద నష్టాలపై అంచనాల కోసం వచ్చిన కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటన ముగిశాక గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రితో సమావేశమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చిన ఈ విపత్తును సాధారణ విపత్తులా, గతంలో వచ్చిన వరదల్లా చూడొద్దని కోరారు. రికార్డు స్థాయి వర్షాలు, ఆకస్మిక వరదలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయని వివరించారు.

రెండు రోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని, కృష్ణా నదిపై ప్రకాశం బ్యారేజీ చరిత్రలో ఇంత పెద్ద వరద ఎప్పుడూ రాలేదని వివరించారు. గరిష్టంగా 11.90 లక్షల క్యూసెక్కుల వరదకు అనుగుణంగా ప్రకాశం బ్యారేజీని నిర్మించారని, ఇటీవల కురిసిన వర్షాలకు 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని తెలిపారు. ఇప్పటి వరకూ ఇదే రికార్డు స్థాయి వరదని వివరించారు. కృష్ణా నదికి 14 లక్షల క్యూసెక్కుల వరద వస్తే పరిస్థితి ఏంటనేది ఆలోచన చేయాల్సి ఉందన్నారు. ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం జరిగిందని, పంటలు నీళ్లలో మునిగి రైతులు కుదేలయ్యారని వివరించారు. ప్రాణ, ఆస్తి నష్టంతో పాటు తాగడానికి నీళ్ల, తినడానికి తిండి లేక ప్రాణభయంతో తీవ్ర క్షోభను అనుభవించారని తెలిపారు. ప్రజలను తిరిగి సాధారణ స్థితిలోకి నిలబెట్టేలా కేంద్రం సాయం అందేలా చూడమని కేంద్ర బృందాన్ని కోరారు. వరదల్లో ప్రజలు పడిన బాధలు చూసి చలించిపోయామని, మంత్రులు, అధికారులు అంతా క్షేత్ర స్థాయిలో ప్రజలకు ధైర్యం ఇచ్చేందుకు విజయవాడలోనే ఉండి పనిచేశామని తెలిపారు. కలెక్టర్ కార్యాలయాన్నే సచివాలయంలా చేసుకుని పనిచేశామన్నారు. సహాయక చర్యల కోసం కేంద్రం సాయాన్ని తీసుకున్నామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో వరద సహాయక చర్యలను యుద్ధంలా చేపట్టామన్నారు. నష్టపోయిన కౌలురైతులకూ సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉందని తెలిపారు.

రోడ్లు, ఇరిగేషన్ వ్యవస్థకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. సర్వం కోల్పోయి కష్టాల్లో ఉన్న వరద బాధితులకు, రైతులకు మంచి ప్యాకేజీ ఇస్తే తప్ప తిరిగి కోలుకోలేరని తెలిపారు. కేంద్ర బృందానికి నాయకత్వం వహించిన కేంద్ర హోమ్ శాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం వరద ప్రాంతాల్లో తమ బృందం జరిపిన పర్యటన అనుభవాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇంతస్థాయి వరదలు, బాధలు అనంతరం కూడా ప్రజలు ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి సాంత్వన చేకూర్చాయన్నారు. డ్రోన్ల ద్వారా ప్రభుత్వ సహాయక చర్యలు ఎంతో వినూత్నంగా సాగాయని పేర్కొన్నారు. భారీగా పంట నష్టం, మౌలిక సదుపాయాల పరంగా తీవ్ర నష్టం జరిగినట్లు క్షేత్ర స్థాయి పర్యటనలో తమ దృష్టికి వచ్చిందన్నారు. బుడమేరు వరదలపై ప్రజలు తమ బాధలు చెప్పుకున్నారని తెలిపారు. దాదాపు 60 ఏళ్ల తర్వాత ఇలాంటి వరదలు వచ్చాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరారని వివరించారు. తమ పరిశీలనకు వచ్చిన అంశాలన్నింటినీ కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి తగు సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఏచూరి మృతి కార్మికవర్గానికి, కష్టజీవులకు తీరని లోటు : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీతారాం ఏచూరి మృతి సీపీఐ(ఎం)కే కాకుండా దేశంలోని కార్మికవర్గానికి, కష్టజీవులకు తీరని లోటు అని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మృతికి ఉద్యమ జోహార్లు అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎస్ఎఫ్ఐలో సాధారణ కార్యకర్త నుంచి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారని గుర్తుచేశారు. దేశ రాజకీయ నాయకులే కాకుండా విదేశాల్లోని మేధావులంతా గుర్తించే, గౌరవించే నేతగా కీర్తిగడించారని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగిన పోరాటాలకు మార్గదర్శకత్వం వహించారని తెలిపారు. ఏచూరి ఆశయసాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

ట్రైనీ ఆర్మీ అధికారులను బెదిరించి.. స్నేహితురాలిపై సామూహిక లైంగికదాడి



భోపాల్: స్నేహితురాళ్లతో కలిసి బయటకు వెళ్లిన ఆర్మీ ట్రైనీ అధికారులపై దుండగులు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. వారిని నిలువునా దోచేశారు. అంతటితో ఆగకుండా వారి స్నేహితురాలిపై సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే.. ఇండోర్‌లోని మోవ్ ఆర్మీ కాలేజీలో శిక్షణలో ఉన్న ఇద్దరు ఆర్మీ అధికారులు తమ స్నేహితురాళ్లతో కలిసి చోట్టి జామ్ వద్ద ఉన్న ఫైరింగ్ రేంజ్‌కు వెళ్లారు. ఈ క్రమంలో వారిని కొంతమంది వ్యక్తులు వారిని చుట్టుముట్టారు. తుపాకులు, కత్తులు, కర్రలతో బెదిరించారు. వారి వద్ద ఉన్న డబ్బు, నగలను తీసుకున్నారు. ఆ తర్వాత మహిళల్లో ఒకరిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దాడి నుంచి తప్పించుకున్న ఓ ట్రైనీ ఆఫీసర్ తన యూనిట్‌కు చేరుకుని కమాండింగ్ ఆఫీసర్‌కు జరిగిన విషయం చెప్పారు. దీంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. ఆర్మీ అధికారులతో కలిసి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. అయితే అప్పటికే దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. బాధితులను దవాఖానకు తరలించారు. మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించగా.. లైంగికదాడి జరిగినట్లు నిర్ధరించారు. ఘట నపై కేసు నమోదుచేసిన పోలీసులు నిందితుల్లో ఇద్దరిని అరెస్టు చేశారు.

బ్రిక్స్ సమావేశం నేపథ్యంలో పుతిన్‌తో అజిత్ దోవల్ భేటీ



సెయింట్ పీటర్స్ బర్గ్ : జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ గురువారం రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ ఘర్షణలకు ఒక పరిష్కారాన్ని కనుగొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ఈ భేటీ చోటు చేసుకుంది. సెయింట్ పీటర్స్ బర్గ్‌లో బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం నేపథ్యంలో వీరు సమావేశమయ్యారు. వచ్చే నెల్లో జరగనున్న బ్రిక్స్ వార్షిక సదస్సుకు మోడీ హాజరవుతారని భావిస్తున్నామని, ఆ సమయంలో ఆయనతో ద్వైపాక్షిక సమావేశం జరుపుతామని పుతిన్ ప్రతిపాదించారు. భవిష్యత్తులో తీసుకునే కార్యాచరణలపై చర్చిస్తారని భావిస్తున్నారు. తన మిత్రుడు మోడీ రాక కోసం ఎదురుచూస్తున్నట్లు పుతిన్ చేసిన వ్యాఖ్యలను రష్యా మీడియా ఉటంకించింది. రష్యా జాతీయ భద్రతా సలహాదారు సెర్గి షోయిగుతో బుధవారం దోవల్ భేటీ అయ్యారు. పరస్పర ప్రయోజనాలు కలిగిన కీలకాంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మోడీ సమావేశం వివరాలు కూడా వీరి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. ఉక్రెయిన్, రష్యాల్లో మోడీ గత నెల్లో పర్యటించిన సంగతి తెలిసిందే.

బంగ్లా మాజీ ప్రధాని ఖలీదా జియాకు తీవ్ర అస్వస్థత

ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) ఛైర్‌పర్సన్ ఖలీదా జియా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆమెను గురువారం తెల్లవారుజామున ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. తెల్లవారు జామున 1.40 గంటల సమయంలో ఆమె తన నివాసం నుండి ఎవర్‌కేర్ ఆస్పత్రికి వచ్చారని బిఎన్‌పి మీడియా విభాగ సభ్యుడు కబీర్ ఖాన్ తెలిపారు. ఆమె ఆస్పత్రికి వచ్చిన వెంటనే ప్రైవేట్ కేబిన్‌లో వుంచారని ఆమె వ్యక్తిగత ఫిజీషియన్ జహీద్ హుస్సేన్ తెలిపారు. పలు రకాల పరీక్షలను చేయించుకోవాల్సిందిగా ఆమెకు మెడికల్ బోర్డు సూచించిందని పేర్కొన్నారు. పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాత అందించాల్సిన చికిత్సపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇదే ఆస్పత్రిలో 45 రోజుల చికిత్స తీసుకున్న తర్వాత ఆగస్టు 21న జియా ఇంటికి వెళ్ళారు. గత ఐదేళ్ళుగా గృహ నిర్బంధంలో వున్న ఆమె ఆగస్టు 6న స్వేచ్ఛ పొందారు. ఆమెపై మోపిన అభియోగాలన్నింటినీ కొట్టివేశారు. కాగా పలు రకాల అనారోగ్య సమస్యలతో ఆమె దీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్నారు. జూన్ 23న ఆమెకు పేస్‌మేకర్ కూడా పెట్టారు. ఆమెకు లివర్ సిరోసిస్‌గా నిర్ధారణ అయినందున 2021 నవంబరులోనే ఆమెను విదేశాలకు పంపాల్సిందిగా డాక్టర్లు సిఫార్సు చేశారు.

ప్రజలను ఐక్యం చేయడానికే ప్రచారం

- ఇంజనీర్ రషీద్ వెల్లడి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ ప్రజలను విభజించేందుకు తాను రాలేదని, ప్రజలందరినీ ఐక్యం చేసేందుకే తాను జైలు నుంచి వచ్చి ప్రచారం చేస్తున్నానని బారాముల్లా ఎంపి ఇంజనీర్ రషీద్ తెలిపారు. ప్రజల కోసం పోరాడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఢిల్లీలోని తీహార్ జైల్లో ఉన్న ఆయన ఇటీవలె బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ 'నేను ఐదున్నరేళ్లుగా జైలులో ఉన్నాను. ఇప్పుడు ప్రజల కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాను. ప్రజలను విభజించడానికి కాదు, వారిని కలపడానికే వచ్చాను. కాశ్మీర్‌లో శాశ్వత శాంతిని తీసుకురావాలనుకుంటున్నాను. కశ్మీరీలు రాళ్లదాడి చేసేవారు కాదని నిరూపించాలనుకుంటున్నాను. రాజకీయంగా పొందే హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. ప్రధాని చెప్పిన నయా కశ్మీర్ విధానంపైనా పోరాటం కొనసాగుతుంది" అని రషీద్ తెలిపారు. ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సమకూర్చారన్న అభియోగాలపై 2019 ఆగస్టులో ఇంజనీర్ రషీద్ అరెస్టయిన సంగతి తెలిసిందే.